THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

OFFICIAL REPORT

Seventeenth day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday the 15th July, 1964

The House met at Half past Eight of the Clock.

[*Mr. Speaker in the Chair*]

ORAL ANSWERS TO QUESTIONS

Boundaries of the Villages

441—

* 342 (4004) *Q.—Sri Tenneti Viswanadhum (Madugula)* Will the hon. Minister for Revenue be pleased to state:—

(a) whether the settlement officers functioning under the Madras Eastes (Abolition and Conversion into Ryotwari) Act, 26 of 1948 are competent to alter the boundaries of the villages for which settlement proceedings are being undertaken and incidentally alter the village boundaries of adjoining villages for which settlement proceedings are not being undertaken ;

(b) whether the Government is aware of a case in Visakhapatnam district in which the settlement officer, Visakhapatnam directed the alteration of the village boundary of Cheepurupalli village so as to absorb some lands in the adjoining Devada village ;

(c) whether the Government was informed that as a result of the said order not only the village boundary between Devada and Cheepurupalli villages has been altered but also the village boundary between Visakhapatnam

taluk and Anakapalli taluk which became final as early as 1903 has also been altered; and

(d) if the settlement officer has no jurisdiction to alter the village boundaries and taluk boundaries what action has the Government taken to set right the matters?

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy)

(a) This is the subject matter of a W. P. No. 7/63 now pending on the file of the High Court. Government do not therefore wish to express any view on this point.

(b) Yes, Sir.

(c) The village boundary in question has not been altered in pursuance of the decision of the Settlement Officer, Visakhapatnam since the validity of that order has been questioned before the High Court and the matter is still sub juidice

(d) This will depend on the orders to be passed by the High Court in the W. P. now pending before it.

శ్రీ ఎం. పిచ్చయ్య (పాయకారావు పేట) :— అధ్యక్షా, సెటిల్మెంటుకి సంబంధించిన కేసులున్నవని అంటున్నారు. విశాఖపట్టణం జిల్లా వరకు సెటిల్మెంటు వారు హరీబరీగా unfinished గా అశాస్త్రీయంగా చాలా గ్రామాలలో సర్వే జరిగింది. అందుచేత ఈ రోజువరకు వందల కేసులు పెండింగులో ఉన్నాయి. వాటిని సెటిల్ చేయుడానికి Staff ను extend చేయుడమో, లేక పనిని చురుకుగా సాగించడమో, చేయుడానికి తగిన చర్యలు తీసుకుంటున్నారా?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :— ఈ ప్రశ్నకు వారి ప్రశ్నకు సంబంధం లేదు. అయినా చర్య గైకొనబడుతోంది. Special staff ను వేసినాము. Applications ను insist చేసినాము. Time limit పెట్టినాము. ఆ కార్యక్రమం జరుగుతోంది.

Unauthorised cultivation of Kollair Bedland

442—

* 1152 (4005-T) Q —*Sri Tenneti Viswanadham*:—Will the hon. Minister for Revenue be pleased state :

(a) whether it is a fact that land Revenue to the extent of nearly Rs. 10,000 was levied during the year 1963 (1327 F) on the second crop for 500 acres of Kollair bed land situated in the Reservoir of Chettannapadu village, Eluru Taluk, West Godavari district;

(b) whether it is also a fact that the said land was not in fact cultivated at all for second crop in 1963 and further that it was not brought under cultivation at any time in the history of the revenue accounts of the said village;

(c) whether the Government are aware that the Local Revenue authorities also levied penalty on the said land in the same area for unauthorised cultivation with Tungabhadra waters;

(d) if so, the reasons for levying the land revenue on the land which is alleged to have been cultivated contrary to the actual facts and for imposing penalty for the said cultivation of the land with Tungabhadra waters for which the ryots of the said village are not entitled; and

(e) whether the Government propose to investigate into the facts of the matter and order stay of collections of land revenue pending the results of the enquiry

Sri N. Ramachandra Reddy:—(a) An extent of acres 457.93 of reservoir land of Kollair bed of Chettannapadu village of Eluru taluk was un-authorisedly occuiped and cultivated with dalva paddy by the ryots of the said village during the second crop season of F. 1372 and a total amount of land Revenue of Rs. 9116.47 paisa was charged on the above land.

(b) The land was only cultivated during the second crop season of fasli 1372 and not during the previous years.

(c) It was not irrigated with the water of T. B. Reservoir. Water rate and penalty were charged for un-authorised irrigation with water of Kollair lake by lift.

(d) and (e) Do not arise.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— ఈసలు cultivation కాలేదని భోగట్టాం అది కనుక్కున్నారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ఏ సంవత్సరంలో చేయలేదో గాని 72 ఫసిలీకి మాత్రం చేశారని విలేజి కరణం అడంగల్సులో వ్రాసినారు. ఆర్.ఐ. కూడా ఇనస్పెక్ట్ చేసినతరువాత సేద్యం చేసినట్లు చూసివచ్చినారు.

శ్రీ జి. బాపనయ్య (నిడుమోలు) :-Unauthorised cultivation అంటే ఏమిటి ? ఇదివరకు పర్మిషన్ తీసుకున్నారా ? ఏళ్ళాల్లోకి తీసుకున్నారా ? కొల్లేరు సరస్సు నీరు తీసుకపోవటం తప్పేమిటి ? సముద్రంలోకి పోయే నీటిని తీసుకపోని చేస్తే తప్పేమిటి ? ఇతరులకు ఆటంకం లేదుకదా, ఎందుకని పెనాల్టీ వేయాలి ?

శ్రీ ఎన్. రామచంద్రారెడి :— ఆటంకం ఉండబట్టే వేసినారు ఆటంకం లేకుంటే ఎందుకు వేస్తారు ? మొదలు లీజు లేదు. Irregular cultivation. నీరు తీసుకొనడానికి అప్లికేషను లేదు.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :—ఇదివరకు వాటరు చేటు పెనాల్టీ వేసినామన్నారు. నోటీసు జారీ చేశారా ? నోటీసుకి సమాధానం వారినుంచి వచ్చిందా ? జమాబంది పైములో పిటిషన్సు పెట్టారా ?

Sri N. Ramachandra Reddy :— I don't have that information, Sir. బహుశా పెట్టే ఉంటారు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) :—ఇటువంటి విషయమే క్రిందటి సంవత్సరం తీసుకు వచ్చాను. 250 ఎకరాలు లీజుకి కావాలని apply చేశారు. సర్కాలంలో రాకపోవడంచేత మాకు అక్కరలేదని రిజిస్టర్డు లెటరు వ్రాశారు. కొంతకాలమైనతరువాత 600, 700 ఎకరాలు యిచ్చాము. Land revenue కట్టాలనినోటీసు యిచ్చారు. డిఫాల్టరు కావడంవల్ల next year leaseకి పెట్టడానికి ఆటంకం వస్తున్నది. ఆదికూడా ప్రభుత్వ దృష్టికి తెచ్చినాము. పెటిల్ కాలేదు. కొల్లేరు విషయంలో నిర్దుష్టమైన పాలసీ ఏర్పరచడానికి గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని దానికి సంబంధించిన శాసనసభ్యులను పిలిచి ఒక పాలసీని ప్రేమ చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఇదివరకు చాలసార్లు ఆలోచన చేశాము. నిర్దుష్టమైన పాలసీ ఉంది. దానిని రైతులు అమలులో పెట్టడం లేదు.

ఉల్లంఘించి సేద్యం చేసుకుని తరువాత ఇది జరిగిపోయిందని ప్రభుత్వందగ్గర అప్లికేషను పెట్టి రెమిషన్సు యివ్వమని రావడం అదే జరుగుతున్నది.

శ్రీ యం. పిచ్చయ్య :—వాటరు చేటు పెనాల్టీ అంటున్నారు. ఎప్పుడు విధించాలంటే ప్రక్క రైతుకి వాటరు యిబ్బంది ఉండి స్కార్సిటీ ఏర్పడినప్పుడు మాత్రమే ఆలోచించి పెనాల్టీ వేయాలి. రైతులకు యిబ్బంది లేనప్పుడు extra landలో cultivate చేసుకుంటే యిబ్బంది ఏమిటి ? వాటరు ప్రొసీజరు కూడా చాల కష్టంగా ఉంది illeterate peasantsకి, complaints వస్తే ఆలోచించాలి. సాగుచేసుకున్నాడని penalty వేయడం న్యాయం కాదు. దానిని ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— కొల్లేరు lake bed landsను సామాన్యంగా రైతు తన riskతోనే cultivate చేస్తాడు. Submergeఅవుతూ ఉంటాయి. కనుక నష్టం వచ్చినా అతనే అనుభవించవలసి ఉంటుంది.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ) :—అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ కొల్లేరు భూములపై నిర్దుష్టమైన పాలసీ ఉంది, రైతులు ఉల్లంఘిస్తున్నారని శలవిచ్చారు. కొల్లేరు విషయమై కొన్నివేల ఎకరాలు unsurveyed land ఉంది. నిర్దుష్టమైన పాలసీ లేకపోవడంచేత పెద్దపెద్ద భూస్వాములు అందరి చేత సంతకాలు చేయించి వేలకొలది ఎకరాలు తీసుకుంటున్నారు, లీజుకోసమని. దీని గురించి ప్రతి సంవత్సరం ఏదో రకమైన తగాదాలు రావడం, ఖూనీలు జరగడం వీటికి మూలకారణమైనది కొల్లేరు అక్కడి రైతాంగ విషయంలో. అటువంటప్పుడు భూమి ప్రభుత్వానిది కనుక landless poorకు ఆ భూమిని కో ఆపరేటివ్ పద్ధతి మీదనైనా యివ్వండి లేదా కుటుంబానికి మూడు లేక ఆయిదు ఎకరాలయినా యివ్వండి. ఏదో పద్ధతిలో యిచ్చి ప్రభుత్వం ఇంజన్లను సప్లయిచేసి అధికారాన్ని పండించే ప్రయత్నం చేస్తే ప్రాబ్లం సాల్వవుతుంది. ఆ విధముగా ఎందుకు పరిష్కారం చేయకూడదు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ఈ సమస్య చాలసార్లు ఆలోచన చేయబడినది. కళా వెంకటరావుగారి దగ్గరనుంచి అంతకుముందుకూడ ఆలోచన చేసినారు. చేసిన తరువాత చిన్న చిన్న bits leaseకి యిస్తున్నారు. చిన్న చిన్న సొసైటీలకు leaseకు యిస్తున్నారు. వారు వీటిని bale out చేసుకోలేక engines పెట్టుకుంటున్నారు. ఆ engines ద్వారా bale out చేసుకుని తరువాత bale in చేసుకుంటున్నారు. కొన్ని ఇంజనుదార్లు పెట్టుకుంటున్నారు. ఇంజన్లు కొనడానికి చిన్న చిన్న సేద్యందార్లకు శక్తి లేనందువల్ల వారి దగ్గరనుంచి వేరే విధముగా కొంత ప్రతిఫలం మాట్లాడుకుని ఆ విధముగా చేసుకుంటున్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా, కొల్లేరు సాగుకు లాయికీగా ఉన్న భూమి 40 ఎకరాలైనా ఉందని ప్రభుత్వానికి తెలుసు. అనేకసార్లు సాగైటీలు యివ్వమంటే యివ్వడం లేదు. మంత్రిగారు చెబుతూ నీరు తీసుకుంటే objection లేకపోయినా penalties వేయవచ్చునన్నారు. పిటిషను పెట్టలేదనే కారణముచేత పెనాల్టీ వేస్తున్నారా ? ఈ నీరు వృధాగా సముద్రంలోకి పోతుంది. కలెక్టరుకి అప్లికేషన్లు పెట్టుకున్నా పెనాల్టీలు వేయడం న్యాయమా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—అప్లికేషను పెట్టుకుంటే చేసుకుంటే చిక్కు ఏమీ ఉండదు

శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) :—అధ్యక్షా, పెనాల్టీ వేశారు. Yield ఎంతని note చేశారు ? Rate of penalty ఏమిటి ? దానిని అజమాయిషీ చేసినవారెవరు ? 457 ఎకరాలలో భూస్వాములు ఎంతమంది చేశారు ? పేదలు ఎంతమంది చేశారు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— డైరక్టు 457 ఎకరాలకు రు. 1099.3 లు original rate. పెనాల్టీ రు. 1099లు, one time penalty వేశాన్నమాట. Single water rate రు. 2747.58లు దానికి penalty for unauthorised irrigation రు. 2747.58. Only one time. Cesses 1423. Total 9116. కాని అడంగల్సులో 72 ఫసలీలో క్రాపు పండలేదని వ్రాసినారు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— అధ్యక్షా, accountsలో వ్రాసివుంది. కాని అది సరికాదని complaint పైన నేను ఈ ప్రశ్న పంపాను. అడంగులలో వున్న వ్యవహారము మంత్రిగారు జవాబు చెబుతున్నారు. అలాగు జరగలేదని cultivation చేయలేదని రైతులు మొరపెట్టుకొన్నారు. ఈ ప్రశ్న వచ్చిన తరువాత అయినా enquiry చేశారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— రెవిన్యూ ఇనస్పెక్టర్స్ spot inspection చేశారని అందులో వ్రాసి వుంది. కాని పంట పండలేదని అడంగులలో వ్రాశారని మనవి చేశాను. తరువాత పైరు చెడిపోయి వుండవచ్చు. పంట ఏ మాత్రము పండలేదని వ్రాసివుంది.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— అధ్యక్షా, పంట పండలేదు. Land revenue వసూలు చేశారు. పెనాల్టీ వసూలుచేశారు. ఇది న్యాయముగా లేదనేది complaint. అది ఏమైనా enquiry చేశారా ?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి :— న్యాయము, అన్యాయము ఎట్లా నిర్ణయం అవుతుంది. నేద్యము చేయలేదని వారు అంటున్నారు. నేద్యము చేశారని మేము అంటున్నాము. పంట పోయినదనే దానిలో వారు ఒప్పుకుంటున్నారు. మేము ఒప్పుకొంటున్నాము. రెండు unauthorised పనులు చేశారు 1) Unauthorised cultivation. 2) Unauthorised taking of water. ఈ రెండు unauthorised కనుక the question of remission does not arise. Compassionate grounds పైన ఆలోచన చేయవలసి నదేకాని As per the rules the person has no authority to claim any remission.

Sri Tenneti Viswanatham:—I am sorry. I am not understood correctly. The complaint is that the entry in the Adangal was not correct-that is the complaint. Have the Government made any enquiry?

Shri N Ramachandra Reddy:—Yes Sir. That has been referred to the Collector and the Collector says that the Revenue Inspector made a spot inspection and a note has been made in the Adangals and based on that record action was taken. How can we go back to 1372 Fasli now? Only we have to depend on the Adangals for 1372 Fasli when the crop existed. Now it is not possible to ascertain from local sources whether the land was cultivated at that time. It is not possible.

Sri Tenneti Viswanatham:—The implication of the question is this. The ryot gave a complaint about the wrong entry and therefore it was necessary for the Collector to make enquiry rather than merely levy a demand on the entry that was made in the Adangals. It is a question of wrong entry. A complaint has been made. Has any further enquiry been made? If after enquiry also that is confirmed, that is another matter.

Shri N.Ramachandra Reddy:-That is what the Collector says. He has enquired from the local revenue officials not from the local ryots and the revenue officials have inspected and they reiterated that it was cultivated.

శ్రీ జి. బాపనయ్య :—అధ్యక్షా, కొల్లేరు సరస్సునుంచి సముద్రములోకి ఉప్పునీరుద్వారా నీరు పోతుంది. Regular ఆయకట్టుద్వారా వెళ్ళినది కాదు. సముద్రములోకి వెళ్ళిన నీరు రైతులు ఉపయోగించుకొంటే, దానికి పర్మిషన్ లేదని పెనాల్టీ వేయడము ప్రభుత్వ విధానమా? దీనిని reconsider చేస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— కొల్లేరు ఇరిగేషన్ అంతా 'second crop' కి సంబంధించినది. ఆ నీరే ఉపయోగిస్తారా? ఏప్రియల్ నెలలో గోదావరి నీరు తీసుకొని తీరాలి అందువల్ల ఒక అప్లికేషను పెట్టుకొని చేసుకొంటే ఎప్పుడూ ఆక్షేపణ లేదు. ఎప్పుడయితే water scarcity వుంటుందో అప్పుడే వారు నీరు కావాలి, అప్లికేషన్సు లేకుండా చేస్తే సాధారణముగా పెనాల్టీలు వేస్తూవుంటారు. అందువల్ల అప్లికేషన్ పెట్టుకొని చేసుకొంటే ఇబ్బందివుండదు.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, కొల్లేరు భూములను గురించి ప్రభుత్వము నిర్దుష్టమైన విధానము చేపట్టినదని చెబుతున్నారు. అది ఏమిటో చెబుతారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఇంతకుముందు నేనుమనవి చేసినది. ఇప్పుడు సుబ్బారెడ్డిగారు మనవిచేసినది.

శ్రీ ఎన్. వెంకటస్వామి (పరుచూరు) :— నెలకు 4, 5 రోజులు గ్రామాలవెంట తిరిగి అక్కడున్న ఇబ్బందులమీద spot decisions ఇస్తామని చెబుతున్నారు. ఇది చేపర్సులో చూశాము. ఇది క్లిష్టమైన సమస్యగా పరిణమించినది. కాబట్టి మంత్రిగారు స్వయముగా వెళ్ళి చూసి spot decision ఇవ్వడానికి కృషి చేస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— నేను యిదివరకు తిరిగి వచ్చాను పైరు వున్నపుడు తిరిగివచ్చాను. పైరు లేనపుడు తిరిగివచ్చాను. ఇదివరకే చూశాను. ఆర్డరు చేసుకొన్న వ్యవహారమే.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :— అధ్యక్షా, water ఎప్పుడు వాడుకొనే రైతులకు చాల లేదని complaints వచ్చినవా? complaints ఇవ్వక పోతే నీటికి కొరతలేదని ప్రభుత్వానికి తెలుపుకదా!

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— పైరు పోయిందని మనవి చేశాను కదా.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— ఈ విషయములో ప్రభుత్వానికి నిర్దుష్టమైన పాలసీవుంది అన్నారు. ఒకరిపాలసీ ఒకరు చూపిస్తున్నారు తప్ప అసలు పాలసీ చెప్పండా వుంటున్నారు. కొంతకాలము ఒక సంవత్సరము ఇవ్వాలనే పాలసీ అవలంబించారు. దానివల్ల ప్రయోజనము లేదు అని, సకాలములో ఎవరైనా వ్యవసాయానికి పొలము కావాలని అడిగినపుడు lease యిచ్చేదానికి time ఎక్కువ అయిపోతున్నదని పెట్టుకొన్నదానికంటే time ఎక్కువ అయిపోవడంవల్ల unauthorised cultivation క్రింద వస్తున్నది. దానిని ఆలోచించి 3 సంవత్సరాలకు ఇద్దామని ఆలోచన వున్నదా ? 450 ఎకరాలు విషయములో lease కి ఎప్పుడు ఆడిగారు. Lease orders ఇస్తూ ఎప్పుడుపంపించారో చెబుతారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— Dates విషయంలో ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : — అధ్యక్షా, పంట పండలేదని మంత్రిగారు ఒప్పుకొన్నారు. పంట పండని భూముల పైన పెనాల్టీలు విధించడము న్యాయముకాదు. కనీసము social justice చేయాలనే కారణములో అయినా పెనాల్టీలు తీసి వేస్తారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— చట్టరీత్యా న్యాయము కాదని మనవి చేశాను. Compassionate grounds అంటే వేరే విషయము.

Houses in Karamchedu village

443—

* 848 (4048) Q—*Sri J. L N Chowdary* (*Chirala*)—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that poor peasants have purchased lands and constructed houses and cattle sheds in nearly 100 acres of wet lands in Karamchedu village in Baptla taluk;

(b) if so, since how long they have been dwelling there;

(c) whether it is a fact that the peasants or the Panchayat Board have requested the Collector Guntur to subdivide the area and write-off the kists levied on the wet land and avoid levying future kists;

(d) if so, the action taken by the Collector so far; and

(e) whether the Government order to write-off the Arrears of land revenue on those particular survey numbers and to include the lands in the village sites?

Sri N. Ramachandra Reddy:—(a) Several ryots both rich and poor have purchased lands and constructed houses and Cattle sheds in an extent nearly acres 118.60 of permanent wet lands of Karamchedu village.

(b) They have been dwelling there for the last ten years

(c) There was no such request or correspondence previously in the matter either from the dwellers of the locality or the village Panchayat.

(d) Does not arise.

(e) No such proposals are pending.

శ్రీ జె. యల్. యన్. చౌదరి:— అధ్యక్షా, ఇది 40 సంవత్సరాల నుంచి వున్న విషయము. వ్యవసాయము లేకపోయినా ఆ స్థలాలపైన నీటితీరువా వసూలును ఆరికట్టడానికి వున్న అభ్యంతరము ఏమిటి? ఆ arrears ని తీసివేయడానికి అభ్యంతరము ఏమిటి? (సి) కి జవాబు చెపుతూ రైతులనుంచి పంచాయితీ బోర్డు నుంచి ఏమీ పిటీషన్సు రాలేదని చెబుతున్నారు. పంచాయితీ తీర్మానాలున్నవి. అనేక పిటీషన్సు వున్నవి. కలెక్టరేట్‌లో ఏమి అవుతున్నదో విచారణ లేదు. ఇప్పుడైనా ఆ స్థలాలపైన నీటి తీరువారు తీసివేస్తారా?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి:— ఇప్పుడు వారు వేసిన ప్రశ్నకుబట్టి representation వచ్చినదని భావిస్తాము. దానిని అనుసరించి wet lands dry lands గా మార్చడానికి. Dry lands గా మార్చిన తరువాత Non-agri-

cultural Land Assessment Act ప్రకారము ముందుముందు శిస్తువిధించబడుతుంది. Wet rate విధించ బడదు. ఈ విషయమై చర్య తీసుకొనడానికి కలెక్టరుకు ఉత్తర్వులు చేయబడ్డాయి.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భువనగిరి):— అధ్యక్షా, మంత్రిగారు 10 సంవత్సరముల క్రిందట కట్టారని అంటున్నారు. గౌరవ సభ్యులు 40 సంవత్సరాలు అని అంటున్నారు. ఏదయినప్పటికి ఆక్కడ గ్రామస్తులు ఇళ్లుకట్టుకొన్నారు. వాటిని గ్రామ కంఠములో చేర్చడానికి ఆక్షేపణఏమి?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— అదే చేయిస్తామని మనవి చేశాను. ఇదివరకు అర్జీలులేవు అని సమాచారము. అర్జీలు వున్నవి అని వారు అంటున్నారు. అర్జీలు వున్నవి అని సమాచారము అయితే కలెక్టరునుంచి రాలేదు.

శ్రీ పి. సుబ్బయ్య:— ఇది చాలాచోట్లవుంది. దాని అంతటకు పంచాయితీ వారు హౌస్‌టాక్స్ వేశారు. రెవెన్యూవారు భూమి మీద పన్ను వేస్తున్నారు. ఈ విధంగా రెండు టాక్సులు మా తాలూకాలోకూడ వున్నాయి. పంచాయితీవారు కట్టిన ఇంటికి పన్ను వేస్తారు. గ్రామ పెత్తింగా మార్చలేదు కాబట్టి— రెవెన్యూ వారు పన్ను ఇవ్వాలని అంటున్నారు. ప్రభుత్వం దీనిగురించి ఆలోచించి హౌస్‌టాక్స్ వసూలుచేసి లాండ్ రెవిన్యూ లేకుండా చేస్తుందా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— మార్పించుకొంటే రెండు టాక్సులు పడవు.

శ్రీ వి. సత్యనారాయణ:— మంత్రిగారి సమాధానం విచిత్రంగా వుంది. మార్పించుకొంటే అని చెప్పారు. డెల్టా ఏరియా హౌస్ సైట్స్ ప్రాబ్లెమ్ ఎంత తీవ్రంగా వుందో మంత్రిగారికి తెలుసు. ప్రతి తాలూకాలో హౌస్‌సైట్స్ పెండింగ్‌లో వున్నాయి. గవర్నమెంటు శాంక్షన్ చేసి డబ్బుయిచ్చిన చోట కూడా ఇండ్లు కట్టుకొన్న తరువాత కూడా రెండు టాక్సులు చేస్తున్నారు. అందువల్ల వారే మార్పించుకోవాలని కాకుండా హౌస్ ప్రాబ్లెమ్‌ను గుర్తించి ఎంక్వైర్ చేసేటప్పుడు, ఇండ్ల స్థలాలుగా మార్చుకొన్న చోట లాండ్ టాక్స్ లేకుండా ఒక్క హౌస్‌టాక్స్ వుండే పాలసీని ప్రభుత్వం ఎందుకు లేకప్ చేయదు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— ఇదివరకు వున్న చట్టం ప్రకారం అలా చేశారు. చట్టంలో మార్పు వచ్చింది. నాన్ ఎగ్రికల్చరల్ ఎసెస్‌మెంట్ వేసే జరుగుతున్నది. ఇదివరకు వెట్ లాండ్ వుంటే వెట్ టాక్స్ వసూలు చేస్తారు. If

wet lands are used for other purposes, the other taxes will be levied. Services rendered for the village అంటే నాన్ ఎగ్రి కల్చరల్ ఎసెస్ మెంటు వేయరు. ఈ టాక్స్ మాత్రం వేస్తారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) :— సర్కార్ జిల్లాలలో అన్ని ప్రాంతాలలో ఇట్లాగేవుంది. రెవెన్యూ డిపార్టుమెంటు వారు గ్రామాలలో సర్వే చేయించి ఎక్కడెక్కడ ఇండ్లస్థలాలు వున్నాయో వాటిని విలేజ్ సైట్స్‌గా మార్చి స్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఇప్పుడు సర్వే జరుగుతున్నది. నాన్ ఎగ్రికల్చరల్ ఎసెస్‌మెంట్ యూక్ట వచ్చిన తరువాత అన్ని చోట్లా సర్వే జరుగుతున్నది. అది జరిగిన తరువాత దాని ప్రకారం పన్ను విధించబడుతుంది.

Sri Balakrishnayya (*Satyavedu*) :— Whether any action is taken by the Government to transfer the classification of wet land to house-sites. If so what is the stage of it.

Sri N. Ramachandra Reddy :— The aggrieved or the interested party may file an application and then only action will be taken.

శ్రీ జె. ఎల్. ఎన్. చౌదరి :— ఆ వసూలు చేసేది లాండ్‌లార్డు నుండి వసూలు చేయడానికి అంగీకరిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— లాండ్‌లార్డు వద్ద వసూలు చేస్తారు లాండ్‌లార్డు కన్వించనప్పుడు, వేరే డాక్యుమెంట్స్ లేనప్పుడు ఆక్యుపైయ్యర్ నుండి వసూలు చేస్తారు.

శ్రీ జి. బాపనయ్య :— మాగాణిగాని, సేద్యం చేయనిచోట ఇండ్లు వేసుకొన్న భాగాన్ని కలెక్టర్లు బోరంబాకుగా మార్చాలని ప్రభుత్వం కలెక్టర్లకు ఉత్తర్వులు పంపిస్తుందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఉత్తర్వులు అక్కరలేదు, ఇదివరకే ఆర్డర్స్ వున్నాయి. (On the application it will be done).

శ్రీ యం. పిచ్చయ్య :— 40 సంవత్సరాలనాడు పెద్ద భూస్వామి దగ్గర రైతు కొనుకొన్నాడు. కాని ఆతను కొన్నట్లుగా భూస్వామి రిజిష్టరు చేయడు. 40

సంవత్సరాలనుండి— ఇంట్లో వున్నాడని రికార్డువుంది కాబట్టి అతని పేర పట్టా ఇప్పించటానికి ప్రయత్నం చేస్తారా ?

Sri N. Ramachandra Reddy :— It is a private transaction between the landlord and a purchaser and they will have to decide about it. The aggrieved party can go to the court for settling the matter. The Government suo motto does not interfere in such matters.

Breaches to the Road in Srirangapur

444—

* 82 (2400) Q—*Sri K. Rangadas*(*Kollapur*) :—Will the hon. Minister for Public Works be pleased to state:

(a) the annual amount of expenditure being incurred towards the Public Works Department road in Srirangapur which is being laid in every summer and washed away during rainy season by the water flowing through the sluice of the Srirangapur tank which is adjacent to the said road;

(b) the reason why causeway has not been constructed by laying cement pipes at the place where the road is being washed way; and

(c) whether the same will be done at least now ?

The Minister for Public Works (*Sri A. C. Subbareddy*) (a) The total expenditure incurred in January, 1962 on the breached portion of road in Mile 14/1 was Rs. 545. There was no expenditure at this place during the subsequent years.

(b) Due to paucity of funds.

(c) Yes, Sir. The work may be completed soon.

Nizam's Palaces

445—

* 97 (2575) Q—*Sri Tenneti Viswanadham*:—Will the hon. Minister for Public Works be pleased to state :

(a) what are all the buildings which are in the premises of Nizam's Palaces and which were built at the cots of Hyderabad Government ;

(b) what is their cost; and

(c) what steps have been taken to get back the cost of such buildings?

Sri A. C. Subba Reddy:—(a) No buildings were constructed in the premises of Nizam's Palaces at the cost of Hyderabad Government.

(b) and (c) Do not arise.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—Public Accounts Committeeలో ఈ విషయం చర్చకు వచ్చింది. ఆఫీసర్స్ కాస్టు వుంది. ఇంకోసారి ఎంక్వయిరీ చేయించండి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఎంక్వయిరీ చేయించమంటే చేయిస్తాను కాని నైజాం గవర్న్‌మెంటులో ఏమి జరిగిందో— కానీ ఇప్పుడు ఎక్కడా ఖర్చుపెట్టినట్లు రికార్డులో లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—Maintenance Staff వుంది. విచారించండి.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—విచారించమంటే విచారిస్తాను. చీఫ్ ఇంజనీర్, బిల్డింగ్స్ మనం ఏమీ ఖర్చు పెట్టలేదు, ఇది ఎగైజ్ కాదు అని నోట్ వ్రాశారు. Any way, I will enquire.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— సెక్రటరీ ఛాంబర్, దర్బార్ హాల్ట్, మొగలాయి దర్బార్, సెక్యూరిటి ఆఫీసు, గార్డ్ రూమ్, ఫలక్‌నామా పాలెస్, ఆగత్ పూరా పెవిలియన్ ఇవన్నీ వున్నాయి. ఇవన్నీ మొట్ట మొదటి గవర్న్‌మెంటు ఎక్కౌంటు నుండే ఖర్చు చేశారు. మనవారు అశ్రద్ధగా వుండటం వల్ల వారు మైన్

కెనెక్స్ చూసుకున్నారు. మేజర్ కాపిటల్ ఇన్ వెస్టుమెంటు గవర్న్ మెంటు ఖర్చు నుండి వచ్చింది. ఇప్పుడు మైన్ టెనెన్స్ వారు చూసుకొంటూ మాదని అంటున్నారు. ఫలక్ నామా విషయంలో తగాదా వచ్చింది. హైకోర్టులో కొన్నాళ్ళు వుండి. కొన్నాళ్ళు చీఫ్ సెక్రటరీ చేతుల్లో వుంది. తరువాత ఏమి అయిందో మాకు తెలియదు. మైన్ టెనెన్స్ కారణంగా చాలా ప్రాపర్టీలు మావే అని వారు claim చేస్తున్నారు. వీటన్నింటిని గవర్న్ మెంటు reclaim చేసి తమ పొజిషన్‌లోకి తీసుకొంటుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— గవర్న్ మెంటు ఖర్చు చేసింది అంటూ కొత్త విషయాలు చెబుతున్నారు. విచారణ చేద్దాము, But any way I will enquire దానిపైన కేంద్రప్రభుత్వంవారు ఏమి గవర్న్ మెంటు ప్రాపర్టీ, ఏవి వారి ప్రాపర్టీ డిసైడ్ చేశారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— చేసినవాటిలో డిస్ప్యూట్ వుంది. ఉదాహరణకు ఫలక్‌నామా పాలెస్ కొంతకాలం చీఫ్ సెక్రటరీ స్వాధీనంలో వుంది. తరువాత ఏమయిందో మాకు తెలియదు. గవర్న్ మెంటు లెక్కలలో వున్నవే చెబుతున్నాను. మైన్ టెనెన్స్ మేము చేస్తున్నాము కాబట్టి మావి అవి వారు claim చేస్తున్నవాటిగురించి చెబుతున్నాను. మీరు చెప్పింది కరక్టే. ఒకసారి లిస్టు యిచ్చి తరువాత ఇంకో లిస్టు ఇచ్చారు. వాటిలో డిస్ప్యూట్ వచ్చింది. మేము మైన్ టెయిన్ చేస్తున్నాము కనుక మావి అని claim చేస్తున్నారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—రికార్డులో దమ్మిడీ చానిమీద ప్రభుత్వం ఖర్చు పెట్టినట్లు లేదు. వారు ఫలక్‌నామా పాలెస్ చీఫ్ సెక్రటరీ చేతుల్లో వుందని చెప్పారు. ఏదో కొత్త విషయం చెబుతున్నారు. ఇదేమీ నా రికార్డులో లేదు. విచారిద్దాము.

శ్రీ తెన్నేటి విశ్వనాధం :—అధ్యక్షా, నా ప్రశ్నలోనే —

What are all the buildings which are in the premises of Nizam's Palace and which were built at the cost of Hyderabad Government.

(b) what is their cost ; and

(c) what steps have been taken to get back the cost of such buildings ? అని అడిగాను.

Mr. Speaker:— At the time of merger all the rulers were asked to furnish a list of property to the Central Government. Then all the rulers furnished a list of the properties, particularly buildings.

(Pause)

I think that is final. This took place in 1948 or 1949

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— 1962వ సంవత్సరం ఆడిట్ రిపోర్టులో మంత్రిగారు చూస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— నా రికార్డులో దమ్మిడికూడా అక్కడ ఖర్చు పెట్టినట్లు లేదు. హైదరాబాదు గవర్నమెంటు ఏదో ఖర్చు పెట్టిందని చెబుతున్నారు. కొన్నిగా వుంది. విచారణ చేస్తానని చెబుతున్నాను. Any way I will enquire.

Sri Tenneti Viswanatham:—What are all the buildings which are in the primisses of the Nizam Palaces and which were built at the cost of the Hyderabad Government.

Sri A. C. Subba Reddy:—As far as the records in the Government no pie was spent either for repairs or for construction of the buildings.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, అది ఫాక్టు. కాని ప్రాపర్టీ ఏమన్నా గవర్నమెంటు ప్రాపర్టీ. అందుచేత దానితోపాటుగా మనకు వచ్చింది. కాని మనం దానిని మెయిన్ టెయిన్ చేయకపోతే వాళ్లు మెయిన్ టెయిన్స్ చేసుకొని ఇదిమాది అంటున్నారు. అది అట్లాఉండగా ఇందాక వారు ఫలక్‌నుమా మాది అని చెబుతున్నారు. ఫలక్‌నూమా సంగతి తగాదా వచ్చి చీఫ్ సెక్రటరీ స్వాధీనంలో ఉంది. ఫలక్‌నుమా సంగతి చెబుతున్నాను. సంజీవరెడ్డిగారి ఇంట్లో మాకేజి అయినప్పుడు మేము అంతా వెళ్లుతాము అంటే అది మన చేతిలో ఉన్నదయ్యా వెళ్ళిరండి అని చెప్పారు. చీఫ్ సెక్రటరీ పర్మిషన్‌తో మేము వెళ్ళి వచ్చాముకూడా. ఆ తరువాత దానిని restrict చేశారు, అది వేరే కారణం. అందుచేత అది మన చేతిలో ఉంది. ఏది ఏమైనదీ తరువాత మాకు తెలియలేదు. గవర్నమెంటు claim చేసినది. గవర్నమెంటు చేతిలో అధికారం ఉంది. అందుచేత వారు చెప్పిన పాయింటు, మా పాయింట్ కూడా. మనకు మెయింటినెన్సుకు డబ్బిస్తే ఖర్చుచేయ

నందువల్ల వాళ్ళు మెయిన్ టినెన్స్ చేసి ఇదిమాది అంటున్నారు. కాని ప్రాపర్టి మన లిస్టులో ఉంది. అది మాత్రం చూడాలని చెబుతున్నాను. ఫలక్‌నూమా విషయం ఏమైనది ఒకసారి చెప్పమని కోరుతున్నాను.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి:— మన లిస్టులో ఎక్కడా లేదండి. ఆది ఫలక్‌నూమా గురించి వీరు చెబుతున్నారు. సంజీవరెడ్డిగారి ఇంటిలో పెండ్లి అయినప్పుడు — అంతకుముందుకూడ నేను పోవాలని వారి పి. ఎ. రెడ్డిగారి పర్మిషన్ తెప్పించుకొని వెళ్ళినాను. అందువల్ల వీరు ఏదో కొత్త కథ చెబుతున్నారు. ఇది అంతా విచారించి ఏదైనా ఉంటే, ప్రభుత్వానిది, ప్రజలది ప్రాపర్టీ ఉంటే పోగొట్టడానికి ఎప్పుడూకూడ ఇష్టం లేదు మాకు. తప్పకుండా దానిని రాబట్టడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— నేను కథ చెబుతున్నాను అంటున్నారు. అది చాల పొరబాటు అండి, అది ఫాక్ట్. ఎందుచేతనంటే ఇక్కడ ఎసెంబ్లీ మెంబర్లము అంతాకూడాను సంజీవరెడ్డిగారు చెప్పిన తరువాత చీఫ్ సెక్రటరీ గారి పర్మిషన్‌తో వెళ్ళాము— ఆబ్‌జక్ట్ చేయడానికి చర్య తీసుకోకుండా.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఒకవేళ చీఫ్ సెక్రటరి వాళ్ళ పర్సనల్ సెక్రటరీకి రాసి తెప్పించి ఉండవచ్చు.

Sri Vavilala Gopalakrishnayya:—No.

Mr. Speaker :— He is furnishing some information Please take it and make enquires about it.

Road Between Koilsagar and Nellikonda:

446—

* 316 (4250) Q—*Sri K. Govindarao* (*Put by Sri M. Pitchayya*):—Will the hon. Minister for Public Works be pleased to state :

(a) the year n which the construction of the road between Koilsagar and Nellikonda, Mahbubnagar District was started;

(b) whether the same has been completed ;

(c) the name of the contractor; and

(d) what is the estimated amount for this road ?

Sri A. C. Subba Reddy :(a) This development road is 14 1/2 miles. The first reach comprising from M/1 to M/7 was taken up in April, 1961 and the second reach from M/8 to 14/4 was takes up in May, 1956.

(b) The Second reaeh was completed in 1960 and the earth work for the first reach was completed and the cross drainage works are in progress.

(c) Bharat Sevak Samaj.

(d) Rs. 3.80 lakhs.

శ్రీ ఎమ్. పిచ్చయ్య :— అధ్యక్ష మహాశయా, ఇప్పుడు ఈ కాంట్రాక్ట్స్ ఏ ఇచ్చినటువంటి రోడ్సు బ్రిడ్జెస్ ఎప్పుడు పూర్తిఅయినాయో వారు చెబుతున్నారు. భారత సేవక్ సమాజ్ క 10 సంవత్సరములనాడు ఇచ్చినట్లు ఈ 10 సంవత్సరాలనుంచి ఈ వర్క్ సాగకుండా రీసెంట్ గానే పూర్తి చేయడానికి కారణం ఏమిటో తెలియ జేస్తారా ? 10 ఈయర్స్ బార్ దండి ఇది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— అవునండి. 1955 లో ఇచ్చినది. 60 లో కంప్లీట్ అయినది. అందువల్ల ఏమి అంత పెద్ద ఆలస్యంకాదు.

Repairs to Bokecheruvu

447—

*372 (4513) Q–*Sri K. Lakshminarasimharao* (*Yellandu*) Will the hon Minister for Public Works be pleased to state

(a) whether it is a fact that the water is leaking from Bokecheruvu in Kamalapuram village, Jagthiyal taluk for the last two years; and

(b) if so, the action taken for repairing the said tank ?

Sri A. C. Subba Reddy:

(a) Yes, Sir.

(b) An estimate is being prepared and action is on hand to carry out immediate repairs to the tank.

Bridge near Madhavaram:

448—

*437 (4962) Q—*Sri P. O. Satyanarayana Raju* (*Kosigi*) Will the hon. Minister for Public works be pleased to state:

(a) whether there are proposals before the Government to construct a low level bridge over river Tungabhadra near Madhavaram, Adoni Taluk. Kurnool District;

(b) if so, whether estimates have been prepared;

(c) what is the estimated expenditure therefor?

Sri A. C. Subba Reddy:

(a) No, Sir.

(b) and (c) Do not arise.

Electricity Worksers' Strike

449—

* 439 (4967) *Q—Sarvasri G. C. Kondiah,* (*Nellore*) *S. Jagannaham* (*Narasannapeta*) *and N. Venkataswamy*:—Will the hon. Minister for Public Works be pleased to state:

(a) whether it is a fact that the Electricity workers went on strike since 25-4-64 and, if so, what are the reasons;

(b) whether Government have made any alternative arrangements for the supply of electricity during strike period; and

(c) what is the loss to the Government on account of this strike ?

Sri A. C. Subba Reddy: (a) The Electricity workers went on strike for two days on 25-4-64 and 26-4-64 as a

protest against the alleged non redressal of some of their grievances, such as merger of D. A. with pay, payment of increased D. A. etc.

(b) Yes, Sir.

(c) No loss has been reported except theft of some rolls of alluminium tape from Gunadala Stores in Krishna district.

శ్రీ జి. సి. కొండయ్య :— ఏ కారణంచేత సమ్మె చేశారు; ఆ కారణాలు పరిశీలించి పరిష్కారం చేశారాండి ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇంకా కాలేదండి. స్ట్రయిక్ చేయగానే ఆ కారణములు పరిశీలించాము. దీనిలో financial implications ఉన్నవి. వాటిని Finance Department పరిశీలిస్తున్నది. అందులో సుందరయ్యగారు నిన్ననే కొన్ని ప్రశ్నలు యిచ్చి విచారించాలని ఒక మీటింగ్ పెట్టాలని చెప్పారు అందువల్ల ఈ 19వ తారీకు నేను నా సెక్రటరీలు, ఇంజనీర్లు, పైనాన్సు సెక్రటరీ అందరం కలసి దానినిగురించి పూర్తిగా ఋణంగా ఆలోచిస్తాము.

శ్రీ ఎన్. వెంకటస్వామి :— మెయిన్‌గా వాళ్ళ గ్రీవెన్సెస్ Electricity Board అని వేరే పెట్టినందువల్ల గవర్నమెంటు ఇచ్చే జీతాలకంటే చాల తక్కువ ఇస్తున్నారు. అది వాళ్ళ మెయిన్ డిమాండు. అందువల్ల దానిని దృష్టిలో పెట్టుకొని రేపు జరగబోయే కాన్ఫరెన్స్‌లో ఆలోచించబోతున్నారాండి ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— బోర్డు ఉంది. వాళ్ళ finances permit చేయాలి కదా ? వాళ్ళ finances permit చేయకుండా మనం ఒత్తిడి చేసినా మంటే తప్పకుండా వాళ్ళకు కొంత లాస్ గవర్నమెంటు ఇచ్చే పద్ధతి ..... మాకు ఏమి ఆక్షేపణ లేదు.

శ్రీ పిల్ల లమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) :— అధ్యక్షా, సమ్మె పరిష్కారం కావడానికి చీఫ్ ఇంజనీర్ ఎలెక్ట్రిసిటీ బోర్డు ప్రెసిడెంట్, స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు వాళ్ళు ఇద్దరూ కూడ అక్కడ యూనియన్ ప్రతినిధులకు పీటిని సానుభూతితో పరిష్కారం చేస్తామని చెప్పి ఒక నెల రోజులలో వాటిని సమాధానం చెబుతామని పరిష్కారం చేస్తామని, పి. డబ్లు. డి. మినిస్టర్‌గారు హామీ ఇచ్చిన మాట వాస్తవమేనా ; అది నెలరోజులలో ఎందువల్ల జరగలేదు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—వాళ్ళు హామీ ఇచ్చినది నాకు తెలియదు కాని నేను మట్టుకు ఇచ్చినది నిజం. దానికోసం చాల కష్టపడి ప్రయత్నం చేస్తున్నాము, ఇంకా నేను సక్సీడ్ కాలేదు. ఏదో వాళ్ళు బీదలు పనిచేస్తున్నారు; వాళ్ళకు కొంత సహాయం చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ఏదో ఒకటి చెప్పడానికి, నో అని చెప్పడానికి భలే సులభం; ఒక నెల దానికి అక్కర లేదు. ఎస్. చెప్పించడానికి ప్రయత్నం చేస్తున్నా. వీలైతే సక్సీడ్ కావచ్చు. లేకపోతే సక్సీడ్ కాకుండా ఉండడానికి వీలున్నది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :— అధ్యక్షా, ఇటీవల పత్రికలలో ఒక విషయం పడింది. సౌత్ ఇండియా గ్రిడ్ ఏర్పాటు చేసినట్లు, ఒక బోర్డు ఏర్పాటు చేసినట్లు, దానికి జె. వి. నరసింగరావుగారు అధ్యక్షులుగా ఉన్నట్లు. ఇప్పుడు మన బోర్డు ఏమౌతుంది ? ఒక బోర్డు పెట్టినట్లయితే ఈ వర్కర్సుకు సంబంధించి ఏమైనా ఇవ్వవలసి వచ్చేటట్లయితే ఎవరు ఇవ్వాలి ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— అధ్యక్షా, ఒకే గ్రిడ్ రాదండి. గ్రిడ్‌కు సంబంధించినంతమట్టుకు ఆది ఎడ్వయిజరీ బోర్డు. ప్రతి రాష్ట్రానికి ఏ రాష్ట్రానికి కావలసిన బోర్డు దానికి చేరి ఉండాలి. దానికి దీనికి సంబంధం లేదు. That is only an advisory body.

Repairs to tanks in Yadamani village.

450—

*513-A (2327) Q.— *Sri C. D. Naidu* (*Chittoor*) :— Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether the silt has been removed from Perumalla Cheruvu and Kotha Cheruvu near Yadamani village, Chittoor Taluk and District ;

(b) if not, the reasons therefor ; and

(c) whether any representation to this effect was sent to the Government by the ryots of that locality ?

The Minister for Panchayat Raj (*Sri M. N. Lakshminarasayya* :—(a) No, Sir.

(b The expenditure exceeds the yardstick of 20 times annual assessment and there is also no scope to deposit the silt.

(c) No, Sir.

శ్రీ సి. డి. నాయుడు :—అధ్యక్షా, చాల చిన్న సమస్య. రెండు చెరువులనుంచి సిల్టు తీయనిదానివల్ల ఎందరో రైతులు ఎన్నో ఎకరాల వ్యవసాయం చేయడానికి వీలులేదు. ఇటువంటి చిన్న సమస్యను ఇన్ని సంవత్సరములుగా పెండింగ్‌లో పెట్టడంకన్న తక్షణం చేసినచో చాలమంది రైతులు బాగుపడతారని, వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుందనే విషయాన్నిగురించి తక్షణం చేస్తారా ?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:—ఈ రెండు చెరువులయొక్క రిపైర్సు అయినాయి. పెరుమాళ్ళ చెరువుకురు. 7470 లు, కొత్త చెరువుకు రు. 6000లు ఖర్చు పెట్టినారు. ఇప్పుడుకూడ రిపెయిర్సు కావాలని జిల్లా పరిషత్తు సెక్రటరీగారు చెప్పినారు. ఏ రిపేర్సు అంటే బండ్, స్లూయిస్, వయిర్ ఇవన్నీ రిపేర్ కావాలని. సిల్టు తీసే అవసరం లేదు ఇప్పుడు. ఈ రిపెయిర్సు కావాలని జిల్లా పరిషత్తు సెక్రటరీ గారు చెప్పినారు. కనుక ఈ సంవత్సరంలో తీసుకుంటున్నాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— మన రాష్ట్రంలో చాల చెరువులు పురాతనంవి అవడంవల్ల సిల్టుతో పూడిపోతున్నాయి. వాటన్నిటి silt clearance చేయనిదే వాటిపైన సాగును లోకలైజ్ చేయడం సాధ్యం కాదు కనుక మైనారులో కేంద్రప్రభుత్వం ఒక స్కీమును అమలు జరుపుతున్నట్లు ప్రభుత్వానికి తెలుసునా ? ఆ స్కీమును మన రాష్ట్రానికికూడ విస్తరింపచేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా ?

Sri M. N. Kakshminarasayya :— Separate question; Sir.

Transfer of Porambokes to Panchayats

451—

* 515 (2396) Q.—*Sri P. Gunnayya(Kohturu)* :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) the steps taken by the Government for the transfer of poramboke lands, orchards, tanks etc., to the minor and major Panchayats in Srikakulam and Visakhapatnam Districts ;

(b) the Districtwise number of Panchayats to which the Government lands like porambokes etc., have been transferred in the said Districts ; and

(c) whether a copy of the Government Order issued pertaining to the transter of the Government poramboke lands and unreserved forests to the village Panchayats be placed on the Table ot the House ?

Sri M. N. Lakshminarasayya :—(a) Instructions have been issued to the Board of Revenue to see that all Collectors hand over the porambokes to Panchayats and that they publish the lists of porambokes transferred to Panchayats.

(b) Srikakulam: 797
Visakhapatnam 790

(c) Yes. A copy of Government Memo. 2695/Pts III/60-1, dated 19-7-1962 is placed on the Table of the House.

Paper laid on the Table af the House.

Copy of Government Memo No. 2695/Pts. III/60-1, Dt. 19—7—64 of Planning and Local Administration Department, A. P., Hyderabad, addressed to the Board of Revenue, A. P., Hyderabad.

Sub :—Panchayat-Control over tanks and Porambokes- Difficulties experienced by Panchayats in terms of Madras Village Panchayats and Gram Panchayats Acts- Action taken by the Collectors- Report- Regarding.

Ref :—Extracts from the Proceedings of the District Collectors Conference held on 7th April, 1960 in the Jublee Hall, Public Gradens, Hyderabad.

A copy of the reference cited is communicated to the Board of Revenue and it is requested to circularise the contents therein to all the Collectors and submit a consolidated report of the action taken by the Collectors in the matter.

Extracts from the proceedings of the District Collectors' conference held on 7th April, 1960 in the Jubilee Hall, Public Gardens, Hyderabad.

Both the Minister for Planning and the Minister for Finance and Law expressed the view that Panchayats have been experiencing difficulties in exercising control over takns. porambokes, etc., in terms of the Madras village Panchayat Act and the Hyderabad village Panchayat Act in force and that despite numerous Conferences and decisions, the position has not improved. They said that it was time that Collectors took serious notice of the disability to which Panchayats are put and publish in the District Gazette lists of porambokes, unassessed waste lands and tanks over which each Panchayat in the District has control that the Panchayats, the public and the departments of Government know who exercises control and over what particular items.

శ్రీ పి. గున్నయ్య :— ఇది కొగితాలలో మటుకు ఉన్నదిగాని గ్రామ పంచాయతీలకు మట్టుకు చాలా తక్కువగా. ఈ పోరంబోకులు అప్పజెప్పినారు. మూడు వంతులు పంచాయిలకేమో ఇంకా అప్పప్పలేదు. అందువల్ల, ప్రభుత్వము జారీ చేసినటువంటి orderను ఇంకా బాగా అమలు జరిపి పంచాయితీలకు పోరంబోకులు యిచ్చే ఏర్పాటు చేస్తారా ?

డా. ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— నిన్న గౌరవ సభ్యులు విశ్వనాథం గారు అడిగిన ప్రశ్నకూడా ఇదే. అవి hand over చేయబోతున్నామని clearగా instructions ఇచ్చినామని నిన్న చెప్పాను.

Gajapatinagaram Panchayat

452—

*689 (4928) Q.—*Sri G. Sri G. Suryanarayana (Put by Sri P. Gunnayya)* :—Will the hon. Minister for Panchayat Raj be pleased to state :

(a) whether the Government are in receipt of the report of the Officers of the Panchayat Raj Department alleging that the funds of the Gajapathinagaram Panchayat Visakhapatnam district have been temporarily misappropriated during 1961-62 ;

(b) if so, the amount misappropriated ; and

(c) the action taken by the Government thereon ?

Sri M. N. Lashminarasayya :—(a) No, Sir.

(b) Does not arise.

(c) Does not arise,

Fishery Schemes

453—

* 463 Q—*Sri P. Rajagopala Naidu* :—Will the hon. Minister for Agriculture be pleased to state ;

(a) whether any fishery schemes were started for the benefit of the Schedule Tribes during 1963-64 ; and

(b) if so, the places where they have been started ?

[*The Minister for Public works deputised the Minister for Agriculture and answered the questions*]

Sri A. C. Subba Reddy :— (a) The answer is in the affirmative.

(b) A list of blocks where the scheme is implimented, is placed on the Table of the House.

PAPERS PLACED ON THE TABLE OF THE HOUSE

List of Blocks and Places in which Fishery Schemes for the Benefit of Scheduled Tribes are under Implementation During 1963-64

SRIKAKULAM DISTRICT

1. Sethampeta
2. Bhadragiri
3. Pachipenta

VISAKHAPATNAM DISTRICT

4. Chintapally
5. Kalagadda
6. Araku
7. Paderu
8. Gangarajamadgole.
9. Anantagiri
10. Gamparayi
11. Koyyuru.

EAST GODAVARI DISTRICT.

12. Addateegala
13. Romu Chodavaram
14. Rayavomangi
15. Devipatnam.

WEST GODAVARY DISTRICT.

16. Polavaram
17. Buttayugudem

KHAMMAM DISTRICT

18. Ashwaraopet
19. Suddimalla
20. Bhadrachalam
21. Borgampahad

22. Kunavaram
23. Vararama chandrapuram

MAHABOOBNAGAR DISTRICT

24. Mananur

ADILABAD DISTRICT

25. Utnoor (Multipurpose Block)

WARANGAL DISTRICT

27. Narasmpet (Multipurpose Block)

NELLORE DISTRICT

28. Pulicat Lake area.

Sivarama Fishermen Co-operative Society Eleswaram

454—

* 1029 Q.— *Sri G. C. Kondaiah* :— Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether the licence given to the Sivarama Fishermen Co-operative Society, Eleswaram, East Godavary District, by the Fisheries Department for fishing in the Thimmaraju Tank has been cancelled by the Government; and

(b) if so, the reasons therefor ?

Sri A. C. Subba Reddy :-(a) The answer is in the negative

(b) Does not arise.

శ్రీ జి. సి. కొండయ్య :—నాకు ఆక్కడనుంచి ఆ సంఘంవారికే వ్రాసింది వీమంటే, వాళ్ళకు ఇచ్చిన licencesను cancel చేసి private వారికి ఇచ్చారని. కనుక మంత్రిగారు అది తిరిగి విచారిస్తారా అని ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఇవ్వలేదండి. మొట్టమొదట ఆ సొసైటీవారు 6,400కు ఇవ్వాలని పెట్టినారు. ఆ తరువాత ఎవరో private individual 23 వేలు ఇస్తాము, ఇస్తారా అని అడిగినప్పుడు వాళ్ళు ఇవ్వనప్పుడు, వేలం పెట్టినప్పుడు

23 వేలకు పాడిన private individualకు వచ్చింది. Private individual పాడిన తరువాత, ఈ సొసైటీవారు వచ్చి అడిగినప్పుడు, three yearsకు వాళ్ళకు 73 నుంచి 75 వరకు 23,000 రూపాయలకు వాళ్ళకు leasesకు ఇవ్వడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ Co-operative Societyకు contracts ఇచ్చే విషయంలో నడుము private వాళ్ళు ఏమి చేస్తారంటే, అది పడిపోయేంతవరకు highest bid పెట్టి ఆ పోటీలో వాళ్ళు నిలవకుండా పోతే వీళ్ళకు ఇవ్వకుండా ఉండేది, ఆ తరువాత వీళ్ళకు చివరకు ఆ ధరకే మీరు తీసుకోమనడం, ఇది Co-operative Societiesకు, బీద జనానికి ఉపయోగ పడేటట్లుగా లేదని, నడుము speculators దీనిని పడగొట్టాలని ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Co-operative Societiesకు ఇవ్వవలసినదే. అయితే 23 వేలకు, 6 వేలకు చాల difference ఉన్నదనేదే. ఆటువంటి difference ఉండినప్పుడు, ఏదో bid పెట్టిన తరువాత, societiesకు అయితే 5 percent less ఇవ్వాలని ఒక Rule ఉన్నట్లుగా నాకు తెలుసు. అందువల్ల Co-operative Societiesకు ఎప్పుడైనా సరే ఒక five per cent తగ్గించి వాటికి ఇస్తే బాగుంటుందనే. కాని, ఏదో 23 వేలు చేసేదానిని 6 వేలకు చేసి co-operative societiesకు ఇవ్వమంటే అంత బాగుండదేమో అని అనుకొంటాను

Peacocks

455—

* 1193 Q.—*Sri A. Sasveswara Rao* :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether there is any law prohibiting the Killing of peacocks in the State ;

(b) if so. the reported violations of such law during the last two years ; and

(c) what are the measures that are in existence to protect the Peacocks in our State ?

Sri A. C. Subba Reddy :—(a) :- Yes, Sir.

(b) No specific instances of violations have been brought to the notice of the Government during the last two years ;

(c) (i) All the forests including Reserved and unreserved lands in the State have been closed for shooting from the year 1961.

(ii) The Peacok has been declared as a National Bird of India and the Forest Officers have been instructed to take action to protect the same from persecution ; and

(iii) Action is being taken to issue a notfication under Section 3 of the Wild Birds and Animals Protection Act, 1912, declaring the whole year to be close time for Peacock in the State.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— ఇప్పుడు, ఈ చట్టము పాత చట్టమే అనుకోండి. అది ఎందాల పక్షిగా భారత ప్రభుత్వము గుర్తించిన తరువాత, దీనికి ఒక national status వచ్చిన తరువాత ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొమ్మని, జాగ్రత్తలు తీసుకొమ్మని instructions ఇవ్వడంగాని లేకపోతే పాత Actకు amendment తీసుకు రావడంగాని ఏమైన ఉన్నదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇంతకముందునుంచే ఇది ఉన్నదండి. ఇది 61 నుంచే, మన ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి నంతవరకు సంవత్సరం పొడుగునా ఇది వర్తిస్తుంది. ఈ peacock అనే పక్షిని కాల్చకూడదు అని instructions ఉన్నాయి. ఇక్కడ తెలంగాణాలో మట్టుకు, ఒక licenceతో, 1st June నుంచి 30th September వరకు కాల్చవచ్చునని తక్కినప్పుడు కాల్చకూడదని licenceతో conditions ఉన్నాయి. అది తీసేయడానికి ఈ అసెంబ్లీ ముందుకు త్వరగా ఒక amendment తీసుకొని వస్తాము.

Forest Lands

456—

* 987 (4773) *Q.—Sri P. Shyam Sundara Rao (Put by Sri M. Pitchayya)* :–Will the hon. Minister for Agricutture be pleased to state :

(a) the extent of the land declared as forest land in the villages of Vempa, Muthyalapalli and perupalem etc., in Narasampuram taluk, West Godavari District under cultivation ; and

(b) whether pattas will be given to the said land by declaring the same as cultivable ?

Sri A. C. Subba Reddy :—(a) The extent of land declared as Upputeru Block I Reserve Forest in the three villages is 1297 acres and no part of it is under cultivation.

(b) Under the existing police Reserve Forest lands are unassignable and as such the question of granting pattas in the said land does not arise.

శ్రీ ఎం. పిచ్చయ్య :—ఇప్పుడు disafforest చేశారనుకోండి. ఏదైనా సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు లాంటివి పెట్టి local labourకు ఏమైనా employment కలుగజేయ వచ్చునా కదా అండి ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— కలుగజేయవచ్చు. ఎక్కడైనా చేయడానికి వీలుంటే చేస్తారు. ఇప్పటికే మనకు forests తక్కువ. కాబట్టి disafforest చేయడం మంచిది కాదు. అందులో ఉప్పుటేరు blockలో మళ్ళీ కొల్లేరు system క్రింద ఇది ఉంటుంది. అందువల్ల ఇది కొంత ఆలోచించవలసిన విషయమే.

Sheep Farms

457—

*989 (4777) *Q.—Sri K. Appala Naidu (Revidi)* :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether any schemes have been preapared by the Government to increase sheep for the woollen clothes, development of agriculture, and Food production in Andhra Pradesh; and

(b) if the so, details of the said schemes ?

Sri A. C. Subba Reddy :—(a) Yes, Sir,

(b) 1. Establishment of sheep and wool extension contres at Siddipuram Mahadevapalli of Ananthapur District.

2. Strengthening of sheep Farms at Penukonda and Mahabubnagar

3. Strengthening of Wool Technological Laboratory at Rajendranagar.

4. Strengthening of 10 sheep and wool extension centres at Mahabubnagar, Bijinepalli. Hukanoor, Eligade, Karijmnagar, Pampanoor, Narijagulapalli, Nagireddipalli, Chevella and Dhanwada

5. Establishment of sheep farm at Panukonda.

6. Establishment of sheep farm in wool Technological laboratory at Rajendranagar.

7. Establishment of 22 sheep and wool Extension centres in the State.

శ్రీ జి. మల్లారెడ్డి (సుల్తానాబాద్) :— ఈ ఉన్ని పరిశ్రమ అభివృద్ధి చేయాలి అనే ఉద్దేశంలో మన దగ్గర బికనీర్ sheep జాతిని పెంపొందించ చేస్తు న్నారు. అయితే మొత్తము sheep జాతిలో ఇది ఎంత percentage వచ్చిం దండి ఇప్పుడు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఈ బికనీరు గొర్రెలు పెంచుతున్నారు. ఇది సాధారణంగా ఈ పల్లెటూళ్ళలో, ఎక్కడైతే ఈ గొర్రెలు బాగ్గా ఉన్నాయో, అక్కడ ఇచ్చి దానిని develop చేయాలని అందువల్ల అంత లోపలే ఎంత అయిం దనే దానికి ఇంకా statistics లేవండి.

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్టూరు) :—మీరుచదివిన schemesలో administrationకు సంబంధించినటువంటి ఖర్చు ఎంత ? మీరు ఆ schemes developmentకు గాను చేసినటువంటి plans వాటికి సంబంధించిన ఖర్చు ఎంత ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—Administration ఖర్చు నేను చెప్పలేను. అక్కడ ఒక్కొక్క Executive Centreలో ఒక Veterinary Officer ఒక Livestock Inspector, మరి ఇద్దరు గొర్రెలు మేపేవాళ్ళు ఉంటారు. తరువాత 1964-65లో 22 వేల రూపాయలు ఈ బికనీరు sheepsను కొనుక్కొని వచ్చి ఆ speciesను develop చేయడానికి ఖర్చు పెట్టబడుతుంది.

శ్రీ టి. నాగిరెడ్డి :—మీరు చదివిన schemesలో అనంతపురం జిల్లాకు సంబంధించిన రెండు schemes చదివారు. అసలు వాటిలో ఉన్నటువంటి establishment ఎంత ? వాళ్ళు ఈ sheep developmentకు గాను ప్రత్యేకంగా పెట్టినటువంటి ఖర్చుఎంత ? Two instances ఇవ్వగలుగుతారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— Seaprate question వేస్తే చెబుతాను.

శ్రీ ఎం. పిచ్చయ్య :— మీరు ఈ ప్రయోగాలను Agency ప్రాంతాలలో చేస్తే, ఇంకా ఎక్కువ గొర్రెలు బాగా పెరిగేదానికి, ఇంత ఎక్కువ గొర్రె ఉన్ని పెరిగే అవకాశం ఉంటుంది. కనుక అక్కడేమైనా ఈ ప్రయోగాలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇప్పుడు ఎక్కడెక్కడ గొర్రెలు ఉన్నాయో, అక్కడ వాటిని develop చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అక్కడ develop చేసిన తరువాత, Agency ప్రాంతాలలోకూడా రావడానికి వీలుంటుంది.

శ్రీ జి. సి. వెంకన్న :—అధ్యక్షా, అదివరలో పెనుగొండలో Sheep Farm ప్రభుత్వం ఎత్తి వేయాలని కోరింది. ఇంకా ఆ అభిప్రాయం ఉన్నదా ? అక్కడ పెంచే గొర్రెలు గడచిన సంవత్సరం ఎన్ని చచ్చినవో మనవి చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇప్పుడు ఉన్నవి అనంతపురం జిల్లాలో మొత్తం స్కీమ్సు 25. తెలంగాణా జిల్లాలో 14, అనంత పురంలో 11 ఉన్నవి. ఎక్కడనుండి కడపకు, అక్కడకి shift చేసి develop చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నారు.

శ్రీ టి. నాగిరెడ్డి :—అనంతపురం జిల్లాలోనే అవన్నీ ఉన్నవి అన్నారు. వాటి development పైన ఏమైనా రిపోర్టు వచ్చినదా, పరిశీలన చేసినారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— నాగిరెడ్డిగారు అనుకున్నంత కాలేదేమోగాని, డెవలప్ మెంట్ తప్పకుండా అయినది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— ఒకప్రక్క sheep development జరగాలంటారు, రెండోవైపు అది forestలోకి మేతకు వెళ్ళటకు పర్మిషన్ ఇవ్వకుండ restrictions ఉంటాయి. దానివల్ల development కుంటుపడుతోంది. అది ఆలోచించి అడవులలో మేపుకునే అవకాశం కలుగజేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— గొర్రెలు, మేకలు, అని రెండు రకాలు గొర్రెలు forestకు ఎనిమీ కాదు. మేకలుపోతే forest ధ్వంసం అవుతుంది. గొర్రెలు రావడానికి ఆక్షేపణ ఉండదేమోవని అభిప్రాయం; నాకు తెలియదు, ఆ మినిస్టరుగారు వచ్చినప్పుడు ఆ ప్రశ్న వేయవచ్చును.

శ్రీ మోహనరావు :— తెలంగాణాలో 14 sheep farms ఉన్నవని చెప్పారు. అవి ఏ ఏ జిల్లాలలో ఉన్నవి ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— మెదక్ 3; మహబూబ్‌నగర్ 3; హైదరాబాదు 1; వరంగల్ 2; కరీంనగర్ 5.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— .....

మిస్టర్ స్పీకర్ :— మేకలు, గొర్రెల సంగతి మీకేమి తెలుసు ? ఆడిగే వారు అడుగుతారు (నవ్వు) ... మీకేమి తెలుసు ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అనంతపురంనుంచి తీసుకపోయి నెల్లూరులో ఎందుకు పెట్టదలచుకున్నారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— లేదు. నెల్లూరులో one of the best species ఉన్నవి. కనిగిరి, పొదిలి, దర్శిలో అనంతపురంకంటే మంచి species ఉన్నవి. పెట్టితే తప్పులేదు. ఎందుకు పెట్టలేదో విచారించవలసి వస్తుంది.

శ్రీ కె. రాఘువులు (జనగాన్) :— జనగాంలో 40 గొర్రెలు తెచ్చిపెట్టారు. ఈ వాతావరణం పడలేదో, ఏమో 4 ఉన్నవి. అన్నీ చచ్చిపోయినవి, వాటికి ఈ తెలంగాణా వాతావరణం పడదేమో, అలాంటివి పెట్టకుండ చూస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— అటువంటివి ఒకటి, అరా, జీరిగితే జరగవచ్చును. గొర్రెలకు తెలంగాణా climate పడదు అని చెప్పడానికి వీలులేదు. అన్ని climateలో గొర్రెలు ఉన్నవి. ఈ climate పడే గొర్రెలు ఎక్కడ ఉన్నవో చూసి తెప్పించాలి. రిసెర్చి చేస్తున్నారు. అందులో కొంత నష్టం రావచ్చును, బాధ్యత రామచ్చునో...

శ్రీ తెన్నేటి విశ్వనాధం :— గొర్రె పొట్టేళ్ళు మా జిల్లాలో ముఖ్యంగా sportకు అవసరం. Special research చేసి develop చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఇది గొర్రె పందెములకు కాదు, ఊలుకు సంబంధించి. ఊలు ఉత్పత్తిని పెంచుటకు ఈ స్కీము తీసుకొన్నారు. పందెమునకు పెంచే రోజులు పోయినవి, జమిందార్లు ఇంకా ఈ గొర్రె పందెములు పెట్టి ఆ పాత విషయాలు జ్ఞప్తికి తెస్తారా ?

శ్రీ టి. నాగిరెడ్డి :—జమిందార్లు ఒక్కరే అవ్వలేకారు, జనతాకూడా అవ్వాలే.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—జనతా– bettingకే. ఆ గొర్రెలనుమేపేది జమిందారులే.

Visakhapatnam Port Workers' strike

458—

* 707 *Q.—Sri M. Pitchaiah* :—Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) whether it is a fact that the workers of Visakhapatnam Port have gone on strike from 2-4-1964 ; and

(b) if so, the circumstances that led to the same ?

The Minister for labour and Transport (Sri B. V. Gurumurthy):—(a) Yes, Sir.

(b) Industrial disputes in major ports fall within the jurisdiction of the Government of India. The State Labour Department is not cencerned.

శ్రీ యమ్. పిచ్చయ్య :— సమ్మెలు జరగడానికి కారణమేమిటి? గ్రీవెన్సెస్ ఏమిటి ? ఎట్లా పరిష్కారము చేయబడింది.

శ్రీ బి. వి. గురుమూర్తి :— ప్రతి Crane కు winchman ను పని చేస్తుంటాడు. అక్కడ Labour Advisory Board కొన్ని తీర్మానాలు చేసి పర్మనెంటుగా ఒకరుఉండాలి, 6 గురికి 1 winchman, reliever లో ఉండాలి,

The Andhra Pradesh (Telangana Area) Absorbed Enclaves (Amendment) Bill, 1964.

Sri N. Ramachandra Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh (Telangana Area) Absorbed Enclaves (Amendment) Bill, 1964, be read a first time".

Mr. Deputy Speaker:—Motion moved.

(Pause)

Mr. Deputy Speaker:—The question is :

"That the Andhra Pradesh (Telangana Area) Absorbed Enclaves (Amendment) Bill, 1964, be read a first time".

The motion was adopted.

Sri N. Ramachandra Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh (Telangana Area) Absorbed Enclaves (Amendment) Bill, 1964, be read a second time".

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—కొన్నిచోట్ల 1950 నుంచి వర్తిస్తున్నాయి. కొన్నింటికి వర్తించడం లేదని చెబుతున్నారు. ఇంతవరకు ఏ చట్టాలు వర్తిస్తున్నాయో తెలియదు. నూజీవీడు తాలూకాలో ముల్లపరం ఉంది. ఇంకా కొన్ని చిన్నచిన్న గ్రామాలున్నాయి. అక్కడ సర్వే జరిగిందని చెప్పారు. కాని పాగు చేసే కవులుదారులకు భూస్వాములకు మధ్య ఏ చట్టం వర్తించాలనే విషయంలో అభ్యంతరాలు రావడం, proper accounts లేవని పెనాల్టీలు విధించడం జరుగుతోంది. పూర్వం కొన్ని తెలంగాణా చట్టాలు వర్తిస్తున్నాయి; enclaves మారిన తరువాత క్రొత్త చట్టాలు వర్తిస్తున్నాయని చెప్పడం జరుగుతోంది. జమాబందీలో కొంత confusion రావడం, చట్టం ప్రకారం ఆక్రమణ దారులకు పట్టాలుఇవ్వాలా లేదా అనేది వచ్చి ఆపడం జరుగుతోంది. ఏ చట్టాలు వర్తిస్తాయో కిందివారికి స్పష్టంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఈ అనామలీస్ పొజిషన్ remove చేయడానికే ఈ చట్టం తీసుకు రాబడింది. అక్కడ ఎస్టేటు, ఇక్కడ జాగీరు అనే పదం ఉండడంవల్ల రెంటికి సమన్వయం కుదరక లేదు, ఈ చట్టం తరువాత రైత్వారీగా

చేయడానికి వీలుంటుంది. ముద్రాసుయాక్ట్ ప్రకారం compensation ఏవిధంగా ఇవ్వవలసి ఉంటుందో ఆ విధంగా ఇచ్చిన తరువాత అనామలీస్ పొజిషన్ ఉండదు.

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh (Telangana Area) Absorbed Enclaves (Amendment) Bill, 1964, be read a second time".

The motion was adopted.

CLAUSE 2

Mr. Deputy Speaker :—The question is :

"That clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

CLAUSE 1

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 1 do stand part of the Bill".

The motion was adopted.

Clause 1 was added to the Bill.

PREAMBLE

Mr. Deputy Speaker :—The question is :

"That Preamble do stand part of the Bill.

The motion was adopted.

Preamble was added to the Bill.

Sri N. Ramachandra Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh (Telangana Area) Absorbed Enclaves (Amendment) Bill, 1964, be read a third time."

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh (Telangana Area) Absorbed Enclaves (Amendment) Bill, 1964, be read a third time."

The motion was adopted.

The Andhra Pradesh Revenue Recovery (Amendment Bill, 1964.

Sri N. Ramachandra Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Revenue Recovery (Amendment) Bill, 1964, be read a first time "

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, ఈ బిల్లు తీసుకవస్తున్నందుకు ఒక రకంగా సంతోషమే. అయితే దీనిలో ఒక ప్రమాదకరమైన పరిస్థితికూడా ఉంది. అది ఏమిటంటే యిచ్చే అధికారాలను చేతిలో పెట్టుకుని దీనిని రాజకీయంగామాత్రం వినియోగిస్తే గ్రామాలలోచాల ప్రమాదం వస్తుంది. ఎందుచేతనంటే అధికారులు విపరీతంగా పెనాల్టీలు వేస్తున్నారు. ఒకటి రెండు రెట్లు కాదు గత సంవత్సరం అనుభవం చూస్తే unauthorised cultivationకి 20 రెట్లు వేయాలని జి. ఓ. పంపించారు. చాలచోట్ల 20 times 10 times వేశారు. శాసనసభ్యులు representation యిచ్చారు. పంటలు సక్రమంగా పండాయి. నీళ్ళు వృధా కాలేదు, తగ్గించండి అంటే మా చేతిలో పనిలేదు. కలెక్టరుకు యిచ్చామని సమాధానం చెప్పారు. దానిమీద కాంగ్రెసు సభ్యులు చేరుతో G. Os. పంపించారు. కృష్ణంరాజు బహదూరు రిప్రజెంటు చేయడం lenientగాచూడవలసినదని ఒక జి.ఓ. పంపించారు. రంగారాజుగారు రిప్రజెంటేషన్ చేస్తే ఇంకో జి. ఓ. lenientగా తీసుకోండి ఆక్కడ పంటలు మురిగి పోయాయి అని కలెక్టరుకి అధికారాన్ని యిస్తూ పంపించారు. ఈ రకంగా అధికారాన్ని ఒక స్వార్థమైన రాజకీయ పరిస్థితులకు వినియోగించడం, అని మాత్రం మన set upలో చెల్లకూడదు. పరిస్థితులను అలా పెట్టుకుని చెల్లించుకుంటున్నారు. ఇప్పుడున్న చట్టంప్రకారం కలెక్టర్లదే final అధికారం. గవర్నమెంటుకి అపీలు చేసుకునే అధికారం ప్రతిదానిలో ఉండాలి. బాగానే ఉంది. వినియోగించేటప్పుడుమాత్రం తమ రాజకీయ పార్టీవారికి ఎక్కువ పెనాల్టీలు పడ్డవి తగ్గించండి అని రిప్రజెంటేషన్ యిస్తే అది take up చేసి జూరులుగా మామూలుగా చేస్తే చాల కష్టం అవుతుంది. ఆ రకంగా దుర్వినియోగం చేయకుండా ఉండి అపీలు అధికారం ఇస్తూ చేసిన మార్పు చాల శుభసూచకము. దానిని narrow political endకి ఉపయోగించకుండా ఉండవలసిన బాధ్యత ప్రభుత్వం

మీద ఉంది. అందుచేత second crop మాత్రమే కాదు first crop విషయం వచ్చినా కొల్లేరు ఏరియాలో పంటలు మునిగిపోవడం నిర్బంధంగా పెనాల్టీలు వేయడం అధికారులు ప్రజల యిబ్బందులను దృష్టిలో పెట్టుకోకుండా 10 నుండి 20 రెట్లవరకు వేయడం జరిగింది. ఇందాక ప్రశ్న సమయంలో ఏమీ పంట పండలేదని రిపోర్టు వచ్చిందన్నారు. తొమ్మిదివేల రూపాయలు వసూలు చేశారు. అసలు అపీలు చేసుకునే అధికారం లేదు. అపీలు చేసుకునే అధికారం ఉండడంచేత అని తగ్గించవచ్చు. ఏ రాజకీయ పార్టీ చెప్పిందని కాకుండా వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సైతాంగం యిబ్బందులమ దృష్టిలో పెట్టుకుని ఈ సవరణద్వారా వచ్చిన అధికారాన్ని సద్వినియోగ పరచాలి. Social justiceను ఇవ్వడానికి అధికారం చేసుకుంటే బాగుంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం precaution తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— బిల్లు ఉద్దేశ్యం చెబితే బాగుంటుంది. Formalగా move చేస్తే implications అర్థం కావడం లేదు వారు చెప్పిన తరువాత మాట్లాడుతాము. Intention of the Bill చెప్పాలండి

Sri N. Ramachandra Reddy :— The intention is very clear, Sir. Revenue Recovery Actప్రకారంగా restraint process తీసుకున్నతరువాత గవర్నమెంటుగాని బోర్డుగాని interfere కావడానికి అవకాశం లేదు. అయితే అప్పుడప్పుడు అధికారం ప్రభుత్వం తీసుకుని interfere అవుదామంటే అక్కరలేదు. బోర్డుకివ్వండి, కలెక్టరుకివ్వండి అంటారు. ఎప్పుడైతే relief రాదో అప్పుడు బోర్డుకి గవర్నమెంటుకి అధికారం ఉంటేనేగాని బాగుండదని ఆ విధముగా చెబితే అదిమాత్రం న్యాయం కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—Character of the cases చెప్పండి. ఉదాహరణలు ఒకటి రెండు చెప్పండి. పేర్లు చెప్పనక్కరలేదు.

యిస్యూ చేసినట్లయితే రిప్రజెంటేషను చేసిన రైతులకు మాత్రమే అనువర్తించాలి కాని అది వాస్తవం కాదు, Similar cases అందరికీ అనువర్తిస్తుంది. Relief అందరికీ వస్తుంది. ఉద్దేశాన్ని శంకించి discrimination చేస్తారనడం న్యాయం కాదు. ఆర్డీ కలెక్టర్లు కాన్ఫరెన్సు చేసినప్పుడు, మదరాసు రెవిన్యూ రికవరీ ఆక్టు ప్రకారం గవర్నమెంటుగాని బోర్డుగాని interfere కావడానికి అవకాశం లేదు. ఒక సారి restraint process చేసిన తరువాత lenientగా ఉండండి అని చెప్పినాము. ఎక్కడయినా hard cases వచ్చినప్పుడు interfere కావడానికి అవకాశం లేదు కనుక కొంత lenientగా ఉంటే బాగుంటుందని చెప్పినాము, పలువురు శాసనసభ్యులు రైతులువచ్చి representation చేసినారు. Hard cases ఉంటే relief దొరకడంలేదని చెప్పడం జరిగింది. దాని ననుసరించి పవరు తీసుకోవాలనే ఉద్దేశ్యముతో గవర్నమెంటుకి బోర్డుకి పవరు యిస్తే బాగుంటుందని amendment తీసుకొని రావడం జరిగింది. Relief ఇవ్వడానే ఉద్దేశము. ఎక్కువ పెనాల్టీలు వేయడానికి పవరు యివ్వడం లేదు. రిలీఫ్ యివ్వడానికి బోర్డుకి గవర్నమెంటుకి అవకాశం ఉంటుంది. రెండు అవకాశాలు ఎక్కువగా కల్పించడానికే సవరణ ఉద్దేశమని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. వి. కృష్ణంరాజు (తుని) :—ఇప్పుడు ఈ సందర్భంలో మా మిత్రులు మాట్లాడుతూ నా పేరు ఉదహరించడం జరిగింది. ఇదివరకు సాధారణంగా రెవిన్యూ రికవరీ ఆక్టు ప్రకారం బి. ఎస్. ఓ. రూల్సు చేసినప్పుడు సాధారణంగా పెనాల్టీస్ వేస్తే కలెక్టరుకి discretion యిచ్చి చూడడం ఆచారం ఉండేది. సాధారణంగా కృష్ణా గోదావరి డెల్టా ఏరియాస్‌లో second crop వ్యవసాయం చేసినప్పుడు కొంతమంది అనేక రకాలుగా గవర్నమెంటు ఉత్తరువులను ఉల్లంఘించి సాగు చేయడం తద్వారా అనుకున్నదానికి పంట లేకుండా పోవడం వల్ల వస్తున్నప్పుడు ఎవరైనా తప్పని సరిగా implement చేయాలి. ఖచ్చితంగా చేయకపోతే second cropలో అనుకున్న ఆయకట్టు యివ్వవలసిన ఆయకట్టుకి దెబ్బ తగులుతుంది. కంపల్సరీగా 20 రెట్లు పుచ్చుకుని తీరాలనే నిర్ణయానికి వచ్చి ప్రభుత్వం ఒక జి.ఓ.ను యిస్యూ చేసినది. తద్వారా taken over estatesలో వాటరు ఆప్లికేషను తెలియనిదే తెలియదు. రెండవది పెనాల్టీ తెలియదు. జమీందారీ ఏరియాలో మొట్ట మొదటినుంచీ land revenue, water tax కలిసి ఉండేవి. ఎదో క్రొత్తగాను చేత అన్ని జిల్లాలలో ప్రభుత్వం ఫర్మానా చేశారు. ఏమని, కంపల్సరీగా ఏక్రరైతే, irregular irrigation జరిగిందో అక్కడ 20 రెట్లు పుచ్చుకోండి అని. క్రొత్తగావేసిన పన్నుదృష్ట్యా చూస్తే ఎకరానికి 170-200 కట్టుకోవలసిన ఆవసరం వచ్చింది. వెంటనే ప్రభుత్వానికి వేను రైతుల తరఫున ఆప్లికేషను పెట్టుకుని

ఇట్లాంటి దారుణాలు జరుగుతున్నాయి, ఇదివరకు ఉండే discretion కలెక్టరుకివ్వ లేదు, కంపల్సరీగా 20 రెట్లు పుచ్చుకోవాలని చెప్పారు క్రొత్త రివిన్యూ enhancement ప్రకారం 170- 200 అవుతుంది. ఒకేసారి, ఈ సంవత్సరం వచ్చింది కనుక తప్పనిసరిగా ప్రభుత్వం పునరాలోచనచేసి hardship జరగకూడదని చెప్పిన కారణంచేత అప్పుడు ప్రభుత్వానికి వారు రివిన్యూ శక్రటరీతో మాట్లాడి నిర్ణయంచేసి మొట్టమొదటిసారి exemption యివ్వడం జరిగింది. ఇక జి. ఓ ను యిన్యూ చేశారు. నాద్వారా జరిగింది అంటే 20 జిల్లాలలోని రైతులకు hardship జరుగకుండా నేను పెట్టిన కారణంచేత నాపేరే వ్రాయడం జరిగిందితప్ప ప్రత్యేకంగా నాకోసం కాదు. రెండవది నేనుకూడా ప్రభుత్వానికి చెబుతూ వస్తున్నాను. అధ్యక్షా, ఇది చాల important అయిన విషయం. ఎందుకు చెబుతున్నానంటే సాధారణంగా యిదివరకు B. S. Os. C. S. Os. రూల్సు ఉన్నాయి. C.S Os. అంటే Collectors Standing Orders. పరిస్థితులనుబట్టి చేస్తూ వచ్చారు. దానివల్ల రైతులకు కష్టాలు నష్టాలు ఉన్నాయన్నమాట వాస్తవం. అందుచేత పూర్వం ఎప్పుడైతే బ్రిటిషు గవర్నమెంటు టైములో నిర్దుష్టంగా ఆలోచించిచేశారో ఆ అవకాశం కలెక్టరుకి యిప్పించాలని చెబుతున్నాను. ప్రభుత్వానికి అవకాశం ఉండబట్టే యిలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు రైతుల క్షేమంకోసం అవకాశం కలుగ జేయాలనే ఉద్దేశ్యంతో పెట్టినదితప్ప మరొకటి కాదని సభవారికి తమద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :— అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన ఒక విషయములో మాత్రము ఏకీభవిస్తున్నాను. ఎందువల్ల అంటే రైతులకు relief ఇవ్వవలసి వచ్చే విషయములో బోర్డుకు, గవర్నమెంటుకు అధికారము వుంటే మంచిది. ఏ పార్టీ గవర్నమెంటు వచ్చినా అది అవసరమే. గవర్నమెంటు పాలసీలోనే తప్పు వున్నప్పుడు ఎందరికి అప్పీలు చేసుకొనేది. పెనాల్టీలు అని చెప్పారు. ఇవి 2 రకాలవాటిపైన పడుతున్నవి. Unauthorised cultivation అయితే పెనాల్టీ. Unauthorised irrigation అయితే పెనాల్టీ. ఈ రెండింటికి పెనాల్టీలు వేస్తున్నారు. 20 రెట్లు పెనాల్టీలు వేయాలని చెబుతున్నారు. పెనాల్టీలు వేస్తే మరల గవర్నమెంటు relief ఇస్తుందంటున్నారు. ఎందుకు ఎక్కువ వేయాలి. మరల అప్పీలు ఎందుకు రావాలి. మరల రెమిషన్ ఎందుకు ఇవ్వాలి అనేది అర్థము కావడం లేదు. Grow more food campaign నడపాలనే ఉద్దేశ్యము ప్రభుత్వానికి లేనట్లు తెలుస్తున్నది. ప్రతివారు అప్లికేషను పెట్టుకొని, పర్మిషన్ తీసుకొన్న తరువాత్ దున్నాలి అంటే వర్షాలు తగుశిల్దారు కరణంపైన కురు

స్తాయా ? పంచాంగము ఆయన వచ్చేవరకు అమావాస్య కాచుకొని కూర్చుంటుందా? పేదవారు బంజరు భూములు సాగుచేసుకోవాలన్నట్లయితే సాగు చేసుకోనివ్వండి. 10 సంవత్సరాలపాటు అప్లికేషను పెట్టనవసరం లేదు. కలక్టరు పర్మిషన్ refuse చేయకూడదు లేదు. దానిమీద మంత్రిగారి దగ్గరకు రానవసరము లేదు జనరల్‌గా ఏకీభవిస్తాము. ఇతర ప్రాంతాలని 10, 20 సంవత్సరాలనుంచి ఏదయితే వీరు తీసుకొంటున్నారో వారిని అలాగే చేసుకోనివ్వండి. వారు standardsని fix up చేయబోతున్నామని చెప్పారు Standards fix up చేసిన తరువాత విషయాలు చర్య తీసుకోంటే బాగుంటుంది. అంతవరకు అందరిని ఈనాడు ఎలా అయితే చేసుకొంటున్నారో అలాగే తీసుకోనివ్వండి. వాటిపైన పెనాల్టీలు వేయవద్దు రైతులు వ్యవసాయము చేయడానికి ఇది ప్రోత్సాహ కరముగా వుంటుంది అలా 10 సంవత్సరాలపాటు పెనాల్టీలు వేయకుండా వుంచుతూ వుంటే మంచిది. B. S. Os. చాలా దారుణముగా వున్నవి. ఇవి ఎప్పుడో చేసినవి. కొన్ని మార్పులు చేశారు. కాదనను. Integrated Board Standing Orders తయారుచేసి, దానిలో రైతులకు అనుకూలమైన standing orders చేయవలసి వుంది. అలా చేస్తేనే కాని ఇప్పుడు తీసుకొన్న అధికార వీమీ లాభము వుండదు. రూల్సులో పెనాల్టీలు ఎక్కువగా వేయమన్నారు రిలీఫ్ ఎంతమాత్రము ఇవ్వబోతున్నారో స్పష్టమైన విధానము అవలంబించిన తరువాత ఈ రూల్సు ఎక్కువగా ఉపయోగపడతాయి. రైతులకు relief ఇవ్వాలన్నట్లయితే అలా చేయాలని కోరుతున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆధ్యక్షా, ఇది చూసినపుడు కాస్త అనుమానము వచ్చింది. మొత్తము క్రింది అధికారులు చేసినది అంతా మార్చు చేసేదానికి సర్వాధికారము తీసుకొన్నది. గవర్నమెంటు ఆర్డరు ఇచ్చిన దానిలో మార్పు చేయడానికి సర్వాధికారాలు అడుగుతున్నది. ఎప్పుడు వచ్చిన జరిగిన్లలో ఉదాహరణకి కృష్ణంరాజుగారు మాట్లాడారు అని చెప్పారు. వాటి అభ్యంతరము లేదు. పెద్ద సమస్య వున్నప్పుడు కాస్త favour చేస్తే వున్నవారి చేతులో అందరికి ఉపయోగపడుతుంది. అందరికి పని జరుగుతుంది. కాని ఒక్క వ్యక్తికే ఉపయోగిస్తే అభ్యంతరము వుంటుంది. కాని 10, 15 దరఖాస్తులు పెడితే అందులో ఎవరికైతే కాస్త ప్రోపగాండ తీసుకొని వద్దామని అనుకొంటారో, పెద్దవారిని చేద్దామని అనుకుంటారో వారి పేరు ఇస్తూ వుంటారు. దానికి వీమీ అభ్యంతరము లేదు. ఎవరో ఒకరి పేరు ఇవ్వాలి కనుక వారి పేరు ఇచ్చారు. దానితో వారి పేరు ప్రోపగాండ అవుతుంది. వారు ఈ పని చేశారు అని అనుకొంటారు. జనరల్‌గా వీ గవర్నమెంటు చేసినా ఆ పనే చేస్తుంది. ఇప్పుడు గవర్నమెంటు లేనిపోని పని

కల్పించుకొని విధిగా ఇంత పెనాల్టీ వేయాలని క్రింది అధికారులకు ఎందుకు పంపించాలి. ప్రభుత్వము చేతుల్లో వున్న అధికారాన్ని ఎందుకు surrender చేయాలి. Surrender చేస్తే వారు చేతులు కడుక్కొని ఏమీ ముట్టుకొనే పరిస్థితులు లేవు. 20 రెట్లు పెనాల్టీ వేయాలని అన్నారు. వేశాము వారికి అధికారము లేదు అని అంటే రెవెన్యూబోర్డుకుకూడ అధికారములేని పరిస్థితులలో వున్నవి. అయ్యవారు ఏమి చేస్తున్నారు అంటే చేసిన తప్పు దిద్దు కొంటున్నారన్న మాదిరి అసలు తప్పు జి. ఓ. ఎందుకు ఇవ్వాలి? ఆ తప్పును దిద్దుకోడానికి ఈ actను మార్చుకొనడము ఎందుకు జరగాలి. అంతకంటె ఇంకేమైనా కేసులున్నవా? అసలు ఇలాంటి ఆర్డర్సు ఇవ్వకుండా ఉంటే బాగుంటుంది. గవర్నమెంటుకు ఇవ్వడమా, రెవెన్యూ డిపార్టుమెంటుకు ఇవ్వడమా అంటే ఇంకొక ఆప్పీలు ఎక్కువ వుండడములో కొంచెము ఉపయోగముగా వుంటుంది. ఒకవేళ favouritism చూపిస్తారనుకోండి. అది లేకపోయినా క్రింది రెవెన్యూబోర్డును చేయమంటే చేయదు. ఎప్పుడైనా దయతలచి రామచంద్రారెడ్డిగారిలాంటి వారికి చెబితే ఇది చేద్దామనుకొన్నప్పుడు వారు విని ఇది చేద్దామనుకొన్నప్పుడు వారిచేతులు ఆరికట్టకుండా వుండే పద్ధతిలో ఇది వేస్తాము అని అంటే మాకు అభ్యంతరము లేదు. వారి చేతులకు త్రాళ్ళు వేసుకొని మరల వారి చేతికి కలము ఇవ్వమని అడుగుతారు దేనికి? Discretion ఇదివరకు కలెక్టరుకి ఇచ్చారు. జమాబందీ ఆఫీసరుకు ఇచ్చారు. ఆక్కడున్న పరిస్థితులలో పెనాల్టీ ఎంత వేయవచ్చును అని వారికి discretion ఇవ్వండి. ఇవ్వకుండా వున్న జి.ఓ.లో వచ్చిన నష్టము వారికి తెలుసు దేశములో వున్న పరిస్థితులను అర్థము చేసుకోండి. 20 రెట్లు అని B. S. O.లో వుంది కనుక వేయుండి అనే పరిస్థితి చాల తప్పు. ఈ standing orders ఎప్పుడో తయారు చేయబడినవి. మనకు వాటికాపీ దొరికే అవకాశము లేదు. మద్రాసు గవర్నమెంటు ట్రెసెకి పోయి కొనుక్కొంటే మనవారు ఏమి మార్పు చేశారో ఎవరికి తెలియదు. ఎవరికి తెలుసు అంటే చేసిన ఆఫీసులో ఒక కాగితము ట్రాసో, మైపు చేసో వుంటుంది తప్ప ఎక్కడా లేదు. అందరినీ educate చేసే పరిస్థితులలో B. S. Os వుండలేదు. దానిలో వచ్చిన మార్పులు ఆలోచించ లేదు. ఎవరికైనా ఇవి అవసరమే. దీనిలో పార్టీ రాజకీయాలు లేవు. B.S Os. administrative laws వంటివి వాటికి అంత హోదావుంది. Act లేకపోతే ఎంత నష్టమో B. S. Os. లేకపోతే అంత నష్టము. కలెక్టరు ఆఫీసుకు వెళ్ళండి. తాలూకా ఆఫీసుకు వెళ్ళండి. వారిదగ్గర చినిగిపోయిన కాగితము తప్ప latest orders ఏమీ వుండవు. మద్రాసు గవర్నమెంటు better అనిపించినది. మనము విడిపోయిన తరువాత 4 volumes వేశారు. ఏ రెవెన్యూ ఆఫీసుకుపోయి చూసినా 1957లో మద్రాసు గవర్నమెంటు అచ్చువేసిన B. S. O. తప్ప ఆంధ్రప్రదేశ్

ఆర్డర్సు ఎక్కడా లేవు మద్రాసు పోయినది అనుకొంటాము. ఆర్డర్సు, పుస్తకాలు ఎందుకు తక్కువ వుండాలి వాగు మార్పు చేసినవి మనము మార్పు చేయలేదే మనము మార్పు చేసినవి వారు చేయలేదే. Revenue Recovery Actని మార్పు చేసేముందు latest board standing ordersని అచ్చువేయించి అమ్మడానికి ప్రయత్నము చేయాలి. లేకపోతే నిష్ప్రయోజనం. వారు కావాలని కోరిన పుడు మెడకు తాము బిగించుకొనే ఆర్డర్సు ఇవ్వకండి. అధికారము కావాలంటే తీసుకోండి. ఎప్పుడు అయినా abuse చేస్తారనే భయము అనుమానము మాకు లేకపోలేదు. అధికారము లేకపోయినా abuse చేయడానికి ప్రభుత్వానికి అవకాశము వుంది సినుక legalగా యివ్వనివ్వండి అనే licenceతో వారికి ఇవ్వడం తప్ప మరొకటి కాదు. వారు చేసుకొన్న పొరపాటుకు ఫలితముగా ఈ ఆర్డరు తీసుకొని వస్తున్నారు. పొరపాటును దిద్దుకొనేబదులు పొరపాటు లేకుండా చేయండి. ఈ అధికారము వారిని వుంచుకోండి అని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, B. S. Os. చాల ముఖ్యము ఎప్పుడో కళా వెంకటరావుగారు వాగ్దానము చేశారు. చాల కాలము నా దగ్గర వుండేవి. నన్ను అరెస్టు చేసినపుడు పోలీసులు వాటితో చలిమంట వేసుకొన్నారు. కొందామనుకొన్నా దొరకడము లేదు. తప్పకుండా codify చేయించి, అచ్చు వేయించి ఇప్పటివరకు వున్న ఆర్డర్సును తెస్తాము అని ఎప్పుడో కళా వెంకటరావు గారు వాగ్దానము చేశారు. ఇది వాగ్దానముగానే వుండి పోయింది. ఈనాడు Land Revenue Recovery Act క్రింద అనేకము వస్తున్నవి. ప్రభుత్వానికి ఇవ్వవలసిన అప్పులు ఏది వచ్చినాకూడ Recovery Actను అనులు జరిపి పనులు చేయాలని చెబుతారు. అసలు B. S. Os. అయిలు జరపవలసిన అవసరము వుంది. కొన్ని చోట్లను వెళ్ళినపుడు అసలు B. S. Os. ఏమి అనే చర్చ రావడం జరుగుతోంది. పంచాయితీ బోర్డుకు గ్రామ పోరంబోకు ఇవ్వాలన్నప్పుడు B S. O.లోనే ఒక పాయింటు తీసుకొని దాని ప్రకారం ఇవ్వవలసిన అవసరం వుంది. ఏ విధముగా చూసినప్పటికి ఇప్పటివరకు B S. Os.ని codify చేయవలసిన అవసరం వుంది. అందరికి సప్లై చేయడం అవసరం ఒకవేళ సప్లై చేయడము ఎక్కువ ఖరీదు అవుతుంది అనుకొంటే కొనుక్కోగలిగినవారు కొనుక్కొంటారు. మా అందరికి సంతోషము వచ్చింది. గత 2 సంవత్సరాలుగా ఇంతవరకు లేదు, ఇటువంటి చట్టము ఇంతవరకు తీసుకొని రావలసిన అవసరము ఏర్పడలేదు. ఇవాళ ఎందుకు అవసరము ఏర్పడిందది అనేది ప్రధాన విషయము. ఇన్ని సంవత్సరాలులేని అవసరం ఇప్పుడు ఏమి వచ్చింది. దీనిని ప్రభుత్వము ఆలోచించవలసిన అవసరము వుందేమో! ఇంగ్లీషువారు కొన్ని

చట్టాలు చేసి పెట్టారు. ఆ పరిధిలోనే మనము తిరగడం జరుగుతోంది. ఈనాటి నూతన పరిస్థితులు కనుగుణముగా కొన్ని ప్రధానమైన మార్పులు తీసుకురావలసిన అవసరం వుంది ఇటువంటి మార్పుల కొరకు ప్రభుత్వం ప్రయత్నము చేయడము లేదు. ఇంతవరకు వున్న పాత పద్ధతులలోనే నడపడంవల్ల, ఆ పోసిన పాత మూసలోనే వుండటంవల్ల ఇలా జరుగుతున్నది. దానిలోవుండే మంచిని తీసుకోవద్దని నేను అనటం లేదు. మంచి ఆనే పోరుతో మొత్తం చట్టానిని తూ చా తప్పనుండా అక్షరమాలంగా అమలు జరుపుతూ వుండటం మంచిది కాదు. ప్రభుత్వం కొన్ని అధికారాలను రెవెన్యూబోర్డుకు ఇచ్చింది. మొత్తం చట్టంలో వున్న ూట్లను పరిశీలించి మంచిని మార్చకుండా వుండటం 16 సంవత్సరాలలో పెద్ద లోటు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ ఒరవడిని మార్చటానికి ప్రయత్నించాలి. చిన్న చిన్న సవరణలతో ఈ చట్టాలను ఎంత బాగుచేసినప్పటికీ అవి నేటి సమాజాభివృద్ధికి తోడ్పడవని ప్రభుక్వ దృష్టికి తీసుకొని వస్తూ మొత్తం పరిపాలనా క్రమాన్ని మార్చటానికి ఆలోచించాలని మనవిచేస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—గౌరవ సభ్యులు మాట్లాడుతూ issues అన్ని mix up చేశారు. Penaltyకీ దీనికీ సంబంధం లేదు. వుంటే కొంతవరకు ఉండవచ్చు కాని penalty recovery కొరకే ఈ రెవిన్యూ యాక్టులో ఎవరో తీసుకొని చేస్తారు అని కాదు. నార్మల్ లాండ్ రెవెన్యూ విషయంలో రైతు ఇబ్బంది పడేటప్పుడు, అతను పట్టపడితే, hard case అయితే తనికి stay order ఇస్తే బాగుంటుంది. అతని ప్రాపర్టీ అట్టాచ్ అవుతుందనుకొన్నప్పుడు ఇంటర్ ఫియర్ కావాలని ఇది తీసుకువచ్చాము కాని కేవలం penaltyలను వేవ్ చేయటానికి ఇది తీసుకువచ్చారని కాదు. నార్మల్ లాండ్ రెవెన్యూకు, నార్మల్ లోన్స్ విషయంలో ఇది ఉపయోగపడుతుంది. పి. రాజగోపాలనాయుడుగారు, గోపాలకృష్ణయ్యగారు పెనాల్టీలు వేయటం ఎందుకు, వేసిన తరువాత మళ్ళీ వేవ్ తీసుకోవటం ఎందుకు అని issuesను mix up చేశారు కేవలం లాండ్ రెవెన్యూకు, లోన్స్‌కే ఇది వర్తిస్తుందని కాదు. వేరే ఎరియర్స్ ఉన్నాయనుకోండి Excise arrearsగాని, ఫారెస్టు ఎరియర్స్‌కాని ఇటువంటివాటిలో ఇంటర్ ఫియర్ కావటానికి అవకాశం వుంటుంది. కేవలం ఒక్క penaltyల విషయంలోనే కాదు. ఇన్నిరోజులు ఆలస్యంగా ఇప్పుడు ఎందుకు వచ్చిందని గోపాలకృష్ణయ్యగారు అడిగారు. అప్పుడప్పుడు శాసనసభ్యులు రిప్రజెంట్ చేయటంవల్ల మొన్న కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో చెప్పాము. దీనివల్ల రిలీఫ్ దొరకటంలేదని పెద్ద పెద్ద రిప్రజెంటేషన్స్ రైతులనుండి, శాసనసభ్యుల నుండి వచ్చినప్పుడు వాటినిననుసరించి ఈ ఎమెండ్‌మెంట్ తీసుకురావాలని ఆలోచించ

శ్రీ ఏ. విశ్వేశ్వరరావు :—Codify చేయటానికి చర్య తీసుకొన్నామని చెప్పారు సంతోషం లాకమిషన్ రిపోర్టుకోసం ఎన్నో మాసాలనుండి ఎదురుచూడటం జరుగుతున్నది. బోర్డుకూడా పరిశీలన చేసిందన్నారు ప్రభుత్వం ఎన్ని రోజులలో చెప్పలేకపోయినా కనీసం ఎన్ని నెలలలో తీసుకొనివస్తుందో చెప్పుతారా ?

Sri N. Ramachandra Reddy :— It is not possible to give any specific date, Sir. We are trying our level best to do it as early as possible

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— వచ్చే చిక్కు ఎమిటంటే ఏ ఆక్ట్ సరు వచ్చినా Board Standing Orders తెలియవు. నాకు ఆధారిటేటివ్‌గా పుస్తకాలు లేవని అంటాడు. మద్రాసు గవర్నమెంటుకి నాకు సంబంధం లేదంటాడు కమీషనర్‌ను వేశామన్నారు. కమీషనర్ మండి ఏ కాగితమూ వచ్చేటట్లు లేదు. లాస్‌కు సంబంధించినంతవరకు ఇలా డార్క్‌లో వుండవలసినదేనా ? క్లారిటీ వుంటే ఆధారిటేటివ్‌గా మాట్లాడటానికి అవకాశం వుంటుంది.

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :—Final stageలో వుంది. తొందరలోనే ప్రభుత్వం నిర్ణయం తీసికొంటుంది.

Mr. Deputy Speaker : —The question is :

"That the Andhra Pradesh Revenue Recovery (Amendment) Bill, 1964, be read a first time".

The motion was adopted.

Sri N. Ramachandra Reddy :—I beg to move :

"That the Andhra Pradesh Revenue Recovery (Amendment) Bill, 1964, be read a second time."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ వి. సత్యనారాయణ :—అధ్యక్షా, మంత్రిగారు ప్రథమ రీడింగ్ సందర్భంలో సమాధానం చెబుతూ మేము చాలా సమస్యలను మిక్స్‌అప్ చేశామని చెప్పారు ఎక్. ఎల్. ఏ. లు వారికి రిప్రజెంట్ చేసిన మీదు పిరియడ్‌లో అనాధరైజ్డ్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్ వచ్చేటప్పటికి కలెక్టర్స్‌కు పవర్స్ వున్నాయి. ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ అయ్యే అవకాశం లేదు కాబట్టి వారు ఇష్టంవచ్చినట్లు జి. వో. పాస్ చేసుకొని 20 రెట్లు పెనాల్టీలు వేశారు. అప్పుడు ఈ సమస్యను ఎదుర్కోవటం జరిగింది. గౌరవసభ్యులు కృష్ణంరాజు ఫుడ్ మినిస్టర్ గారు నన్ను అభినందించుకొన్నారు కొంటారు. మేము రావటం తప్పు అని అనటంలేదు. పొలిటికల్‌గా. నాలో ఇంటరెస్టును మిక్స్ చేయకుండా వుండేటట్లు ఈ పవర్‌ను వినియోగించుకోవాలని చెబుతూ ఉదాహరణ చెప్పటం జరిగింది. తప్పితే జి. వో. రావటంవల్ల వారితో పాటు రైతులుకూడా ఉపయోగపడింది. అట్లాగే వారికంటే ముందు నేను అనేక రిప్రజెంటేషన్స్ మంత్రిగారికి ఇచ్చినట్లు వారి రికార్డులో వుంటుంది. సమస్య ఏమిటంటే ప్రభుత్వం ఇచ్చిన ఈ పవర్‌ను మిస్‌యూజ్ చేయకుండా వుండాలని నా పాయింట్. ప్రభుత్వం ఇంపే జి. వో. ల పర్యవసానం ఈ ఇబ్బందులకు కారణం అవుతున్నది. బోర్డు స్టాండింగ్ ఆర్డర్స్ వుండగా అన్నిటిని కాన్సిల్ చేస్తూ 20 రెట్లు పెనాల్టీ వేయాలని ప్రభుత్వం జి. వో. పంపింది. ప్రభుత్వం పంపించిన దానివల్ల బోర్డుస్టాండింగ్ ఆర్డర్స్ ఎఫెక్ట్ పోయింది. ప్రభుత్వం ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. కలెక్టరు 20 రెట్లు పెనాల్టీ వేశారు దానిమీద ఒత్తిడి హైదరాబాదు వరకు వచ్చింది. ఇటువంటి జి. వో. ల వల్ల ఎక్కువ అధికారాలు ఇవ్వటంవల్ల ఎక్కువగా గ్రామాలలో కరప్షన్ పెరుగుతున్నది. వెస్టుగోదావరి ఈస్టర్న్ అండ్ వెస్టర్న్ డెల్టాలలో సెకండ్ క్రాప్‌కు వాటర్ ఇచ్చే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన దానికంటే రైతులు ఎక్కువ సాగు చేస్తున్నారు. అలా సాగు చేస్తే ఇరవై రెట్లు వేస్తామని జి. వో. పంపించారు. కాని ఆ దెబ్బనుండి వారు తప్పుకొనటానికి గ్రామాధికారులకు, తహసీల్దారులకు ఎకరానికి 25 రూపాయలు లంచం ఇచ్చి ఆడంగులలో

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—ఉపాధ్యక్షా. మంత్రిగారు చెబుతున్నది ఏమిటంటే ఎవరైనా వ్యక్తులుగా ఉన్నటువంటివారు లోన్సుగాని కిస్తుగాని కట్టవలసి వచ్చినప్పుడు దానికి hard ships ఏమన్నా వస్తే డెసిమన్సు వ్యతిరేకంగా వస్తే వాటి విషయంలో అథారిటీ కావలసి ఉంటుంది అన్నారు. నేను ఆరి కాదనేది వ్యక్తుల విషయం చెప్పకుండా ఏదోఒక వ్యక్తి ఉంటాడు అనుకోండి. ప్రభుత్వం దగ్గరనుంచి తీసుకొన్నడబ్బు ఇవ్వకపోయినప్పుడు ఇవ్వవలసినటువంటి రెవిన్యూ ఇవ్వకపోయినప్పుడు hard ships వస్తుందని అంటున్నారు. అది ఏదో ఒకవ్యక్తిని ఉద్దేశించి చేసే పనులు అవి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—వ్యక్తిఏమీకాదు. గ్రామాలు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—దానికంటే ఒక్కడ మేము చెబుతున్నది ఏమిటంటే రిలీఫ్ ఇచ్చేది అంతాకూడాదు. Board Standing Orders క్రిందవస్తున్నది. Revenue Recovery Act క్రిందరాదు. కాబట్టి

ఆది ఏమీలేదు. ఇక్కడ penalties వేసేదికాని లేకపోతే unauthorised cultivation మీద penalties అందరు పెద్దవాళ్లమీద వెండవది unauthorised irrigation అనేది ఇంతవరకు ఇరిగేషన్ సైట్ ఉండి ఇంతవరకు ఇరిగేషన్ ఫెసిలిటీస్ పొందుతున్నటువంటి వాళ్ళవిషయమై మేము చెప్పినది. దానికి మంత్రి గారు ఏమి answer ఇవ్వలేదు. ఈ irrigation sources standardise చేసేంతవరకైనా సరే penalties levy చేయకుండే హామీ యివ్వాలి, 10 ఏండ్లవరకు unauthorised cultivation మీదనే మేము పెనాల్టీస్ చేయము అనే హామీకూడా ఇవ్వాలి. ఈ విధంగా చేస్తేనే food production ఎక్కువ అవడానికి వీలు ఉంటుంది. భూములు పెరిగిపోతున్నాయి, కంట్రోలు చేయండి, కంట్రోలు చేయండి అనే మాటలు లేకుండా ఉంటుందని మా ఉద్దేశం. వెండవది ఏమిటంటే ఈ లోన్సు ఈ రెవిన్యూ దీనికి సంబంధించినటువంటికి కొంత ఆ సెంట్లీకి చెప్పవలసి ఉంది ఆధ్యక్షా. ఎందుకంటే ఈ Revenue Recovery Act కు ఏమివస్తాయి అంటే land revenue, takkavi loans, excise, sales tax, electricity, revenue అవన్నీ వస్తాయి. అయితే నిన్న ఒక క్వశ్చన్ ఇచ్చినాము. అది స్టార్డు క్వశ్చన్. కనుక వచ్చినట్లయితే మేము ఇచ్చినది starred question-అది కనుక starred question గా ఇచ్చినట్లయితే కొన్ని సప్లిమెంటరీ చేసేదానికి వీలుండేది, అది unstarred వచ్చినది. ఏదుకు వీలులేకుండా వాయిదికాని ఇప్పుడు మంత్రిగారికి మళ్ళీ చేసేది ఏమిటంటే land revenue క్రింద the amount of arrears pending recovery under the following heads of accounts by 30—11—1963. Land revenue Rs. 5,73,25,506/- అన్నాను Land revenue క్రింద Land revenue which is irrecoverable Rs. 82,46,094/- ఇవివుంది అట్లాగ takkavi loans దాదాపు రు. 69,92,047 దానిలో 12 section కింద్ కావలసి ఉంది అలాగే excise లో కూడా వచ్చివున్నారు అండి. నేను అడిగేది ఏమిటంటే సాధారణంగా పేదవాళ్లదగ్గర అంటాకూడాను రెవిన్యూ వసూలు చేస్తారు. ఎప్పుడు చూచినా సాధారణంగా first instalment లో మొత్తం వచ్చేయ్యాలని చెప్పి డేట్ ఇచ్చినారు, ఎందుకనో నాకు తెలియదు. ఇన్‌స్టాల్ మెంట్సులో pay చేసేదానికి వాళ్ళకు అవకాశం ప్రతిసంవత్సరం ఉండేకూడ ఒకసారి lump sum గా మొత్తం ఇవ్వాలని పట్టుపట్టి డబ్బు వసూలు చేసినారు. దానికోసం జీపులుకూడా ఇచ్చినారు రెవిన్యూ ఆఫీసర్సుకు వాళ్లు ఎంతవత్తిడి చేసినారు అంటే సామాన్య మైటువంటి పేదజనాలదగ్గర 1/2 ఎకరం 1 ఎకరం 2 సెంట్లు 3 సెంట్లు ఉన్నటు

గలిగినవాళ్ళంతా ఊళ్ళుచ్చుకోవడం అనేటటువంటి అరాచకం మాత్రం ఇది. దానిని ఆమోదించమనడం ఏమంత న్యాయమైనటువంటి విషయం కాదు. గోదావరిలోగాని కృష్ణలోగాని కావలసినంత నీరు రెండు పంటలకు కాకపోతే పది పంటలకు 10 పంటలకు సరిపడ్డనీరు పుష్కలంగా దొరికేటానికి సదుపాయం అయినటువంటి కాలువలు, వనరులు ఏర్పడి ఉన్నట్టయితే ప్రభుత్వానికి ఎట్టి అభ్యంతరం లేదు. కాని అలాంటి పరిస్థితులలో స్థిరీకరణ చేయనటువంటి చోట్లలోను, స్థిరీకరణ చేసినటువంటి చోట్లను unauthorised గా ఉండేందుకు కావలసినటువంటి అవకాశాన్ని సంపూర్ణంగా ఇవ్వడమనేది న్యాయం అయినటువంటి కోరికి దైతు దృష్టిలో ఏ మాత్రం కాదని నేను మనవిచేస్తున్నాను. ఇకపోతే unauthorised irrigation ఉన్నచోట్ల పెనాల్టీల సందర్భంలో ఇప్పుడు మిత్రులు వంకా సత్యనారాయణగారు చెప్పారు. ఇది రాజకీయమైనటువంటి ఉపసరాలకోసం కొంత వినియోగింపబడుతుందేమో అనేటటువంటి ఉనుమానాన్ని, కాని అయిన ఒక్క విషయాన్నికూడ దృష్టాంతరంగా పేర్కొనలేకపోయినారు అది ఇంకా ఏమనికనిపిస్తున్నది అంటే అయనకూడ represent చేశాడు కనుక అయన పేరుతోకూడ ఏదైనా ఒక relief వచ్చిఉండలేదు అనేటటువంటి బాధమినహా relief ఉనేది వచ్చినది. అది కృష్ణం రాజబహదూరువారి పేరో, పరకాల శేషావతారం పేరుతోనే లేక అల్లూరి భాషిసేడు రంగరాజు గార్ల పేరుతోనో మొత్తంమీద represent చేసినటువంటివారియొక్క పేరుతోటి రైతాంగానికి అనేకరకాలుగా ఈ పెనాల్టీల సందర్భంలో రెవిన్యూమంత్రిగారు అతనంతే సాను భూతితోటి ప్రత్యేకమైనటువంటి ప్రత్యేక శక్తులతోటి పరిశీలించడానికి కృషిచేసినారని— ఈ పెనాల్టీల సందర్భంలో ఉదారంగా ప్రవర్తించినందుకు ప్రత్యేకంగా ఈ సందర్భములో అభినందిస్తున్నాను రెండవ విషయం ఏమిటంటే పెనాల్టీలు విధించేటప్పుడు 20 రెట్లుకు ఒకేసారి విధించాలని చెప్పి ఇచ్చినటువంటి ఆర్డర్ ఆపుధ్య వచ్చింది. ఇది ఊరికే ప్రతివాళ్ళు unauthorised irrigation చేస్తున్నారు కనుక ఒకసారి ఎలా చేస్తే వేరప్ప విడిచి ఇది ఆగదు అనే ఒక ప్రేమైన భావానికి రావడంబట్టి కిడుపుమండి చేసినటువంటి ఆర్డర్ క్రింద కనుపిస్తున్నదితప్ప మనం వేసినటువంటి ఆర్డరును అమలుపరచడానికిమాత్రం అది ఉపయోగపడదు. 20 రెట్లుకాదు 40 రెట్లు వేసుకోవచ్చు ప్రభుత్వం, ఏమీ ఆక్షేపణ లేదు. అది వనూలు అయ్యేటటువంటి మార్గం ఉన్నదా ఇచ్చుకొనేటటువంటి ఓపికవున్నదా అని చూచినట్లయితే ఈ 20 రెట్లు అనేది ఎంత ఇవ్వాలి. ఆ పంట అంతా కలసి 20 రెట్లుకు సరిపోగుందా; అందుచేత వారు ఎక్కడనుంచో అప్పుచేసికూడ తీసుకురావాలన్నమాట. అది జరిగేపనికాదు. Tax evasion ఉదారి తీస్తుంది తప్ప tax collection ఉ దారితీయదు. ఈ మానసములో మాత్రం collection జరగదు. అది ఇంక ఏ

చంద్రారెడ్డిగారు చాలా సానుభూతితో ఈ విషయంలో చేస్తున్నారు. ఇది దుర్వినియోగం చేసేటటువంటి భయము ఎవరికీ ఉండవలసినటువంటి అవసరంలేదు. ఇదివరకు జరగలేదు, ఇకముందు అంతకంటే జరుగదు. కనుక ఈ అధికారాన్ని సంపూర్ణంగా ప్రభుత్వము పొందడం చాల న్యాయమని నేను తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. అప్పారావు (కైకలూరు) :— అధ్యక్షా, ఈ బిల్లు మన రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టినందుకు చాలా సంతోషముగా ఉన్నది. ఈ penalties విషయంలోగాని, ఇంకా ఆదనపు సెస్సుల విషయములోగాని అనేకసార్లు విజ్ఞప్తులు చేస్తున్నప్పుడు Revenue Board వారికి గాని, లేకపోతే గవర్నమెంటువారికి గాని, పూర్తి అధికారులు లేకుండ, వారుతొందరగా stay ఇవ్వక పోవడం, లేద ఆ grievances redress చేయక పోవడంవల్ల అనేక యిబ్బందులకు చాలామంది రైతులు గురిఅవుతున్నారు. ఆటువంటి యిబ్బందులకు ఈ బిల్లుద్వారా తొలిగిపోవాలి అనేటటువంటి ఆకాంక్షతో ఈ బిల్లును సమర్థిస్తూ రెండు మాటలు చెప్పదలచుకొన్నాను.

అధ్యక్షా, ఈ మధ్యను కొన్ని రకాలైనటువంటి penalties చాలా హృదయ విదారకంగా ఉండేటటువంటివి నాకు కనిపిస్తున్నాయి. అందులో ముఖ్యంగా వేద రైతాంగానికి ఆమిత్రమైనటువంటి బాధకలిగించి. వారిని కష్టానికీ, నష్టానికీ గురిచేసినటువంటి కొన్ని విషయాలు రెవిన్యూ మంత్రిగారికి మనవిచేసి ఉన్నాము. ముఖ్యంగా ఈ వారములో కొల్లేటి రైతాంగానికి కలిగిన నష్టాలు, విధింపబడినటువంటి penalties ఎంతభయంకరమైనవో, ఎంత గురుతరమైనవో ఆవన్నీకూడ మంత్రిగారికి మనవి చేసిఉన్నాము. కొల్లేరులో, అధ్యక్షా, అదిఒక కాడవేస్తే అందకుండ ఉంటే ఉంత జలమయంగా ఉంటుంది వర్షాకాలంలో, శీతాకాలంలో అక్కడ ఏమీ ఊడ్పులు ఉండవు. అదంతా మహా సరస్సుగా ఉంటుంది. పోతే, వేసవికాలంలో నీరు తగ్గుతూ ఉన్నప్పుడు కట్టలు వేసుకొని లేదా లోగడ నీళ్ళలో ఉంచిపోయినటువంటి కట్టలు తేలుతూ వుంటే; ఆమధ్యలో వున్నటువంటి నీరును bale out చేసుకొని నీరు తగ్గిన తరువాత ఊడ్చుకుంటూ మళ్ళీ అవసరమైనప్పుడు ఆ కొల్లేటిమురుగునీరునే చేలకు పెట్టుకొంటూ ఈ baling process లో వ్యవసాయం చేసుకొనేటటువంటి పద్ధతిలో ఉన్నటువంటి రైతాంగానికి penalties విధించడం జరిగింది, అధ్యక్షా. ఒక category విషయం నేను మనవి చేస్తున్నాను. అందులో తహశీల్దార్లు ప్రతి సంవత్సరం కూడా ఏక్‌సాల్ మంజూర్లు చేస్తుంటారు, రైతాంగానికి. కొన్నివేల రైతాంగానికి ఆమాదిరిగ ఏక్‌సాల్ మాంజూరు చేస్తుంటారు. ఆవిధంగా తహశీల్దారు మంజూరు

చేసినటువంటి 15 వందల ఎకరాలమీద penalties విధించడం జరిగింది. దానికి కారణం, ఆ పేదరైతులు నీరు తోడుకోలేక, కొంతమంది పేదరైతులు, 20 మంది కలసి చిన్న చిన్న యింజన్లు అద్దెకుతీసుకొని పెట్టుకొంటారు. వారు ఆ యింజన్లతో bale out చేసుకొని సాగుచేసుకుంటారు. ఆ యింజను పెట్టారనే కారణంచేత. Collectors Standing Orders లో ఏనాడో పెట్టినటువంటి orders లో ఎక్కడో ఆవిధంగా ఒక కారణం ఉంటే, దానిని బట్టి వారికి 10 రెట్లు penalties విధించడం, మొన్న జమాబందిలో అయిదురెట్లుకు తగ్గించడం జరిగింది. అసలు ఈ నాడు పెంచినటువంటి శిస్తులు కట్టడమే కష్టంగా వుండేటటువంటి ఈ రోజులలో ఈ కొల్లేటి పేదరైతులకు తహశీల్దారు యిచ్చిన ఏక్ సాల్ ప్రకారం ఊడ్చినటువంటి దాంట్లో technical గా కాదనే బదులు ఇంజన్లు పెట్టుకొన్నారనే కారణంచేత అయిదురెట్లు విధింపు పెట్టడంవలన, వారు అనేకమంది దివ్యా మంత్రిగారివద్దకు వచ్చి విజ్ఞప్తులు చేస్తూఉండడం జరుగుతున్నది. ఇది ఒక తరగతి. ఇంతేగాక, ఇంకా మనబుద మేరుసీక్కాము అని, ఉప్పాటేరుసీక్కాము అని ఉన్నాయి. కొల్లేరులో రాళ్ళుబాతినాము. ఆధ్యక్షా, ఆ రాళ్ళుమధ్య ఇదివరకు త్రవ్వటం జరగలేదు. అనేక సంవత్సరాలనుంచి, ఆ మధ్యన అనాది సిద్ధంగా ఊడుస్తున్న పైతాంగంమీదకూడా penalties విధించడం జరిగింది. ఆ త్రవ్వు జరిగేటట్లయితే. అసలువారు ఊడ్చడం జరిగేదికాదు, వ్యవసాయం జరిగేదికాదు. అలాకొల్లేటి అడుగున ఉన్నటువంటి భూమి తేలిన తరువాత ఆ రాళ్ళనుమధ్య ఊడ్చారు అనే కారణంచేత కొంతవరకు penalties విధించడం జరిగింది. ఈ penalties విషయంలోకూడా మంత్రిగారికి మనవిచేస్తూ వున్నాము. అయితే అది irregular irrigation అనేటటువంటి విషయం వారు అంటున్నారు. అది irregular, irrigation కాదు. It is not at the cost of others. కేవలం కొల్లేటి మరుగునీరుతో, సముద్రములోకి పోయే నీరులో సాగుచేసుకొన్నారు. అయితే harvest సమయంలో ఒక wet మనము తీపునీరుయిస్తాము. అదిమనవాఇష్టమైతే ఇస్తున్నాము, వారికోరికమీద. అది ఏవో కాల్వకు గండిపెట్టుకోవడం కాదు. లేక మీరు sanction చేసినటువంటి ఆయకట్టుకు ఆయకట్టు అదనంగా చేసుకోవడం అటువంటికేసులుకూడా వారికి మనవిచేసుకొని ఉన్నాము. It is not irregular irrigation in the strict sense. It is not at the cost of others అనికూడా మనవిచేసి ఉన్నాము. ఈ కొన్ని తరగతులు, వీటివిషయంలో అయిదు రెట్లు penalties విధించడం, బోర్డువారు ఏమీ చేయక పోవడం, ప్రభుత్వంవారు కూడా ఈ బిల్లు అంతకుముందు రాకపోవడంవల్ల అనుకొంటాము, కొన్ని యిబ్బందుల చేత వారు మీకు పూర్తిసహాయం చేయలేకపోవడం జరుగుతున్నది. అటువంటి యిబ్బందులు ఈ బిల్లుద్వారా తొలగిపోతాయని ఆశిస్తున్నాను. పోతే దాదాపు 40

ఆర్డర్లు ఇవ్వబడినాయి. సొంత పోరంబోకుల విషయంలో unobjectionable సొంత పోరంబోకులు ఉన్నాయి. అవి అంతా, 60 సెంట్లు 70 సెంట్లు, ఎకరం లోపునే హరిజనులు కానివ్వండి, పేద రైతాంగం కానివ్వండి అనేక గ్రామాలలో చేసుకొంటూ వున్నారు. ఈ విషయంగురించి దాదాపు 40 ఆర్డర్లు గత బడ్జెట్ సమావేశంలో మంత్రిగారికి ఇచ్చి ఉన్నాము. వాటిమీద ఏమీ orders పడలేదు. అవి అయిదు రెట్లు కానివ్వండి, పది రెట్లు కానివ్వండి, పన్నులు విధించడం జరిగింది. ఆ పైర్లు ప్రభుత్వమువారే తసరఫ్ చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా ఆచవరం గ్రామంలో హార్ వెట్టు సమయంలో జప్తు చేసి ఈబీదరైతాంగంమీద 10 రెట్లు విధించడం జరిగింది. జమాబంది కాలేదు. కొంతమందికి జమాబందిలో అయిదురెట్లు తగ్గించారు. దురదృష్టవశాత్తు వారివద్ద 10 రెట్లు విధించి పంట జప్తుచేసి వేలం వేసి ప్రభుత్వం తీసుకొనడం, శేషించిన బాకీలవసూలు చర్య జరుపుతున్నారు. అది ప్రభుత్వానికి విన్నవించుకున్నా stay orders యిచ్చి నిలుపుదల చేయలేదు. ఆ కారణంమాత్రంచెప్పారు— irregular irrigation కాదా అన్నారు. Irregular కాదు, unobjectionable nature ఇని అడంగులలో వ్రాయబడి ఉన్నది. ఇది గత Grow More Food Campaign నాటినుంచి ఈ సాగు ప్రోత్సహించి ఉన్నాము. ఇది 'at the cost of others' కాదా అని మంత్రిగారు అంటున్నారు. ఒక ఊరిలో 1 వెయ్యి ఎకరాల ఆయకట్టు ఉంటే ఆ చుట్టూ 50, 60 ఎకరాల పుంత, పోరంబోకు, ఉడ్చుకుంటారు. ఈ వెయ్యి ఎకరాల వ్యవసాయం అయిన తరువాత జూలై, ఆగస్టులో ఊడ్చితే, ఆ వెయ్యి ఎకరాకి ఏ రైతులలో ఏ ఒక్క రైనా— 'మాకు ఇబ్బంది కలిగిందనిగాని, మా నీరు తీసుకువెళ్ళి నష్టం కలిగించారని' పెటిషన్లు పెట్టినవ్వడు అవి తాసిల్దారు విచారించి ఎవిక్షన్ ఆర్డర్లు ఇచ్చినవ్వడు వాటిని ఉల్లంఘించి పేద ప్రజానీకం వ్యవసాయం చేస్తు వాళ్ళను లేవగొట్టేయండి, ఎన్ని రెట్లైనా వేసుకోండి. కాని ఏ కంప్లైంటు రాకుండా— మా నీరు వారు వాడుకొన్నారని, మా పైపుల్లో ఆయకట్టునీరు వాడుకొన్నారని ఆ గ్రామస్థులుగాని, పంచాయితీబోర్డుగాని ఎవరూ రిపోర్టు చేయని కేసులు, ఎలెక్షన్ లేని కేసులు, occupationకు సంబంధించి unobjectionable అని అడంగులలో వ్రాసిన కేసులు— అటువంటి వాటిల్లో కూడ irregular అనే టెక్నికల్ పాయింట్‌మీద 10 రెట్లు వేయడం, 5 రెట్లు జమాబందిలో తగ్గించడం, ఆ పైర్లుకూడ తసరఫ్ చేసుకోవడం, లేక పైర్లు అనుభవించినప్పుడు బాకీలు వారిపైన ఉండిపోవడం కటస్థిస్తోంది. Revenue Boardకూడ "we do not find any reason to interfere" అనియో, "we agree with the Collector" అనియో, మామూలుగా అన్నప్పుడు బాధాకరంగా ఉంటోంది. రెవిన్యూమంత్రిగారు రైతుల కష్టాలను గ్రహించడంలోగాని, వినడంలో

గాని, ఉత్సుకత ప్రదర్శిస్తూనే ఉన్నారు. బ్రౌదాసీన్యం ఎప్పుడూ ప్రదర్శించలేదు. కాని కొన్ని పవర్సు లేని కారణంగానో, లేక కొంత మన కూల్సులో ఆవకాశం లేని కారణంచేతగాని సదుపాయములు కలుగజేయుట లేదు. గండిసాగు ఇచ్చే కారణాన గాని, లేక కొన్ని వేల ఎకరాలకు సెకండ్ క్రాపుకు మంజూరు చేసినప్పుడు, పర్మిషన్ లేకుండ ఆదనంగా చేసినటువంటి వాటిల్లోగాని, ఇప్పుడు నేను చెప్పిన కేసుల్లో—కొల్లేరు లాండ్సు, పుంత, పోరంబోకు ముట్టకుండ irregular irrigation కాని తావుల్లో literalగా, strictగా అర్థం తీయకుండ పేదప్రజలకు అనుకూలం చేస్తే రనేదానిలో నాకు ఎట్టి సందేహం లేదు. ఈ బిల్లు వారుతెచ్చినందుకు సంతోషం దీని ఫలితంగా నేను ప్రశ్న వేసిన కేసుల్లో వారు వెంటనే stay ఉత్తర్వులు అంద జేయాలని, తరువాత కలెక్టరునుంచి రిపోర్టు తెప్పించుకొని చిత్తగించి న్యాయం చేకూ ర్చాలని తమద్వారా మంత్రిగారిని సవినయంగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఈ బిల్లుకు సంబంధించి కాకుండా penaltiesమీద మాట్లాడుతున్నారు. ఈ బిల్లు ఉద్దేశ్యం వేరు. ఈ బిల్లుకు రికవరీకి సంబంధం లేదు; Penalties మీద మాట్లాడదలచుకొంటే ఆది వేరు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :— Penalties ఎక్కువగా వేశారని ప్రభుత్వ దృష్టికి తెస్తే ప్రభుత్వం stay order ఇవ్వడానికి వీలున్నదా, లేదా.....

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఇప్పుడుకూడ ఇవ్వవచ్చును. రికవరీ ప్రొసీడింగ్స్ start అయినతరువాత ఇవ్వడానికి వీలులేదు. Normal గా property attach అయి recovery proceeding start అయిన తరువాత ప్రభుత్వం interfere కావడానికి వీలులేదు normal గా property attach అయి recovery proceedings start అయిన తరువాత ప్రభుత్వం interfere కావడానికి వీలులేదు. కాని పెనాల్టీవేశారంటే G. O. ఇవ్వవచ్చును. ఆ జడ్జికారం ప్రభుత్వానికి ఉన్నది. Properties attach చేసి recovery proceedings start అయిన తరువాత interfere అయ్యే అధికారం గవర్నమెంటుకు లేదు. అటువంటి land cases ఉంటే interfere కావడానికి ఇది ఉద్దేశిస్తుంది

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (నరసంపేట) :— Attachment అయిన తర్వాత ప్రభుత్వానికి అధికారం లేదు అంటున్నారు. ఏ సందర్భంలో అయినా అధికారం ఉన్నదని ఇందులో ఉన్నది. అధికారం లేదని ఎందుకనుకొంటున్నారు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— Revenue Recovery Act ప్రకారంలేదు. Hyderabad Land Revenue Act వేరు. అది రిపీల్ అయినది. తెలంగాణాకు కూడ extend అయినది. అయిన తర్వాత recovery proceedings start అయిన తరువాత గవర్న్ మెంటు interfere అవడానికి, stay order ఇవ్వడాకి వీలులేదు. నార్మల్ గా పెనాల్టీస్ ఉన్నవి. ఇవ్వడానికి అధికారం ఉన్నది. ఆ పెనాల్టీస్ కు దీనికి సంబంధం లేదు.

దృష్టికి తెచ్చి చెబుతున్నాను. ఆట్టి పరిస్థితులలో ఇట్టి ఈ అధికారం ప్రచ్ఛుకొనుట వల్ల,, proceedings ఏ stageలో ఉన్నా, రైతులకు కష్టాలు తొలిగే అవకాశం ఉంది అది తెలుసుకోలేకపోతే misunderstand చేసుకొంటున్నారు కొందరు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—అధ్యక్షా, మంత్రిగారితో ఏకీభవిస్తున్నాము. Hardship తొలగించుటకు తీసుకువచ్చారని తెలుసు. ఇప్పుడు Revenue Recovery Actకు అమెండ్‌మెంట్ తెచ్చారు కాబట్టి ఇవన్నీ మేము చెబితే మంత్రిగారు రైతుల విషయం శ్రద్ధ వహిస్తారని, ఇదంతా waive చేస్తారని వారిముందు ఉంచాము.

శ్రీ యం. పిచ్చయ్య :— గుంటూరు జిల్లాలో 30, 40 సంవత్సరాలుగా సాగు చేస్తున్న బంజర్లమీద వాగు, డొంక, చెరువు మెరక పోరంబోకులమీద గ్రలక్షల penalties విధించారు. ఒక ఎకరంలోపు సాగుదార్లుకూడ ఉన్నారు. ఈ విషయాలుకూడ ప్రభుత్వం రద్దుచేయమని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇదివరకులేని అధికారాలు ఈ బిల్లు ద్వారా తీసుకుంటున్నామన్నారు. Recovery proceedings start అయిన తరువాత recovery చేయడం తప్ప ప్రభుత్వం interfere కావడానికి ఇదివరకు అధికారం లేదు. ఇప్పుడు ఆటువంటి అధికారం తీసుకొంటున్నారు. అయితే ఒక విషయం ప్రభుత్వం జ్ఞాపకం ఉంచుకోవాలి. తెలంగాణాలో Excise duties Abkari duties, వాటిల్లో overdues చాల ఉన్నవి. ఇదివరకు చాలసార్లు చెప్పాము. అవి ప్రభుత్వం వసూలు చేస్తామని చిన్నవారివద్ద మాత్రం వసూలు చేయడం మొదలు పెట్టారు. అట్లా ఇప్పుడు ఈ చట్టంద్వారా ఒక పని జరగకుండ చూడాలి. Revenue recovery proceedings ప్రారంభమై attachment కు వెళ్ళేటప్పటికి ఈ చట్టంద్వారా పొందిన అధికారాన్ని వినియోగించుకొని ధనిక వర్గానికి stay order ఇచ్చే ప్రయత్నం చేయకుండా ఉంటేనే ఈ చట్టాన్ని జయప్రదం చేసినవారవుతారు. ఇదివరకు పెద్దవారి విషయంలో తాసిల్దారుకు ఫోను ద్వారా చెప్పేవారు. ఇప్పుడు ప్రభుత్వమే interfere కావడానికి అధికారం తీసుకొంటున్నారు. ఆ విధంగా అది పెద్దవారికి లాభదాయకం అయ్యేట్లు కాకుండా చూడాలి. అధికారం తీసుకోకపోతే చిన్నవారికి ఇబ్బంది ఆవుతుంది కాబట్టి అధికారం తీసుకొంటున్నామంటున్నారు. మాకు ఎప్పుడూ చేపే వాగ్దానమే అది. చిన్నవారికోసం ఇమ్మనమంటున్నారు. ఇస్తున్నాము. ఎబ్బ్యాక్ వచ్చేటప్పటికి ఎవరికి ఉపయోగపడుతున్నదంటే, పలుకుబడి కలిగిపెట్టుబంటి పెద్ద రైతాంగానికి

ఉపయోగపడుతున్నది. దీంతోటి– *suo moto*–ఎవరు పిటిషన్ పెట్టనక్కరలేదు. వారంతట వారే బ్రాసి పారేయవచ్చును. కాబట్టి ఆ ఎబ్యూజ్ జరగదనే హామీ వారి దగ్గరనుండి మేము కోరటం చాల న్యాయమనుకొంటున్నాను. అది చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—ఈ సవరణ ఉద్దేశ్యము ఇదివరకే మనవి చేశాను. Penalties subject మొదట రాజగోపాలనాయుడుగారు లేవతీసి తర్వాత, సభ్యులందరూ penaltiesగురించి చెప్పటం మొదలుపెట్టారు. Penalties వేసి రైతులను కృంగదీయాలనే ఉద్దేశ్యము ప్రభుత్వానికి లేదు. గ్రో మోర్ ఫుడ్ సిద్ధాంతంపైన– ఎవరి ఇష్టం వచ్చినచోట వారిని వ్యవసాయం చేసుకోనివ్వండి, అబ్‌జక్షనబుల్ అన్‌జక్షనబుల్ ఏమీ అక్కరలేదు; రెగ్యులర్ ఇరిగేషన్, ఇరెగ్యులర్ ఇరిగేషన్ అన్నదేమీ అక్కరలేదు; ఏదీ అక్కరలేగు; సర్వహక్కులు సర్వమానవులకు ఇచ్చివేయండి, ఎక్కడ స్థలం ఉంటే, అక్కడ వ్యవసాయం చేసుకోండి అని చెబితే బాగుంటుందా ? నాకేమీ అర్థం కావటం లేదు. మన అసెంబ్లీమందరకూడ కొంత స్థలం ఉంది. అక్కడకూడ ఎవరైనా పైరు వేసుకొంటే, వేసుకోనివ్వండి అని చెబితే బాగుంటుందా ? ఉదాహరణకు– రాజగోపాల్ నాయుడుగారికి 20 ఎకరాలు ఉంది, అందులో 10 ఎకరాలు బీడు పెట్టుకొన్నట్లయితే ఎవరోవచ్చి– ఆ 10 ఎకరాలలో అధికారిహోరోత్పత్తి అవుతుందిగనుక– ఆ పది ఎకరాలలో నేను పైరు వేసుకొంటానంటే, అదికూడ సరైనవి అవుతుందా ? Penalties వేస్తేనే ఆటువంటి అక్రమ పద్ధతులు ఆగాలికదా ? రెండు సంవత్సరాలక్రితం penalties యీ విధంగానే వేశాను. అదివరకు కలెక్టర్‌కు, లోకల్ ఆఫీసర్స్‌కు డిస్క్రిమినేషన్ ఉంది 20 times penalties వేస్తే, 19 times rebate చేసి, ఒక సైమ్ వసూలు చేసే ఆచారము ఉన్నది. కాని, యీ ఇరెగ్యులర్ ఇరిగేషన్ మాత్రం జరిగిపోతున్నది; ఈ ఎంక్రోచ్‌మెంట్స్ జరిగిపోతున్నవి. చివరకు హైవేస్ రోడ్లప్రక్కన కూడ వ్యవసాయము చేయడము జరుగుతున్నది. వీటన్నింటిని ఎక్కడో అక్కడ ఆపాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యమునుగాని, రైతుకు ఏదో హరాస్ చేయాలనే ఉద్దేశ్యం కాదని మరొకసారి స్పష్టం చేస్తున్నాను. దానినగురించి ఆ డిస్క్రిమినరీ పవర్స్ కలెక్టరువద్ద ఉన్నప్పుడు యీ ఇరెగ్యులర్ ఇరిగేషన్ ఆపటానికి వీల్లేకపోతున్నది. కృష్ణా గోదావరి జిల్లాలలో breached irrigation చాల ఎక్కువ అయిపోతున్నది. వేలాది రూపాయలు ఖర్చుపెట్టి మరమ్మత్తులుచేసి, స్లూసెస్ కట్టించి, బండ్స్ అన్నీ వేయిస్తే లోకల్ బేసిస్ మీద స్వచ్ఛందంగా స్వస్థిచెప్పి, ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు breached irrigation చేసుకొంటూ పోతుంటే ఎట్లా వ్యవసాయం జరగాలి ? localised ఆయకట్టుదారులు దానిబల్ల సభ్యులు

న్నారు. వారందరు వచ్చి, ఒరిజినల్ ఆయకట్టుదారులకు నీరు చిక్కటంలేదని ధర ఖాస్తులు పెట్టుకొంటున్నారు. వెంకటేశ్వరరావుగారు యీ విషయం గత సమా వేశంలోకూడ చెప్పినారు. నిన్న పెట్టిన మీటింగ్‌లోకూడ చెప్పినారు. ఒరిజినల్ ఆయకట్టుదారులకు నీరు రాలేదు. ఫస్ట్‌క్రాప్, సెకండ్ క్రాప్‌పైన ఉన్నవారే చేసు కొన్నారు అని వారు చెప్పినారు. వీటన్నింటిని రెగ్యులరైజ్ చేయాలంటే, ఏదో ఒక సిద్ధాంతం అవలంబించాలి. ఎవరు రూల్సును. సిద్ధాంతానికి వ్యతిరేకంగా పోతారో, వారిపై తప్పకుండ penalty వేయవలసి వస్తుంది, Penalties రెవిన్యూ ఆంతా ఆగ్‌మెంట్ చేసుకోవాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు రెగ్యులర్ ఇరిగేషన్, ఎంక్రోచ్‌మెంట్స్- ఇవన్నీ ఉండకూడదు; మనం చేసుకొన్న నట్ట మును, రూల్సును సక్రమంగా అమలులో పెట్టాలి. వాటిని ప్రజలందరు సక్రమంగా పాలించాలి; చట్టవ్యతిరేక చర్యలను ఎంకరేజ్ చేయకూడదు అనే ఉద్దేశ్యంతో penalties విధించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉన్నది ఆ డిస్ట్రిక్టనరీ సబర్స్ కలెక్టర్ దగ్గర ఉన్నప్పుడు దానినుండి యీ ఎంక్రోచ్‌మెంట్‌గాని, ఇరెగ్యులర్ ఇరిగే షన్‌గాని ఆగటం లేదు, కనుకనే, ఆ డిస్ట్రిక్ట్ లేకుండాచేసి 20 పైప్స్ వేసా ల్టీస్ వేయాలని ప్రభుత్వం నిర్ణయం చేసింది ఈ విషయం శాసనసభ్యులందరికి వ్రాసి పంపించాము; జమాబందీకి వచ్చిన విలేజ్ ఆఫీసర్స్‌కు అందరికీ, రైతులందరికి తెలియజేయబడింది ముందు ముందు మాత్రం తప్పకుండా penalties వేస్తాము యీ సంవత్సరంమాత్రం తీసివేయవలసిందని అందరికి వ్రాశాము. ఇప్పుడు మాట్లాడిన శాసనసభ్యులు అందరు కాకపోయినా, చాలామంది నా దగ్గరకు వచ్చినవారే. ఇవాళ హామీ ఇస్తున్నాము; ఇక వచ్చే సంవత్సరము రాము అని మీకు వ్రాసి ఇస్తామండి అని యీ గౌరవసభ్యులు చెప్పినవారే. ఈ సంవత్సరంమాత్రం తీసివేస్తాము. వచ్చే సంవత్సరంమాత్రం యీ ఇరెగ్యులర్ ఇరిగేషన్ ఉన్నట్లయితే 10 పైప్స్ penalties వేస్తాము. Penalties తీసివేయండి అంటే, ప్రభుత్వాన్ని నడిపించేది ఎట్లా ? ఎక్కడనో ఒకచోట యీ ఇరెగ్యులర్ ఇరిగేషన్ ఆపాలి. దానిని localised ఆయకట్టు చేస్కుంటేపుడు మనం చర్చించుకోవాలి. P.W.D మంత్రిగారు అప్పుడప్పుడు సమావేశాలు పెడుతూనే ఉన్నారు. దాళవా క్రాప్‌కాని, సెకండ్ క్రాప్‌కాని ఎంత ఏరియా ఉండాలి, ఏదో లోకలైజేషన్ చేయాలి, ఏ ఏరియాకు ఏ విధంగా రొటేషన్ ఏర్పాటు చేయాలి, బైయానియల్ పెట్టాలా, ట్రయానియల్ పెట్టవలెనా, లేకుంటే పర్మిషెంట్ డోస్‌లో పెట్టాలా, అవన్నీ ఆలోచన చేసినతర్వాతనే నిర్ణయం తీసుకోవటం జరుగుతున్నది. అయినా ఆ నిర్ణయంతో మాకు సంబంధంలేదు; మరల మా ఇష్టంవచ్చినట్లు breached irri-gation చేస్తాము; ఇది ఒక సమస్య సృష్టిస్తాము; (మళ్ళీ ప్రభుత్వం పీకమీద కూర్చుని)

penalties తీసివేయండి 20 పైసల్ని penalty వేస్తున్నారు; ప్రభుత్వానికి హృదయమే లేదు– అని విమర్శిస్తే అది ఎట్లా సరైన విషయమో నాకు అర్థం కాదు. ఈ మధ్య ఆఫీసర్స్‌తో, కొంతమంది శాసనసభ్యులతో, పెద్దలతో సమావేశం జరిపించినాము "ఆయకట్టు పెంచవలసినచోట పెంచండి: ఆరు నెలలలో మీరు సమాధానం ఇవ్వాలి; మీరు previous performance తీసుకోండి; capacity of the tanks తీసుకోండి; 10 సంవత్సరాల రెవిన్యూ స్టేటుమెంట్ తీసుకొని, పెర్ఫార్మెన్స్‌కూడ చూసినతర్వాత ఆయకట్టు ఇంక్రీజ్ చేయవలసిఉంటే, తప్పకుండా ఇంక్రీజ్ చేయండి అని చీఫ్ ఇంజనీర్‌కు ఉత్తర్వు లివ్వబడినవి. ఉదాహరణకు ఒక టాంక్ క్రింద 100 ఎకరాలు ఉంటే, 120 ఎకరాల సేద్యం అవుతుంది. ఆ కెపాసిటీ ఉన్నదనుకొన్నప్పుడు తప్పకుండా దాని ఆయకట్టు ఇంక్రీజ్ చేయాలి. ఆరు మాసాలలో రాష్ట్రములో మొత్తం అన్ని టాంక్స్ రెగ్యులరైజ్ కావాలి అని ఉత్తరువులు యీ మధ్యనే ఇవ్వటం జరిగింది. బహుశా వారు ఆ చర్యలు తీసుకొంటున్నారని అనుకొంటున్నాను. ఈ penaltiesకు సంబంధించి నాదగ్గరకు అప్లికేషన్లు వచ్చాయి. వాటన్నింటిని పరిశీలన చేస్తున్నాము. ఈ penalties అన్నీ తీసివేస్తే వచ్చే సంవత్సరము మరల రాము అని యీ సభలో ఎవరైనా హామీ ఇస్తారా చెప్పండి.

శ్రీ ఎ: వెంకటేశ్వరరావు :— మీరు నిర్ణయానికి వచ్చేముంది స్టే ఇచ్చేయండి. అక్కడ రికవర్ అయినతర్వాత ఏమి లాభం ? మీరు stay యివ్వండి; తదుపరి మెరిట్‌పైన డిసైడ్ చేయండి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— రెండు సంవత్సరాలనుండి స్టే యిస్తున్నాను. వెకేట్ చేస్తున్నాను. వసూలు చేసింది మాత్రం ఎక్కలేదు. హామీలు మీరు ఇస్తూనే ఉన్నారు. మీ హామీలు ఉంటాయికదా అని మేము స్టే ఇస్తూనే ఉన్నాము. మళ్ళీ ఏదో రెమిషన్ ఇస్తూనే ఉన్నాను. కృష్ణం రాజబహుమూర్‌గారి పేర జి. ఓ యిచ్చినాము. పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు వస్తే వారి పేరుమీదకూడ జి. ఓ ఇచ్చాము కాని, వారి పేరుమీద ఇచ్చిన జి. ఓ సంగతి మరచిపోయారు. వీరి పేరుమీద ఇచ్చిన జి. ఓ మాత్రం జ్ఞాపకమున్నది. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ వారి పేరుమీద కూడ జి. ఓ యిచ్చినాము. కాదని చెప్పమనండి.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :— మేము ఏమి పాపం చేశాము ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి :— మీరు వస్తే, ఆవసరమనుకొంటే, దాని వల్ల లాభం జరుగుతుంది, రిలీఫ్ అవుతుంది అనుకొంటే ఇవ్వడానికి అభ్యంతరంలేదు. వారికి ఇచ్చామంటే, అది వాళ్ళేమీ జేబులో పెట్టుకోలేదు. ఆ జి. ఒ మాస్ స్కేల్ వర్తించింది. ఇండి విండ్యువల్‌గా ఇచ్చిన జి. ఒ కాదని మనవిచేస్తున్నాను. గోపాల కృష్ణయ్యగారు చెప్పినదానికి శేషావతారంగారు సమాధానం చెప్పినారు. స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ కలెక్టర్స్ అందరికి రెండు సంవత్సరాలక్రితమే క్రాసి పంపించాము. 'మీరు లాండ్ రెవిన్యూ కలెక్షన్స్. లోక్ కలెక్షన్స్ ముందు శక్తివున్నవారిదగ్గర వసూలుచేయాలి, ఆస్టేట్ మెంటు పంపించాలి, దీనికి వ్యతిరేకంగా జరిగినట్టయితే మీపైన చర్య తీసుకొనబడుతుంది; అని ఎప్పటికప్పుడు చెప్పటం జరిగింది. కాబట్టి, ఏదో పెద్దవారికి స్టే ఆర్డర్ ఇవ్వటానికే యీ పవర్ తీసుకొంటున్నారన్నది వాస్తవం కాదని మనవి చేస్తున్నాను. ఇంతవరకు ఉన్న ఇన్‌స్ట్రక్షన్స్ అమలులో పెట్టడం జరుగుతున్నది.

Mr. Deputy Speaker :—The question is :

"That The Andhra Pradesh Revenue Recovery (Amendment) Bill, 1964 be read a second time.

The motion was adopted.

Mr. Deputy Speaker :—Now I shall put the clauses to vote.

CLAUSE 2

Mr. Deputy Speaker:–For Clause 2 there is an amendment given notice of by Shri A. Venkateswara Rao.

Shri A. Venkateswara Rao :—Mr. Speaker Sir, I beg to move :

Substitute the following for sub-section (3) of New-Section 57–A.

"An appeal shall lie to the Board of Revenue from an order passed by the District Collector and the decision of the Board shall be final subject to the orders passed by

the Government in accordance with the provisions of sub-section (1) of Section 57 (A). The Board may also issue stay pending the decision of the appeal."

Mr. Deputy Speaker :—Amendment moved.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—అధ్యక్షా, ఇప్పుడు బోర్డుఆఫ్ రెవిన్యూకు గవర్నమెంట్‌కు కంకరెంటె పవర్స్ ఇచ్చారు. ఆది లీగల్‌గా సరైనదికాదు. ఒక పార్టీబోర్డు ఆఫ్ రెవిన్యూ దగ్గరకు వెళ్లి ఇంకో పార్టీ గవర్నమెంట్ దగ్గరకు వెళ్ళటం అంటే—ఒకవైపు బోర్డు ఆఫ్ రెవిన్యూ రివిజినల్ పవర్స్ ఎక్సరసైజ్ చేస్తున్నప్పుడు మళ్లీ గవర్నమెంట్ ఎక్సరసైజ్ చేయడమా ? లేక గవర్నమెంట్ ఎక్సరసైజ్, జిల్లా కలెక్టర్ చేస్తున్నప్పుడు బోర్డు ఆఫ్ రెవిన్యూ ఎక్సరసైజ్ చేయడమా ? ఇది కాన్‌ఫ్లిక్టింగ్‌గా ఉంటుంది కాబట్టి అలా కాకుండా జిల్లాకలెక్టర్‌యొక్క డిసిషన్ పైన మీరు అపీల్ ఇవ్వండి. ఆ అపీల్‌పై గవర్నమెంట్ రివిజినల్ పవర్స్ పెట్టుకోండిగాని, బోర్డుకు కూడ రివిజనల్ పవర్స్ ఇవ్వటం, మీకూ రివిజనల్ పవర్స్ ఉండటం సరైనది కాదు. అందుకని నేను యీ అమెండ్‌మెంట్ ఇచ్చాను. దాని కొరకే నేను amendment యిచ్చాను. Sir, I move : An appeal shall lie to the Board of Revenue on an order passed by the District Collector and the decision of the Board of Revenue shall be final subject to the orders passed by the Government in accordance with the provisions of sub-section (1) of Section 57 A, and the Board may also issue stay pending the decision of the appeal. ఆది బాగా ఉంటుంది. రెండుమాత్రం concurrent powers యివ్వడం బాగా ఉండదు.

Sri N. Ramachandra Reddy :—There is no anomaly There are no contending parties. It will be giving additional concessions to the aggrieved party. The aggrieved party will go to the Board of Revenue.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—Recovery Act క్రింద ఏదైనా proceedings తీసుకుంటారు. దానిలో రెండు పార్టీలు రావడానికి అవకాశాలు ఉంటాయి. ఉండవని మీరు ఏదైతే అంటున్నారో ఆది తప్పు. రెండుపార్టీలు ఉన్నప్పుడు ఒకపార్టీ వెళ్ళి రెవిన్యూ బోర్డుదగ్గర చెప్పుకుంటుంది; ఇంకొకపార్టీ

Government దగ్గర చెప్పుకుంటుంది. గవర్నమెంటు ఒక order issue చేస్తుంది. Board of Revenue యింకొక order issue చేస్తుంది. అటు వంటివి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. అందుకని ఆట్లా Revisional powers ఉండడం మంచిదికాదు. legal experts ను కనుక్కోండి. అది ఎలా వాయి యిచ్చారో మంత్రిగారు చెప్పాలి.

Sri N. Ramachandra Reddy :—చెప్పినాను. There is no anomaly. It is quite clear. If any party is aggrieved he will go to the Board of Revenue.

Mr. Deputy Speaker :—The question is :

Substitute the following for sub-section (3) of New section 57–A

"An appeal shall lie to the Board of Revenue on an order passed by the District Collector and the decision of the Board of Revenue shall be final subject to the orders passed by the Government in accordance with the provisions of sub-section (1) or Section 57–A and the Board may also issue stay pending the decision of the appeal."

The amendment was negatived

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 2 do stand part of the Bill.

The motion was adopted. Clause 2 was added to the Bill.

Mr. Deputy Speaker :—The question is :

That Clause 1 and preamble do stand part of the Bill.

The motion was adopted. Clause 1 and preamble were added to the Bill.

Mr. Deputy Speaker :—The hon. Minister for Revenue will move for the third reading of the Bill.

Sri N. Ramachandra Reddy :—Sir, I beg to move:

That the Andhra Pradesh Revenue Recovery (Amendment) Bill 1964 be read a third time.

Mr Deputy Speaker :—Motion moved :

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—అధ్యక్షా, మిగతా, విషయాలన్నీ వదలి పెట్టినాము. Zamindari areas లో tanks ఉన్నాయి. 20 ఏండ్లకు పైగా ఆ tanks క్రింద నీరు తీసుకొనేది ఉన్నది. అది easement right ఏర్పడి ఉన్నది. Easement right ఏర్పడిన దానిమీదకూడ పెనాల్టీస్ వేస్తాము అని అంటున్నారు. మీరు ఎటుతిరిగి standardise చెయ్యబోతున్నారు. Standardise చేసేంతవరకు పెనాల్టీస్ వేయవద్దని మేము అంటున్నాము. కనీసం జమిందారీ ఏరియాలలోనైనా జమిందారీ area లలో లాగ వేసినట్లయితే easement right వాళ్ళకు ఎప్పుడూ ఉన్నది. అందువల్ల గవర్నమెంటు వేసినప్పుడు యింక విధిలేకుండా easement right ఉన్నదని గవర్నమెంటుతో తగాదా పడాల్సిన అవసరం వేకుండా చూడాల్సింది. అందువల్ల Standardization fix up చేసి చేసేంతవరకు గోదావరి పంట కాలువలు, యిలాంటివాటిని breach చేసి irrigate చేస్తున్నారు. అంటే అది వేచివిషయం దానిని మేము సమర్థించడం లేదు. ఇంతవరకు ఎన్నో ఏండ్లుగా తరతరాలుగా నీరు తీసుకుంటున్నవాళ్ళకూడ పెనాల్టీస్ కట్టే పరిస్థితికి గవర్నమెంటు తీసుకురావద్దని, దీనినైనా అంగీకరించవలసిందని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—శేషావతారంగారు జవాబుచెప్పారు అది గోపాలకృష్ణయ్యగారికి జ్ఞాపకం ఉండాలి అన్నారు. పెద్దవాళ్ళదగ్గర ఏమైనా సరే తప్పకుండా వసూలు చేయించి దానిమీద Statement తెప్పించమన్నారు అని ఇంతవరకు అట్లాంటి Statement పెద్దవాళ్ళదగ్గర వసూలు చేశాను అనేది వచ్చినదా ? రెండవది abuse చేయలేదు అని చెప్పారు. చెయ్యము అని చెప్పమంటున్నాము. చేయలేదు అనే సంగతి నాకు అక్కరలేదు. పెద్ద పెద్ద మొత్తాలన్ని తెలంగాణా area లో అబ్కారీ డబ్బు వసూలు చేయాలనే సంగతి రోజురోజు మనకు శాసనసభలో వస్తున్నది తమకు తెలుసు. వాళ్ళు application పెట్టుకుంటే అన్నింటికికూడ stay యివ్వవచ్చు. అందువల్ల పెద్దవాళ్ళ కోసమనికాదు. ఇంకో విషయం ఏమిటంటే—ఈనీళ్ళు వాడుకొనే టప్పుడు మమ్మల్ను ఏదో అంటున్నారు. వాళ్ళందరినికూడ బలపరుస్తున్నామని కట్టలు తెగగొట్టి నీళ్ళుతీసుకొనే వాళ్ళను ఉడ గడం లేదు. ఎవరు ఎవరిని రక్షించడానికి ప్రయత్నిస్తున్నారు అంటే చిన్న రైతాం

గాన్ని అన్యాయం చేసి పెద్దరైతాంగం యింకా పెంచుకుంటూ ఉంటే వాళ్ళు మీదగ్గరకు వచ్చి అడిగినప్పుడు వాళ్ళకు remission యిస్తున్నారు. క్రిందివాడు వచ్చి ఆయ్యా నానీళ్ళు పోయినాయని అంటే వాడికి remission యివ్వడంలేదు. మెట్టప్రాంతాలు ఉన్నాయి. Irrigation area కు మెట్టప్రాంతానికి ఒకటే obligation కాదు. మెట్టప్రాంతంలో పరిస్థితివేరు. Irrigation ప్రాంతంలో పరిస్థితివేరు. Irrigation area ఉండేటట్లయితే దానికి నీరువస్తుంది. ఆది పెట్టుకోకపోతే ఆతని తప్పుగాని యింకొకటి ఏమీలేదు. మెట్టప్రాంతంలో ఆచెరువులోనే నీళ్ళు తక్కువవస్తాయి. ఆతనికి 15, 20 ఎకరాలపొలం ఉంటుంది. దానిలో ఒక ఎకరమే చేసుకుంటాడుగాని మొత్తం extent అంతా చేసుకున్నట్లే లెక్కకడుతున్నాము. దానికి యివ్వమని అంటున్నారు. ఈ రెండింటికిని ఉన్న తేడాను గమనించకుండా అంతా ఒకటే rules ఉద్దేశించినారు. Irrigation area లో పెద్దరైతాంగం అన్యాయంచేసి తానే మొత్తం తీసుకొని tailend వాళ్ళకు నీళ్ళు లేకుండా చేస్తున్నారు. అనే ప్రధానమైన ప్రాతిపదిక వచ్చినప్పుడు దానికి మేము absolute గా agree అవుతున్నాము. కాని మీరు తప్పు ఎవరైతే చేస్తున్నారో వాళ్ళను support చేయడానికి చూస్తున్నారు. ఎవరైతే effect అవుతున్నారో వారికి సహాయంలేదు. ఈ పేరుతో మెట్ట area ను irrigation area ను రెండింటిని సమానంగా చూస్తున్నారు. ఇది తప్పు. ఇప్పుడు ఉన్నటువంటి arears వసూలు చేసేవాటిలో ప్రభుత్వం జోక్యం కలిగించుకొంటున్నారు. ఇది ఎందుకు చెబుతున్నాను అంటే Public Accounts లో ఉన్నప్పుడు Civil Supplies Department లో చూసినప్పుడు ఒక ఆతను రు. 1,50,000 లు చెల్లించాల్సి ఉంటే క్రింది officer కమిషనర్ ఒకసారి extend వేశాడు. గవర్న్మెంటు ఒకసారి extend చేసినారు. మళ్ళీ ఒకసారి కమిషనర్ దగ్గరకు వచ్చి దాక్కున్నాడు. Estimates Committee report లోకూడా clear గా ఉన్నది అదితమరు చూసేఉంటారు అందువల్ల అధికారం యిచ్చినప్పుడు రామచంద్రారెడ్డిగారిని గురించి మాకు అనుమానం లేదు. ఆయన మంచివాడే ఆయన మంచిగానే చేస్తాడు. తక్కినవాళ్ళు పాడుచేస్తే దానికి కావలసినటువంటిది ఉంటుంది. కనుక కనీసం ఈయనగారు చేయియివ్వాలి. Disparities నష్టాలు ఉన్నటువంటి వాటిని కూడ దృష్టిలో ఉంచుకోకుండా rule ఆసరాసరి మళ్ళీ కష్టి ఉపయోగం చేసేటట్లయితే నష్టం వస్తుంది. ఈ తేడాలు గ్రహించకుండా జరుగుతున్నది. దానిని గురించి ఆలోచించమని వారిని కోరుతున్నాను.

Mr. Deputy Speaker :—He has already replied that point.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—లేదండి మెట్ట పల్లపు తాలూకాలకు ఉన్న తేడా ఎప్పుడైనా ఆయన గ్రహించారా !

మిస్టర్ డిప్యూటి స్పీకర్ :— ఆ హామీ గురించి మీరు అడిగారుకదా ! అప్పుడే చెప్పారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఏమి చెప్పారు ? ఇదివరకు చేయలేదు అన్నారు. అంతే.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— మంచిపని చేయబోతాము అని హామీ ఇవ్వాలనేది నాకు ఏమీ తెలియదు. మంచిపని చేయడానికి ఉన్నారుగాని చెడ్డపని చేయడానికి ఎవరు ఉన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— చెడ్డ పనులు చేయమని హామీ యివ్వండి.

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh Revenue Recovery (Amendment) Bill, 1964 be read a third time".

The motion was adopted.

The Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution) Bill, 1964

Sri N. Ramachandra Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution) Bill, 1964 be read a first time.

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ పి. కోదేశ్వరరావు (పెదకాకాని) :— ఆధ్యక్షా, ఈ బిల్లు తెచ్చి నందుకు అభినందించాలో, యిందులో ఉన్న అంశాలనుచూసి ఆందోళన చెందాలో అర్థంకాకుండా వున్నది. నాకు అభినందించాలనే వున్నదిగాని, అందులో ఉన్న విషయాలు చూస్తే ఆందోళన చెందక తప్పని పరిస్థితి. లోగడ ఈ బిల్లుకు మాతృకగా ఉన్న దానిలో ప్రభుత్వం లక్ష రూపాయలకు పైబడి ఎక్కడైనా irrigation

సౌకర్యం కలిగించేటట్లయితే ఆ irrigation నిర్మాణం పూర్తిఅయిన మూడు సంవత్సరముల తరువాత, ఆ భూమికి లోగడ irrigation సౌకర్యం ప్రారంభించక ముందు ఉన్న ఖరీదుకు, irrigation సౌకర్యాలు పూర్తిఅయిన మూడు సంవత్సరాల తరువాత ఉన్న ఖరీదుకు వ్యత్యాసం ఎంత వుంటుందో, ఆ వ్యత్యాసంలో సగం ప్రభుత్వానికి అభివృద్ధిపన్ను చెల్లించాలి అన్నారు. Irrigation సౌకర్యాలు ఏర్పరచడంవల్ల భూమి అభివృద్ధి అవుతుంది నేమాట నిజం. అయితే దానిని లెక్కగట్టి అభివృద్ధి ఖరీదు ఎంతో నిర్ణయించి అందులో సగంవాటా మాకు కావాలని కోరడం ఏ దేశంలో అయినా ఉన్నదేమో నాకు తెలియదుగాని మన రాష్ట్రంలో మాత్రం అట్లాంటిది లోగడనే ప్రవేశపెట్టారు. ఇప్పుడు క్రొత్తగా ఈ బిల్లులో ఏ రకమైన అభివృద్ధి పనులు ముందు చేయకుండానే, అటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు కోరుతున్నారు. కనుక ప్రజలు సహకారం యిస్తామని ముందుకు వస్తున్నారు గనుక, ఆ సహకారం తీసుకోడానికి పూర్వం ఉన్న చట్టంలో అవకాశం లేదని వారినుంచి contribution తీసుకోడానికి క్రొత్తగా చట్టం చేయాల్సి వచ్చినదని చెప్పారు. బాగానే ఉన్నది, అలా కోరినమాటకూడా నిజమే. పంచవర్ష ప్రణాళికలు రెండు గడచి పోయినాయి. మూడవదికూడా పూర్తికావస్తున్నది. కాని వెనుకబడిన ప్రాంతాలన్ని వెనుకబడే వున్నవి. వెనుకబడివున్న ప్రజలు అభివృద్ధిపొందినవారిని చూసినప్పుడు— మనంకూడా అభివృద్ధికావాలి, మన ప్రాంతాలుకూడా అభివృద్ధికావాలి అనే కోరిక కలగడం సహజం. కాని, ఎంతకాలం వేచి చూసినప్పటికి ప్రభుత్వం పెంబేరులాగా కదలకుండా వున్న కారణంవల్ల మీరు డబ్బుపెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోయినా, మేమయినా డబ్బు యిచ్చుకుంటాము అభివృద్ధి కార్యక్రమాలు తలపెట్టండి అని ప్రజలు తమంతట తాముగా వస్తున్న పరిస్థితి ఒకవైపు, ఆవిధంగా రాలేని పరిస్థితి మరొకవైపు. పొలాలు పండడంలేదు. ఆ ప్రాంతం అంతా బీడువారిపోతున్నది. చాలాచోట్ల మెట్టభూములుగా అయిపోతున్నవి. పంటలు పండని కారణంగా చేసే చాకిరీకూడా దండగఅయిపోతున్నది. అక్కడ పండుతున్న పొగాకు సరైన పొగాకుకాదని వ్యాపారస్తులు కొనడంలేదు. ప్రభుత్వంకూడా వెయ్యవద్దని సలహాలు యిస్తున్నది. ఇటువంటి ప్రాంతాలలోవున్న రైతాంగానికి యిర్రిగేషన్ సౌకర్యాలు కల్పిస్తేతప్ప ఆ భూములలో పాగుచేసుకొనడంగాని, పండించుకుని ఫలితం అనుభవించడంగాని కుదరదు. గుంటూరు తాలూకాలో పెదనంది పాడు కాల్వ, దగ్గుపాటుకాల్వ, గుంటూరుచానెల్ స్కీము ఆనే పేరుతో 1948 నుండి యీనాటిదాకా ఎంతో ఆందోళన సాగినది. ఎంతోమంది రాజకీయపార్టీల నాయకులకు ప్రజాసంస్థలు విజ్ఞప్తులు యిచ్చినవి. మహా సభలు జరిపారు. మంత్రులను

తీసుకువచ్చారు. ప్రజలంతా సమావేశమైనారు. ఆ మంత్రులు తప్పకుండా నీటి వనరులు కల్పిస్తామని హామీలు యిచ్చారు. అంతేకాక, ఆ ప్రాంతంలోని 76 గ్రామాలలో త్రాగడానికి మంచినీరుకూడ లేని దుస్థితి యుగయుగాలుగా, తరతరములుగా మన్వంతరాలుగా నడుస్తున్నది. ఎప్పుడో, పరాయి ప్రభుత్వం ఉన్నరోజుల్లో చేయక పోతే చేయకపోవచ్చు. ప్రజల ప్రభుత్వం ఏర్పడిన తర్వాత్తైనా ఎండాకాలంలో దాదాపు మార్చినుండి ఆగష్టువరకు త్రాగడానికి మంచినీరులేక, ఎంతో దూరప్రాంతానికి వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడుతున్నది అంటే— ఎంత శోచనీయంగావున్నదో పరిస్థితి ఒకసారి ఆలోచించండి. కనీసం ఈ నీటి కటకటని తొలగించడానికైనా దీనిని మంచినీళ్ళ ప్రాజెక్టుగానైనా చేయడానికి ప్రభుత్వం కృషిచేయలేదు సరే దీర్ఘకాల ఆందోళన అనంతరం, ఈనాటికి ఈ బెటర్ మెంటులేవీ బిల్లును తీసుకువస్తున్నారు, మొన్న మంత్రిగారు ఒక ప్రకటనచేశారు. పెదనందిపాడుకాల్వ మంజూరు అయినట్లేనని, దానిక్రింద 74 వేల ఎకరాలభూమి సాగు అవుతుందని దానికి 72 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుందని అన్నారు. ఇదివిని నేను చాల సంతోషించాను. దీని వలన ఆ 76 గ్రామాలలో వున్నప్రజలకు మంచినీటికొరత తీరుతుంది. యుగయుగాలుగావున్న ఈ బాధ తొలగుతుంది. శాశ్వతంగా మంచినీటికొరత తీరుతుంది అని సంతోషించాను. కాని. గతంలోవున్న రిపోర్టును ఎస్టిమేట్సు చూస్తే ఈ ప్రాజెక్టు పూర్తికావడానికి రెండు, మూడు కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. మరి, యిప్పుడు మంత్రిగారు 72 లక్షలు మాత్రమే ఖర్చుఅవుతుంది అంటున్నారు. ఇంత సులభంగా, ఇంత తక్కువఖర్చుతో, యింత విశాలమైన ప్రాజెక్టు తయారయితే దానికి యింత కాలాక్షేపం ఎందుకుజరిగింది. కాలయాపన ఎందుకు చేశారు! అనిపిస్తున్నది. మరి, లోగడ ప్రకటించిన ఎస్టిమేట్సుగాని, ఖర్చులు అవి చెప్పినవిగాని నిజంకాదా! అనే అనుమానంకూడా కలుగుతున్నది. ఏమైనా ఈనాటికి ఈ ప్రాజెక్టు మంజూరు అయినది అని చెప్పడం నిజంగా అభినందించదగిన విషయం. అయితే గతంలో చేసిన చట్టంలో ప్రాజెక్టుపని పూర్తిఅయిన తర్వాత ఒక మూడు సంవత్సరాలు వ్యవసాయం చేస్తే, ఫలితాన్ని చేతికివచ్చినతరువాత దానిపై బెటర్ మెంటు చెల్లించాలి అన్నారు. మరి, ఇప్పుడు ఈచట్టంలో ముందుగానే, ఏ అభివృద్ధిపనీ తలపెట్టక ముందే, ఫలానా అభివృద్ధి కార్యక్రమాన్ని మేము చేస్తాం అయితే, దానికిఎ తఖర్చు అవుతుందో ముందుగా తెలియజేస్తే ఎన్నాళ్ళలో ఈనిర్మాణం పూర్తిఅవుతుందో తెలియదు, ఆకాల్వక్రింద సాగుఅయ్యే నైకాంగంలో, ప్రతి వంద ఎకరాలకు 66 ఎకరాలు భూమికలిగిన భూయజమానులు అంగీకారం, మేము ఈ బెటర్ మెంటు ఇవ్వడానికి సిద్ధంగావున్నాం అని ప్రభుత్వానికంగా తెలియజేస్తే అప్పుడు వారికి ఈ ప్రాజెక్టును అంగీకరిస్తాం అని,

మిగతా 40 మందివద్ద కంపల్సరీగా వసూలు చేస్తామని అంటున్నారు అంతేకాదు దీనిని మూడు వాయిదాలపై చెల్లించాలి అంటున్నారు. అంత కక్కుర్తి ఎందుకు వచ్చింది ? ఇదివరకే ఎలక్ట్రిసిటి బోర్డుకు అప్పు కావాలంటే ఆరుకోట్ల రూపాయలు ప్రజలనుండి వసూలు చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు తలపెట్టినప్పుడు కలిగినవారి నుండి అప్పులు తీసుకొనడానికి ప్రయత్నించవచ్చునుగదా ? ఆరకమైన ప్రయత్నం యిందులో ఏమీ కనబడదు. ఇటువంటి ప్రయత్నం చేస్తారా ? అని నేను నూటిగా అడుగుతున్నాను, ఇంకొక విషయం. ఇందులో చిన్నరైతులకు మినహాయింపులేదు. ఆసలు ఈ ప్రాజెక్టు కట్టిన తర్వాత అంతా అభివృద్ధి అయిపోతుందనుకోవడం భ్రమ కె. సి. కెనాల్ లాంటివి మనం చూస్తున్నాం. అవి ఎప్పుడో దశాబ్దాలక్రింద ఏర్పాటు చేసిన కాల్వలు. వాటిక్రింద సాగుచేసి ఉత్పత్తిఖర్చుకూడా గిట్టక మానివేసినవి వున్నవి. అందువలన ఆప్రాంతంఅంతా త్రవ్వినవెంటనే అభివృద్ధిఅయిపోతుందనుకోవడం యథార్థంకాదు. అయితే అభివృద్ధికాలేదా ! అంటే అభివృద్ధిఅయిన ప్రాంతాలుకూడా వున్నాయి. దానితోబాటుగా అభివృద్ధికానివారుకూడా వున్నారనేవిషయం మరచిపోకూడదు. ఇటువంటప్పుడు దీనినుండి బీదరైతులను మినహాయించారా ? 4, 5 ఎకరాలుఆని, ఏదైనా ఒక లిమిటు పెట్టిఇంత భూమివున్నవారిని దీని నుండి మినహాయిస్తున్నాం అని ఏమైనా చెప్పారా ? లేదు. రెండు ఎకరాలు వున్నవారికి మాత్రం యిన్‌స్టాల్‌మెంట్సు పెంచారు. వారికేకాదు, ఎక్కువ వున్నవారికీ కూడా యిన్‌స్టాల్‌మెంట్సు పెంచడం అవసరం. ఎందుకంటే—ఈనాటి వ్యవసాయ పరిస్థితిని గమనిస్తే, ఎక్కడికక్కడ పంపిణీ అయిపోతున్న రైతుకుటుంబాలు పెరిగిపోతున్నాయి. స్థానికసంస్థల అండదండలు, సహకారం ఈ రైతాంగానికి వున్నదా ? అంటే లేదు. అటువంటి దుస్థితి ఈనాడు వ్యవసాయరంగంలో కనిపిస్తున్నది. ఇక భూమి ఉత్పత్తిసాధనంగానే గాక, అప్పువస్తువుగాకూడ పరిణామం చెందింది ఈ ప్రత్యేకమైన దశలో. ఇటువంటి పరిస్థితిలోవున్న కొండ్రకాస్తా అమ్ముకొని బస్తీలకు వచ్చి రిక్షాలు లాక్కునే పరిస్థితి ఏర్పడుతున్నది. చేసుకుందామంటే ఎద్దు, నాగలి, బండి మొదలైనవేవీలేక ఆవస్థపడుతున్నారు. ఇంతా చేస్తేవచ్చేది ఎందుకు చాలదు. ఇటువంటి పరిస్థితిలో రైతాంగం ముందుగా డబ్బు ఎక్కడనుండి తెచ్చి కడతారు ? ఆథవా ఎక్కడైనా తీసుకొద్దామంటే యిచ్చేనాథుడులేడు, ఈరకంగా చాలా యిబ్బందులు పడుతున్నారు. మానసిక వ్యధకు గురిఅవుతున్నారు. ఈనాడు గ్రామసీమలలోగాని, ఒట్టణములలోగాని, భూములకుగాకుండా, ఉత్పాదనశక్తికే ఎక్కువ విలువ ఉంటున్నది.

శారీరక శక్తికీ భూమికీ యీ రెంటికీ పోటీ పెట్టినప్పుడు యీ నాడు సమాజంలో ఉత్పాదన — శ్రమశక్తికే పెచ్చు విలువ యివ్వవలసిన పరిస్థితి వస్తోంది. చుక్కలు చక్కలు అయిపోయిన భూములతో కొద్దిగా సాగుచేస్తున్న వారిస్థితి ఎట్లావుండంటే- సాగుచేసుకోడానికా తగినంత భూమి లేదని బాధపడుతున్నాడు. ఉన్న కాస్త భూమి సారవంతమైనది కాదని బాధపడుతున్నాడు. పెట్టుబడి ఖర్చులు పరపతి సంఘాలు యిస్తాయా అంటే యివ్వడం లేదని బాధపడుతున్నాడు. వ్యవసాయానికి విత్తనాలు ఎరువులు దొరుకుతాయా అంటే అవి దొరకక పోవడంవల్ల బాధపడుతున్నాడు. సకాలంలో వర్షాలు లేక బాధపడుతున్నాడు. వర్షాలు కురిసినతరువాత పైర్లు పెడితే అవి సరిగా మొలవక, మొలచినవి విపరీతమైన చీడలకు గురై ఆతరువాత తాలో తప్పో పండించుకొని మార్కెట్టుకు పోతే అక్కడ గిట్టుబాటు ధరలు రానందుకు — యీవిధమైన బాధలతో రైతు—చిన్నరైతు మరి — కృంగిపోతున్నాడు. ఇటువంటి చిన్నరైతులను 3 ఇన్‌స్టాల్‌మెంట్సు మీద డబ్బుకట్టమంటే — రెండు ఎకరాలున్నవారికి 6 వాయిదాలు యిచ్చామని చెప్పవచ్చు. కాని, చిన్నరైతులు; మెట్టప్రాంతంలో చాలీచాలని వ్యవసాయంతో అవస్థ పడుతున్నవారు — 4-5-6 ఎకరాలున్నవారికి కూడ కుటుంబం గడవడం లేదనేది యదార్థం. అటువంటప్పుడు రెండు ఎకరాలుమాత్రమే వివక్షత చూపించి అంతకు పైవారంతా మూడు వాయిదాలలో యివ్వాలంటే సాధ్యమేనా ? లక్ష రూపాయలకు పైబడిన ఖరీదు కలిగినదానికి లెవీ వసూలు చేస్తామంటున్నారు. ఇది ఏమి పద్ధతి, ఏమి రాజనీతి ? యుగయుగాల నుంచి, తరతరాలనుంచి రాజులు చక్రవర్తులు అభివృద్ధి కార్యక్రమాలు సాగించారు. బ్రిటిషువారి కాలంలోకూడా సాగాయి. కాని ఫలితం చేతికి వచ్చాక వాటివల్ల వచ్చే ఆదాయం తీసుకోడమేతప్ప మునుముందుగానే తీసుకోవడంలేదు. అయితే పెద నందిపాడు కాలవక్రింద మేము రాయబారాలు నడిపి, కంట్రిబ్యూషను యిస్తామని చెప్పాము. రైతాంగానికి 6 వాయిదాలివ్వాలని, చిన్నరైతాంగమును—రెండు ఎకరాలలోపు వున్నవారిని ఆసలే మినహాయించాలని, రైతాంగంనుంచి దానికి లోను కావాలని కోరి లోను వసూలుచేయడానికి తీవ్రంగా కృషిచేయాలని మనవి చేస్తున్నాను. బెటర్‌మెంట్ లేవీ వసూలు చేసే సందర్భంలోకూడ ఐదింట మూడువంతులు లెవీ యిస్తేనే ప్రారంభిస్తామని అంటున్నారు. ఐదింట మూడువంతులు వసూలు కావడంలో ఆలస్యం కావచ్చు రైతాంగం దగ్గర డబ్బులేని పరిస్థితి వున్నది కనుక, అప్పుదొరకడం యిబ్బంది కనుక వ్యవధికూడ కావలసివుంటుంది. ప్రభుత్వం మేము యింత యిస్తున్నాము. రైతాంగంనుంచి యింత లోను కోరుతున్నాము అనికోరి, రైతాంగం యివ్వడానికి 6 వాయిదాలు పెట్టాలి. రెండెకరాలలోపు వున్నవారిని

పూర్తిగా యీ స్కీమునుంచి మినహాయించాలని కోరుతున్నాను. ఈ విధంగా చేస్తే బెటర్ మెంటు లేవీ వసూలు కావడానికీ, యీ స్కీము జయప్రదం కావడానికి సాధ్యమవుతుంది. గయ్యాళిపెళ్ళాం ఇంట్లో కూర్చుని తెస్తే తింటూ చస్తే ముండమోస్తా ఉంటుందిట. అట్లాగ, ఇక్కడకూడ డబ్బు యిస్తే కాలవతేస్తా, లేకపోతే ఎగనామం పెడతాము అనడం భావ్యంకాదు. ఇది భాధ్యత వహించే ప్రభుత్వం చేయవలసిన నిర్ణయం కాదు. చిన్న రైతులను దీనినుంచి మినహాయించాలని, 6 వాయిదాలు యివ్వాలని, ప్రభుత్వం లోనుకూడ కోరి, ప్రభుత్వం ఎంత కంట్రిబ్యూషను యిస్తుందో స్పష్టపరచి యీ స్కీము అమలు చేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం) : — అధ్యక్షా, ప్రభుత్వంవారు తెచ్చిన బిల్లును నేను సమర్థిస్తూ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇక్కడ మాట్లాడే సభ్యులు ఒకరకమైన అపార్థంతో మాట్లాడుతున్నట్లు కనుపిస్తున్నది 1955 లో బెటర్ మెంటు లేవీ ఆక్టు పాస్ చేసుకున్నప్పుడు ఒక ప్రాజెక్టు పూర్తిఅయి ఫలోస్మ్ళూనికి వచ్చినతరువాత మూడు సంవత్సరాలు అయిన తరువాతనే అతను కట్టవలసిన ఇన్‌స్టాల్ మెంటు డ్యూ అవుతుంది, అనుకున్నాము. అయితే, ప్లాను ప్రకారం నీటి వసరులకు సంబంధించిన వ్యవహారాలు ప్రజలకు చేయాలి. అందులో ఎవరూకూడ బాధ్యత విస్మరించడంలేదు. నెగ్లెక్టు చేస్తున్నామనే భావం లేదు. అని అట్లా వుండగా కొన్నిచోట్ల ప్రజలు తమంతట తాము ఐచ్ఛికంగా ముందుకు వచ్చి ఇదిమాకు చేయండి, మేము ముందుగానే యిచ్చుకుంటాము అంటే కొంతమంది యిచ్చినతరువాత ఎట్లా వస్తుందిలే అనే భావంతో నిగతావారు ఎగగొట్టుతారనే భావంతో ఎనేబిలింగ్ ఆక్టుగా యీ ప్రొవిజను తెచ్చాము. దీనిమీద ప్రభుత్వం బాధ్యత మరచిపోతున్నారనికాని, పీడిత ప్రజాసీకాన్ని మెట్టప్రాంతంలో వున్నవారిని గురించి శ్రద్ధ చేయడంలేదని గాని, ప్రణాళికాబద్ధమైన పురోభివృద్ధిలో వారు భాగస్వాములు కాబోవడం లేదని చెప్పడం న్యాయంకాదు. ఈబిల్లులో ఆశించినట్లు మెట్టప్రాంతంలో వారికి ప్రయోజనకరంగా వుంటుందనడంలో ఏమీ సందేహంలేదు. మెట్టప్రాంతంలో వున్న రైతుల స్థితిగతులు బాధాకరంగా వున్నాయనడంలో అబద్ధంలేదు. కేవలం మేఘాన్ని నమ్ముకొని వ్యవసాయం చేస్తున్నారు. అవి మన చేతిలోలేని కారణంచేత వాటిమీద మనకు ఏవిధమైన అధికారం లేదు కనుక, వర్షంవస్తే పండడం లేకపోతే లేదు. మెట్టప్రాంతంలో ఒక్క రైతాంగం వున్నది. అటువంటి పరిస్థితులలో ఆ నీరివ్వగలిగితే ఆ భూములు బంగారం అవుతాయి. ప్లానులో ఖర్చుచేసుకునే డబ్బుమాత్రమే కాకుండా ప్రజలు ఐచ్ఛికంగా, ఉత్సాహంగా ముందుకు వచ్చి ఫలానా ప్రాజెక్టు కావాలని అడిగితే నిర్మాణం చేయడానికి వీలవుతుందనే భావంతో

ప్రభుత్వం ఆధారిటీ తీసుకోవడానికి, లీగ్ లైజ్ చేయడానికి యీ బ్రోవిజను ఏర్పాటు చేశారు పేదవారు కంట్రిబ్యూషను ఎట్లా యిస్తారనే భావంకూడ వుంది. తర్కానికి పోతే చెప్పలేను. పిచ్చి కుదిరితేగాని పెళ్ళికాదు. పెళ్లి అయితేగాని పిచ్చి కుదరదు, లోతు నీళ్లలోకి వెడితేగాని యీతరాదు, యీతవస్తేగాని లోతునీటిలోకి వెళ్లరు. ఇలా తర్కించుకుంటూవుంటే ఎంతకాలం వీరిని యిట్లా ఉంచేస్తారు? మంచినీటికికూడ చాల అవస్థ వున్నదని చెబుతున్నారు. అది యథార్థం. అందులో ఆలోచనయోగ్యత లేదు. అటువంటివారికి కేవలం ప్రణాళికలోంచేడబ్బు తెచ్చి అభివృద్ధి అయ్యేవరకు అట్లాగే వుంచడం మంచిదా? లేకపోతేవారు మేము కొంత తోడ్పడతామని త్యాగబుద్ధితో ముందుకువస్తే చేయడంలో తప్పవుందా? దీనికి అపార్థం కల్పించడం మంచిది కాదు. ఇది చాల మంచిది. 60 పర్సంటు రైతాంగం ఒప్పుకుంటే తప్ప — 40 మందినీ ఒత్తిడికూడ చేయడంలేదు. లాలనతో కూడిన వ్యవహారంగా వారినికూడ లోపలకు తేవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాల సంతోషం. దీనివల్ల మెట్టప్రాంతాలవారికి ఎక్కువ ఉపయోగకరంగా వుంటుంది. చాల సంతోషం, కాని, యీ స్కీమువస్తోందని తెలిసినతరువాత మెట్టప్రాంతంలో నాదారుగావున్న భూములను పెద్దపెద్దవారు కొనుక్కొని నీరు వచ్చేటప్పటికి అక్కడి వారికి భూములు లేకుండా పోయేస్థితి వస్తుందేమో. దానిని గురించి తగిన కట్టుదిట్టాలు చేయగలమా లేదా అనేది ఆలోచించాలి. యూటిలిటీ యూనిఫారంగా వుండదు. ఒక ప్రాజెక్టు మీదట్లోవున్న నీరు క్రిందకు వెళ్లేకొద్ది రాకుండావుంటుంది. అటువంటి వారికి కంట్రిబ్యూషను కేట్సులో హెచ్చుతగ్గులు కల్పించడానికి వీలుంటుందా అనేది కూడ చూడాలి. Instalments సంఖ్యను కొంచెం ఎక్కువ చేయడానికి వీలుంటుందేమో అనేది ఇటువంటివి మంత్రిగారు సానుభూతితో ఆలోచిస్తారని ఇదిమంచి పని అని అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎన్. వెంకటస్వామి:—అధ్యక్షా, ఈ బిల్లు రాకకై రెండు మూడు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నాము. ఇప్పటికైనా తీసుకువచ్చారు; సంతోషించవలసిన విషయం. మాకు ఉపయోగపడే కొన్ని స్కీముల విషయం అడిగినప్పుడు ప్రణాళికలో లేవని, ప్రణాళికలో కేటాయింపు చేయలేదు కాబట్టి ప్రవేటుగా రైతాంగం contribute చేస్తే చేస్తామని ప్రభుత్వంవారు చెప్పడం జరుగుతూ వచ్చింది. కొన్ని ఇబ్బందులవల్ల అక్కడ ఉన్న రైతాంగం చేస్తాము అని కొన్ని మీటింగులలోను ఉపన్యాసాలలోను తీర్మానాలలోను చెబుతూ వచ్చింది. గుంటూరు బిల్లును సంబంధించి ఇలాంటివి రెండు స్కీములున్నాయి— ఒకటి, దగ్గుపాడు హైలెవెల్ చానెలు రెండు, వైకుంఠపురం పంపింగ్ స్కీము. రెండూ చేయవలసివచ్చింది.

అక్కడ కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఏర్పడ్డాయి. అది మెట్ట ప్రాంతమైనా దాదాపు 40 సంవత్సరాలుగా ఐ. ఎల్. టి. డి. కంపెనీవారు రావడం, పొగాకు ప్రారంభించడం, పొగాకు తీవ్ర వేగంతో అభివృద్ధి కావడంవల్ల ఆ ప్రాంతం వ్యాపార పంటకు అలవాటైన ప్రాంతమైనది. గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పండే పొగాకు పనికి రాదని ఇది saline tobacco కనుక ఏ దేశంలోను వాడడం లేదని అందువల్ల కొనమని విదేశీ కంపెనీలు ఆప్రాంతంలో పొగకుగాకొనడం లేదు.అందువల్ల పొగాకు పంటను మానుకోవాలని రైతులు ఆదుర్దాగా ఉన్నారు. అక్కడ చేసుకునే మరొక వ్యాపారపంట కనబడడం లేదు. గత 20 సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నా, నాలుగైదు సంవత్సరాలుగా కొంత contribution ఇస్తే ప్రభుత్వం చేస్తుందనే ఆలోచన చేస్తున్నారు. దర్గుపాడు స్కీము estimated cost 350 లక్షలు, 125 వేల ఎకరాలు సాగు అవుతుంది. 70, 80 గ్రామాలకు మంచి నీళ్ళు లభిస్తాయి, ఆరు, ఏడుమైళ్ళు పోయి కుటుంబాలు నీళ్ళు తెచ్చుకోవలసిన అవస్థలో ఉన్నారు. ఇంటికి ముందు వెనుక పైపులు పెట్టుకునే ఈ రోజులలో ఇంత ఇబ్బంది అక్కడ ఉంది. 10% దీనిపై వరుబడి వస్తుందని నిపుణులు లెక్కవేశారు. ఎకరానికి రెండువందలకు మించకుండా తప్పనిసరిగా కొంతఅయినా contribution ఇచ్చి చేయించాలని ప్రభుత్వం instructions పంపారు. చాలకోట్ల రూపాయలు నాగార్జున సాగర్ బోర్డు ఇస్తారని ప్రభుత్వంవారు చెప్పారు. ఈ విధంగా బిల్లు తెచ్చినతరువాతకూడా ఇది ఎట్లా వసూలు చేయాలనే సమస్య ఉంది నిర్బంధంగా చేయాలంటే బిల్లు తేవాలని అన్నారు. నూటికి 66 మంది ఒప్పుకుంటే తక్కినవారివద్ద వసూలు చేయాలని అన్నారు. చిన్న రైతుకు ఎక్కువ ఉపయోగపడాలనేది ప్రభుత్వ ఉద్దేశమనడంలో భేదాభిప్రాయం లేదు. అయితే పని పూర్తి అయేటప్పటికి చిన్న రైతు పొలం తనక్రింద ఉంచుకునేటట్లు ఉండాలి. అమ్ముకునేటట్లు ఉండకూడదు. ఎకరానికి రెండు వందలు కట్టాలి అంటున్నాము. చిన్నరైతు కట్టలేని పరిస్థితి వస్తే ఇందాక మనం పాస్ చేసిన రివెన్యూ రికవరీ యాక్టుక్రింద పొలం పోతుంది. రైతు ఏ ఉద్దేశంతోనో ఉద్విగ్నుడారో అందుకు భిన్నంగా రైతు పొలం పోగొట్టుకునే ప్రమాదం ఉంది. నిర్బంధం లేకుండా, 60% కట్టినపుడు 10% కాని 5% కాని రైతాంగం కట్టలేకపోతే మామూలు betterment levy క్రిందనో తరువాత వసూలు చేసుకునే పద్ధతి ఉండాలి. కొద్ది సంవత్సరాలక్రితం మద్రాసు గవర్నమెంటు మణిముత్తారు ప్రాజెక్టును betterment levyతో నిర్మించారు. రైతులకు ఇండియన్ బాంకుచేత అప్పులు ఇప్పించారు. కోటి రూపాయలకు ప్రభుత్వం గ్యారంటీ ఉంది. దానిని contribution క్రింద వసూలు చేసినట్లు తెలుస్తోంది.

లోగడ ఇరిగేషను మంత్రిగారితో చెప్పాము. రైతులకు పరపతి సౌకర్యాలు కల్పించాలి, మీరు ఇస్తే చేస్తాం అంటే రైతులు ఇవ్వలేకపోతే ఆ విషయంలో ఆదుకునే ట్లుు ఉండాలి కాని బిల్లు పాస్ చేసినంత మాత్రంచేత కాదు. వైకుంఠపురం ప్రాజెక్టుకూడా అయిదారువేల ఎకరాలకు సంబంధించినది. పొగాకు ఇదివరకు పండించే ప్రాంతమే. I. L. T. D. కంపెనీవారు ఒక్కొక్కరు ప్రొంచిని ఎత్తివేస్తున్నారు. నిర్బంధంపైకాక నిర్మాణయుతమైన పద్ధతులలో చేయాలి. 10%, 20% మినహాయింపు చేస్తే మంచిదని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు:—అధ్యక్షా, betterment levy principles గురించి మాట్లాడినతరువాత వచ్చిన ఆ మెండుమెంట్సు గురించి మాట్లాడదలచుకున్నాను. Taxation Enquiry Committee reportలో మొదట ఈ betterment levy సూత్రం వచ్చింది. ఆ సూత్రం చాలా defectiveగా ఉందని ఎన్నో సార్లు చెప్పాము. దీనినిగురించి మంత్రివర్గం consider చేయలేదు. ఇది లోప భూయిష్టంగా ఉంది. ఒక ప్రాజెక్టు కడుతున్నారు. ప్రాజెక్టుక్రింద కొంత భూమి ఉన్నది. ప్రాజెక్టు ఎక్కడ కడుతున్నారో దానిక్రింద ఉన్నభూమి ప్రాజెక్టు కట్టకముందు రెండువందల రూపాయలు ఎరకం చేసేది ప్రాజెక్టు కట్టిన తరువాత అయిదువందల రూపాయలు ఆవుతుందని చెబుతున్నారు. ప్రాజెక్టు కట్టినందువల్ల ఆయిదువందలు అవుతుందా ? ప్రాజెక్టు క్రింద రెండువేల ఎకరాలు వస్తుంది అనుకుందాము. దానికి adjoiningగా కొంత భూమి ఉంటుంది. 1954లో ప్రాజెక్టు ప్రారంభిస్తే 1964లో పూర్తి అయినది. 1954లో ఏ ధరలున్నాయో 1964లోకూడా అవే ధరలు ఈ adjoining భూములకు ఉన్నాయా అనేది సమస్య. ఈ భూములకుకూడా పది సంవత్సరాలలో ధర పెరుగుతుంది. ప్రాజెక్టు క్రింద ఉండేభూమే కాకుండా దానిప్రక్క ఉండే భూముల ధరకూడా పెరిగింది అనే విషయం గుర్తించడం లేదు. ప్రాజెక్టుక్రింద ఉన్న భూముల ధర మాత్రమే పెరిగింది అనే దానికి మేము ఎదిరిస్తున్నాము. ప్రాజెక్టుక్రింద భూముల ధరలేకాకుండా వాటికి ప్రక్క ఉండే భూముల ధరలుకూడా పది సంవత్సరాలలో పెరుగలేదని ఎవరు అనగలరు ? ప్రాజెక్టువల్ల ఎంత ధర పెరిగిందో calculate చేయాలంటే ప్రాజెక్టు క్రింద భూముల ధర ఎంత పెరిగింది లెక్క వేసుకుని ప్రాజెక్టుక్రింద భూముల ధరలో పెరిగినది తీసివేస్తే ప్రాజెక్టు వచ్చినందువల్ల ఎంత ధర పెరిగిందో తెలుస్తుంది. దానిని ఒప్పుకోవాలి కదా! ఆటు కాకుండా inflation వల్ల ధరలు పెరుగుతున్నాయి. డిమాండువల్ల ధరలు పెరిగిపోయాయి అంత మాత్రాన ప్రాజెక్టు వచ్చినంతమాత్రాన ఆ భూమి ధర పెరిగిందని అనడానికి వీలులేదు. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం

ఆలోచించాలి. చేటు కష్టేటప్పుడు నేను చెప్పిన principle ను ఆధారంగా తీసుకో వాలని అది న్యాయం, ధర్మం కనుక ఇలాంటి principle తీసుకోవాలి. ఏదో Taxation Enquiry Commission report లో మాత్రం చెప్పారు కనుక దానిని అనుకరించాలి, అది ధర్మంగాని, అధర్మంగాని ఇది చెబితే నేను చెప్పలేను. ధర్మం ఏదయితే దానిని తప్పని సరిగా అనుసరించదలచుకుంటే నేను చెప్పిన సూత్రాన్ని అనుసరించి betterment levy తీసుకురావాలి. P. W D. మిని స్టరుగారు ఒకసారి అసెంబ్లీలో ఒక statement చేశారు. ఇప్పటున్నటువంటి శాసనాలను అనుసరించి betterment levy collect చేయడానికి ప్రాజెక్టు పూర్తయిన తరువాత ఆ భూమి ఉపయోగంలోకి వచ్చినతరువాత మూడు సంవత్సరాల తరువాతనే betterment levy వసూలు చేయవలసి వస్తుంది. కొందరు మేము ముందుగా యిస్తాం advance గా యిస్తాం దానిని తీసుకుని మాకు ప్రాజెక్టు కట్టవల సినదని వస్తున్నారు, వారిదగ్గర డబ్బు తీసుకోవాలంటే authority లేదు. అందు వల్ల ఆ డబ్బు స్వీకరించడానికి శాసనం చేయాలని అనుకుంటున్నామని చెప్పారు. దానికి ఎవరికీ అభ్యంతరం లేదు. ఎవరైనా మేము ముందుగా డబ్బు యిస్తాం మీరు తీసుకోండని చెపితే దానిని తీసుకొనడానికి అభ్యంతరం లేదు. మరొకటికూడా ఉంది. ఎవరైనా donation యిస్తే దానిని తీసుకొనడానికి ప్రభుత్వం వెనకాడుతుంది. దానికికూడా శాసనం కావాలని అనుకుంటున్నారు. వారు ముందు కంట్రిబ్యూషను యిస్తాం మా ప్రాజెక్టు తీసుకోండి అని చెబుతున్నారు. డబ్బు తీసుకోడానికి అభ్యం తరం లేదు. Advance betterment contribution సందర్భంలో ఇవ్వాళ వచ్చిన సూత్రం ఏమిటి ? ప్రాజెక్టు లక్ష రూపాయలు అవుతుందనుకోండి; దానిలో కొంతభాగం తప్పనిసరిగా వారు ఇవ్వాలని ఉంది. దానిగురించి మాట్లాడుకుందాం. కాని ఆ ప్రాజెక్టు క్రిందనే వేయి ఎకరాలుంటే వానిలో 2/3 ఎకరాలకు సంబంధించి నటువంటి రైతులు కనుక మేము betterment contribution యిస్తామంటే 1/3 percent రైతు కంపల్సరీగా యివ్వాలని ఉంది. ఇచ్చేవారి దగ్గరనుంచే తీసు కుంటాం అనే ప్రభుత్వం ఇవ్వనివారి దగ్గర బలవంతం చేస్తాం అని యివ్వాడు వచ్చింది. ఇచ్చినటువంటివారి దగ్గర తీసుకుంటాం అంటే యిచ్చిన వారిదగ్గరే తీసుకుంటారు, ఇవ్వని వారిని నిర్బంధం చేయరు అనుకునే వారము. ఎప్పుడైతే compulsion introduce చేసినారో మిగతావారిని compel చేయడానికి వీలుంది. ఎందువల్ల నంటే ఒక విషయం చెబుతాను. గవును చెరువు 300 ఎకరాలు మాత్రమే సాగుకు వచ్చే వీలుందని breached source ను restore చేయాలన్నాం. దానిక్రింద ఒక భూస్వామి ఉన్నాడు. 120 ఎకరాలు ఉంది ఆయనకు. నాకు అవసరం లేదన్నారు. 120 ఎకరాల ఆసామి వద్దంటున్నాడు కాబట్టి ఎందుకు చేయాలని

ప్రభుత్వం ప్రశ్న తెచ్చారు. ఆక్కడ అది కట్టడానికి ఆ విధముగా అంటున్నారు. ఇక్కడ ఏమి అంటున్నారు. వేయి ఎకరాలుంటే 660 ఎకరాలున్నట్లు వారు ముందుకు వస్తే అన్నారు. ముగ్గురు చాలు 660 ఎకరాలు కలిగి ఉండడానికి. మిగతావారు చిన్న చిన్న రైతులు. వారందరిని compel చేసే అవసరముందా ? Compel చేస్తే ఏమవుతుంది. వారు ప్రాజెక్టు తీసుకుని బెటర్మెంటు లెవీ ఆక్టు ప్రకారంగా కట్టే పది సంవత్సరాలు ప్రాజెక్టు కడతారనుకోండి. 1964లో ప్రారంభం చేసిన ప్రాజెక్టుకి 1974 వరకు పడుతుంది పూర్తికావడానికి 1977 సంవత్సరంలో మొదలుపెట్టి 1997 వరకు బెటర్మెంటు కంట్రిబూషను కలెక్టు చేయడానికి వీలుంది 20 instalmentsలో. ఆప్పుడు బీదవారుగా ఉన్నవారికి చాల సులువుగా ఉంటుంది ఇవ్వడానికి. అటుగాక 1964 సంవత్సరంలో మొదలుపెడితే మూడు instalmentsలో కట్టేయాలి, 1967కి. 1997 ఎక్కడ ? 1967 ఎక్కడ ? 30 సంవత్సరాలు ముందుగా కట్టేయమంటున్నారు. అది బీదవారికి చాల కష్టంగా ఉంటుందికాబట్టి compulsion తీసివేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. సుబ్బారెడ్డి (బద్వేల్) :— అధ్యక్షా, దేశానికి కల్పవృక్షంవంటి ఈ బిల్లును సమర్థిస్తూ ప్రభుత్వాన్ని బలపరుస్తూ అభినందిస్తున్నాను. మహాశయా, ఈ బిల్లులోని అంశము చాల శ్రేష్టమయిన విషయము. ఒప్పుకోతగిన విషయము. కాని మెట్ట ప్రాంతాలలో ఎక్కువభాగం నా నియోజక వర్గం బద్వేలులో నీటి వసతి కలిగించిన ప్రాంతానికి నీటివసతి లేని ప్రాంతానికి నూటికి 90 అంతలు తేడా వుంది. నీటివసతి కలిగించినచోట్ల విజయవంతంగా కూటికి గుడ్డకు భూమిగలవారు భూమి లేనివారుకూడా సమిష్టిగా జీవించడానికి ఒక ఆధారమైవుంది. అయితే ఈ బిల్లులో బెటర్మెంటులేవీ ముందుగా చెల్లించాలనే కొంత భాగం రైతులకు కష్టంగానే ఉంది. కాదని ఎవరూ చెప్పలేరు. మా ప్రాంతాన్ని ప్రభుత్వమువారే వెనుకబడిన ప్రాంతమని నిర్ణయించారు. బద్వేలు సిద్ధవటం, నగిలేరుకి పడమటిభాగం మిక్కిలి వెనుకబడిన ప్రాంతం. 1946 సంవత్సరం నుంచి ఆ ప్రాంతానికి నీటివసతి కలిగించాలని ప్రభుత్వానికి విన్నవిస్తూ 15 తరగతుల స్కీములనుగురించి నేను జిల్లా ఇరిగేషను కమిటీలో మెంబరుగావుండి నాకు గవర్నమెంటుకు మధ్య ఇంతెత్తు file ఉంటూ వచ్చింది. అయితే యిప్పుడున్న జలా ధారాల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి పుణ్యాన అయిదారు స్కీములు శాంక్షను అయినవి. అయితే వాటిలో 10 లక్షల లోపల స్కీములుగానే ఉండినాయి. ఆ స్కీములకు బెటర్మెంటు ఫీజు యివ్వాలంటే కష్టంగా భారంగానే ఉంటుంది. నిన్న మాట్లాడితే ఏ పదిలక్షలలోపల మైనరు

ఇరిగేషను స్కీములకుమాత్రం ఇదేమీ లేదప్పా అనికూడా తెలియపరచినారు. బెట్టర్మెంటు ఫీజు ఇవ్వవలసినదానికి ఇక్కడ ఇచ్చేదానికి భారంగావుంటుండి. కాబట్టి ఈ భూములకు బెటర్మెంటుఫీజు చెల్లించడానికి ప్రత్యేకంగా భూమి తనఖాబ్యాంకుల నుంచి సెపరేటుగా గవర్నమెంటు పుట్టించి వసతి కల్పిస్తే చాలా అవకాశంగా వుంటుంది. ఆనేక స్కీములు చేసుకొనేదానికి వీలుగావుంటుంది. కాబట్టి, ఈ విషయం ప్రభుత్వం ఆలోచించి వసూలు చేసుకొనడానికి వీలుకలిగించాలి. రాఘవులు గారు మాట్లాడుతూ రెండు మూడు ఎకరాలున్నవారు దుడ్డు కట్టలేక ఇతరులకు అమ్ముకుంటున్నారని దృష్టిలో పెట్టుకుని దానికి వీలైనా ఒక పద్ధతిపైన అంటుకంటివారు ప్రాజెక్టుక్రింద లేకుండా వుండడానికి వీలుకాకుండా నిర్ణయించాలని ఒకటికూడా ప్రభుత్వం గమనించాలి. ధాన్యం ధరల విషయంలో ఎక్కువ ఉత్పత్తి అయితేగాని దేశానికి ఉపయోగకరంలేదు. ఎన్ని కష్టాలుపడినప్పటికీ ప్రాజెక్టులు ఎక్కువ అవసరం. కాబట్టి ఈ బిల్లుచాలా ఉపయోగకరంగా ఉంటుండి. డబ్బు కట్టలేనివారికి భూమి తనఖా బ్యాంకులలో కొంచెం వసతికలిగించాలని మనవిచేస్తున్నాను. భూమి మెట్టప్రాంతాలలో ధరవేస్తూ 150–200 వెల నిర్ణయించి రెడ్డి కరణాలు వేస్తారు. 4 ఎకరాలు 600 అయితే వేస్తారు. బెటర్మెంటుఫీజు 600 కట్టాలి. అది ఆవ్వా ఇవ్వడానికి వసతిగావుండదు. ఆ విషయంగురించి ప్రాజెక్టు ఆయకట్టులో చేరినప్పటి యిప్పటికాల నిర్ణయానికి రెండింతలు ఆస్తిగా పరిగణించాలని ఏదయినా ఆలోచనచేసి పాంనుపరచాలని మనవి చేస్తున్నాను. ఎవరూ కూడాఉండి దుడ్డుకట్టడానికి వీలులేదు. ప్రభుత్వంద్వారాగాని ఇతరులవద్దగాని అప్పుతీసుకొని బెటర్మెంటుఫీజు చెల్లించడానికి వీలుంటుందని భూమి తనఖాబ్యాంకులో అప్పులు చెల్లించవలసినదని మనవిచేస్తున్నాను.

శ్రీ యమ్. లక్ష్మణస్వామి :— ఆధ్యక్షా, ఈ బిల్లు తీసుకువచ్చిన సూత్ర మ్ముగురించి అంతకు పూర్వమేఉన్న బిల్లుకు ఇది అమెండ్ మెంటుగా వచ్చినది కాబట్టి దానిలో వచ్చిన మార్పులు ఎంతవరకు సమర్థనీయము, సబబు అనేది పరిశీలించవలసి వుంటుంది. బ్రిటీష్ వారు కృష్ణ, గోదావరి డెల్టాలతో ఆనకట్టలు కట్టినపుడు దాని మీద పెట్టిన పెట్టుబడికి ఎంతవడ్డీవస్తుందనేది ప్రధాన ఆధారముగా ఆలోచించి ఆ నిర్మాణాలు చేయడం జరిగింది. కాని దానినుంచి భిన్నముగా మనము ఈ betterment levy అనే ఒక పద్ధతిని పెట్టడము జరిగింది. ఎన్ని సందర్భాలలో returns వస్తుందనే వడ్డీ సూత్రమునుంచి కాకుండా దీనిని ఆయకట్టుదారుల మీద ఎక్కువ భారాన్ని మోసే పద్ధతి ఒకటి ఇదివరకు వచ్చింది. ఇప్పుడు కొత్తగావచ్చిన పరిస్థితి ఆలోచించేముందు క్రిందటిసారి Betterment Levy Act వచ్చినపుడు, దాని తరువాత వచ్చిన మార్పులుకూడ చూడాలి. భూమిశిస్తు ఇదివరకు రెట్టింపు

చేశారు. ఎకరానికి దాదాపు రూ 200/– లు కనుక అనుకొన్నట్లయితే దాదాపు ఎకరానికి రు 10/ లు పతి సంవత్సరము పడుతూవుంటుంది. దీనికి వడ్డీకలుస్తుం దన్నమాట. Land tax enhancement దాదాపు అంత మొత్తముంటుందిఅంటే ఇప్పుడు చేస్తున్నదానివల్ల వెనుక ఈ చట్టమువున్న ఈ పరిస్థితికంటె 3 రెట్లుకట్ట వలసిన పరిస్థితి వస్తుందన్న మాట. ఇంతవరకు పెట్టిన సూత్రము ఏమి ప్రాజెక్టు తయారు అయిన తరువాత 3 సంవత్సరాలకు ఇది అమలులోకి వస్తుందనే అభిప్రాయము ఆనాడు వుంటూవచ్చింది. ఇలాంటిది వున్నపుడే కష్టమైన పరిస్థితి అయినపుడు ఈ రోజు తీసుకొనివస్తున్న పరిస్థితియేమిటి. ముందుగానే 3 వాయిదాలలో దీనిని అమలు లోకి తీసుకొనిరావడము అనేది దీనిలోవుంది. దీనిలో ఏమైనా మినహాయింపువుందా? దీనిని తీసుకొనిరావడము అవసరమని ప్రభుత్వం భావించినట్లయితే ఒకవిషయాన్ని ప్రభు త్వం ఆలోచించాలి. ఈ బిల్లును రెండు రకాలుగా విడతీయవలసిన అవసరముంది. ఎవరైతే భరించగలరని అనుకొంటున్నామో, ఎవరైతే కట్టగలరని అనుకొంటు న్నామో వారికి మాత్రమే advance contribution అనేదానిని వర్తింపచేసి మిగిలిన ఆయకట్టుదారులకు ఇదివరకుఉన్న 20 సంవత్సరాలలో వసూలుచేసే పద్ధతి వర్తింపచేసేటట్లు చూడండి. మోయగలిగినవారికి, పెట్టుబడి పెట్టగలిగిన వారికి advance contribution వర్తింపచేసి భరించలేనిరైతులకు 10 ఎకరాలకో 5 ఎకరాలలో ఏదో ఒక ప్రమాణముపెట్టి, దానికి లోపలవున్నవారికి 20 వాయిదా లలో కట్టేపద్ధతిని వర్తింపచేయాలని కోరుతున్నాను. దీనితోపాటు మరొక సమస్య వుంది. ఇదివరకు ఒకే instalment తో మొత్తము contribution కట్టినట్లయితే 10% మినహాయింపుయిచ్చే అవకాశంవుండేది. ఈ advance contribution అనేదానిలో ఇలాంటి మినహాయింపుకు అవకాశంమువున్నట్లు కన్పించడములేదు. పెరిగినచేటులో సగమునని సూత్రీకరించినప్పటికి ఆచరణలో రు. 200/– లకు మించి వసూలు చేయడములేదు అని సుబ్బారెడ్డిగారు స్టేటుమెంటు యిచ్చారు. ఆది ఎంత వరకు యిదార్ధమో మన రాష్ట్రమును అంతా పరిశీలించి చూస్తేనేగాని బోధపడదు. ఈనాడు ఏ పరిస్థితులలోకూడ ఎకరానికి రు. 200/– కంటే మించదు అని maximum limit పెట్టి ఆలోచించడము అనేది అవసరము ఆ మార్పు లేకపోయి నట్లయితే రైతులను ఇది చిక్కులపాలు చేస్తుంది. ప్రభుత్వము loan float చేస్తూ వుంటుంది. రాష్ట్రమంతా loans బాగా వసూలు అయినవని అప్పుడప్పుడు ప్రక టించుకొనడము చూస్తున్నాము. Loans ని float చేసేటప్పుడు ఎవరైతే loan ఇస్తున్నారో మీ గ్రామానికి అభివృద్ధి కార్యక్రమము రావాలన్నట్లయితే మేము డబ్బు ఇవ్వాలని ప్రభుత్వంపత్తిడిచేస్తున్నది కాబట్టి పెద్దబ్యాంకులవారికి తాముముందు డబ్బు

యిచ్చుకొని, వారికి వడ్డీల లేడాలు యిచ్చుకొని వడ్డీవ్యాపారస్తులకు ఎరఅయిపోయే పరిస్థితి ఇదివరకు జరుగుతోంది. అలాగే betterment levy కూడ రైతాంగము అప్పులపాలుచేసేదానికి కాకుండా వారి అభివృద్ధికి తోడ్పడాలని. దానికి అవసరమైన మార్పులు చేయాలనికోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లి) :—అధ్యక్షా, ఈ బిల్లులో పెట్టిన క్లాజులనుచూస్తే ఒక విషయము తెలుస్తోంది. ప్రాజక్టులను కట్టే విషయములోగాని వాటిని మరమ్మత్తు చేసే విషయంలోగాని, ప్రభుత్వము తన భర్యాన్ని, తన duty ని విస్మరిస్తోంది అని చెప్పకతప్పదు. కరువు ప్రాంతాలలో, ప్రభుత్వము వెంటనే ముందుకువచ్చి ఎన్నో irrigation works start చేసి వుండవలసినది. కాని సంవత్సరాలు గడుస్తున్నా చేస్తామని చెబుతూ ఇంతవరకు చేయడము లేదు. ఇప్పుడు advance betterment contribution ఇస్తేనే చేస్తాము లేకపోతే చేయడము లేదు అంటే ప్రభుత్వము తను నెరవేర్చవలసిన భర్యాన్ని విస్మరిస్తోంది అన్న మాట, ఆ కర్తవ్యము ప్రజలపైన పడుతోంది. కరువు తాలూకాలలోసరియైనవంటి ప్రతి లేక రైతాంగము సంవత్సరము కరువు వాతకు పడి, బ్రతికేదే భారము అవుతున్నది. ఇటువంటి ప్రదేశాలలో నీటి వనరులు కావాలంటే మీ భాగము మీరుఇస్తే చేస్తాము లేకపోతే చేయడము లేదు అని ప్రభుత్వము చెప్పడము చాలశోచనీయముగా వుంది. కరువు ప్రాంతాలు అయిన మదనపల్లి, కదిరి, వాయల్పాడు, రాయచోటి తాలూకా లున్నవి. ఆక్కడ కరువు నివారణకు మైనరు ఇరిగేషను వర్క్సు అయితే నేమి, మీడియమ్ ఇరిగేషను వర్క్సు అయితేనేమి, మేజరు ఇరిగేషను వర్క్సు అయితేనేమి ఎన్నో చేసి వుండవలసినది. మదనపల్లి తాలూకాలో ప్రతి సంవత్సరము వానలు లేక పంటలు దెబ్బతింటున్నవి. రైతాంగం పరిస్థితి చాల హీనముగా వుంది. నిమ్మపల్లివద్ద బాహుదా ప్రాజెక్టు కట్టాలని ఎన్నోసార్లు విజ్ఞప్తులు పంపినప్పటికి కడతాము అని విచారణ జరిపించి, మద్రాసులో వుండగానే estimates తయారుచేసి, ఇంతపని అయిన తరువాత ఇప్పుడు కట్టేదానికి వీలులేదు అని చెప్పారు. 3వ ప్రణాళికలో తెస్తాము అని చెప్పి, తరువాత రద్దు చేయడము జరిగింది. కొన్ని రాజకీయ కారణాలవల్ల జరిగిందని భావిస్తున్నాము. ఈ బాహుదా ప్రాజెక్టు నిర్మాణము ప్రభుత్వము తానే ఖర్చుపెట్టి చేసి వుండవలసినది. ఇది unproductive work కాబట్టి చేయడములేదని సమాధానము చెబుతున్నారు. 4వ ప్రణాళికలో అయినప్పటికీ దీనిని చేర్చుకొనే దానికి అవకాశము వుందా అంటే దానికికూడ సున్నాచుడతారున్నమాట. Betterment Levy Bill ద్వారా ఏమైన అవకాశము కల్పిస్తు

న్నారా అంటే ఆదికూడ అనుమానాస్పదముగా వుంది. Productive works పైనే ఆధారపడినట్లుగా కన్పిస్తున్నది. కాని కరువు ప్రాంతాలలోని irrigation works ప్రారంభించేదానికి ప్రభుత్వము ముందుకు వచ్చినట్లుగా కన్పించడము లేదు.

ఇక ఈ బిల్లుకు సంబంధించి ఒక విషయము ఆలోచించాలి. 2/3rds ఆయకట్టును కల్గిన owners కోరితే ఆ work తీసుకొంటామని చెప్పారు. అలా కాకుండా 2/3rds of the ayacutdards అని పెడితే బాగుంటుంది. దానివల్ల ఎక్కువమంది అభిప్రాయాన్ని సేకరించేదానికి అవకాశము వుంటుంది. అందువల్ల ఆయకట్టు అనేదానికి బదులు 2/3rds of the ayacutdars అని పెడితే బాగుంటుంది. రాజగోపాలనాయుడుగారు, ఇతర ప్రతిపక్ష సభ్యులు మనముందు ఒక విషయాన్ని పెట్టారు. 2/3rds ఆయకట్టు అంటే ఒకరికో, ఇద్దరికో వుంటుంది అన్నమాట. అటువంటప్పుడు ఇద్దరుకోరితే మిగిలిన వారికి పైకము కట్టే స్థితి లేకపోయినప్పటికి నిర్బంధముగా వారిపైన మోపబడుతుంది. మిగిలినవారికి వ్యతిరేకముగా ఈ పని పూనుకొనడం అంటే చాల దుర్భరముగా వుంటుంది. కాబట్టి 2/3rds ఆయకట్టుదారులు అని పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా ఇక్కడ two-thirds ఆయకట్టు అని పెట్టి one-third ఆయకట్టు కల్గిన ఓనర్స్ ఇష్టపడకపోయినా వారి దగ్గర నిర్బంధంగా వసూలుచేసి అధికారం ఇవ్వాలని ఈ బిల్లులో కోరారు 40 పర్సంటు ఏకకేజ్‌గల ఓనర్స్, పట్టాదార్లనుండి నిర్బంధంగా వసూలు చేయకుండా నీరు సప్లయి చేసినతరువాత, ప్రాజెక్టు పూర్తిఅయి, రిపేరు పూర్తి ఆయినతరువాత వచ్చే సందర్భంలో అప్పటినుండి instalmentsను equalగా divide చేసి వసూలు చేస్తే సన్నకారురైతులకు, మధ్యతరగతి రైతులకు బాధాకరంగా వుండదుకాబట్టి ఆవిధంగా చేయాలని మనవి చేస్తున్నాను. లక్ష రూపాయల విలువచేసే construction కు, expansion కు ఇది వర్తిస్తుందని చెప్పారు. తరువాత మంత్రిగారు 10 లక్షలకు పైబడిన వర్క్స్ అంటే పదిలక్షలకు పైబడ్డవారి దగ్గర కంట్రిబ్యూషను వసూలు చేస్తామని అంటే, అంతకులోపల వారినుండి వసూలు చేయము, వారికి ప్రాజెక్టులు కట్టము, expansion కాని, alteration కాని చేయమని సూచిస్తున్నది కనుక దీనిని జాగ్రత్తగా యోచించాలని మనవి చేస్తున్నాను. ఇక ఇతర విషయాలు amendments వచ్చినప్పుడు మనవి చేస్తాను.

శ్రీ పి. సుబ్బయ్య:—అధ్యక్షా, Taxation Enquiry Committee వారు ఒక బేస్‌ను ఆధారంగా చేసుకొని పన్ను వేయాలని చెప్పారు. దీనిలో కొంత

సిటీ టు పే ప్రధానంగా తీసుకొని టాక్సులు వేయాలనేది టాక్సేషన్ ఎంక్వయిరీ కమిటీలోని ప్రధాన భాగము. ప్రస్తుతం రైతాంగంయొక్క ఆర్థిక పరిస్థితి తీసుకొంటే, ప్రభుత్వ విధానాలవల్ల అయితేనేమి, ఇతరత్రా అయితేనేమి, వారి ఆర్థిక పరిస్థితి గమనించాలి. రైతులపై ఇప్పటికే అదనపు పన్నుల భారాన్ని వేసి వారిని రక రకాల బాధలకు ఇబ్బందులకు గురిచేస్తున్నాము. అది వారియొక్క ఆర్థిక స్థితిపైన గొడ్డలిపెట్టు. అంతేగాక అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఒక సంవత్సరంలో అన్ని పారిశ్రామిక వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. దానినిబట్టి ఏ మోతాదులో ధరలు పెరుగుతున్నాయో, ఏ మోతాదులో పర్చేజింగ్ కెపాసిటీ తగ్గుతున్నదో మనకు తెలుస్తున్నది. ఇలా మన రైతులయొక్క ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దెబ్బతింటున్నప్పుడు ఆతనిపై betterment levy వేస్తామని చెప్పటం ఏమాత్రం సమంజసం కాదు, న్యాయం కాదు. Taxation Enquiry Committee principlesను చూసిన దీనిని ఏమాత్రం అంగీకరించటానికి వీలు లేదని బాగా అర్థమవుతున్నది. మెట్ట ప్రాంతానికి సంబంధించినంతవరకు రైతులపరిస్థితి చాల గగ్గోలుగా వుంది. మార్కాపురంలో కాని, కర్నూలులో కాని, ఇతర వెనుకబడిన ప్రాంతాలలో కాని, అక్కడ రైతు పరిస్థితి మనందరకూ తెలుసు. అటువంటివారిపై ఈ అభివృద్ధికరపన్ను వేయాలనే ఈ బిల్లును ఎలా సబబో అర్థం కావటంలేదు ప్రభుత్వం ఒకవైపు వ్యవసాయదారులకు మేము సహాయం చేయాలి, వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెబుతూ మరోవైపు ఇలాంటి పద్ధతులు అనుసరించటంవల్ల వారు పూర్తి దెబ్బ తింటున్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకొనే పద్ధతులలో బెటర్‌మెంట్ లెవీ ఒకభాగం అని, ప్రత్యేకంగా మెట్ట ప్రాంతాలకు ఒక గొడ్డలి పెట్టు అని మనవి చేస్తున్నాను. బెటర్‌మెంట్ లెవీ మన ఉత్పత్తిని ఎలా దెబ్బ తీస్తుందో ఆలోచించాలి. మనం తుంగభద్ర ప్రాజెక్టుకు కొన్నికోట్లు ఖర్చుపెట్టి తీసుకురాచ్చాను. కాని తుంగభద్ర లో లెవెల్ కెనాల్ క్రింద ఆయకట్టు రిక్లయిమ్ చేయకుండా, భూమిని సాగులోనికి తీసుకురాకుండా బెటర్‌మెంట్ లెవి వేయవలసిన కారణం ఏమిటి ? ఇవి వేయటంవల్లనే కాని, లేక ఇతరత్రా నేమి భూములను సాగులోనికి తీసుకురాలేదు. అందువల్ల ప్రభుత్వానికి రావలసిన సిస్తు రావటంలేదు. అందువల్ల దేశానికి కావలసిన ఉత్పత్తి పెరగటం లేదు. రైతులకు సదుపాయం కల్గించే విధానంగా ప్రభుత్వ విధానం వుండాలి కాని రైతులకు దెబ్బకొట్టే విధానంగా వుండకూడదను కె. సి. కెనాల్ క్రింద వున్న రైతు పరిస్థితి చూసుకొంటే ఈ వాడు దాదాపు లక్ష రూపాయలు betterment levy కట్టవలసివుంది. లక్ష రూపాయలు ఎరియర్స్ కట్టవలసి వుంది. Additional land levy లక్ష రూపాయలు కట్టలేక ఇంకా ఏరియర్స్‌లోనే వుంటే ఈ బెటర్‌మెంట్ లెవీ తయారయితే

ఇక రైతు వ్యవసాయాన్ని ఎలా అభివృద్ధి చేయగలడు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయండి అని చెప్పే మాటలు కేవలం నినాదాలుగా వుంటాయి. కాని వాస్తవంగా రైతుల పరిస్థితి దృష్టిలో పెట్టుకొంటే అది ఇట్టి పరిస్థితిలో ఎంత కష్టమో అర్థమవుతుంది. కెపాసిటీ వున్నవారినుండి రాబట్టుకొంటే ఎవరికీ అభ్యంతరం వుండదు. కాని వాస్తవంలో నూటికి 80 వంతుల మందివున్న చిన్న చిన్న రైతులు, చిన్న చిన్న వ్యవసాయ కార్మికులు పైనే మేము ఈ అభివృద్ధికర కన్ను వేస్తామూ, ఇచ్చుకోండి, మేము ప్రాజెక్టులు కట్టేదికూడ మీకోసమేకదా అని ప్రభుత్వం చెబుతున్నది. ఒక ప్రక్క అన్నంలేక అలమటించే మనిషిని నీవు పనిచేస్తే నీ డొక్క నిండుతుందంటే ఆసలు డొక్క నిండితేగదా పని చేయగలిగేది. కనుక ముందు డొక్క నిండడానికి ఆహారం యిచ్చి తరువాత పని చేయమని చెప్పాలి. Taxation Enquiry Committee నూత్రాల దృష్ట్యా రైతులయొక్క ఆర్థిక పరిస్థితులదృష్ట్యా, వెనుక బడిన ప్రాంతాల దృష్ట్యా ఆప్పుల ద్వారానో, లేక ఇతర మార్గాలద్వారానో ఈ ప్రాజెక్టులు స్వీకరించి వాటిని అమలుజరిపి పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, నేను బేసిక్ ప్రిన్సిపుల్ ఆఫ్ బెటర్‌మెంట్ లెవి గురించి లోతుకు వెళ్ళదలచుకోలేదు, ఎందుకంటే ఇదివరకు బిల్లు పాస్ అయిపోయింది. ఇకపోతే ఉన్నది ఏమిటంటే ఎడ్వాన్స్ పేమెంటుకు సంబంధించిన ఈ బిల్లు, ఎడ్వాన్స్ పేమెంటుకు సంబంధించినటువంటి చరిత్రకూడ దీనికి ఉంది. ఉదాహరణగా పెదనందిపాడు, దగ్గుపాడు ఛానల్ లేకపోతే తనుకూరు కాలవ లేకపోతే గోదావరి అనేకవిషయాలు కాని ఆలోచించినప్పుడు అక్కడ కొంతమంది మేము డబ్బుయిస్తామని చెప్పివస్తే ఎట్లా తీసుకోవడం అనేప్రశ్న మీద ఐదారు సంవత్సరాలనుంచి జరుగుతున్న పరిణామంయొక్క ఫలితం యీవేళటికి బిల్లుగా వచ్చింది. ఇంతవరకు ఏమన్నా ఆది సంతోషించదగిన విషయం. యింకా ఆలస్యం కాకుండా. అది ఆసలు వచ్చినదంటే సంతోషం. ఎందుచేతనంటే లా డిపార్టుమెంటు చూసి సెంట్రల్ గవర్నమెంటు చూసి వచ్చింది, మెయిన్ ఉన్నటువంటిది ఏమిటంటే ఇంతవరకు బెటర్‌మెంటు వేస్తారు అనేటటువంటి ప్రశ్న. ఆసలు దీనిలో ఉన్నటువంటిది ఏమిటంటే ఎక్కడనుంచి వసూలుచేస్తారు అనేటటువంటి ప్రశ్న. ఇప్పుడు లేవీ మైనరు యిరిగేషను మీదనా, మేజరు యిరిగేషనా అనేటటువంటి సమస్య కూడా ఉన్నది. ఐతే ఈ మేజరు ఇరిగేషను వచ్చేటప్పటికల్లా సెంట్రల్ గవర్నమెంటు పదికోట్ల లక్షల వరకు మైనరు యిరిగేషను డిస్లేక్ చేయడానికి ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తున్నది. అందుచేత మనము మైనరు యిరిగేషను, మేజరుయిరిగేషను అంటే పరిస్థితులనుబట్టి వస్తున్నది. కనుక ఒక డబ్బు పరిమితి వరకు నిర్ణయిస్తే సరి

పోతుంది. కాని వచ్చిన అనుమానం ఏమిటంటే యిది మనం ఈ డబ్బు యిస్తేనే చేస్తారు అనేటటువంటి అనుమానంవుంది. అదేమన్నా మంత్రిగారు చెప్పేదానిలో చెప్పారు. డబ్బు ఎ రైతే యిస్తామంటారో ఇనివరకు ప్లానులలో లేకుండేవాటిని యింప్లిమెంటు చేయడానికి మాత్రమే యిది ఉద్దేశించినది. ఎక్కడ లోకల్ కంట్రిబ్యూషన్ వస్తుందని చెప్పేసి, అది ప్రభుత్వం ఉద్దేశ్యమని అది దృవపరుస్తారని అడుగుతున్నాను. ఇంతవరకు ఎంత వసూలు చేశారు అంటే, మేము ప్రభుత్వాన్ని కమిటీలో అడిగాము. అడిగితే లిస్టు యిస్తామన్నారు కాని యివ్వలేదు. కాని ఇప్పుడు ఒక లిస్టు యిచ్చారు. ఆ లిస్టులో ఉన్నవి ఏమిటంటే పది హేడు. ఆ పదిహేడులో ఆనికట్టు క్రాస్ గోస్తని, ఆతరువాత బట్టలంక, ఫస్టు ఎక్స్టెన్షన్ ఛానల్, మామిడితోట, ఆడ్లపాలెం, కొత్తిలంక స్కీము, అది ఏమన్నా వెస్టుగోదావరీ, ఈస్టు గోదావరీ, వెస్టు కృష్ణా, గ్రంధంవారి టాంక్, తరువాత యిరిగేషన్‌కు పడమట, గునజల విలేజస్ construction of combined regulator across గుండ్రాయి, ఆతరువాత కోసాబ్లాక్, గొల్లపాలెం బ్లాక్, ఈగుపల్లిబ్లాక్, ఆ తరువాత పెదపల్లిబ్లాక్ పులిగండ్లు, కల్యాణదుర్గం తాలూక్, లోయర్ శీలేరు ప్రాజెక్టు ఇన్ బడ్వేలు తాలూకు. టి. బి. లోయర్ కెనాల్, కోసిలేరునందిపాడు టాంక్ కాని ఇవేకాదని నాకు తెలుసు. ఎందుచేతనంటే ఇదివరకు నాదగ్గర ఉన్నటువంటిలిస్టు 26 లో వేరేఉంది. ఆ 26 లో దీనిలో ఒకటికూడా లేదు. నా అనుభవంలో నేను ఒకఊరికి, రైతాంగం కట్టడం దానిమీద వచ్చి అసలు ఎర్లీగా, కట్టేరంటే దానిని ఆపుచేసిన తరువాత కట్టిన ... .. రూపొండ చెరవని ఉన్నది. ఈ వేళకు వారు యీ యిచ్చినటువంటి లెక్కచూపినది ఏమిటంటే ఈ సంవత్సరం డిమాండు 38 లక్షలు వేశారని 37 లక్షల రూపాయలు బెటర్‌మెంట్ వసూలైనదని చెపుతున్నారు. బహుశ ఇతరవి లేవు కనుక బహుశ అదికూడ కొంత ఉండవచ్చు. కాని మేజరు యిన్యూ యేమిటంటే ప్రాజెక్టు కట్టేటప్పుడు రైతాంగం యొక్క అభిప్రాయం ప్రకారంగా చేస్తామనేది నిజమే. కాని ఎంతమంది అభిప్రాయమయితే బాగావుంటుంది అనేదానిలో మొత్తం అభిప్రాయం రావడం సాధ్యంకాకపోవచ్చు. అందువల్ల కనీసం 75 పర్సెంటు 80 పర్సెంటు మంది ఒప్పుకొనేటట్లయితే అవుతుంది. అది కొంతవరకు బాగావుంటుంది. ఆ తరవాత ఈ కట్టేవాటిల్లో డబ్బు ఎడ్వాన్సు పేమెంటులో కాస్త ఎక్కువగా ఇవ్వాలని. సరే నేను కోరినది ఏమన్నా ఒప్పుకొన్నట్లుగా అగుపడుతున్నది. రెండు ఎకరాలు వున్న వాళ్ళు పేమెంటు చేయవలసిన అవసరములేదు. కాని అన్నిటికన్న ఒక విషయం చెప్పదలచుకున్నాను. అదేమిటంటే భవానీ ప్రాజెక్టు కట్టినప్పుడు మద్రాసులో గవర్నమెంటు ప్రజల దగ్గరనుంచి డబ్బు తీసుకొని కట్టినదే అది. రెండుకోట్ల రూపాయలు అయినది. అప్పుడు గవర్నమెంటుదగ్గర డబ్బులేదు. ప్రజల దగ్గర డబ్బులేదు.

అప్పుడు ఏమిచేశారంటే ఏపాలమయితే వుంటుందో రైతాంగం ఆ పాలానికి లాండ్ మార్ట్‌గేజ్ బాంకులో బాండు పెట్టేసి వాళ్ళ చేత డబ్బుయిప్పించేది ఈ రెండు కోట్ల రూపాయలు కూడాను మద్రాసు లాండ్‌మార్ట్‌గేజ్ బ్యాంకుద్వారా ఇన్‌వెస్టుమెంటు చేసినటువంటిపద్ధతి ఉన్నది. ఆందువల్ల నేను ప్రభుత్వానికి మనవిచేసేదేమిటంటే చిన్న రైతాంగం డబ్బులేని పరిస్థితిలో వుంటుంది. పెద్దవాళ్ళు యిస్తే యివ్వవచ్చు. కాని వాళ్ళు లాండ్ మార్ట్‌గేజు బ్యాంకు ద్వారా చేసినటువంటి పద్ధతి పాయం చేసే టట్లయితే యిటు కంట్రిబ్యూషన్ తీసుకున్నట్లు అవుతుంది. సౌకర్యం కలుగజేసినట్లు అవుతుంది. ఆ పద్ధతిలో చేయాలని చెప్పేసి కోరుతున్నాను. చిన్నవాడికి నిర్బంధం లేకుండా చూడాలి. ఏవైతే మీడియం ప్రాజెక్ట్సుగా, చిన్నరకంగా వున్నాయో వాటికి లోకల్ డబ్బు వచ్చేటటువంటి పద్ధతి చేస్తేబాగుంటుంది. తరువాత ఇన్‌స్టాల్‌మెంట్స్ పెంచాలని, క్వాంటమ్ తగ్గించాలని ఆ తరువాత మెజారిటీ నిర్ణయం అనే దానిలో ఎక్కువజనం ఉండాలని కోరుతూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ప్రసాదరావు :— (ఖమ్మం) అధ్యక్ష, ఈ బిల్లు ఇదివరలో వున్నటువంటిచట్టం వర్తించనటువంటి ప్రాంతాలలో వలంటరీగా కంట్రిబ్యూషన్ యిచ్చే సందర్భాలను దృష్టిలో పెట్టుకొని తీసుకొచ్చామని చెప్పారు. దానితోబాటు ఇది వాలంటరీగా తమకు పనులు కావాలన్నట్లయితే డబ్బుయిస్తామని ముందుకు వచ్చినటువంటివారికి మాత్రమే ఈ బిల్లు వర్తిస్తుంది తప్ప మిగిలినవారికి సంబంధించినది కాదు. అందువల్ల యిందులో కంపల్షన్ ఏమియులేదు. అన్నిచోట్ల యిదేరకమైన పద్ధతులను అనుసరిస్తారని అనుకోవలసిన అవసరంలేదు అని ఆవతలి వైపునుంచి కొంత మంది సభ్యులు మాట్లాడటం జరిగింది. కాని మొత్తము వీటిని చూస్తే దాదాపు అటువంటి ప్రాజెక్టులుకాని' పనులుకాని జరగాలంటే నూటికి 66 మంది. ఆంగీకరిస్తే చాలు. మిగిలిన 34 మంది అంగీకరించకపోయినా వారిపైన నిర్బంధంగా ఈచట్టంలో ఉన్నటువంటి ప్రావిజన్స్ ప్రకారం పనులు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంటూ వున్నది. అందువల్ల ఇది వాలంటరీగా వున్నది అని చెప్పుకోవలసివచ్చినా ఇది నూటికి 66 పాళ్ళు మాత్రమే వాలంట్రీతప్ప నూటికి నూరుపాళ్ళు వలంట్రీ మాత్రం కాదు. అందువల్ల 34 పాళ్ళు, ఇది మంత్రిగారు మొదలు 60 వాసి దానిని 66 పాళ్ళు చేయడం అనేది కొంత యింప్రూమెంటు అయినప్పటికి ఇందులో ఎలిమెంటు ఆఫ్ కంపల్సన్ కూడా ఉన్నది అనేది ఈ బిల్లును చూస్తే మనకు అర్థమవుతుంది. అందుచేత కంపల్సన్ ఏమీ లేదని చెప్పడం సరైనదికాదు. ఐతే ఒక పెద్ద ప్రయోగం జరుగుతూ వున్నప్పుడు ఈ కంపల్సన్ చేయడం అనేది కనీసం 34 మంది మీద అయినా నిర్బంధం

The motion was adopted.

Clauses 8 to 14 and Clause 1 and Preamble were added to the Bill.

Sri N. Ramachandra Reddy :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution) Amendment Bill, 1964 be read a third time."

Mr. Deputy Speaker:— Motion moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution) Amendment Bill, 1964 be read a third time."

The motion was adopted.

The House then adjourned for Lunch till Four of the clock

The House reassembled at Four of the clock.

(*Mr. Deputy Speaker in the Chair*)

Presentation of the Select Committee report on the Andhra Pradesh Irrigation (Construction and Maintenance of Water Courses) Bill, 1964.

Mr. Deputy Speaker : — Sri N. Ramachandra Reddy will move.....

Sri N. Ramachandra Reddy :—Sir, I beg to present :

"The report of the Select Committee on the Andhra Pradesh Irrigation (Construction and Maintenance of Water Courses) Bill, 1964"

Mr. Deputy Speaker :— Report presented.

BUSINESS OF THE HOUSE

Mr. Deputy Speaker :— I am to announce to the House that amendments to the Andhra Pradesh Irrigation (Construction and Maintenance of Water Courses) Bill, 1964 will be received upto 8-30 A. M. on 16th July, 1964.

NON-OFFICIAL RESOLUTION

Re: the steps to be taken to ensure the supply of articles of daily usage such as rice, jawar sugar etc., to the public at fair prices by taking over the trade in these commodeties.

Mr. Deputy Speaker :— Now Discussion on the following Resolution moved by Shri A. Ramachandra Reddy:

"That this Assembly recommends to the Government to take steps to ensure the supply of articles of daily usage such as rice, jawar, sugar, vegetables, milk, etc. at fair prices by taking over the trade in these commodeties."

శ్రీ వి. కె. ఆదినారాయణ రెడ్డి (గూటీ) :— అధ్యక్షా, ఈనాడు ఆహార సమస్యనుగురించి చర్చించడం చాల ముఖ్యావసరమైనటువంటిది. దురదృష్టవశాత్తు ఈ చర్చ సందర్భంలో, ముఖ్యమంత్రిగారు లేరు. ఆహార మంత్రిగారు లేరు — వారు లేకుండా ఆహార సమస్యపైన చర్చ సాగిస్తున్నాము. ఈనాడు ఆహార సమస్య, ఇతర జీవితావసరవస్తువుల — సమస్య చాలా తీవ్రమైనదని, వెంటనే పరిష్కరించకపోతే చాలా అనర్థం భారతదేశానికి, ఆంధ్రదేశానికి కలుగుతుందని అందరూ గుర్తించిన సమయం యిది. గతనవంబరు సమావేశంలో ప్రతిపక్షస్థానం నుంచి ఆహారసమస్య పైన, మిగతా వస్తువులపైన కాల్ అటెన్షన్ నోటీసు తెచ్చినప్పుడు మంత్రిగారిచ్చిన సమాధానం తిరిగిచూస్తే ఎంత లెక్కలేని తనంగా మంత్రులు వున్నారో, ప్రజల ప్రాణాలతో చెలగాటాలాడడానికి ఏవిధంగా తయారవుతున్నారో స్పష్టంగా అర్థమవుతుంది. నవంబరులో వారుచెప్పిన జవాబు ఏమిటి ? ఆహార సమస్య పెరిగినమాట, ధరల పరిస్థితి కష్టంగావున్నమాట వాస్తవమైనా, మేము తీసుకున్న చర్యలవల్ల ఆదుపులో పెట్టగలుగుతామ్, ఏమీ భయములేదని హామీ యిచ్చారు. ఈనాడు యీ సమస్య తీవ్రతను కాస్తయినా గుర్తించినందుకు నేను సంతోషిస్తున్నమాట నిజమే అయినా పరిస్కారానికిమాత్రం యీ నాడు చెబుతున్న మార్గాలు దరిదాపుల్లో ఎక్కడాలేవని తెలుస్తోంది. ధరలు తీవ్రంగా పెరిగిపోతున్నాయి, ఇంకా పెరిగేరోజులు ఎక్కువే వున్నాయి అని మంత్రులు అందరు అంగీకరిస్తారనే అభిప్రాయంతో నేను ఆవైపు పోదలచుకోలేదు. అంతేకాదు, ఆంధ్రదేశం మరింత తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు కనుపిస్తోంది. ఎక్కువ భాగంలో వర్షాలులేవు, నిన్నటిదినమున మా జిల్లానుంచి వచ్చిన వార్తలనుబట్టి చూస్తే భయంకరంగా వుంటోంది. ఇంతవరకు వర్షాలు లేవు. పనులులేవు, డబ్బులేదు, ధాన్యంలేదు. వీటన్నిటి తీవ్రతవల్ల ప్రజలు కష్టాలకు గురిఅవుతున్నారు. ఈనాడు అనంతపురం జిల్లాలో కొద్దిరూపాయికి [illegible] రూపాయికి ఒకటిమాత్రమే కూలి [illegible]

బియ్యం పరిస్థితి చెప్పనే అక్కరలేదు. సర్కారు జిల్లాలనుంచే తెచ్చి, అక్కడ తినాలి. ఈనాడు తణుకునుంచి వచ్చినవార్తలు చూస్తే కిలో 58 నయాపైసలు కంట్రోలు రేటు వుంటే ఏ మార్కెట్టులోను 78 నయాపైసలకు తక్కువదొరకడంలేదు. ఇట్టిపరిస్థితి పుష్కలంగా పండే ప్రాంతాలలోనేవుంటే లేకుండా ప్రాంతాలలో ఎంతతీవ్రమైన పరిస్థితి వుంటుందో అర్థంచేసుకోవచ్చును. ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటిఅంటే - గవర్నరు ఉపన్యాసము, మొన్నాడు చేస్తున్న ఉపన్యాసాలు — అన్నీ చూస్తే కంట్రోలు ఆర్డర్లు జారీచేశాము, కలెక్టర్లకు ఉత్తరువులిచ్చాము, వ్యాపారస్తులను కలిపి అంగళ్ళముందు బోర్డులుపెట్టి యీ రేటుకు అమ్మాలి అని ప్రకటించమన్నాము అనడం తప్ప — అంతకుమించి తీసుకుంటున్న చర్య ఏమీ లేదు. ఈ ఉత్తరువులు ఎక్కడాఅమలులోకి రావనేది తెలుసు. దీనికి ప్రతీకారంగా ప్రభుత్వము తీసుకున్న మరొక నిర్ణయం ఏమంటే 6-3 నెలల క్రిందట చౌక డిపోలకు వారానికి పది-ఇరవైబస్తాలు యిస్తుంటే యీ మధ్య పది బస్తాలే యిస్తున్నారు — 5 బస్తాలే చాలని తగ్గించారు. ఈ తగ్గించిన ధాన్యమైనా అనంతపురం జిల్లాలోనే కాని రాయలసీమ జిల్లాలలో కాని చౌక డిపోలకు అందడంలేదు. మొన్నటి రోజున మా మిత్రులు కలెక్టరును అడిగితే, ఈ ధాన్యమైనా ఎందుకు అందచేయలేకపోతున్నారంటే, సెంట్రల్ గోడవున్సులో weighing machine లేకపోవడంవల్ల సరఫరాకష్టం అవుతోందని చెబుతున్నారు. ఇదేజవాబు గత రెండు సంవత్సరాలుగా ఇవ్వబడుతోంది. ఇప్పుడూ ఇవ్వబడుతుంది. అయిదు సంవత్సరాల తరువాతకూడా కలెక్టరు ఇదేజవాబు ఇస్తారు. కలెక్టరు ఇదేజవాబు పంపితే దానిని మంత్రిగారు శాసనసభలో చదువుతారు. ఆ గొడవున్సునుండి ఇతరప్రాంతాలకు పంపడానికి వాగెన్సు సరఫరాలేదు. ధాన్యం గొడవున్సులోవున్నా నాలుగు మూలలకు పంపడానికి చవుక డిపోలకు కష్టం అవుతోంది. ఆహార సమస్య మరింత తీవ్రం అవుతుందనేదిస్పష్టం. గతంలోమాదిరే మంత్రివర్గం ఈ ఆహార సమస్యను పరిష్కరించడానికి తిరస్కరిస్తే యీ ఆహారసమస్య మరొక రూపం తీసుకోబోతున్నదనే విషయం మంత్రులు జాగ్రత్తగా అర్థంచేసుకోవాలి. తరువాత జరిగే పరిణామాలకు యీ మంత్రివర్గమే సంపూర్ణ బాధ్యత వహించవలసి వుంటుంది. ఈ రోజు ఇది ఒక్క ఆహార సమస్యగానే వుండిపోవడంలేదు. మనదేశంలో పుష్కలంగా చక్కెర ఉంది అనుకుంటే యీరోజున ఏ గ్రామానికి వెళ్ళినా బెల్లం తప్ప చక్కెర దొరకడంలేదు.

ఇంత కంటే వేరే అసమర్థత లేదని చెప్పనవసరంలేదు. ఈ పరిస్థితులలో ఆహార సమస్య అనేది భారతదేశంలోని law and order ను తల్లక్రిందులు చేసేదిగా తయారైనదని మంత్రివర్గం గుర్తించక పోతే మీరు బాధ్యత వహించడం లేదని చెప్పవలసిఉంటుంది. పేపర్లలో చూస్తూనే ఉన్నాము. కొన్నిచోట్ల ధాన్యంకోసం లూటీలు జరుగుతున్నాయి. దానివల్ల ఆహారసమస్య పరిష్కారం కాదని అందరికి తెలుసు, అయినా ఆకలితో అలమటిస్తున్న ప్రజానీకానికి ప్రభుత్వం బాధ్యత గుర్తించకుండా ఆహారం సప్లయిచేయని పరిస్థితులలో ఇటువంటివి తప్పనిసరిగా జరుగుతాయి. సందాగారు ముఖ్యమంత్రులకు జాబువ్రాస్తూ ధరలపెరగడమేకాదు, ఆహార సమస్య law and order సమస్యగా పరిణమిస్తున్నదని వ్రాసినట్లు వింటున్నాము. ఈ సందర్భంలో మంత్రులు రోజు పత్రికలలో ప్రకటనలుచేయడంతప్ప మరేమీ కనిపించడంలేదు. ఈ ప్రకటనలయొక్క సారాంశం ఏమిటి? దొంగ వ్యాపారస్థులు ధాన్యాన్ని దాచిపెట్టారని ఒక మంత్రి అంటాడు. దానికి వ్యాపారస్థులు జవాబు యిస్తున్నారు ధాన్యం మావద్దలేదు; భూస్వాములవద్దవున్నది అని, వారిద్దరిమధ్య ఘోరమైన mock fight జరుగుతుంది. ఎవరు ఎవరిపైన చర్య తీసుకోడానికి లేదు. వ్యాపారస్థులు ధాన్యాన్ని బిగపట్టడం, ధరలు పెంచి తేలప్ప ధాన్యం బజారులోనికి రాదని బెదిరించడం. అట్లా బెదిరించిన తరువాత ఒక డిన్నర్ పార్టీఅయిన తరువాత వ్యాపారస్థులు ఏ రకంగా ధరలు పెంచాలని కోరుతున్నారో ఆరకంగా ధరలను పెంచడం ఒక సహజమైన పరిష్కార మార్గంగా కనబడుతోంది. మంత్రివర్గం వెనుకకు తిరిగిచూడవచ్చును. ఉక్కుధరలను పెంచాలని పారిశ్రామికులు కోరారు. ఒకటి రెండు సార్లు వ్యతిరేకించారు. తరువాత పెంచారు. చక్కెర ధర అనేకసార్లు పెంచమని అన్నారు. చక్కెర దాచిపెట్టిన తరువాత మంత్రివర్గం క్రిందికి దిగివచ్చి పెంచక తప్పలేదు. ఈ విధంగా ధాన్యం వ్యాపారస్థులు ధరలు పెంచకపోతే సరుకు మార్కెట్టులోనికి రాదని బెదిరిస్తే ప్రభుత్వం తగ్గి ధరలను పెంచడం చాలా అనర్థదాయకం.

శ్రీ జి. సి. కొండయ్య:—అధ్యక్ష, వివిధ ప్రాంతాలలో ఆహార సమస్య తీవ్ర రూపం ధరిస్తున్న విషయం నిత్యం చూస్తూనే ఉన్నాము. వార్తలు వస్తూనే ఉన్నాయి. దానికి కారకులు ఎవరు అనే దానిపై ప్రతిపక్షాలు కాంగ్రెసును నిందించడం జరుగుతుంది, కాంగ్రెసువారు ఇతరులను నిందించడం జరుగవచ్చును. కాని రాజకీయ

సమస్యకు ఆహారసమస్యకు సంబంధంలేదని నా అభిప్రాయం. అధికారంలో ఏపార్టీ ఉన్నా ధరలు పెరిగి law and order అధ్వాన్నం కాకుండా ఉండడానికి చూస్తారుకాని scarcity create చేసుకుని దానివల్ల వచ్చే ఉపద్రవంలో నాశనం అయిపోతారని నేను అనుకోను. రాజకీయంగా నిందించడంకంటె దీని మూలం ఏమిటో చూడాలి, ప్రభుత్వం బాధ్యత తీసుకుని కంట్రోలు చేయాలి, సరఫరా చేయాలని చెప్పడంతప్ప ప్రభుత్వం ఏమి చేయాలనే దానిపై ఏమీ లేదు. Vagueగా ఒక సలహా కనిపిస్తోంది. ప్రభుత్వం అంతా స్వాధీనం చేసుకుని state trading జరిపితే చాలావరకు పరిష్కారమవుతుందని కొంతమంది భావిస్తున్నారు. నేను ఆ రకంగా భావించడం లేదు. దేశంలో జనాభా అవసరాలకు తగినంత ఉత్పత్తి అవుతున్నదా లేదా అనేది సమస్య. ఉత్పత్తి అవుతున్నదైనా సక్రమమైన పద్ధతిలో సరియైన ధరలకు distribute చేయడం జరుగుతున్నదా అనిచూస్తే ప్రభుత్వం procurement పెట్టి ధాన్యం తీసుకొన్నంతమాత్రంచేత ఆహారసమస్య పరిష్కారం కాదు. అధికంగా ఉత్పత్తి కాదు. ఇది సప్లై డిమాండుకు సంబంధించిన సమస్య. దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నంత మాత్రంచేత పరిష్కారం అవుతుందని నమ్మలేము. భారత దేశంలో ధరలు పెరగడానికి అనేక కారణాలున్నాయి. ప్రభుత్వం అంతా స్వాధీనం చేసుకోవడం, procurement చేయడం, ఆవిధంగా distribute చేయడం ఇదివరకు జరిగింది. అది క్రొత్త కాదు. ఆ రోజులలో ఎంత విపరీతంగా బ్లాక్ మార్కెట్ జరిగిందో, ధాన్యం అందించలేక ఎంత బాధ పడ్డామో మనం మరచిపోలేదు. కంట్రోల్సు తీసివేసినతరువాత ఒకటి రెండు సంవత్సరాలు సులభంగా సుఖ దొరకడం, ధర పడిపోవడం జరిగింది. మరల ధరలు పెరగడం జరిగింది. Long termగా తీసుకుంటే, దేశానికి కావలసిన ధాన్యం ఉత్పత్తి చేయడానికి పథకాలు కావాలి. తాత్కాలికంగా తక్షణం ఎదిరించే సమస్య పరిష్కారం చేయడానికి ప్లాన్ వేసుకోవాలి. Long term planగా వివిధ రకాలైన ప్రాజెక్టులను కట్టుకుంటున్నాము. ప్రాజెక్టుల కొరకై ఎంతడబ్బు పెట్టినా, దానికి తగిన ఉత్పత్తి వెంటనే జరుగదు. నాగార్జునసాగర్ 100 కోట్ల రూపాయలు ఖర్చుచేశాము అనుకోండి. అంతమేరకు ధాన్యం ఉత్పత్తి పెరగడానికి వీలులేదు. పది సంవత్సరాలకో ఇరవై సంవత్సరాలకోకాని ధాన్యం రాదు. ఈ లోపలనే డబ్బుమాత్రం మార్కెటులోనికి వస్తోంది. తగినంత ఉత్పత్తి లేకుండా డబ్బు మార్కెటులోనికి రావడంవల్ల ధరలు పెరుగుతున్నాయి. వాటిని సర్దుకోడానికి ఏ

ప్రయత్నం చేయాలో చూడాలి. Long term plan వేసుకోవాలంటే ఈ లోపల inflation ఏర్పడి ధాన్యం వ్యాపారస్థులు నిలువవేసుకుని scarcity create చేసి ధరలను పెంచుతారు. వాటిని పరిష్కరించే పద్ధతిలో long term plan కావాలి. నాకు తెలిసినంతవరకు, ఆంధ్రప్రదేశ్‌లో ధాన్యంధర పెరగవలసిన అవసరం కాని scarcity రావలసిన అవసరంకాని లేదు. ప్రభుత్వ లెక్కలే కాకుండా మామూలు లెక్కల ప్రకారం ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ఉత్పత్తి చేసినది అంటున్నారు. ఆరులక్షల టన్నులవరకు surplus ఉంది. నాలుగైదు జిల్లాలలోనే surplus ఉన్నప్పటికికూడా. అనంతపురంవంటి రాయలసీమ జిల్లాల్లో ధరలు పెరిగితే ఆశ్చర్యం లేకపోవచ్చును. మిగులు జిల్లాలైన కృష్ణా, నెల్లూరు జిల్లాలలోకూడా scarcity వచ్చి ధరలు పెరగడం జరుగుతున్నది. ఎందుకు ఇట్లా జరుగుతోంది ? ఆహారం కేంద్ర సమస్య. కేంద్రం డైరెక్షన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నడవవలసి వస్తుంది. కేంద్ర సమస్య అయినా ఇది రాష్ట్రసమస్యకూడా అవుతుంది. ఈ సమస్య తీవ్రం అవుతున్నప్పుడు కేంద్రంతో దెబ్బలాడి అయినా ఒక నిర్దిష్టమైన ప్లాన్‌ను వారినుండుంచి దానిని అంగీకరింపజేసి తప్పకుండా plan నెరవేర్చడానికి ధైర్య సాహసాలతో ప్రయత్నం చేస్తేతప్ప పరిష్కారం కాదని నా అభిప్రాయం. నాకు తెలిసినంతవరకు చెబుతున్నాను. బియ్యానికి నెల్లూరు surplus area. ఇవ్వాళ కిలో 90 పైసలు అమ్ముతోంది. Restrictions అంతా తీసివేశాము. ధరలు పడిపోతాయి అని వారంరోజుల క్రితం అన్నప్పుడు నేను ఆ రోజునే హెచ్చరించాను. తీసివేశాముకదా అని సాయంత్రానికి పడిపోయింది మరల రెండోరోజు అందుకుంటుంది. ఎంతవరకు పోతుందో చెప్పడానికి వీలులేదు. ఇంతకుముందు నెల్లూరునుంచి ఒక ధాన్యంబస్తా బెంగుళూరుకు తీసుకొని వెళ్ళడానికి 1·75 తీసుకొని వెళ్ళేవారు restrictions తీసివేశారుగాని రైల్వే వాగన్లు యితర నిబంధనలు తీసివేయలేదు, రైల్వే వాగన్లలో బుక్ చేయడానికి వీలు పడక చిత్తూరు వెళ్ళాలన్నా, కడప వెళ్ళాలన్నా లారీలమీద ఆధారపడవలసి వచ్చింది. లారీల రేట్ ఎప్పుడైతే ఉందో యిదివరకు $1\frac{1}{2}$ రూపాయలకు తీసుకునివెళ్ళే మూట నాలుగు రూపాయలకుతప్ప తీసుకొని వెళ్ళము అని అన్నందువల్ల మోటుమీద నాలుగు రూపాయలు ధర పెరగడం జరిగింది. Trunk call కాగా నిన్న మాట్లాడాను. ముఖ్యమంత్రిగారికికూడా చెప్పాను. మోపులు ధరకంకెరుగుతూ ఈ రకంగా transport bottle necksవల్ల పెరిగింది. ఎప్పుడైతే restriction

తీసేశాకో దెనిద్వారా సరఫరా చేయవలసి ఉంటుందో, రైల్వే వాగన్లు, లారీలు వాటి బాడుగధరకూడా నిర్ణయించాలి. Vehicle ను ఎవరు సప్లయిచేస్తారు ? ఆ co-ordination లేకపోబట్టి ధరలు విపరీతంగా పెరగడం జరుగుతున్నది. రెండవది ఆరు లక్షల టన్నులు సర్ప్లస్ ఉందని అన్నారు. ఏ ఏ జిల్లాలలో surplus ఉంది, రాష్ట్రంలో ఏ జిల్లాలో deficit ఉంది, ఏ జిల్లాకు సంవత్సరం పొడుగునా ఎంత ధాన్యం కావలసి ఉంది, దానిని supply చేయడానికి రవాణా సౌకర్యాలు కలిగించ గలిగినది ఏమిటి అని ఆ విధంగా చూసుకుని ఒక short term plan మన రాష్ట్రానికి వేసుకుని మిగతాదే పంపాలి. ఆరు లక్షల టన్నుల surplus అన్నారు. కేంద్రానికి యిస్తున్నాము ఎవరయినా తీసుకోవచ్చునన్నారు. గోవాకి, డయ్యూకి, డామన్‌కి, కేరళకి, మిలటరీ సెంటర్లకి, ఆవడికి మన ధాన్యమే పోతుంది. ఎంత పోతుందో అంచనా లేదు. పంపించవచ్చు అన్నాం. ఆరులక్షల టన్నులు ఏమిటి పది లక్షల టన్నులుకూడా పోతుంది. ఈ పరిస్థితులలో ఎప్పుడైతే స్టాకమిూద కంటోలు లేదో ఇంత deficit రాకుండా రాష్ట్రాన్ని పాలు పొడుగునా పోషించుకునే ప్లాను ఎప్పుడైతే లేదో యిష్టంవచ్చినట్లు వ్యాపారస్థులు ధాన్యం ఎగుమతులు చేస్తారు. Surplus రాష్ట్రము scarcity రాష్ట్రంగా తయారవుతోంది. Food crisisను face చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో చెప్పవలసి ఉంది. మా రాష్ట్రం surplus రాష్ట్రం. మా వసతులుపోను మిగిలిన దానిని ఎక్కడకు పంపమంటే అక్కడికి పంపించడానికి సిద్ధముగా ఉన్నాము. మన surplusను drain చేసి ధాన్యాన్ని అమెరికా నుంచి కెనడా మంచి పాకిస్తాన్‌నుంచి దిగుమతి చేసిన పుచ్చిపోయిన బియ్యాన్ని బియ్యపు కొట్లలో యిప్పిస్తాం అంటే తీసు కొనడానికి సిద్ధముగా లేము అని చెప్పవలసి ఉంది. నెల్లూరులో surplusగా పండించే మేము గవర్నమెంటు 55 నయాపైసలని fix చేసింది. అక్కుళ్ళని ఉత్తరాదినుంచి, తెనాలినుంచో, తాడేపల్లిగూడెంనుంచో వస్తుంది. మాకు ప్రభుత్వం ఎక్కడ స్టాకు చేసినదో తెలియదు. పురుగులుంటాయి. 55 నయాపైసలకు రిక్షాలాగే బీదవాళ్ళుకూడా కొనడానికి సిద్ధంగా లేరు. నీళ్ళలో పోసినతరువాత పాడి ఆయిపోతాయి, పురుగులుంటాయి, తినడానికి వీలులేదు. నెల్లూరులో surplusగా ఉత్పత్తి చేస్తున్నాం. నెల్లూరువారికి మంచి రైసు తినడానికి హక్కు లేదా ? ఒక డిస్ట్రిబ్యూట్ ప్లానువేసుకుని ఏ జిల్లాలో ఎంత surplus ఉందో అవసరాలకు పోను stock చేసి అవసరాలకు సరిపడేది ఉంచినతరువాత మిగిలి

నవి ఉంటే ప్రక్కనున్న కడప, చిత్తూరు జిల్లాలకు తీసుకొని వెళ్ళండి. ఆ విధముగా రాష్ట్రంలో deficit జిల్లాలకు surplus జిల్లాలనుంచి సరఫరా చేసుకుని యింకా మిగిలితే కేం దాని కివ్వవచ్చు. మనప్రజలు మన ధాన్యానికి అలవాటు పడినవారు. కెనడానుంచో ఇంకో దగ్గరనుంచో వచ్చిన అక్కుళ్ళకు చొక్కుళ్ళకు, పుచ్చిపోయిన జొన్నలకు అ వాటు పడలేదు. ఆ విధముగా రాష్ట్రానికి సమిష్టిప్లాను వేసుకుని మన ధాన్యం నిలువలతోనే మన ఆహారపు లోటును పూడ్చుకుని ధరలకు minimum, maximum fix చేసి wholesale, retail rateను fix చేసి మార్కెట్టు ధరకి అమ్మేటట్లు అజమాయిషీ చేయడానికి కావలసిన మెషినరీని ప్రభుత్వం సృష్టించుకోవలసి ఉంటుంది. రైతులదగ్గర తక్కువధరయిచ్చి కొనడం ఎక్కువకేటుకి మార్కెట్టులో అమ్మే కారణంలేకుండా చేయడానికి floor rate fix చేయడం wholesale rateకి retail rateకి సమన్వయంచేస్తేతప్ప ధాన్యాన్ని కంట్రోలుచేసి సరఫరా చేయడం సాధ్యం కాదని అభిప్రాయ పడుతూ ముగిస్తున్నాను.

శ్రీ సి. కె. నారాయణ రెడ్డి (పీలేరు) :—ఆధ్యక్షా, ధరలను నిర్ణయించి నంతమాత్రాన ఈ సమస్య పరిష్కారం కాదు. ధరలను నిర్ణయించి వ్యాపారస్థుల నీతినియమాలకు విడిచి పెడితే ఈ సమస్య పరిష్కారం కాదు. అయితే ఈ సమస్య పరిష్కారం కావాలంటే మనం నడిపే fair price shops ఎలా నడుపుతామో దానిమీద ఆధారపడి ఉంటుంది. మా జిల్లాలో ఏ విధముగా నడుపుతున్నారో వివరంగా చెబితే దానినిబట్టి మీకు బోధపడుతుంది. ఎందుకంటే మా జిల్లాలో 120 fair price shops నడుపుతున్నారు. అందులో వారు యిప్పుడిచ్చే ధాన్యం నెలలో 5 దినాలకు సరిపోతుంది. అయితే ప్రభుత్వం fair price shopsకి సరఫరా చేయవలసిన ధాన్యం 115 షాపులలో వేయి టన్నులు ఉండగా 200 టన్నులు సరఫరా చేస్తున్నారు. అందువల్ల ధాన్యం నెలలో 5 రోజులే సరిపోతుంది. అందువల్ల పేద ప్రజలు చాలా బాధ పడుతున్నారు. మీరు యిచ్చే ధాన్యాన్ని ఎంత నిర్ణయిస్తారో దానిని పూర్తిగా సరఫరా చేయగలిగితే కొంతవరకు సమస్య పరిష్కారం అయ్యేది. అందువల్ల యిప్పుడు మా జిల్లాలో చాల కరువుగా ఉంది. అందులో సజ్జపైరు పెట్టే వీలు లేకుండా ఉంది. సజ్జలమీదనే బీదప్రజలు ఆధారపడతారు. వానలు లేనందువల్ల సజ్జపైరు పెట్టలేక పోయారు. రాబోయే దినాలు గడ్డు దినాలుగా ఉంటాయని fair price shopsని 120 నుంచి 300 వరకు పెంచి, దానికి

తగినంత ధాన్యం సరఫరా చేయవలసిందని కలెక్టరును జిల్లాపరిషత్ కోరింది. ఆ విధముగా ప్రభుత్వం తప్పనిసరిగా ఎంత కావాలో అంత ధాన్యం సరఫరా చేయడమే కాకుండా వారమునకు ఒకతూరి supply చేస్తేనేగాని పేదలకు, చిన్న చిన్న ఉద్యోగస్థులకు fair price shops వల్ల ఉపయోగం ఉండదు. పోయిన వెల ఎందుకు 200 టన్నులు మాత్రమే యిస్తున్నారు వేయి టన్నులు యివ్వవలసిందని అడిగితే. ఇక్కడ వీలు పడదు తిరుపతికి పంపించాలన్నారు. గుంతకల్లునుంచి చిత్తూరు జిల్లాకు పంపకుండా పుష్కళంగా పండే పశ్చిమ గోదావరి జిల్లాలోవున్న తిరుపతి fair price shops నడపడానికి తీసుకొని పోవడం చాలా దారుణంగా ఉంది. అట్లా కాకుండా నెల్లూరు ప్రాంతంలో పండే బియ్యాన్ని నెల్లూరు జిల్లాకు సరిపోగా మిగిలినదానిని మా ప్రాంతాలలో fair price shops నడపడానికి వినియోగించాలి. ఎక్కువ fair price shops నడిపితేతప్ప ఈ సమస్యను పరిష్కరించలేరు. అంతే కాకుండా card systemను introduce చేయకపోతే failure అవుతుంది. ప్రజలకు ఏమీ ఉపయోగపడదు క్యూలలో వ్యాపారస్థుల మనుష్యులు ముందుగా నిలుచుని కాబట్టుకున్నందువల్ల మిగతా ఉద్యోగస్థులకు బీద వారికి లేకుండా చేయడం జరుగుతున్నది. Card systemను introduce చేయాలి. అప్పుడు ఆఫీసర్లు కంట్రోలు చేయగలుగుతారు. నిర్ణయించిన ధరలకు ప్రజలకు అందుతుంది. ఇక ground nut oil సంగతి చూద్దాము. మా ప్రాంతాలలో వేరుశనగనూనె ఎక్కువగా ఉపయోగిస్తారు. దానిధర ఎందుకు ఎక్కువయిన దంటే Banks యొక్క advance చేసేదానినిబట్టి వ్యాపారస్థులు hoard చేసిన దానివల్లనే price హెచ్చయినదని ప్రభుత్వానికి తెలుపవలసి వస్తుంది. బ్యాంకులను జాతీయం చేసి ప్రభుత్వం బ్యాంకుల పాలసీని కంట్రోలుచేస్తేతప్ప ప్రభుత్వం యొక్క విధానాలన్నీ failure అవుతాయని తప్పక చెప్పవలసి వస్తుంది. కదిరి ప్రాంతాలలో వ్యాపారస్థులు 5 వేలు, 6 వేలు సంపాదించే ఫ్యాక్టరీ ఓనర్లు ఈ నాడు 5 లక్షలు, 6 లక్షలు సంపాదించారు, ఒక వేగన్ సరుకు కొనుక్కొనే శక్తి వుంటే ఆ వ్యాపారస్థునిదగ్గర 15 వేలతో ఒక వాగన్ సరుకుకొని బ్యాంకులోపెట్టి, మరల 15 వేలు తెచ్చి సరుకు నిల్వచేసినందువల్ల ధరలు విపరీతముగా పెరిగినవి. రాయలసీమలో కరువు వచ్చే పరిస్థితి వుంది. ఇంతవరకు వానలు పడలేదు. ఈ మధ్యనే చినుకులు పడినవి. వేరుశనగ పంటకు మొదటిసాలు దున్నారు. 8 మాసాలుగా వానలులేవు. ఈ పరిస్థితులలో fair price shops సక్రమముగా నడపక

పోతే ప్రభుత్వ ఆహార విధానము విఫలము అవుతుంది. కల్లోలానికి దారితీస్తుంది. కాబట్టి fair price shops increase చేయడము, సక్రమముగా నడపడం. card system increase చేయడము పరిష్కార మార్గము కాబట్టి ఆ విధముగా చేస్తుందని ఆశిస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :—ఉపాధ్యక్షా, ఇక్కడ వున్న resolution ఈ విధముగా వుంది. This Assembly recommends to the Government to take steps to ensure the supply of articles of daily usage such as rice, jawar, sugar, jaggery, vegetables, milk etc., to the public at fair prices. దానికితోడు మరో కటి ప్రాసి వుంది. By taking over the trade in these commodities. Last line వదలివేస్తే నుండు ప్రాసివున్న linesతో మా పార్టీకి ఏమీ భేదాభిప్రాయము లేదు. అందరూ ఒప్పుకొన్నదే prices ఎక్కువ అవుతున్నవి అని. ఈ prices ఎక్కువ అనేది ఒక్క ఆహార ధాన్యాలకే కాదు. Sugarకే కాదు. రైతులకి కావాలని అనుకొంటున్న implements manure, తదితర వస్తువులకు కూడా ధరలు చాలా హెచ్చుగా పెరిగిపోయినవి. ఎందువల్ల ధరలు ఈ విధముగా పెరుగుతున్నవి అనే ఆలోచన చేయాలి. అంతకముందు ఒక ప్రశ్న మనము వేసుకోవాలి. ఈ prices ఇలా హెచ్చిపోతున్నపుడు వెను వెంటనే ధరలు తగ్గించే దానికి ఏమి చేయాలనేది ప్రశ్న. ధరలను తగ్గించేదానికి ప్రభుత్వమే commodities కొని ప్రజలకు తక్కువ ధరలకు అమ్మించమంటే సాధ్యము కాదు. వెంటనే చేయవలసినది ఏమి అనేగి చూసుకోవాలి. Merchants hoard చేసినందువల్ల prices ఎక్కువ అయిపోయినవని చెబుతున్నారు. Hoarding గుర్తుపెట్టుకొందాము. ఈ దినము ప్రభుత్వముకూడ చాల hoard చేసి వుంది. 51 లక్షల టన్నుల ధాన్యము ఈవాడు ప్రభుత్వము దగ్గర వుంది. మన ప్రభుత్వాన్ని ఆడిగితే మాపల్ల ఏమి అవుతుంది. దేశము మొత్తముపైన వున్న పరిస్థితులవల్ల ఈ ఫలితము కలుగుతున్నది. కనుక సెంట్రల్ గవర్నమెంటు ఈ prices విషయములో చూడాలని అంటారు. అందువల్ల సెంట్రల్ గవర్నమెంటు దగ్గరవున్న 51 లక్షల టన్నుల ధాన్యాన్ని వెంటనే విడుదల చేస్తే ధరలు తప్పనిసరిగా తగ్గుతాయి. అందువల్ల వెను వెంటనే ప్రభుత్వము hoard చేసివున్న ధాన్యాన్ని విడుదల చేయించవలసిన

దిగా మన ప్రభుత్వము పట్టుబట్టాలి. Southern zonal restrictions తీసివేసినారు. అయినప్పటికి ధరలు పెరుగుతున్నవి అంటున్నారు. దేశములో వున్న food zones తీసివేసినట్లయితే తప్పనిసరిగా తగ్గుతాయని మా ఉద్దేశ్యము. 51 లక్షల టన్నుల ధాన్యాన్ని release చేసినట్లయితే, zonal restrictions లేకుండా వున్నట్లయితే ధరలు తగ్గుతాయి. 51 లక్షల ధాన్యము fair price shops ద్వారా యిచ్చినట్లయితే పేదవారికి అందుబాటు చేసేదానికి వీలుంటుంది. ఇది short term programme, long term programme గురించి తీవ్రముగా ఆలోచించాలి, కాంగ్రెసు ప్రభుత్వము వచ్చిన 16 సంవత్సరాలలో సంవత్సరానికి 2, 3 సార్లు అయినాసరే ప్రతి అసెంబ్లీలోను, పార్లమెంటులోను ఈ food problem గురించి చర్చ జరుగుతోంది. 1952 సంవత్సరములోనే మేము ఈ food problem solve చేస్తాము, దేశము self-sufficient అవుతుంది అని కేంద్రప్రభుత్వము చెప్పినది అందువల్ల అనాడు ఆమెరికావారు 10 లక్షల టన్నుల ధాన్యము ఇస్తాము అని అంటేకూడా అప్పుడు ఎవరో మంత్రి కాకుండా, ప్రధాని కాకుండా అడిగారు అని గోలచేశారు. పార్లమెంటులో కాంగ్రెసువారు హేళన చేశారు. మరల deficit వస్తే అమెరికాకు బిక్షమెత్తడానికి వెళ్ళారు. అందువల్ల దేశములోవున్న పరిస్థితి సెంట్రల్ గవర్నమెంటుకుగాని, రాష్ట్ర ప్రభుత్వానికిగాని తెలిసినట్లు లేదు. మన దేశములోవున్న ఆర్థిక విధానము ప్లానింగు కమీషన్‌పైన పెట్టారు. ప్లానింగు కమీషనులో వున్నవారి శక్తి సామర్థ్యాలనుగురించి, వైతులకు సంబంధించిన పరిస్థితులు వారికి ఎంతవరకు తెలుసును అనేది వాదించటము లేదు. కాని ప్లానింగు కమీషన్ వేసిన plansవల్ల food produce చేసేదానికి బదులు files ఎక్కువగా produce చేసినారు అని చెప్పవలసి వుంటుంది. అలా కాకపోతే సంవత్సరము సంవత్సరానికి ఎందువల్ల ఇంత deficit వీర్పడుతున్నదో తెలియలేదు. ఇంత deficit వీర్పడి, దేశములోవున్న ప్రజలు తిండో రామచంద్రా అంటూంటే మనదేశమునుంచి ధాన్యము ఎగుమతి చేయడానికి ఈ ప్రభుత్వము పూనుకొన్నది. మన దేశములో చక్కెర కొరతగా వుంటే ఇక్కడున్న చక్కెరను కొన్ని లక్షలటన్నులు ఎగుమతి చేస్తున్నారు. దేశములో వున్నవారికి సరుకు లేకుండా వుంటే వైనావారు ప్రాపగాండ కోసము దేశములోవున్న ధాన్యాన్ని కొంత ఎగుమతి చేశారు. వారికి కరువు వచ్చింది. ఇతర దేశాలనుంచి తెప్పించుకొనేదానికి ప్రయత్నము చేశారు. అలా propaganda value కోసము మన దేశములో బాధపడుతూ సరుకులను

బయటకు పంపించేదానికి వీలుంటుందా ? మొట్టమొదట మన ప్రభుత్వము food export, sugar exportను నిలుపుదల చేయాలి. అలా చేసినట్లయితే ధరలు తగ్గుతాయి. మన దేశాన్ని ఒక unitగా పెట్టుకొన్నపుడు మనదేశమునుంచి సరుకు బయటకు వెళ్ళకుండా చూసినట్లయితే ధరలు తగ్గుతాయి. ఈ విషయములో ప్లానింగు కమీషన్ ఏ మాత్రము ప్రయత్నము చేయడము లేదు. సెంట్రల్ గవర్నమెంటు దీనిని recognise చేయడములేదు. మరొకరకముగా foreign exchange సంపాదించుకొనేదానికి ప్రయత్నము చేయాలి. దేశములోని ప్రజలను ఎండబెట్టి బయటకు పంపవలసిన అవసరము రాలేదు ఇంతవరకు. అగ్రికల్చర్ పూర్తిగా neglect చేయబడినది. ఎందుకల్ల ఇలా చెబుతున్నారని అనవచ్చు. మీవ ప్లాను చూసినట్లయితే అగ్రికల్చర్‌మీద stress ఇవ్వలేదు. Stress ఇవ్వకుండా heavy industries మీద stress ఇచ్చారు. మనకు కావలసినది ముందు food production. ఇది అభివృద్ధి చేసుకొన్నతరువాత మనకు కావలసిన heavy industries పెట్టుకోవచ్చు. అంటే heavy industries వద్దని కాదు. Priority దేనికి వుండాలి. Priorities fix చేయడములో ప్లానింగు కమీషన్ గాని, కేంద్రముగాని. రాష్ట్ర ప్రభుత్వముగాని చాల ఆరసుదనము చేసినదనుకొంటున్నాము. Every thing should progress in a big way అనే ధోరణిలో వెళ్ళినారు. Industry పెట్టినా 500 కోట్లు, 600 కోట్లు అన్నారు. ప్రాజెక్టు కట్టినా 200, 300 కోట్లు అన్నారు. పెద్దతరహా పరిశ్రమలు, పెద్దతరహా ప్రాజక్టులు కట్టుకొంటేగాని సాధ్యము కాదనే ధోరణిలో పోయారు. మైనరు ఇరిగేషన్ విషయము మరచిపోయారు. మైనరు ఇరిగేషను విషయములో చాల కాలముగా ఎంతో అందోళనచేస్తే minor irrigationను develop చేయాలి లేకపోతే సాధ్యము కాదు అని ఇప్పుడిప్పుడే మైనరు ఇరిగేషను కోసము ఎక్కువ డబ్బు ఇస్తున్నారు. ఇలాంటి తప్పులు ఎందుకు జరుగుతున్నవి అనేది చూసుకోవాలి. Deficit financing ఒక పాలసీగా ప్లానింగు కమీషన్ adopt చేస్తున్నది. రెండవ ప్రణాళికలో 1500 కోట్లు రూపాయలు deficit financing తీసుకొని వచ్చారు. ఈ ప్రణాళికలో 500 కోట్లు deficit వుంది. దానితోపాటు un-productive expenditure ఎక్కువగా చేస్తున్నారు. దానివల్ల inflation వచ్చినది. అది spiralling అయిపోయింది. కాబట్టి ధరలు పెరుగుతున్నవి. అది గుర్తు వుంచుకోవాలి. ధరలు ఎందుకు తగ్గడము లేదు అంటే తగ్గకపోతే సరే

పెంచి పోతున్నవి అంటే inflation ఎక్కువ అయిపోయినందువల్ల. దీనినితగ్గించడానికి ప్రభుత్వము ఏ మాత్రము పూనుకొనడము లేదు, అహార ధాన్యాలున్నవి. Essential commodities వున్నవి ప్రజలకు కావలసినవి. వాటిపైన excise duties, taxes వేస్తున్నారు. విపరీతముగా అవి పెరుగుతున్నవి. కాబట్టి ఏ విధముగా ధరలు తగ్గేటట్లు చూడడానికి వీలుంటుంది. Excise duties తగ్గిస్తే తప్ప essential commodities prices తగ్గవు. ఆ విషయం ప్లానింగు కమీషన్, మన ప్రభుత్వం, కేంద్రప్రభుత్వం గుర్తుంచుకొంటే తప్ప లేకపోతే essential commodities యొక్క prices తగ్గించటం వీలుకాదు. నెహ్రూగారు ప్రతి రైతుకు incentives ఇవ్వాలని చెప్పారు. ఫుడ్ ప్రొడక్షన్ ఎక్కువ చేయాలంటే water rate ఎక్కువ చేయాలి. ఇప్పుడు water rate ఎంత విపరీతంగా పెంచారో మనకు తెలుసు. Water rate పెంచటమే గాక betterment levyతోపాటు field channels త్రవ్వటానికి ఎకరానికి 40 రూపాయలు ఇవ్వాలని చెబుతున్నారు. వీటన్నిటికంటె ముందే additional assessment వేశారు. ఇవన్నీ చేస్తే ధరలు పెరగకుండా ఎందుకు వుంటాయి ? అంతేగాక బంజర్లు దున్నుకొనే వారిపైన పెనాల్టీ వేయవద్దని చెప్పినా ప్రభుత్వం వినటంలేదు. ఎవరైతే water తీసుకొంటున్నారో వారిమీద పెనాల్టీలు వేస్తున్నారు. అది వేయవద్దంటే వినటంలేదు. ఎన్ని దినాలు ఆందోళన చేసినా మారటం లేదు. తమ ఇష్టం వచ్చినట్లు పన్నులు తీసుకొంటూ రైతులను ప్రోత్సహించకపోతే ఎలా ? రైలులోపోతూవున్నప్పుడు ఎంతో స్థలం దున్నకుండా కన్పిస్తున్నది, దేశంలో రైతులు ఎంత సోమరులు అని నెహ్రూగారు ఒకపారి అన్నారు. ప్రభుత్వం తన తప్పును రైతులమీద వేస్తున్నది. రైతులు హైఫేస్ రోడ్లుకూడా దున్నేస్తున్నారని contradictoryగా చెబుతున్నది వారు దున్నుకొంటున్న భూములకు పట్టాలు ఇచ్చి, వీటిపై పెనాల్టీ వేయకుండా వుండి, వారికి కావలసిన సౌకర్యాలు కలుగచేస్తే food ఎక్కువ చేసుకోటానికి వీలుంటుంది. దీనికే ప్రభుత్వం first priority ఇవ్వాలి. State trading పెట్టి, ప్రభుత్వమే ధాన్యం కొనాలి, ప్రభుత్వమే వ్యాపారం చెయ్యాలనే మాట వుంది. దానిని మేము వ్యతిరేకిస్తున్నాము. మనకు అనుభవం వుంది; కంట్రోలు పెట్టినప్పుడు వీమి జరిగిందో. ప్రభుత్వమే food grains కొని అమ్మితే తక్కువధర వస్తుందని చెప్పినా అది జరగలేదు. మద్రాసులో కంట్రోల్ పెట్టి డిస్ట్రిబ్యూట్ చేసినప్పుడు ఎలా జరిగిందో ఆ లెక్కలను పరిశీలన చేయమనండి,

రూపాయలు రైతుకు price fix చేశారు. మద్రాసు ప్రభుత్వం ధాన్యం కొన్నది. పంపకం చేస్తూ కన్స్యూమర్‌కు 34 రూపాయలకు ఇచ్చింది ప్రభుత్వం కొన్నిలక్షల రూపాయలకు నష్టపడింది ఆ నష్టం సామాన్య ప్రజానీకం పన్నులద్వారా భరించవలసి వచ్చింది సోసి కన్స్యూమర్‌కు తక్కువధరకుకొని, మంచి ధాన్యంకొని అందచేశారా అంటే అదీ లేదు. పుచ్చిపోయిన ధాన్యం సప్లయి చేశారు. లంచగొండితనం, బ్లాక్ మార్కెట్ విపరీతంగా పెరిగిపోయింది. గాంధీగారు ఇలా జరుగుతున్నది కాబట్టి కంట్రోలు తీసివేయండి, లేకపోతే నేను సత్యాగ్రహం చేస్తానని ఆందోళన చేయగా కంట్రోల్ తీసేశారు. తిరిగి కంట్రోల్ రాజ్యం కావాలి, బ్లాక్‌మార్కెట్ పెరగాలి, లంచాలు ఎక్కువ సంపాదించాలి అనే విధంగా మనం వుండరాదు. ప్రభుత్వం exploit చేసి తాను తక్కువకుకొని ఎక్కువకు అమ్మి పుచ్చిపోయిన ధాన్యం అమ్మటానికి ప్రయత్నిస్తే ఆ బాధ్యత మేము వహించము అని మనవిచేస్తూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు (విజయవాడ సౌత్) :— అధ్యక్షా, ఆహారకొరత అనే సమస్య మన దేశంలో మొట్టమొదట 1943 సంవత్సరములో వచ్చింది. దురదృష్టవశాత్తూ అదే సంవత్సరం బెంగాలు రాష్ట్రంలో దాదాపు 30 లక్షలమంది బంగ దేశీయులు ఆహారకొరతవల్ల చనిపోయారు. దానితో ఈ సమస్య ప్రారంభమయినది. దాదాపు ఈ ఆహారసమస్యకు 21 సంవత్సరాలు నిండింది. కాని యీ 21 సంవత్సరాలలో యీ సంవత్సరములో వున్నంత ధరలు, ముఖ్యంగా మిగులు రాష్ట్రం అని చెబుతున్న మన రాష్ట్రంలో ముందు ఎప్పుడూ లేవు. ఈనాడు మధ్యతరగతి ప్రజలు, ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ గ్రూప్ పడుతున్న బాధలు వర్ణనాతీతం ఇంత వరకు ఎప్పుడూకూడా ఇటువంటి కష్టాలకు గురి కాలేదని చెప్పడం అతిశయోక్తికాదు. అవాస్తవంకాదు. ఈనాడు మధ్యతరగతి కుటుంబానికి బియ్యం కావాలంటే బస్తా 90 రూపాయలకు తక్కువకు ఎక్కడా దొరకటంలేదు. అదికూడా ఎంతోకష్టంమీద, ఖాతావున్న దుకాణాలలో చాలాకాలంనుండి కొంటూవుండటంవేత ఆ అభిమానంతో కొద్దో గొప్పో దొరుకుతున్నాయి. ఫేర్ ప్రైస్ షాప్స్‌లో ఒకరకం కిలోగ్రామ్ 60 న. పై ఒకటి, ఇంకో రకం 46 న. పై. దొరుకుతున్నవి. రోజుకు ఒక కిలో కంటె ఎక్కువ ఇవ్వరు. రేషన్ కాలంలో కంటె పెద్దక్యూలు యీ ఫేర్ ప్రైస్ షాప్స్‌దగ్గిర వుంటున్నాయి. భారతదేశం మొత్తంలో పరిస్థితి ఎలావున్నా, మిగులు

రాష్ట్రం అయిన మన రాష్ట్రంలో ఈ పరిస్థితి కలగడానికి కారణం ఏమిటి ? మొన్న ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ మంత్రిగారు మన రాష్ట్రంలోని 20 జిల్లాలలో 9 జిల్లాలు మిగులు జిల్లాలని, 4 జిల్లాలు స్వయంపోషక జిల్లాలని, 7 జిల్లాలు కొరత జిల్లాలని చెలపిచ్చారు. 9 మిగులు జిల్లాలు, 4 స్వయంపోషక జిల్లాలువున్నప్పటికీ మధ్య తరగతి ప్రజలకు, అందుబాటులో వున్న ధరకు, యీబియ్యయం అందచేయలేకపోతు న్నామంటే మన విధానంలో తీవ్రమైన లోపంఉందని చెప్పక తప్పదు. మన పాలసి చేతులుశాలిన తరువాత ఆకలు పట్టుకొన్న పద్ధతిగా వుంది. ధరలు బాగా పెరిగి మనం కంట్రోల్ చేయగల్గుతామా లేదా అనే పరిస్థితికివచ్చిన తరువాత ఏమిచేయా లనే పరిశీలన, ఆలోచనా జరుగుతున్నాయి. అది కొంతవరకు మంచిపని అయినప్ప టికీ వాంఛనీయం కాదని చెప్పకతప్పదు. మిగులు రాష్ట్రం అయిన మన రాష్ట్రంలో కొరతరావటానికి కారణం ఏమిటి ? మిగులు జిల్లాలలో, కొరత జిల్లాలో కూడ ధర ఒకేవిధంగా వుండటానికి కారణం డిస్ట్రిబ్యూషన్ పాలసిలోవున్న లోపమే కారణ మని ఒప్పుకోకతప్పదు అది సరిచేయడానికి కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యంగారు చేస్తున్న ప్రయత్నం వచ్చే హార్వెస్టుసుండి అయిన బాగుపడి యీ పరిస్థితిలేకుండా వుంటే మనంచాల అదృష్టవంతులమని చెప్పుకోవాలి. హార్వెస్టు నవంబరుసెలతో ప్రారంభమవుతుంది. వడ్లకు, కుసుమలు, ఆక్కుళ్ళు బియ్యానికి గిట్టుబాటు చేటు అనంతరామన్ కమిటివారు సూచించిన సిద్ధాంతం ప్రకారం నిర్ణయించాలి. ఎంతెంత బియ్యం ప్రతిగ్రామానికి కావలసివస్తుందో ఎస్టిమేట్స్ వేసుకొని ఆ యా గ్రామాలకు కావలసినది ఏ గ్రామానికి ఆ గ్రామంలో నిల్వచేసుకొని వారికి కావలసినది సప్లయిచేసి గాంధీగారు చెప్పినట్లు డిసెంట్రలైజ్ చేస్తే అది సఫలం అవుతుంది. హైదరాబాదు, సికింద్రాబాదు వారికి నెల్లూరు బియ్యము, చిత్తూరు జిల్లాలోని వారికి నిజామాబాదు బియ్యము సప్లయి చేస్తే అసిమనకు ఏమాత్రమూ ఖ్యాతిగడించే విధానముగాదు. ఇక, కండవది, ప్రతిచోట వేర్ హౌసెస్ కట్టించి అక్కడ నిల్వచేసి బియ్యంగా కన్వర్టు చెయ్యాలి. అలా చేయటానికి రైస్ మిల్స్‌ను జాతీయం చేయాలని భువనేశ్వర్ తీర్మానం వుంది. చేయకుండా నూతన మిల్లులు కొందాతువేసుబ్రహ్మణ్యంగారి పాలసి వుంది. మూడుమిల్లులు కొనటానికి వెడుతుచ్చారని తెలుస్తున్నది. ఇవన్నీ చూస్తే విత్ డ్యూ రెస్పెక్ట్ టు దెమ్ అనవసరంగా కనిపిస్తోంది. ఫారిన్ ఎక్స్‌ఛేంజ్ కొర తగావున్న యీ రోజుల్లో మన రాష్ట్రంలో కొన్నివేల రైస్‌మిల్స్ వున్నప్పుడు కొత్త రైస్‌మిల్స్ నిర్మించడం అనవసరం. మనకుకావలసినదల్లా వసూలు చేకరించే వడ్లను

బియ్యంగా కన్వర్టు చేయడం కావాలి. ప్రతి జిల్లాలో వున్న మిల్లర్సుకు మిల్లింగ్ చార్జెస్ ఇచ్చి వాటిని బియ్యంగా కనుక convert చేసి అక్కడ వుండేటటువంటి వేర్ హౌసెస్‌లో నిలువచేసి సప్లయి చేయడం regular channels of trade-retraders వాళ్ళందరు కిలోగ్రామ్ ఇంత అని చెప్పి నిర్ణయించి ఇంతకంటె ఎక్కువ అమ్ముకూడదని చేసినట్లయితే అది state trading, private sector రెండింటి యొక్క combination తో అందరికి గిట్టుబాటు ధరలకు అందించడానికి వీలువుంటుంది. లేకపోతే వడ్లు పండించేటటువంటి మా గ్రామం మాదిరి గ్రామంలో కూడ యీరోజున కిలోగ్రామ్ 90 నయా పైసలు, 70 nPs, 80nPs పెట్టి కొనుక్కోవలసినటువంటి పరిస్థితికి ఇప్పుడు ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి విధానమే కారణం అని నేను అభిప్రాయపడుతున్నాను. తరువాత inflation కూడ కొంత ధరలు పెరగవచ్చును మరి indirect Taxation వల్ల పెరగవచ్చును. కాని రైసుకు indirect taxes లో inflation effect అప్పుడే వుండవచ్చును. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఇదిసర్ ప్లస్ రాష్ట్రంకనుక మిగతా deficit రాష్ట్రాలలోమాదిరి ఇక్కడ ధరలు పెరగడానికి demand and supply కి రెండింటికి disparity ఉన్నదనేటటువంటి theory ఇక్కడ ఏమీ వర్తించదు. అందువల్ల నేను ఇంతవరకు మనవి చేసినట్లుగా ప్రభుత్వం తప్పకుండా ఈ సంవత్సరములో harvesting-season కైనా producer-cum - consmer cooperative societiesను surplus జిల్లాలలో ప్రారంభించి ప్రతిగ్రామంలోకూడ యీ store ఉండేటట్లుగా చేసేటట్లయితే తప్పకుండా యీ కొరత తీరుతుంది. ఇకనుంచైనా ధరలు సామాన్య ప్రజలకు అందుబాటుగా ఉంటాయని నేను అభిప్రాయపడుతున్నాను. అయితే మంత్రిగారు ఒకటి అడగవచ్చు. ఇంత ధాన్యం నిలవ చేయాలంటే ప్రభుత్వానికి డబ్బు ఎక్కడనుంచి వస్తుందని. అనేకమైన rice millers కు ధాన్యం వ్యాపారస్తులకు ప్రభుత్వం, Cooperative banks loans ఇస్తున్నప్పుడు state కే నిల్వ చేయవలసిన పరిస్థితి వచ్చినప్పుడు తప్పకుండా State Bank, ఇతర banks కూడ అప్పుఇవ్వడం కష్టమైనటువంటి పనికాదు. అందువల్ల తప్పకుండా ప్రభుత్వం పరిశీలన సమయంలో ఉన్నారు కనుక యీవిధానాన్ని పరిశీలించి, ఇదికాక మరొక మంచి విధానం అయినాసరే వారు తెలుసుకోగలిగినట్లయితే అనుభవపూర్వకంగా ఈ హెచ్చు ధరలు తగ్గించడం, పేదవారికికూడ మంచిరకం బియ్యం గిట్టుబాటు ధరలకు అందేలాగ చేయడం ఏర్పాటు చేయవలసిందని ప్రార్థిస్తూ సెలవు ఇవ్వవలసిందిగా యీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెబుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. మోహనరావు (ఘనాపూర్) :— అధ్యక్షా, ఈ రోజు చర్చించబడేటటువంటి సమస్య ఏదైతే వున్నదో అదిచాల తీవ్రమైనటువంటి గడ్డు సమస్య. దీనిని ఇంతకాలం పరిష్కారం చేయకుండా ఉండడానికి ప్రధాన మైనటువంటి కారణం ప్రభుత్వం తనయొక్క బాధ్యతనుంచి తప్పించుకోడానికి ఏ విధంగా వీలు లేనటువంటిది. ఈవాళ ఏదో అంత బ్రహ్మాండం తలక్రిందులైనటువంటి పరిస్థితులలో ధరలు అదుపులో పెట్టాల నేటటువంటినికూడ త్వరగా నిర్ణయంచేయడానికికూడా మీన మేషాలు లెక్కపెట్టుకుంటూ కూర్చుండేటటువంటి పరిస్థితి ఏర్పడినదని అంటే ప్రభుత్వం ప్రజలయొక్క కనీసమైన ఆహారసమస్య పరిష్కారం చేయడానికి సిద్ధంగా లేనట్లుగా దీనినిబట్టి అర్థమవుతుంది. ఈ రోజు గ్రామ పరిస్థితి చూచినట్లయితే యీ ప్రాంతంలోపల ఒక కుంచెము వడ్లకు రు 5 లు చొప్పున అమ్ముతున్నారు. జొన్నలు కుంచం రు. 8 లు అమ్ముతూ ఉన్నారు. కుంచం అంటే 11 శేర్లు ఉంటుంది. ఈ పరిస్థితులలో ధాన్యం దొరకడం మరీకష్టంగా వుంది. మరొకటి వర్షాలు ఇంతవరకు అక్కడలేవు. వర్షాలులేక ప్రజలు చాల ఆవస్థలకు గురిఅవుతున్నారు. ఘనాస పైరులుకూడయింతవరకు చాల తక్కువచోట్లవేయడం జరిగింది. వేసిన పైరులకుకూడ తగినటువంటి వర్షం లేకుండా అవి వాడిపోయిఉన్నవి. మరొకవైపు మాజిల్లా అంటే వరంగల్ జిల్లా ధాన్యం ఇతర ప్రాంతాలకుకూడ అందించే టటువంటి జిల్లా. ఆ జిల్లా పరిస్థితి ఎలావున్నదంటే ఇంతవరకు అక్కడ ఒక పెద్దవర్షం లేనందువలన ఏ చెరువులో కుంటలో కూడ నీరు రావడం జరగలేదు. ఇప్పటికి దాదాపు సెలా 15 రోజులు అయిపోయింది. కాలం సమీపించి, కాలం నడుస్తూ ఇప్పటివరకు ఆ పరిస్థితి అక్కడ ఉండడంవల్ల యీ మధ్యనే విన్నకాకమొన్న అక్కడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇరిగేషన్‌కు సంబంధించినటువంటివారు. ఆయన ప్రకటన చేసిన దేమిటంటే వరంగల్ జిల్లా క్షామానికి గురిఅయినటువంటి యొక్క పరిస్థితిలోపించిందని చెప్పి వర్షాలు ఇంతవరకు రాలేదని చెప్పిఆ రకంగా వారు లెక్కలతోసహా ఒక పత్రికా ప్రకటన చేయడం జరిగింది. వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంవారు వెంటనే చేయవలసిన కనీస ధర్మం ఏమిటంటే అక్కడ ప్రజానీకానికి ధాన్యం అందించడం కొరకు వెంటనే కదలవలసిన అవసరంఉంది. అటులే వానికి వీలో కొన్ని పాళ్ళు పెట్టి ఆ పాళ్ళుద్వారా మేము అందిస్తున్నాము అని చెప్పకుంటే సంతృప్తి కనుక ఉంటే అది సరిపోయేట్టుగా

లేదు. ఇప్పటికి ఆజిల్లామొత్తంమీద యీ shops ఏర్పాటు చేయడం జరిగింది. అందులో 17 shops కేవలం ఒక వరంగల్ పట్టణానికి ఇచ్చారు. మిగతా 43 shops ఏవైతే వున్నాయో మొత్తం జిల్లామీద పంచడంజరిగింది. ఆ రకంగా పంచడంవల్ల ఆ షాపులుఅన్నీ సరిగా ప్రజానీకానికి అందిస్తున్నాయా అంటే అది గ్రామాలలోపల ఎక్కడా కూడ అటువంటి పరిస్థితులులేవు. ఆ ధాన్యాన్ని, చక్కెరో, ఇతర వస్తువులు ఏవైతే వున్నాయో అవి తీసుకొచ్చి బ్లాకులో అమ్ముకొనడమేకాని ప్రజానీకానికి అందించేటటువంటి పరిస్థితికూడ అక్కడ కనిపించడంలేదు. అయితే వీటిని దృష్టిలో పెట్టుకొని వెంటనే అక్కడ చేయవలసినటువంటి కనీస ధర్మం ఏమిటంటే ప్రతి పంచాయితీకి, పంచాయితీబోర్డు ఉండేటటువంటి గ్రామానికి ఒక చౌకషాప్ ఏర్పాటుచేసి దానిద్వారా అక్కడ ప్రజానీకానికి వెంటనే ధాన్యం అందించే పరిస్థితి కనుక లేకపోయినట్లయితే చాల చిక్కుపరిస్థితులు ఎదుర్కొనే స్థితిలో ఉన్నది. దానికితోడు ధరలు ఏరకంగా పెరిగాయి అనేటటువంటిది నేను యిందు వివరిస్తాను. 1-5-64 లో నూనె రు. 2-16 లు ఉంటే 1-7-64 నాటికి రు. 2-65 లు పెట్టగింది. అదేరకంగా డాల్డా రు. 3-70 లు ఉంటే రు. 3-94 లు పెరిగింది. కందిపప్పు రు. 1-15 లు ఉంటే రు. 1-30 లు పెరిగింది. పెసరపప్పు రు. 1-10లు ఉంటే 1-20 లు. ఈ రకంగా ప్రతివస్తువు యొక్క ధరలుకూడ విపరీతంగా పెరిగాయి అన్నమాట. బియ్యం సంగతి చూచినట్లయితే ఒక కిలో బియ్యం 14 అణాలనుంచి 15 అణాలవరకుకూడ పెరిగినటువంటి పరిస్థితి గ్రామాలలోపల ఉంది. వీటన్నిటిని దృష్టిలోపెట్టుకొని అక్కడ ప్రభుత్వం వెంటనే చేయవలసినటువంటి పనులకు పూనుకోకపోయినట్లయితే చాలా తీవ్రమైనటువంటి పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదంతోపాటు మరొక చాల విచారమైనటువంటిసమస్య ఏమిటంటే మనుష్యులకు తిరిడి దొరకక అవస్థపడేటటువంటి పరిస్థితే కాకుండా పశువులకుకూడ మేత లేనటువంటి చాల దీనావస్థపరిస్థితికూడ వుంది. వాటికి నోరులేదు చెప్పుకోడానికి కాని ఇవాళ ఆప్రాంతాలలోపల వర్షాలు లేక పోవడంవల్ల మేత అనేదిలేదు. ఆ మేత లేకపోవడంవల్ల అనేక పశువులు చచ్చిపోతూవున్నాయి. ఈ పశువులను maintain చేసుకోవడంకొరకు గైతులు భరించలేకుండా market కు తీసుకొని వెళ్ళి అమ్ముదామని అనుకొంటే అంగడులో కొనేవాళ్ళు ఎవరూకూడలేరు అన్నమాట. ఆరకంగా మేతలేకుండా పశువులు చచ్చి

పోతూవున్నాయి. ఒక గడ్డిమోపు రు. 5 ల చొప్పున అమ్ముతున్నారు. ఆ మోపు కనీసం రెండు జతల పశువులకు ఒక రోజు సరిపోయేటటువంటి మేతకూడ దొరకడం లేదు. వాటన్నిటిని దృష్టిలోపెట్టుకొని వెంటనే ప్రభుత్వం చేయవలసినటువంటిది ఏమిటంటే ప్రతి గ్రామానికి చౌకడిపోలు ఏర్పాటుచేసి దానితోపాటుగా దీని అవసరం ఎంతఅయితే వున్నదో దానితోబాటు పశువులకు గ్రాసం అందించే బాధ్యతకి ప్రభుత్వం కనుక తీసుకోక పోయినట్లయితే అక్కడ పశువులు చావడం మనుష్యులు చచ్చే టటువంటి పరిస్థితి కూడ రావడం అనేటటువంటిది జరుగుతుంది. దీనికితోడు అక్కడ ఈ మశూచివ్యాధికూడ తీవ్రమైనటువంటి పరిస్థితికి వచ్చివది. దానితో బాటుగా ప్రక్క- జిల్లాలో కలరాకూడ అవుతున్నట్లుగా మనం వింటున్నాము. ఈ కలరావ్యాధి తిండిలేనటువంటి పరిస్థితులలో రావడం అనేది మామూలు అన్నమాట. ఈ సంవత్సరం, దేశవ్యాప్తంగా కలరావచ్చే ప్రమాదం వున్నదనిచెప్పి కేంద్ర ప్రభుత్వంవారు చెబుతున్నారు. కేంద్రప్రభుత్వంవారు చెప్పేదేకాకుండా ఇక్కడ మన ప్రాక్టీసులో చూస్తున్నదానినిబట్టికూడ అప్పుడే ఆదిప్రారంభం అయినది. దానికి తోడు ఔషధంకూడ ఏర్పడినది. తిండికి లేనటువంటిపరిస్థితిలో కలరాకూడ వచ్చేటటు వంటిపరిస్థితికూడ ఏర్పడేటట్లయితే ప్రజలయొక్క పరిస్థితి భయంకరంగా ఎంత దుర్భరస్థగా ఉంటుంది అనేటటువంటిది వేరే చెప్పవలసినటువంటి అవసరం ఉంది. అయితే తింటానికి మేము రిలీఫ్ ఇస్తాము అనేటటువంటిపరిస్థితిలో పోయినట్లయితే ఈ సమస్య ఇప్పటికి పరిష్కారం కావచ్చును. కాని వచ్చేసంవత్సరంమాత్రం ఇంకా భయంకరం అయినటువంటిపరిస్థితి ఏర్పడేటటువంటి ప్రమాదం ఉన్నది కాబట్టి వాటన్నిటినుంచి బయటపడడంకొరకు వెంటనే ప్రభుత్వం కదలాల్సినటువంటి అవసరం ఉన్నది ఈ రకంగా ధాన్యం ధరలు పెరిగిపోతూవున్నాయి అనేదానికి ప్రభుత్వం ఏవైనా పాఠములు చెప్పవచ్చు కాని మొదటినుండికూడ ప్రతిపక్షాలకు ముఖ్యంగా మాకు సంబంధించి వంతవరకు మా పార్టీపరంగా చెప్పినటువంటిది ఏమిటంటే ఈ ధాన్యం వ్యాపారం, ఏదైతే వున్నదో ప్రభుత్వం ఎంతవరకు అయితే వ్యాపారం చేయునంతవరకు ధరలు ఆదుపులో పెట్టడం అనేటటువంటిది సాధ్యంకాదని ప్రతిపాదన చెబుతూరావడం జరుగుతున్నది. ఏదో చెబుతారు అనేటటువంటిమాటగా మీరు తీసుకుంటున్నారుకాని దానిని సీరియస్‌గా తీసుకొని దానియొక్క తీవ్రత ఏమిటని ఆలోచించి దానిని ఆపలు జరిపేటటువంటి పరిస్థితిలోపల ఇంతవరకు ప్రభుత్వానికి

ఆలోచన తట్టలేదన్నమాట. ఇప్పటికైనా ఆలోచనను దృష్టిలోకి తీసుకొని సరియైన నిర్ణయం చేయకపోయినట్లయితే దేశంలో చాల అల్లకల్లోల పరిస్థితి తిండికి సంబంధించి నటువంటిపరిస్థితి వచ్చేటటువంటి స్థితి ఉంటుంది. దానివల్ల శాంతి భద్రతలుకూడ పూర్తిగా దెబ్బతిని ప్రజలలోపల చాల అల్లకల్లోలానికి దారితీస్తుంది కాబట్టి ఆ అల్లకల్లోలం చెలరేగినతరువాత మీరు ప్రజలను నిందించినా మరి ప్రతిపక్షాలను నిందించినప్పటికిని దాని బాధ్యత అంతా మీమీదే ఉంటుంది కాబట్టి ఆ పరిస్థితి రానివ్వకుండా వెంటనే ఇటువంటి బాధ్యత మీరు తీసుకోవాలనిచెప్పి ఆశిస్తూ నుగిస్తున్నాను.

శ్రీ కె. సీతయ్యగుప్త (భేగంబజారు) : – అధ్యక్షా, ఆహార సమస్యగురించి ఎంతోమంది, ఎన్నో విషయాలు, తమ తమ అభిప్రాయాలు తెలిపారు ముఖ్యంగా rice విషయంలో మన ఆంధ్రప్రదేశ్ surplus State అయినప్పటికికూడా ఈ కొరత ఎందుకు కన్పడుతున్నది, ధరలు ఎందుకు పెరుగుతున్నది అవేదానికి ముఖ్యకారణములు ఆలోచించినట్లయితే, నాకు తోచినంతవరకు ఈ policyమన State Government చేతిలో లేకపోవడమే. ఇంకొకటి, Central Government 25th Januaryన Rice Price Control Order అని ఒకటి పెట్టింది. దొడ్డు బియ్యము 46-1/2 రూపాయలని, సన్న బియ్యము 56 రూపాయల పైచిల్లర ఎంతో నిర్ణయం చేసింది. ఆ ధరలను 2 లక్షల టన్నులు levy రూపకంగా సేకరించబడింది. ఆ stock అంతాకూడా మహారాష్ట్ర, ఇంకా గుజరాత్ వేరే వేరే Statesకు పంపబడింది అసలు ఎంతవరకు అయితే మన వ్యవసాయదారుడికి గిట్టుబాటు ధర ఉండదో అంతవరకు అతడు ఆహార దినుసులు పండించడు. వేరే దినుసులు పండిస్తాడు అని ఎన్నో సార్లు మేము మెమొరాండాలు సమర్పించుకొన్నాము, చెప్పినాము కూడా, అయినప్పటికి ఇది Central Government policy, మేమ ఏమి చేయలేమని చెప్పారు. అప్పుడేగనుక వ్యవసాయదారుడికి ఒక గిట్టుబాటు ధర నిర్ణయించినట్లు ఉంటే సరుకులు marketకు వచ్చేవి. ఇప్పుడు ముఖ్యంగా మన Food Ministerగాని, Central Food Ministerగాని చెప్పేది ఈ సంవత్సరం 8 లక్షల టన్నులు ఎక్కువ పండినాయని చెప్పుతున్నారు. Last year 33 లక్షల టన్నులు పండితే, ఈ సంవత్సరం 41 టన్నులు పండినాయంటే, మరి ఈ సరుకు అంతాకూడా ఎక్కడ ఉన్నది అని ఆలోచించినట్లయితే, దానిగురించి Central Food Minister, సుబ్రహ్మణ్యంగారు చెప్పింది ఏమిటంటే, ముఖ్యంగా వ్యవసాయదారుడి దగ్గర ఈ stock అంతా ఉన్నదని చెప్పారు.

ముఖ్యంగా ఈ delta areaలో ఈ rice mills ఎవైతే ఉన్నాయో, ఆ rice mills, మరి ఈ farmers వీళ్ళే మరల exportersగా ఉన్నారు. ఈ ప్రకారంగా ఈhuge stocks అంతాకూడా ఈ farmers దగ్గరే ఉన్నాయని నేను చెప్పడం కాదు, Central Ministerగారు చెప్పారు. కాని ఈధరలు ఏవిధంగా తగ్గుతాయి, ఏ ప్రకారంగా చేయగలుగుతాము. సరుకులు ఏ విధంగా marketకు రాగలుగుతారుఅని ఎన్నోవిధాలుగా ఆలోచించినప్పటికినీ, సరుకు marketకు రావడం లేదు. దానికి ముఖ్య కారణం ఉన్నది. ఎంతవరకు అయితే ఆ Rice Price Control Orderను తీసివేయరో, అంతవరకు అది జరగదు. ఇంక consumer centreలో, producer centreలో వ్యత్యాసం చూస్తే, ఏప్రిల్‌లో 66, 68, 74 రూపాయలు ఈ విధంగా ధరలు కట్టినారు. ఇక్కడ సన్న బియ్యానకు producer centreలో ఏ ధరలు ఉన్నాయో అంతకంటె ఇంకా తక్కువగానే కట్టినారు. మరి ప్రభుత్వముకూడా ఇంతవరకు ఆలోచించడం లేదు. మేము ఎన్నో సార్లు చెప్పాము, మీరు producer centreలో ఒక ధర నిర్ణయంచేసి, ఆ ధరకు దానికి మళ్ళీ transportation charges, sales tax వగైరా అన్నీ include చేసి, consumer centreలో అతనికి గిట్టుబాటు అయ్యేటటువంటి ధర నిర్ణయం చేస్తేనే, అతను సరుకులు తెచ్చి, ఇక్కడ హైదరాబాదులో marketలో అమ్ముతాడు అని చెప్పాము. కాని ఇప్పుడు ఉన్న పరిస్థితి ఏమిటంటే, 25th April నుంచి ఇంతవరకు ఆ ధరలు ఆదే ప్రకారంగానే ఉన్నాయి. ఇప్పుడు ఈ జిల్లాలో చూచినట్లయితే, సన్న బియ్యము 75, 76, 78 రూపాయలు ఉంటున్నది. ఇంక వరంగల్‌లో 82, 83 రూపాయలకు తక్కువ దొరకవు. కాని ఇక్కడ హైదరాబాదు District Collector మాత్రం 66, 68, 74 రూపాయలకు ఒక నయాపైసాకూడా పెంచినట్లు కన్పడదు. ఆ కారణంచేత ఎంతమంది real business చేసేవాళ్ళు ఉన్నారో వాళ్ళందరు దీనికి దూరమవుతున్నారు. అందువల్ల వారు తప్పనిసరిగా వేరే marketలోకి అందిస్తున్నారు. ఆ కారణంచేత Government యొక్క sales tax గాని, income tax గాని అతని రూపాయలు నష్టం అవుతున్నది. ఈ విషయం గవర్నమెంటువారు గమనించాలి. దానికి ఒక పద్ధతి అవలంబించకపోతేమాత్రం ముందు చాలా risk ఉన్నది. ఇప్పుడే

మనము వింటున్నాము వర్షాలు లేవని, అయినప్పుడు ఈ huge stocks గవర్న మెంటు దగ్గర ఏవైతే ఉన్నాయో అదంతా marketలోకి తేవాలి. ఇప్పుడు cityలో చూస్తున్నాము, fair price shopsలో 46, 47 పైసలకు వాళ్లు యిస్తున్నారు. ఒక్కొక్క shopలో 200 మంది, 250 మంది నిలబడుతున్నారు. కాని అందరికి చిక్కడం లేదు. అందువల్ల 46 రు.లకు బదులు, దానిని ఇంకా 7, 8 రూ.లు పెంచి ఇక్కడ cityలో ఎంతమంది బీదవాళ్ళు ఉన్నారో అంతమందికి దొరికేటట్లు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇప్పుడు 150 shops ఉంటే, అక్కడ బీదవాళ్ళందరు గంటల తరబడి, చివరకు అందరికీ దొరకక, చాలామంది నిరాశచెంది, ఇంటికి వెళ్ళి పోతున్నారు. కనుక ఈ fair price shopsను ఇంకా ఎక్కువచేసి, ఇంకా 7, 8 రూ.లు ఎక్కువైనాసరే ధర నిర్ణయించి ఆ విధంగా ఎక్కువ distributionకు అవకాశము కలిగించినట్లయితే బాగుంటుంది. ఇంకా ఒక విషయం చెప్పతున్నాను. గోధుమలు ఇప్పుడు మనకు ఇక్కడ సరిపోవు. పంజాబునుంచిగాని, మహారాష్ట్రనుంచిగాని, మనకు రావాలి. ప్రతి సంవత్సరం 15 వేల టన్నులు ఇక్కడికి దిగుమతి అవుతాయి. ఎప్పుడైతే ఆక్కడ వేరే Statesలో restrictions పెట్టారో అప్పుడు ఇక్కడ గోధుమలకు ధరలు 110 రూపాయలు, 120 రూపాయలు ధర ఉన్నది. కాని, దానికి మూల కారణము ఏమిటంటే, ఇప్పుడు పంజాబులో 50 రూపాయలు ధర ఉంటే, ఇక్కడ 110, 120 ఉంటున్నది. ఎందుకు ఉండాలి ? పత్రికలలో మాస్తున్నాము-పంజాబులో ఆక్కడ పశువులకు గోధుమలు పెడుతున్నారు. ఇక్కడేమైనా మనుష్యులకు చిక్కడం లేదు. ఇదికూడా Central Government restrict చేసినారని చెప్పినారు. కాని ఇంతవరకు restriction ఏ మాత్రము అమలులోకి రాలేదు. జొన్నలుకూడ మనకు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నుంచి మనకు దిగుమతి అవుతున్నాయి. అందులో మన ఆంధ్రప్రదేశ్ surplus కాదు, కనుక, మధ్యప్రదేశ్, మహారాష్ట్రనుంచి జొన్నలు మనకు వస్తేగాని, ఇక్కడ సరిపోవు. ఆ జొన్నలుధర, బియ్యంకంటె ఎక్కువగా 56, 64 ఈ విధంగా ఉన్నది. అందువల్ల మన రాష్ట్రప్రభుత్వము, Central Government మీద వొత్తిడి తెచ్చి వీటన్నిటి విషయాలలో మనకు న్యాయం జరిగేటట్లు చూడాలి, ఇక్కడ మంచి గోధుమలకు చాలమంది అలవాటు పడినారు. మంచి గోధుమలు [illegible] కారణంచేత, పంజాబీలు, మహారాష్ట్రీయులు ఎంతోమంది ఇక్కడ

ఉన్నటువంటివారు- మంచి గోధుమలు తినేటటువంటివారు, ఇప్పుడు గోధుమలు దొరక్క నందున బియ్యము తింటున్నారు. అందుచేత బియ్యముపైన demand ఎక్కువై పోయింది. తరువాత Rice Price Control Order ఎక్కువైతే ఉన్నదో, అది కేవలం procurement వరకే ఉన్నదని మన Ministerగారు చెప్పారు. కాని, ఇక్కడ మనముచేసేది procurement కాదు. Marketలోకూడా ఆనే ధర ఉండాలని వీరు చెప్పారు. ఇప్పుడు వీళ్లు market ధరకూడా ఆదే ఉండాలని ఏవైతే నిర్ణయం చేస్తారో అది papersలో రావు. జిల్లాలలో కలక్టరు ఏమి ధర నిర్ణయం చేశాడు producer centreలో ? మరి హైదరాబాదు cityలో ఏ ధర నిర్ణయించబడింది ? అది ఎవరికీ తెలియదు. తెలిసినప్పటికి, అది ఏమాత్రం అమలులోకి రావడం లేదు. కనుక ఇప్పుడు ఈ huge stocks ఏవైతే గవర్న మెంటు దగ్గర ఉన్నదో, ఆ stockను ఎంతవరకు అయితే marketలోకి dump చేయురో అంతవరకు market పడిపోదు. నిజంగా ఈ twin cities చూచినట్ల యితే, రోజూ 3-1/2 వేల బస్తాల rice అవసరం ఉంటుంది, వేరే గోధుమలు, జొన్నలు కాకుండా. ఇప్పుడు cityలో wholesale market మనము చూచి నట్లయితే, ఇదివరకు వేల బస్తాలు ఉండేది. ఇప్పుడు, మనకు stock అసలు కన్ప డదు. ఎందుకంటే ఇక్కడ cityలో producer centreలో ఏవైతే ధరలు పెట్టినారో, దాంట్లో చాల వ్యత్యాసం ఉన్న కారణంచేత, వాళ్ళందరు తప్పని సరిగా, ఏదో రోజు వారి చేసుకొనేదానికి ఏదో తెచ్చి దొంగతనంగా అమ్ముకొంటు న్నారు. Producer centreలో ఏ ధర అయితే ఉండాలో దానిపైన ఖర్చులు ఆవన్నీ లెక్క కట్టుకొని, ఆతనికి cityలో అమ్ముకొనేదానికి గిట్టుబాటు అయ్యేటటు వంటి consumer ధర వీర్పాటు చేసినట్లయితే, అప్పుడు ఇది సక్రమమైన పద్ధతి అవుతుంది, సరుకు అందరికి అందుబాటులో ఉంటుంది. ఇంకొక చిన్న విషయం ఉన్నది. ఇక్కడ flour mills ఉన్నాయి. వాళ్ళకు గోధుమలు supply చేస్తారు. కాని నిజంగా దానినంతా వారు పిండిచేసి అమ్ముతున్నట్లు కన్పడడం లేదు. ఇప్పుడు Bombay Government వారు ఒక procedure adopt చేస్తున్నారు. గోధుమలు ఎంతైతే ఇస్తారో అంత పిండి వాళ్ళదగ్గరనుండి తీసుకొని. దానిని fair price shopsలో distribute చేస్తారు. ఆ పిండి తీసుకొని fair

price shops ద్వారా distribute చేస్తే బాగుంటుంది. ఇంకో విషయం గవర్నమెంటు కంట్రోలుచేసి, ఈ వ్యాపారం చేతికి తీసుకొని చేయాలనే అభిప్రాయం ఏదైతే నలిబుచ్చారో అది ఇప్పుడే కాదు, ఎన్నో సంవత్సరాలుగా చేసి చూశాము. ఇక్కడ హైదరాబాదు కార్పొరేషన్ ఉన్నది. కొన్నికోట్ల రూపాయలు దానిలో నష్టం అయినది. అప్పుడు వ్యవసాయిదారుకు రు. 16 లు ఇస్తే కన్స్యూమరుకు రు. 32లకు ముట్టేది. ఈ రిజల్టు ఉన్నది. ఇప్పుడు ఈ ధరలు తగ్గాలంటే ఉత్పత్తి 9 లక్షల టన్నులు ఈ సంవత్సరం పెరిగిందా, లేదా. ఆలోచించాలి, పెరగకపోతే ఉత్పత్తి లేని కారణంచేత ఆయినదా; ఆలోచించాలి. 8 లక్షల టన్నులు ఎక్కువ అయితే ఇంత చిక్కాకు ఎందుకు ? మనరాష్ట్రం surplus అంతా సదరన్ జోన్‌కు పోవడం, దొంగతనంగా మహారాష్ట్రకు పోవడం జరుగుతోంది. వారు 2 లక్షల టన్నులు స్టాకు చేశారు. వ్యవసాయదారుడుకూడ గ్రహించాడు— రు. 46-1/2 దొడ్డు బియ్యానికి ఇస్తారు, రు. 52 సన్న బియ్యానికి ఇస్తారు అని గ్రహించాడు. కనుక సరుకు తీసుకుపోవద్దు అనుకొన్నాడు. పంట పండించేవారికి సరైన ధర రావాలంటే అక్టోబరులోనే వడ్లమీద ధర నిర్ణయించాలి బియ్యంపైన ధర నిర్ణయం ఉన్నదిగాని వడ్లపైన లేదు. వడ్లకు ధర నిర్ణయించాలి— ఈ సంవత్సరం ఇంత గ్యారంటీ ధర చెల్లిస్తాము మార్కెటులో తక్కువ అయిన ధరకు రక్షణ యిస్తాము, ఇంత చెల్లిస్తాము అని వ్యవసాయదారునకు గిట్టుబాటు ధర నిర్ణయిస్తే పండిస్తాడుగాని లేనిచో cash crops— మిర్చి, వేరుశనగ, పసుపు— ఇవన్నీ పండిస్తాడు. ఇప్పుడు స్టేటు గవర్నమెంటు పాలిసీకన్న సెంట్రల్ గవర్నమెంటుది wrong అనిపిస్తోంది. కనుక స్టేటు గవర్నమెంటుతో ప్రార్థన ఏమిటంటే— సెంట్రల్ గవర్నమెంటుతో అప్రోచ్ అయి గోధుమలు, జొన్నలుకూడ ఇదివరకు ఎన్ని టన్నులు వచ్చేవో అన్ని టన్నులు మన రాష్ట్రానికి వచ్చేటట్లు ప్రయత్నించాలి. ఒక్క బియ్యమే కాదు. గోధుమలు, జొన్నలుతిసేవాళ్ళుకూడ ఇప్పుడు బియ్యం వాడుతున్నారు కాబట్టి బియ్యం కొరత ఎక్కువైనది. ఇవన్నీ ప్రభుత్వం ఆలోచించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

श्री वंदेमात्रम रामचन्द्रराव (मेडचल) : अध्यक्ष महाराज। आज हम यहां खाद्य परिस्थिति पर .....

मिस्टर डिप्टी स्पीकर : क्या आप इसलिये हिन्दी में भाषण दे रहे हैं कि मिनिस्टर साहब हिन्दी नहीं समझ सकते।

श्री वंदेमात्रम रामचन्द्रराव : जो अफीमर्स यहां बैठे हैं वे तो हिन्दी समझते हैं। इसके अतिरिक्त हिन्दी मेरी राष्ट्र भाषा है।

खाद्य परिस्थिति पर विचार करने के लिये हम यहां उपस्थित हैं। यह सचमुच एक दुर्भाग्य का विषय है। हम इस खोज में लगे हैं इस गलती को किस पर आरोपित करें। हो सकता है कि गलती किसी की हो। हम यह गलती किसी न किसी पर आरोपित कर दे सकते हैं। लेकिन हमें यह देखना चाहिये कि हम इस परिस्थिति को सुधारने के लिये क्या कर सकते हैं और हमें क्या करना चहिए। अभी हमारे भाई श्री कोत्तूर सीतया गुप्ताजी ने फरमाया कि हम इस परिस्थिति के लिए राज्य सरकार को गाली न देते हुए केन्द्रीय सरकार को गाली दें। गाली किसी को न दीजिए साहब। परिस्थिति को सुधारने की कोशिश कीजिए। क्योंकि केन्द्र ने यहां अपने डिफेंस के लिए किसी आदमी को नहीं रखा है। उसका कोई प्रतिनिधि यहां नहीं है। इसलिए केन्द्र ...

मिस्टर डिप्टी स्पीकर: "गाली" न कहिए "टीका" कहिए।

श्री वंदेमात्रम रामचन्द्रराव: "टीका" और "गाली" में विशेष अन्तर नहीं है। खैर जो भी हो। क्योंकि यहां सेन्टर का कोई प्रतिनिधि नहीं है इसलिए उस पर उलझ पडना बेकार है। लेकिन में एक बात जरूर कहूंगा कि चाहे वह केन्द्रीय सरकार हो या प्रादेशिक सरकार, उसने एक बडी भारी भूल कि है। यह दोनों केवल एकेडेमिक नालेज या ज्यादातर स्लोगस के पीछे दौडा करते हैं। देश की खाद्य परिस्थिति कैसी है, किन परिस्थितियों में हमें क्या करना चाहिए और इसके लिए हमारी पालिसी क्या होनी चाहिए हम इस पर कम विचार करते हैं। मैं आपको एक छोटा सा उदाहरण दूंगा। आंध्र प्रदेश सरकार ही के डिस्ट्रिक्ट के कुछ प्रतिनिधि अपने साथियों को मिलाकर एक सेंडीकेट बनाते हैं। और आपको यह अश्वासन देते हैं कि आप आज्ञा दीजिए हम आपको जितना आप चाहें खाद्यपदार्थ सप्लाई करने के लिए तैयार हैं, चाहे वह चांवल हो या कुछ भी हो। इसका नतीजा यह होना चाहिए था कि हम उनके इस उपक्रम की सराहना करते और इसको जितना भी हो सकता था उतना प्रोत्साहन देते। लेकिन हमने उनको न तो कोई प्रोत्साहन दिया और न उनके उत्साह को उत्तेजित करके उससे अधिक से अधिक लाभ उठाने का प्रयत्न किया। बल्कि हमने एक स्लोगन बलन्द किया कि हम फ्री मुवमेंट (free movement) कर दिए हैं। होना तो यह चाहिए था कि

वहां जो सेन्डीकेट बना या जो सरकारी अधिकारी है या डिस्ट्रिक्ट अधिकारी हैं वे लेवी के रूपमें वहां से चांवल इकट्ठा करके सिटी को भिजवाते । इसमें कितना नुकसान उठाना पडता या इस काम में कितनी तकलीफ होती यह उन अधिकारियों को बेहतर तरीके पर मालूम है जिन्होंने इस संपर्क में काम किया है । लेकिन जैसे ही यह एलान हुआ कि फ्री मुवमेंट हो चुका है तो उपलब्धी चांवल भी एकदम बन्द हो गया । क्योंकि लोग यह समझ गए कि हम सरकार को जो चांवल देंगे उसके बदले में हमको जो चांवल मिलेगा वह ठीक नहीं होगा । इसलिए बेहतर है कि हम अपना चांवल कहीं बाहेर भेज दें, केरल भेज दें, मदरास भेज दें या किसी और जगह भेज दें क्योंकि इस तरह से हमको अधिक लाभ हो सकता है हम क्यों नुकसान उठाएं जबकि दूसरे लोग फायेदे उठा रहे हैं। उनमें इस प्रकार का जो विचार पैदा हुवा वह स्वाभाविक विचार है । संसार में ऐसे लोग बहुत कम है जो आत्म-त्याग करके राष्ट्र के हित के लिए अपना सब कुछ न्योछावर करने के लिए तैयार होते हैं । एक सर्व साधारण व्यक्ति से ऐसी अपेक्षा करना बुद्धी से परे है मैं यह कहे बिना नहीं रह सकता । जैसे ही यह स्लोगन बलन्द हुआ उसका नतीजा यह हुआ कि वहां से जो चांवल आता था वह भी बन्द हो गया । और आज हम इसका परिणाम देख रहे है कि हैदराबाद और सिकन्द्राबाद नगरों में गली कूचों में लोग अनाज के लिए रात के ११, १२, १ बजे से

क्यु लगाकर दूकानों के सामने खडे रहते हैं। पूरी रात वहीं बिताते हैं, सूर्योदय हो जाता है और उन्हें दो किलो चांवल के लिए तीन चार बजे तक खडे रहना पडता है। उनमें से ऐसे लोग कितने हैं जिन्हें इस चांवल की सचमुच जरूरत है और ऐसे लोग कितने हैं जो इस चावल को कहीं और बेचकर लाभ कमाने का उद्देश्य रखते हैं यह अलग विचार है। लेकिन आप इस बात पर विचार कीजिए कि आपने केवल एक एकेडमिक बात करदी, एलान कर दिया कि अनाज का फ्री मुवमट हो चुका है। आपने इसको व्यवहारिक दृष्टि से नहीं देखा। यह नहीं विचार किया कि कैसे वातावरण में किस पालिसी पर चलना चाहिए। इसका नतीजा हम देख रहे हैं कि दूकानों पर लंबे लंबे क्यु लगते हैं फिर भी लोगों को अनाज नहीं मिलता। और लोगों का निराश होकर घर वापस जाना पडता है। कुछ लोगों का यह भी विचार है कि फ़ेर प्राइस शाप्स पर जो अनाज का कोठा जाता है उसको, व्यापारी ब्लाक मारकेट में भेज देते हैं। मैं कहूंगा कि यह परिस्थिति भी आप ही ने निर्माण की है। मैं आपके सामने उदाहरण रखूंगा, एक व्यापारी रात के समय अपनी दूकान से अनाज के कुछ थैले जो उसको कोठ में मिले थे किसी दूसरी जगह मुनतक़िल करने का प्रयत्न कर रहा था। उसको बस्ती के एक कार्यकर्ता ने देखा और रोकने की कोशिश की। उसकी कोशिश कहां तक हो सकती थी, यही कि उसने पोलिस स्टेशन पर जाकर कहा कि ऐसी बात हो रही है। तो इस

पर सब इंस्पेक्टर उससे कहता है कि भाई हम क्या एक्शन ले सकते हैं हम किस क़ानून के तहत उसको गिरफ्तार करें। किस क़ानून के तहत उसके चांवल के थैले अपनी कसटडी (custidy) में लें। वह आदमी स्टेट के बडे से बडे अधिकारी तक यह बात पहुंचाने की कोशिश करता है, आजकल तो एक साधारण व्यक्ति यही समझता है कि मंत्री ही सबसे बडा अधिकारी है। उसने मिनिस्टर साहब को टेलिफोन किया तो मालूम हुआ कि वे कहीं तशरीफ ले गये हैं। दूसरे मिनिस्टर साहब के बारे में भी मालूम हुआ कि वे भी नहीं हैं। लेकिन बडी बदकिसमती की बात है जब मैंने मीर अहमद अली खां साहब को रात के दस बजे फोन किया तो जिस आदमी ने फोन रिसीव किया वह कहता है कि साहब सो रहे हैं। मैंने कहा कि अभी तो दस ही बजे हैं साहब को उठा सकते हैं, तो वह कहता है कि हम उनको नहीं उठा सकते। मैंने कहा कि यह केवल छः थैले चांवल का सवाल नहीं है बल्कि लॉ अण्ड आरडर (Law and order) का सवाल है, वहां पोलिसवाले किसी तरह की कारवाई करने के लिए तैयार नहीं हैं। और हालत बिगड रही है तो वह कहता है कि साहब का यह हुकुम है कि चाहे कोई व्यक्ति आये या टेलीफोन आये उन्हें न उठाया जाए। अब आप बतलाइये कि स्टेट के बडे-से बडे अधिकारी जिन पर लॉ अण्ड आरडर को सुरक्षित रखने की जिम्मेदारी है उनका यह व्यवहार है तो फिर साधारण लोग किस प्रकार ब्लाक मार्केट को रोकने में सफल हो

सकते हैं। यह अलग बात है कि असिस्टेन्ट कमिशनर पोलिस के लेवल पर एक दूसरे पोलिस के अधिकारी से जब यह बात कही गई तो उसने कुछ कारवाई की। मेरे कहने का मतलब यह है कि आपही यह ब्लाक मार्केट होने देने की परिस्थिति उत्पन्न कर रहे हैं। आपने अपने अधिकारियों को कोई इंस्ट्रकशस नहीं दिये हैं कि ऐसी बातें हों तो उन्हें क्या करना चाहिए। आप यह कह देते हैं कि हमने तो कानून बना दिए हैं। एसेनशल कमोडिटीज़ एक्ट है। फलां आरडर है वगैरह। लेकिन आप इस बात पर भी विचार कीजिए कि आप उनको किस प्रकार सफलतापूर्वक अमल में ला सकते हैं। और जब हम कोई बुराई को रोकने का प्रयत्न करते हैं तो हमसे यह कहा जाता है कि हम कुछ करने के लिए तैयार नहीं हैं, हम किस एक्ट के तहत एक्षन (Action) लें। असिस्टेंट कमिशनर पोलिस भी यह कहता है कि हम एसेनशन कमोडिटीज एक्ट के तहत भी कोई एक्षन नहीं ले सकते लेकिन चूंकि आपने टेलिफोन किया है इसलिए लॉ अण्ड आरडर सिचुवेशन को सामने रखते हुए हम उसको कंसटडी में लेते हैं। चलो कम-से कम एक आदमी तो निकला जिसने अपनी बाध्यता को समझ कर जिस ढंग से काम करना चाहिए करने के लिए तैयार हुआ। कहने का मतलब यह है कि इस प्रकार ब्लाक मार्केट चलती है। यह क्यों होती है, एक तो आफीशल इनडलजेंस की वजह से और दूसरे आफीशल नेगलिजेंस की वजह से। यह ब्लाक मार्केट कैसे होती है, इसका

साधन क्या है। यदि हमारे पास ब्लाक मनी हो ऐसा पैसा हो जिसको सरकार भी न जानती हो और कोई दूसरे भी न जानते हों तो इस पैसे का उपयोग करने के लिए इससे स्टाक्स को जमा कर सकते हैं। आप लोगों के पास ऐसी ब्लाक मनी को रहने देते हैं और वह इस पैसे को इस्तेमाल करने के लिए ब्लाक मार्केट करने पर उत्तेजित होते हैं और अनाज जमा करके और दूसरी जगहों पर भेजने के लिये तैयार रहते हैं। आप इस बात पर विचार कीजिए कि इस प्रकार ब्लाक मनी जमा न रहने देने के लिए हमें क्या करना चाहिए। इस सबन्ध में बहुत-से लोगों ने बहुत-से सुझाव दिये हैं। मैं उनमें से एक सुझाव को बहुत पसन्द करता हूँ वह यह कि आप डीमानिटाइजेशन कीजिये। होगा यह कि जिसके पास भी यह ब्लाक मनी है वह खुद-ब-खुद निकल कर बाहर आ जायगी। और इसके साथ ही आपको इस बात का भी पता चल जाएगा कि किसके पास कितना ब्लाक मनी है। और इस प्रकार इन काले धंदों का कोई साधन नहीं रहेगा। जब तक आप इस मौलिक कारण पर विचकर न करेंगे तब तक आपका काम ठीक नहीं होगा। आपने स्टेट ट्रेडिंग (State trading) वाली बात कह दी। आपने फ्री मुवमेंट वाली बात कह दी। यह भी ठीक है लेकिन यह अपनी अपनी स्थिति और अपने अपने वातावरण में ठीक है। आजकी परिस्थिति इसके विपरीत है। हम लोग आगे बढ़ना चाहते हैं तो ऐसे वातावरण में हमारा यह प्रयत्न विफल होगा। हमारी यह सब

శ్రీ కె. సత్యనారాయణ (రేపల్లె) :—అధ్యక్షా, ఈ రోజు ఆహార సమస్య తీవ్రతగురించి, మన రాష్ట్ర ప్రజల జీవితానికి సంబంధించి దీని ప్రాధాన్యతగురించి నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. అన్ని పక్షాలవారు యీ ఆహార సమస్యయొక్క తీవ్రతను గుర్తించారు ఈనాడు ప్రజలయొక్క నిత్య జీవితావసర వస్తువుల ధరలు, ఆహార ధాన్యాలధరలు చుక్కలు చూస్తున్నవి. ముతకబియ్యము కిలో 75 న. పై. సన్నబియ్యం కిలో 90 పై. ఉన్నది. ఈ ధరలు కేవలం ఆహార ధాన్యాల తయారుప్రాంతాలలో ఉన్నవి కావు; అనంతపురం చిత్తూరు జిల్లాలలో ఉన్నవికావు. ఆంధ్ర దేశానికి ధాన్యాగారమనదగిన పశ్చిమ గోదావరిజిల్లా తణుకు, తాడేపల్లి గ్రామాలలో ఉన్న ధరలు అవి. ఏబూరు బియ్యం అమ్మకానికికూడ మార్కెట్‌లో దొరకటం లేదని వార్తలు పత్రికలలో చూస్తున్నాం. ఒకవైపు బియ్యంధరలు పెరుగుతుండగా, మరొకవైపు మార్కెట్‌లో దొరకని పరిస్థితి యీ నాడు ఆంధ్రదేశంలో హెచ్చు ధాన్యం పండించే పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్నది. మన రాష్ట్రంలో ఆహార సమస్య తీవ్రరూపం దాల్చిందనేది నిస్సందేహంగా అందరు ఆమోదించవలసిన ముఖ్యమైన విషయము అని దీనినిబట్టి మనకు అర్థం అవుతుంది. ముఖ్యమంత్రిగారుకూడ గత రెండు వారాలుగా అనేక సందర్భాలలో— గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చకు తుది ఉపన్యాసం ఇస్తూకూడ— యీ ఆహార సమస్యతీవ్రత గురించి వెల్లడించారు. వారు బయటకూడ రెండు మూడు ఉపన్యాసాలుచేస్తూ యీ సమస్య తీవ్రంగా ఉన్నదని ఆమోదించారు. ప్రభుత్వం వెంటనే ఆహారధాన్యాల ధరల పెరుగుదల అరికట్టటానికి గట్టి చర్యలు తీసుకోవాలి. ధరలను అదుపులోనికి తీసుకురావాలి. ఈ సమస్య పరిష్కరించటానికి తగు సలహాలు, సూచనలు, ప్రతిపాదనలు అనేక సందర్భాలలో ఇస్తూ వచ్చాము. ఈనాడు ఆలోచనకు సమయము కాదు. వెంటనే అవసరమైన చర్యలు తీసుకొని యీ సమస్యను పరిష్కరించాలి. రాష్ట్ర ప్రజలను కలవరపరుస్తున్న యీ ఆహారధాన్యాల ధరలను ప్రభుత్వం వెంటనే అదుపులో పెట్టకపోతే రాష్ట్రంలో తీవ్రమైన పరిణామాలు వీర్వడతాయనే విషయం ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. ఈ సమస్యయొక్క తీవ్రత గమనించే రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం ఒకటి జరిగింది. దానికి ఆహారమంత్రి ప్రధాన మంత్రి శాస్త్రిగారు హాజరైనారు. చర్చించి, కొన్ని నిర్ణయాలు తీసుకొన్నారు. ఆ నిర్ణయాలు మన రాష్ట్రంలో ఆహారపరిస్థితి చక్కబడ్డటానికి సహాయపడినవా అని అడుగుతున్నాను. ముఖ్యమంత్రుల సమావేశము జరిగి దాదాపు

మూడు వారాలు అయినది. ఆనాటి ధరలకన్నా యీనాడు ధరలు వరింత పెరిగినవి. ముఖ్యమంత్రుల సమావేశంలో జరిగిన నిర్ణయం— దక్షిణమండలంలో రవాణాపై ఉన్న ఆంక్షలను తొలగించామన్నారు ఇప్పటివరకు విధిస్తున్నటువంటి లెవీని రద్దుచేస్తామన్నారు ఈ రెండు చిట్కాలు ఆనాటి ముఖ్యమంత్రుల సమావేశంలో కనుగొనటం జరిగినది. ఆ పరిష్కారమార్గం, మన రాష్ట్రంలో వాస్తవ జీవితంలో ఎంతవరకు సహాయపడింది అని చూస్తే— పరిస్థితి మెరుగు అవటానికి ఏవిధంగాను సహాయపడలేదు. తాత్కాలికంగా తరుగురాష్ట్రాలలో- మైసూరు, కేరళరాష్ట్రాలలో ధరలు తగ్గటానికి సహాయపడవచ్చును. కాని, మిగులు రాష్ట్రమైనటువంటి ఆంధ్ర రాష్ట్రంలో మొదటి 3, 4 రోజులు కొంత తగ్గినట్లు కనపడినప్పటికీ, తిరిగి యీనాడు- ముఖ్య మంత్రుల సమావేశం జరిగిన 20 రోజుల తర్వాత ఉన్న పరిస్థితి ఏమిటంటే— ముందు ఉన్న దానికన్నాకూడ ధరలు పెరిగినవనేది మనముందు ఉన్నటువంటి కఠిన మైన సత్యము; మన కళ్ళముందు కనబడుతున్నటువంటి విషయము. ఈనాడు మన ముఖ్యమంత్రి కేంద్రప్రభుత్వ దృష్టికి తేవటం, కేంద్ర ఆహారమంత్రి హైదరాబాదు రావటం, దక్షిణమండలంలో ఉన్న రాష్ట్రాల కమీషనర్స్ సమావేశమై మాక్సిమమ్, మినిమమ్ prices గురించి ఆలోచించటం, ముఖ్యమంత్రుల సమావేశంలో ఆలోచించిన ఆలోచనలు చివరకు ఉపయోగపడలేదనే విషయం, సహాయపడలేదనే విషయం— మనకందరికి స్పష్టంగా కనబడుతున్నటువంటి సంగతి. Maximum, minimum prices మీద— కమీషనర్స్ సమావేశం విఫలమైనదని, తర్వాత దక్షిణ మండలంలోని వివిధరాష్ట్రాల ఆహారమంత్రుల సమావేశం జరిగిందని, ఆ సమావేశంలో ఒక అంగీకారానికి వచ్చారని, టోకుధరను, చిల్లరధరను రాష్ట్రప్రభుత్వం సూచించాలని, దానిని కేంద్రప్రభుత్వము వారం రోజులలో ప్రకటిస్తుందని చెబుతున్నారు. బట్టల విషయంలో prices stamping చేశారు. కాని అనుభవంలో stamping ధరలకు బట్టలు దొరుకుతున్నవా ? దొరకటంలేదు. అదనపు ధరలు పెట్టి యీనాడు బట్టలు కొనుక్కోవలసి వస్తున్నది. అలాగే maximum, minimum prices నిర్ణయించినంతమాత్రమున సమస్య పరిష్కారం కాదని మనవిచేస్తున్నాను. ఈ సమస్యాపరిష్కారానికి మా సూచన, అభిప్రాయము ఏమిటో యీ వేదికనుండి, బయటకూడ చెప్పాము. ఆంధ్రరాష్ట్రం మిగులు రాష్ట్రమును కేంద్రప్రభుత్వం తప్పకు అవగాహనలో ఉంది. 61-62లో మన రాష్ట్రంలో 6 లక్షల టన్నులు అదనంగా ఉన్నదని చెప్పారు. 62-63, 63-64 సంవత్సరాలలో మిగులు రెండున్నర లక్షలు

అంటే, మనరాష్ట్రంలో ధాన్యం మిగులులేదని కేంద్రప్రభుత్వం ఇచ్చిన లెక్కలు బట్టియే స్పష్టమవుతున్నది. గత ఏడు మాసాలలో మనకు పంటలు వచ్చినతర్వాత— బయటి రాష్ట్రములకు ఎగుమతి అయినది ఎంత అనిచూస్తే— ఒకటిన్నర లక్షలటన్నులు లెవీ రూపంలో కేంద్రప్రభుత్వం తీసుకొంది. దాదాపు నాలుగున్నరలక్షల టన్నుల బియ్యం వివిధ రాష్ట్రాలకు- కేరళ, మైసూరు, మద్రాసు రాష్ట్రములకు- మన రాష్ట్రం నుండి ఎగుమతి అయినది. అంటే, 6 లక్షల టన్నుల బియ్యం ఆంధ్రరాష్ట్రంనుండి ఎగుమతి అయినది. అంచనాబట్టి 2-1/2 లక్షల టన్నుల మిగులు అని ప్రభుత్వం చెపుతోంది. అంటే ఈనాడు మనకుఉన్న మిగులుకంటె అదనంగా బైట రాష్ట్రాలకు ఎగుమతి అవడం అనేది యిప్పటికే జరిగిపోయింది. ఈనాడు మనకు దక్షిణమండలంలో ఆంక్ష లేదు అని ముఖ్య మంత్రుల సమావేశంలో జరిగిన నిర్ణయం ఆంధ్ర రాష్ట్రానికి చాల ఉపకారం, అన్యాయం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈనాడు ఉన్న పరిస్థితులలో ఆంధ్రరాష్ట్రం మిగులు రాష్ట్రంకాదు. ఒకరకంగా ప్రభుత్వ లెక్కలలోనే తరుగు రాష్ట్రం అని స్పష్టం అవుతున్నది. అందువల్ల ఆంధ్రరాష్ట్రం నుంచి యికమందు దక్షిణమండలంలోకి పోగూడదు అనే నిషేధ ఆజ్ఞలను కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పి విధించకపోయినట్లయితే, రవాణాలపైన ఆంక్ష లేకపోయినట్లయితే ఆంధ్రరాష్ట్రం యింకా తరుగు రాష్ట్రమై ఆహార సమస్య యింకా తీవ్రమైన పరిస్థితులకు దారి తీస్తుందని మనవిచేస్తున్నాను. రెండవది, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంనుండి కొంత ధాన్యాన్ని తీసుకొని, వెంటనే చౌక డిపోలను విస్తృతంగా తెరిచి యివ్వాళ ఉన్న చౌక డిపోలకు 20 వేల టన్నుల ధాన్యం మొత్తం రాష్ట్రంలో గత సంవత్సరం అంతా యిచ్చాము అని చెపుతున్నారు. ఈనాడు పరిస్థితులయొక్క తీవ్రతచూస్తూ ఉంటే కనీసం లక్ష టన్నులు అయినా రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంనుండి సేకరించి వెంటనే ఈ చౌక డిపోలద్వారా అందించవలసిన అవసరం ఉన్నది. Hoarders పార్మర్స్, రైస్ మిల్లర్స్ అని యిందాక సీతయ్యగుప్త గారు చెపుతున్నారు. ఈనాడు rice millers వద్ద, భూస్వాములవద్ద యిద్దరివద్ద బియ్యం ఉన్నమాట వాస్తవం. బియ్యం సామాన్యమైన చిన్న రైతులదగ్గర లేవు. చిన్నరైతు పంట కళ్ళాలోనే ఆసాడు తక్కువధరకు అమ్ముకొన్నాడు. 22, 23 రూపాయలకు అమ్ముకున్న పరిస్థితులు ఉన్నాయి. ఈనాడు బస్తా 33 రూపాయలకు అమ్ముతున్నది. 200 బస్తాలు, 300 బస్తాలు పండిన భూస్వామి 600, 700 ధీమా చేసి బ్యాంకులనుంచి డబ్బు తీసుకొని యింకా ఎక్కువ నిలువ చేయడం జరిగింది.

Rice millers దగ్గర నిలవ ఉన్నది. అలాగే భూస్వామివద్ద నిలువ ఉన్నది. రాష్ట్రప్రభుత్వం వెంటనే కేంద్రప్రభుత్వంయొక్క అనుమతితో levy రూపంలో గాని, procurement రూపంలో గాని, 10 ఎకరాల పైబడ్డ రైతు, లేకపోతే 15 ఎకరాల పైబడ్డ రైతుల దగ్గర నిలవ ఉన్న ధాన్యంలోకొంత భాగాన్ని ఈనాడు రాష్ట్ర అవసరాలకోసం తీసుకోవాలి. అలాగే millers దగ్గర ఉన్న ధాన్యంలో కూడ తప్పకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పీటన్నిటిని, చౌక డిపోలు నిస్పృతంగా తెరచి పంపకానికి అవకాశం కలిగించినప్పుడుమాత్రమే ఆహార పరిస్థితి కొంత అయినా మెరుగు అవుతుంది. ధరలు కొంతవరకు అయినా అదుపు చేయడానికి వీలు అవుతుంది. అలా లేని పరిస్థితిలో రాష్ట్రంలో వ్యవసాయ కార్మికుల చేతి వృత్తుల మీద బ్రతుకుతున్న లక్షలాది ప్రజా, చేనేత కార్మికుల, మధ్యతరగతి ఉద్యోగస్థుల, చిన్న ఉద్యోగస్థుల, స్థిరమైన జీవితాలలో బ్రతుకుతున్న ప్రజానీకం, చాలపెద్ద సంఖ్యలో, 100కి 60 మంది వరకు ఉన్నారు. ఇలాంటి వారి పరిస్థితి చాల అధ్వాన్నం అవుతుంది. రాష్ట్రంలో పరిస్థితులు తీవ్ర పరిణామాలకు పోకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని, తీసుకుంటుందని ఆశిస్తూ ఆ అవకాశం యిచ్చినందుకు ఆభినందిస్తున్నాను.

శ్రీ కె. ఎస్. నారాయణ (సికిందరాబాద్) :—అధ్యక్షా, ఆహారసమస్య చాలా గడ్డు సమస్యగా తయారైందని అందరము గుర్తిస్తున్నాము. ఈరోజు ఆహార ధాన్యాలయొక్క ధరలు విపరీతంగా పెరిగి ఉన్నాయి. ఏ సంవత్సరంకూడ ధరలు యింత విపరీతంగా పెరిగి ఉండలేదు. ఇక్కడ మాట్లాడుతున్నటువంటి సభ్యులు యింతకాలంనుంచి బియ్యం, గోధుమల ధర పెరిగింది అని చెపుతున్నారు. అన్నివస్తువులయొక్క ధరలు విపరీతంగా పెరిగి ఉన్నాయని మనవి చేస్తున్నాను. బియ్యం గోధుమలే కాకుండా జొన్నలు, బాజరా, పప్పులు, oils, మిరపకాయలు, చింతపండు మొదలైన నిత్య జీవితానికి అవసరమైన వస్తువుల ధరలు అన్నీ పెరిగి ఉన్నాయి. ధర పెరగకుండా అదుపులో ఏదైనా వస్తువు ఉన్నట్లయితే ఆది ఉప్పు అని నేను అభిప్రాయ పడుతున్నాను. ఇది ఒక్కరోజులో ఏర్పడ్డ పరిస్థితి కాదనికూడ అందరము గుర్తిస్తున్నాము. రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం long rangeలో తీసుకొని comprehensiveగా ఈ విషయాన్ని ఆలోచించి, ఈ విధమైన విపరీత పరిస్థితి రాకుండని, దీనిని ఎదుర్కొడానికి తగిన శ్రద్ధ చూపలేదనే విషయం మనము

అంగీకరించక తప్పదు అని నేను అభిప్రాయ పడుతున్నాను. ఈరోజు ఈ పరిస్థితి వచ్చిన తరువాత ధరలను ఏ విధంగా అదుపులో పెట్టాలని ఆదుర్దా పడడంకన్నా మనం self-sufficientగా food విషయంలో లేము. ప్రజాప్రభుత్వం మన దేశంలో నెలకొల్పబడినప్పటినుంచికూడ ఈ సమస్య మనకు కొరతగానే ఉన్నది. ఇతర దేశాలనుంచి మనం ఆహార ధాన్యాలు తెప్పించుకుంటూనే ఉన్నాము. మనం యిక్కడ supply demandను meet చేయలేకుండా ఉన్నాము అనే పరిస్థితి తెలిసి ఉండికూడ ఎంత శ్రద్ధ తీసుకోవాలో అంతశ్రద్ధ చూపలేక పోవడంవల్లనే ఈ పరిస్థితి ఏర్పడి ఉన్నది. ప్రజలలోమాత్రం చాల ఆలజడి, ఆందోళన కలిగిఉన్నది. ప్రభుత్వం ఈ సమస్యను జయప్రదంగా ఎదుర్కొంటుందనే విశ్వాసం ఇంతగా ప్రజలలో లేదని నేను మనవి చేస్తున్నాను. ఆసెంబ్లీ floor మీద చెప్పడమేగాని, మంత్రిగారు statement యివ్వడమేగాని, అమలు విషయం వచ్చేసరికి fail ఔతుందని అభిప్రాయ పడుతున్నాను. ప్రభుత్వం ఒక thinkingకు ఈరోజు వచ్చినది. Producer, ఎవరైతే పండిస్తున్నారో ఆతనికి సరైన ధర గిట్టాల్సింది. లేకపోతే incentive ఉండదు. పండించడానికి అతనికి ఇంతగా శ్రద్ధ ఉండదు అనే విషయంకూడ నిజమే. తరువాత consumerకు కూడreasonable priceకు వస్తువులు దొరకాలి. ఈ రెండింటిని సమన్వయపరచే పద్ధతిని ప్రభుత్వం ఆలోచిస్తుందని చెపితే మంచిది. ప్రభుత్వంయొక్క సదుద్దేశ్యాన్ని ఎవరూ శంకించడం లేదు. కాని అమలుకు వచ్చేటప్పటికి ఈ యిబ్బందులన్నీ వస్తున్నాయని నేను భావిస్తున్నాను. ప్రభుత్వం నిర్ణయం చేస్తూందిగాని ఆ నిర్ణయాన్ని అమలుపరచడానికి ప్రభుత్వయంత్రాంగం సహకరించడంలేదని నేను గట్టిగా అభిప్రాయ పడుతున్నాను. వ్యాపారస్థులు hoard చేస్తున్నారు అని మనం అనుకొంటున్నాము. వ్యాపారస్థులలోనే కొంతమంది blackmarketing చేస్తున్నారు. Officialsలో corruption ఎంతగానో ఉన్నది. ఈరోజు సికిందరాబాద్, హైదరాబాద్ పట్టణాలలో ఎంత ఆయితే fair price shops బియ్యం యిస్తున్నారో అంత బియ్యం వారు ప్రజలకు అందుబాటు చేస్తున్నారా ? ఏ ధరకైతే వాళ్ళు యివ్వాలని చెప్పుతున్నారో ఆ ధరకు అందుబాటు అవుతున్నదా లేదా అనే విషయాన్ని పోలీసువారులేరు అని నేను మనవి చేస్తున్నాను. Election timeలో తీరుగుతున్నచోటు నేను చూశాను. రాత్రి రెండుగంటలకు ఆడవాళ్ళు పిల్లలు క్యూలలో కూర్చున్నారు.

రెండు కిలో గ్రాముల బియ్యం దొరికితే ఒకరోజుకోసం సరిపోయేబియ్యం, మళ్ళీ రెండోరోజుకూడ యిదే ప్రయాసపడాల్సిన పరిస్థితి అయితే బీద ప్రజానీకం, ముఖ్యంగా కొనుగోలు శక్తిలేనటువంటి ప్రజానీకం ఎంత అఘోరిస్తున్నదీ, ఎంత బాధ పడుతున్నదీ వర్ణించడానికి కూడ శక్యంకాని పరిస్థితి ఉన్నది. రాత్రి రెండుగంటల నుంచి దుకాణందగ్గర కూర్చున్నా దొరికే నమ్మకంకూడ లేదు. 250 మందికి యిస్తారు. 500 కిలోగ్రాములు యివ్వాలనే పద్ధతి పెట్టారట. దాని ప్రకారం అయిపోయింది పొమ్మని చెబితే అడిగే నాథుడు కూడ లేకుండా, ఈ విధంగాఉన్నది. ఈరోజు inspection staff ఏదైతే ఉన్నదో వాళ్ళందరికీ— అవ్వాళ వర్తకు డైన ఒక స్నేహితునితో మాట్లాడినప్పుడు తెలిసింది— మామూళ్ళు ఏర్పాటైపోయినాయి. మంచిపని చేయాలని ప్రభుత్వం శాసనం తీసుకువచ్చినా ఆ department కు సంబంధించిన officials కు మామూళ్ళు ఏర్పడిపోవడం జరుగుతోంది. వాళ్ళు ప్రతి shop కు పోయి నెలకు 20 రూపాయలు అని ఏర్పాటు చేసుకుంటే ఏ సంచి ఎక్కడకుపోయినా, Civil Supplies office నుంచి ఎక్కడకు పర్మిట్లు యిచ్చుకున్నా ఆడిగేవాడు లేకుండా ఉన్నటువంటి పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం ఒక iron hand తో deal చేస్తేతప్ప ఆ దృఢ నిశ్చయంతో deal చేస్తేతప్ప వారు ఈ సమస్యను పరిష్కరిస్తారనే విశ్వాసం నాకుమాత్రం లేదు. Hoarding ఉన్నదని మనకు తెలుసు. Rice millers దగ్గర hoarding కావచ్చు వ్యాపార స్థుల దగ్గరనే hoarding కావచ్చు లేకపోతే big landlords వద్ద hoarding కావచ్చును. ఆ hoarding ను బైటకు తీయడంకోసం ప్రభుత్వం దగ్గర శక్తి లేదా అని నేను అడుగుతున్నాను. ఉన్నది. కాని పట్టించుకోవడం లేదు. తగుశ్రద్ధ తీసుకోవడం లేదు. తప్పకుండా బైటకి వస్తుంది. ఒకరోజు ప్రభుత్వం తలిస్తే, black market చేసే వ్యాపారస్థునికి కఠినశిక్ష వేస్తే. అటువంటి official ను, ఒక మనిషిని పట్టుకొని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తే తప్పకుండా వారిలో భయం కలుగుతుంది. ఈరోజు ప్రభుత్వంపట్లగాని, ప్రభుత్వ policy పట్లగాని భక్తి అయితే ఎవరికీలేదు. భయంకూడ లేకుండాపోయే పరిస్థితి వచ్చినది. కాబట్టి ఈవరిస్థితి ఎదుర్కోడానికి నేను ప్రభుత్వంతో మనవి చేసేది ఏమిటంటే— వారు ఏదైతే నిర్ణయానికి వస్తారో, ఆ నిర్ణయాన్ని తు. చ. తప్పకుండా క్రింది level వరకు అమలు జరిగేవద్ధతిని, ప్రభుత్వ యంత్రాంగంద్వారా అయితే ఏమి, trade agencies

ద్వారా అయితే ఏమి, private agencies ద్వారా అయితే ఏమి చేయడానికి పూనుకోకపోతే ప్రభుత్వానికి జయం కలగడం చాలా కష్టం అవుతుందని మనవి చేస్తున్నాను. ఒక ఉదాహరణ చెపుతాను. ఈ రోజు merchants stocks బైట నుంచి కొనుక్కొని తీసుకురావడానికి వారు refuse చేస్తున్నారు. ఏ ధరకైతే ప్రభుత్వం cityలో ఆమ్మమంటుందో ఆ ధరకు, ఆ మనిషికి గిట్టుబాటు కాకపోతే నేను తీసుకురాను, నేను అమ్మను అని ఆ వ్యాపారస్థులు చెబుతున్నాడు. ప్రభుత్వం fair price shops ద్వారా యిచ్చే సరుకు సరిపోవడం లేదు. నార్మల్ క్రేజ్ ఏజెన్సీద్వారా సిటీకి కావలసింది రాకుండా బ్లాకులోకి వెళ్ళిపోయే పరిస్థితి వీర్యము తున్నది. ఈ విషయంలో ప్రభుత్వం ఒక realistic approach తీసుకుని వ్యాపారస్థులను confidenceలోకి తీసుకుని యీ సమస్యను పరిష్కరించడానికిప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను. అలాగే స్మగ్లింగ్ కూడా ఎక్కువగా జరుగుతున్నది. 500, 600 సంచులు బియ్యంగాని, గోధుమలుగాని మన రాష్ట్రంనుండి యితర రాష్ట్రాలకు, ప్రొహిబిటెడ్ జోన్స్‌కు పోతున్నవి. ప్రభుత్వానికి యీ విషయం తెలియదంటారా ? మంత్రిగారికి తెలియకపోతే తెలియకపోవచ్చు. Officialsకు, Police Department వారికి తెలుసు. లారీలలో పోతూ ప్రతి చెక్ పోస్టు వద్ద వందరూపాయల నోటు యిచ్చుకుంటూ పోతూవుంటే ప్రజా ప్రతినిధులమైన మాకు Officials, ప్రభుత్వం ఎందుకింత నిస్సహాయ పరిస్థితిలో వున్నదో అర్థం కావడం లేదు. ఈ విషయం ప్రభుత్వం కఠినచర్యలు తీసుకొనకపోతే యీ సమస్యను పరిష్కరించడం చాలా కష్టమైపోతుంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని, డిపార్టుమెంటులోని ఆఫీసర్సును చాలా కట్టుదిట్టంగా, disciplineలోకి తీసుకురావాలి. కొంతమంది officialsకు కోపం వస్తే రావచ్చు. వచ్చినప్పటికి, ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ప్రభుత్వంయొక్క విధానాలు సక్రమంగా అమలు జరిగేందుకుగాను యిటువంటి శ్రద్ధ తీసుకోవాలి. పాలసీలు మంచిగానే వుంటాయి. వాటిని సక్రమంగా అమలు జరిగేటట్లు చూడడంమాత్రం చాలా అవసరం. ఇప్పుడు హైదరాబాద్, సికిందరాబాద్ పట్టణాలలోవున్న fair price shops ఎంతమాత్రం చాలవు. తెరిచిన రెండు మూడు గంటలలోనే అక్కడ సరఫరాచేసిన ధాన్యం అయిపోతున్నది. ఈ సంఖ్యను పెట్టింపు చేయవలసిన అవసరమున్నది. అలాగే యిప్పుడు బొగ్గులు దొరకడంకూడా కష్టమైపోయినది. డబ్బు ఎక్కువగా పెట్టినప్పటికి మంచి బొగ్గులు దొరకడం లేదు

తెలంగాణాలో వాటి వాడకం ఎక్కువగా వున్నదికాబట్టి ప్రభుత్వం వాటి సరఫరా విషయంలోకూడా శ్రద్ధ తీసుకొనవలసిందిగా కోరుతున్నాను. మద్రాసునుంచి మంత్రి గారురాగానే ఈ విషయంలో తీసుకొనవలసిన తక్షణ చర్యలు తప్పకుండా తీసుకుని యీ ఇమస్య పరిష్కరించడానికి పూనుకుంటారని ఆశిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ :— అధ్యక్షా, నేను పశ్చిమ గోదావరిజిల్లా, తణుకు తాలూకా, తణుకు పట్టణమునుండి వచ్చిన ఎం. ఎల్. ఏ ని. పశ్చిమ గోదావరి జిల్లా ఆంధ్ర రాష్ట్రానికేగాక, భారత దేశానికే ధాన్యాగారం. అందులో తణుకు తాలూకా ఆంధ్రదేశంలోని అన్ని తాలూకాలకంటే ఎక్కువ ధాన్యం పండించే యిన్సెంటివ్ కలిగివుంటుంది. ఒక్క సెంటుభూమికూడ ప్రరిగాలేని తాలూకాఅది. ఈ నాడు ఆ తాలూకాయొక్క పరిస్థితిగాని ఆ పట్టణముయొక్క పరిస్థితిగాని చాలా హృదయ విదారకంగా వున్నది. ప్రభుత్వం దీనిని సిగ్గుచేటుగా తీసుకోవాలి. ఎందుకంటే—తమకు తణుకు టౌనులో కరువు వచ్చినదని, చిత్తూరునుండి ఎగుమతి చేస్తున్నారని తెలుస్తున్నది. నిన్న నేనాకు అక్కడనుండి మూడు వుత్తరాలు వచ్చినవి. ఒకటి యం. బి. బి. యస్. డాక్టర్ గారినుండి, రెండవది ఒక ప్లీడర్ గారినుండి, మూడవది ఒకసాపు గుమాస్తానుండి. ఇందులో వున్న ఒక విషయాన్ని మీకుఉదహరిస్తే situation ఎంత సీరియస్ గా వున్నదో మీకు అర్థమౌతుంది.

(Sri B. Sriramamurti in the chair)

"During the past few days the people here are agitated and suffering from high and soaring food prices. As everywhere else, the traders are selling the coarse variety of rice at the rate of Rs. 3 per kuncha which will be about 75 nP. higher than the rate fixed by the Government. With this background, most of the traders are closing the shops one by one. Finally, yesterday and day before yesterday all traders closed the shops and stopped selling the rice."

డిఐక ప్లీడర్ గారు వ్రాసినది. ఆలాగే డాక్టర్ సంపూర్ణశేషగిరిరావుగారు వ్రాశారు. "తణుకులో వారం రోజులనుండి బియ్యం దొరకక పేద ప్రజలు కటకటలాడిపోతున్నారు. తహశీల్దారు వద్దకు డెప్యుటేషన్ వెళ్ళాము. మేము చేసేది ఏమీ లేదని, మేము ఏమీ చెయ్యలేనిస్థితిలో వున్నామని, ఆర్డర్సులేవని చెప్పారు పైగా, వారికి మిల్లర్సువద్ద లెవీ వసూలుచేసే అధికారం మాత్రమే వున్నదని చెప్పారు. కొట్లకు యించ్చేందుకు అధికారంలేదు అన్నారు. 8, 9 తేదీలలో బియ్యం కొట్లు అన్నీ మూసివేశారు. బియ్యం వర్తకులను కలుసుకోగా అక్కడ్నుంచి ధాన్యం బస్తాకి 32 రు. అమ్ముతుంటే బియ్యం కిలోకి 88 నయాపైసలకు అమ్మితే బస్తాకు 8 రూపాయల నష్టం వస్తుందని, అందుచేత కొట్లుమూసివేస్తున్నామని చెబుతున్నారు." అని డాక్టర్ గారు వ్రాశారు. ఆలాగే ఒక పాపు ఎంప్లాయ్ వ్రాసినది. "ఇక్కడ నిన్నటినుండి, అనగా 9-2-64 నుండి బియ్యం వర్తకులు కొట్లు మూసివేశారు. పేద ప్రజానీకం బియ్యంలేక పస్తులుపుంటున్నారు. బియ్యం వర్తకులు కొట్లుమూసివేసి. ఇతరచోట్ల పోచ్చు ఖరీదుకు, అనగా కిలో ఒక్కింటికి 20 నుండి 30 నయాపైసలు ఎక్కువకు అమ్ముతున్నారు." ఇది నిన్ననే నాకు చేరినది. 10 వ తేదీన పోస్టుచేశారు. దురదృష్టవశాత్తు, ఇక్కడ ప్రజలు తిండిలేక బాధపడుతూవుంటే, ఇక్కడ మన పోలీసులు మాకు వచ్చే వుత్తరాలు నాలుగు రోజులు సెన్సారుచేసి ఆపేస్తున్నారు. ఇవి పరిస్థితులు. ఇవి ఎంత సీరియస్ గా వున్నవో గమనించి ఆలోచిస్తే బాగుంటుందని మంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఈ విషయంపై అనేకమంది సభ్యులు అనేక సంగతులు చెప్పారు. అసలు ఈ ధాన్యం ధరలు యింతగా పెరగడానికిగల కారణం ఏమిటి ? ప్రభుత్వంయొక్క దివాళాకోరు విధానం వల్లనే యీ పరిస్థితి ఏర్పడిందని, యిందుకు ప్రభ్వం సిగ్గుపడాలని మనవి చేస్తున్నాను. పదేళ్ళనుండి ఎప్పటికప్పుడు ఆలార్మింగ్ సిట్యుయేషన్ ఎదుర్కొనవలసి వస్తున్నది. డిశంబరు, జనవరి మాసాలలో 22 రూపాయలు బస్తా అమ్మితే జూలైలో 28 రూపాయలు అమ్ముతున్నది. అంటే— ఆరు రూపాయల మార్జిన్ వుంటున్నది. '62 - 63 సంవత్సరములలో, బస్తా 23 రూపాయలు డిశంబరు, జనవరిలో అమ్మితే జూలైకి 32 రూపాయలు అమ్మినది. 9 రూపాయలు మార్జిన్ వున్నది. అంటే రైతు పండించేటప్పుడు ధరలు తగ్గుతున్నవి. ఆయమాసాలు అయ్యేటప్పటికి పెరిగిపోతున్నవి. దీనికి కారణం ఏమిటి? ఇప్పుడే గుప్తగారు చెప్పారు. ఇదంతా రైతులవద్దనే నిలిచివున్నదిలాంటి. రైతులవద్ద

కాదు. గ్రామాలలోని ధనిక, పెద్ద భూస్వాములవద్ద, మిల్లర్సువద్ద వున్నది. ఈ పదేళ్ళ స్టాటిస్టిక్స్ తీసి చూస్తే యీ వ్యాపారంలో బ్రహ్మాండమైన లాభాలు వస్తున్నట్లుగా తెలుస్తుంది. 25% వరకు వస్తున్నది. ప్రభుత్వం అనుసరించే పాలసీల మూలంగా వారెంతో లాభపడుతున్నారు. షెడ్యూల్సు బ్యాంకులు ఆప్పులు ఇస్తున్నవి. 18, 22 రూపాయలు ఉన్నప్పుడు పేదరైతువద్ద ఏమీ నిలవవుండటానికి వీలులేదు. ఆతను ఫాలేర్లకు యిచ్చుకోవాలి. లేక పోతే, అమ్ముకొని బాకీలు తీర్చుకోవాలి. అందుచేత, చిన్నరైతు ఏరోజు వున్నప్పటికి, అమ్ముకోక తప్పదు. నిలవ వుంచుకొనడానికి వీలులేదు. ఇక పెద్దరైతు 500 బస్తాలు పండిస్తే దానిని అలాగే వుంచుకొని, యింకొక 500 బస్తాలుకొని, తర్వాత షెడ్యూల్సు బ్యాంకులనుండి అప్పు తెచ్చుకుంటున్నాడు. బస్తాకు 20 రూపాయల ప్రకారం వారు అప్పులు యిస్తున్నారు. అందులోనుండి కొన్నవారికి ఇవ్వగా అతనివద్ద యింకా 7, 8 వేలు వుంటున్నది. దానిని నిలవ పెట్టుకుంటున్నాడు. ఆరుమాసాలైన తరువాత తిరిగి తీసుకొచ్చి 32, 33 రూపాయలకు అమ్ముతున్నాడు. ఈనాడు వ్యాపారం కేవలం పట్టణాలలో మిల్లరుల దగ్గరే కాకుండా డెల్టా ఏరియాలలో వంద బస్తాలకుపైగా పండే ప్రతిరైతు కూడ వ్యాపారం చేస్తున్నాడు. 200 బస్తాలు పండిస్తే 200 బస్తాలుకొని నిలవ చేసుకొంటున్నాడు. 500 బస్తాలు పండిస్తే 500 బస్తాలుకొని నిలవచేస్తాడు. ఎవరైనా తణుకు తాలూకాలోని గ్రామాలకు వచ్చి కొట్లలోని నిల్వలుచూస్తే ఎన్నివేల బస్తాలు దొరుకుతుందో అర్థమవుతుంది. వారిమీద సేల్సు టాక్సు లేదు, ఇన్‌కం టాక్సు లేదు. నాచేలోపండింది నేను నిలవ చేసుకుంటున్నాను అని చెబుతాడు. ధాన్యం మిల్లరులదగ్గరకంటే పెద్ద పెద్ద భూస్వాముల దగ్గర నిలవ వున్నది. ప్రభుత్వం చట్టం చేసే అధికారం ఉన్నది కాబట్టి చేసి, దీనినాపాలి. వట్టి కబుర్లతో లాభంలేదు. పోమలిజం అనే కబుర్లు, లెక్కలు ప్రణాళికలు చెబితే కడుపునిండే పరిస్థితికాదు. ఈ నాడు నూటికి 50 మంది ప్రజానీకం తిండిలేక బాధపడుతున్నారు. వారికి తిండి కావాలి. ఆది గ్రామాలలో తాలూకాలలో వున్నది. ఆది వైకేతీసేపని ప్రభుత్వం చేయలేక పోతోంది. వారంతా వారికి దగ్గర బంధువులు, ఏమైనా ధాన్యం నిలవలు బయటపడకుండా తీసుకోవడానికి చర్యలు తీసుకోవలసి వుంటుంది. మిల్లరులమీద ప్రభుత్వం స్క్వాడ్స్ రైడ్ చేస్తున్నారు. వేయి బస్తాల మీద కీ లోడ్ యిస్తే మిల్లరు ఎప్పటికప్పుడు కొద్దికొద్దిగా తీసుకొని డబ్బు కట్టుతూ వుంటాడు. మొత్తం ఆ స్టేమీద

ఉప్పు ఇస్తున్నారు. ఈ విధంగా మిల్లరు హోర్డుచేస్తున్నాడు, భూస్వామి హోర్డు చేస్తున్నాడు. ప్రభుత్వం పాలసీ ప్రకారం మిల్లరు దగ్గరకుపోయి పదివేల బస్తాలు, ఐదువేల బస్తాలు తీసుకుంటున్నారు. వాటికి తక్కువ ధరలు నిర్ణయిస్తున్నారు. మిల్లరు ఎక్కువడబ్బు పెట్టి నిలవచేసుకుంటే, ప్రభుత్వం తక్కువ ధరకు కొనడం మూలంగా వచ్చిన నష్టం భర్తీచేసుకోడానికి మిగతా సరకును ఎక్కువ లాభాలకు అమ్ముతున్నాడు. హోర్డింగు ప్రభుత్వం పాలసీవల్ల వచ్చినదికాని యాక్చువల్‌గా ధాన్యం తక్కువ పండడంవల్ల రాలేదు. కొద్దోగొప్పో తక్కువ ఉండవచ్చు గాని యీ దుస్థితికి కారణం ప్రభుత్వ విధానం—తప్ప మరొకటికాదు. మిల్లర్లదగ్గర, భూస్వాములదగ్గర—వున్న ధాన్యం — చట్టంచేసిగాని, ఆర్డినెన్సు ప్రకటించిగాని — బైటకు తీయాలి. అట్లాతీస్తే ఆంధ్రదేశమంతటికి బియ్యం సరిపోతాయి, యీ హోహో కారాలు, ఆర్తనాదాలు వుండవు. బాంకింగ్ విధానంకూడ మారాలి. షెడ్యూల్డు బాంకు వ్యాపారస్థులకు, ధనికులకు అప్పు ఇస్తున్నారు. ధాన్యం నిలవచేసి కొని పిస్తున్నారు. ఆ పని ప్రభుత్వంచేయాలి. ప్రతి గ్రామంలో కూడ ధాన్యం ప్రభుత్వమే కొని సొసైటీలలో నిలవచేసి, ఆయా గ్రామాలకు సరిపడా వుంచి, మిగిలివది లేని చోట్లకు తీసుకు వెళ్ళాలి. ప్రభుత్వం చేయవలసినపని వారి మిత్రులద్వారా చేయించడంవల్ల యీ దుస్థితి ఏర్పడుతుందని వినని చేస్తున్నాను. ఆంధ్రరాష్ట్రానికి ఫ్రీ మూవ్‌మెంట్ ..... కేంద్ర ప్రభుత్వంవారు కొన్ని చిట్కాలు కనిపెడుతున్నారు— ధరలు బాగా పెరుగుతున్నాయి, మూడు ప్రణాళికలు వేశాము, హోహోకారాలు ఇంకా పెరుగుతున్నాయి. సిగ్గుచేటు అని మంత్రులం సమావేశం చేస్తున్నారు. కమిషనర్స్ సమావేశాలు వేస్తున్నారు కాని సమస్యమాత్రం పరిష్కారం కావడంలేదు. అంతర్ రాష్ట్రాలకు ఫ్రీ మూవ్‌మెంట్ యిచ్చామన్నారు. బాగానేవుంది. అంతర్రాష్ట్రాలకు యిచ్చారుశాని మన జిల్లాలకుమాత్రం ఫ్రీ మూవ్‌మెంట్ ఇవ్వలేదు. మొన్న ఒక ప్రశ్న సందర్భంలో గోవిందరావుగారు యీస్టు గోదావరి జిల్లానుంచి విశాఖపట్టణానకు ధాన్యం మూవ్‌మెంట్ కావాలి, తుని చెక్‌పోస్టు దగ్గర బియ్యం ఆపేశారు. రెండు లేక్రిగామలు వచ్చాయి అని చూపిస్తే, ఆర్డర్లు పంపించామని మంత్రిగారు చెప్పారు. ఆ ఆర్డర్లు సెక్రటేరియట్ చుట్టూ తిరుగుతూనే వున్నాయి యీ వరకు అక్కడకు పోలేదు. ఫ్రీ మూవ్‌మెంట్ లేకపోవడంవల్ల విశాఖపట్టణానకు

తూర్పుగోదావరిజిల్లాకు బియ్యంబస్తా ధరలో తేడా 7 రు. లు వున్నది. ఈ ప్రభుత్వ విధానాన్ని ఏమనాలోగాని — చరిత్రలో పిచ్చితుగ్లక్ పరిపాలన చేశాడని విన్నాం. అంతకంటె తలదన్నే ఆహారవిధానం మన ప్రభుత్వం చేపట్టిందనడంలో తప్పులేదను కుంటున్నాను. ఫెయిర్ ప్రైస్ షాప్స్ ఎక్కడ పెట్టాలి ? ఆంధ్రదేశంలో కొన్ని తరుగుజిల్లాలు, కొన్ని మెరుగుజిల్లాలు వున్నాయి. ఇప్పుడు మొత్తం అంతాకూడ తరుగుగానే కనబడుతోంది. భూస్వాముల దగ్గర, మిల్లర్ల దగ్గర ధాన్యం వున్నది. ఇది చాల సీరియస్ విషయమని ప్రభుత్వం గుర్తించి, ఒక ఆర్డినెన్సు తెచ్చి, ధాన్యం ప్రొక్యూర్ చేసి, ప్రతి పట్టణంలోను చౌక డిపోలుద్వారా సప్లయి చేయవలసివుంది. నెల్లూరులోను, చిత్తూరులోను, విశాఖపట్టణంలోను చౌకడిపోలు తెరిచారు, బాగానే వుంది. ఈ ఉభయ పట్టణాలలోకూడా ఓపెన్ చేశారు, బాగానేవుంది. కాని, ఈచౌక డిపోలలో బియ్యంలేవు, చౌకబియ్యం అసలేలేవు. జనంమాత్రం పోగుబడుతున్నారు. మంత్రులు తమకు భోజనం తృప్తికరంగా, సుఖంగా దొరుకుతుందని, అందరికి ఇట్లాగే దొరుకుతుందనుకుంటున్నారో ఏమో తెలియదుకాని గ్రామాలలోను, పట్టణాలలోను వ్యవసాయ కార్మికులు, పేదరైతాంగం, ఉద్యోగస్థులు, మధ్యతరగతివారు బియ్యానికి పడేపాట్లు యిన్నీ అన్నీ కాదు. ఈ విషయంలో ప్రభుత్వం నత్తనడక నడుస్తుంది, చీమఅయినా కుట్టినట్లు ప్రవర్తిస్తోంది. ప్రభుత్వం సీరియస్‌గా చేయాలంటే ఒకటే ఒక మార్గం. ప్రణాళికలు, ప్రాజెక్టులు తరువాత విషయం. ఆహార సమస్యవుంది, ఆంధ్రరాష్ట్రంలో కొరతవచ్చింది. పశ్చిమ గోదావరి జిల్లాలో, తణుకు తాలూకాలో కొరత వచ్చింది. అన్ని పట్టణాలలోను కొరతవచ్చింది. ఈ బియ్యంకొరత తీర్చడానికి మార్గమేమంటే — ప్రభుత్వం ప్రొక్యూర్ చేయడానికి అధికారాలు తీసుకోవాలి. ఎక్కడ ధాన్యంవున్నా, రైతుకు, పాలేరుకు, ఖర్చులకు, తిండికి పోను మిగిలిన ధాన్యం తీసుకోడానికి హక్కు ప్రభుత్వం ఆర్డినెన్సు ద్వారాగాని, చట్టం ద్వారాగాని తీసుకోవాలి. మిడియేటర్సుగావుండి చిన్నవర్తకులచేత, డిపోలు పెట్టి ఆమ్మించాలి. ఈ విధంగా డైరెక్టుగా ప్రజలకు ధాన్యం సప్లయి చేస్తేనే యీషణ్మాత్రమైనా గౌరవం వుంటుంది. లేకపోతే ప్రభుత్వానికి పరిపాలనచేసేహక్కు పోతుంది. ఈనాడు ఈపక్షం ఆపక్షము అనే సమస్యలేదు. ఆహారంలేక కాంగ్రెస్ వర్కర్లు, కాలీలు కాంగ్రెస్ రైతులు, కాంగ్రెస్ వుద్యోగస్థులు — అందరూ బాధలు పడుతున్నారు.

ఆంధ్రదేశ ప్రజానీకం తిండిలేక హాహాకారాలు చేస్తున్నది. వాక్ డిమాండ్ మీట్ కాకపోతే రేపు ఏ పరిస్థితి వస్తుందో చెప్పలేము. ఇప్పటికే అలార్మింగ్ న్యూస్ వచ్చింది. క్రైసిస్ సిగ్నల్ అయింది. నిర్మల్ పట్టణంలో బియ్యం కొనుక్కోడానికి వెడితే పోలీసులు కాల్పులు చేసిన దుస్థితి ఏర్పడింది. అది డేంజర్ జోన్. మళ్ళా మనం సమావేశమయ్యేటప్పటికి యిటువంటివి ఎన్ని వస్తాయో చెప్పలేము. అధికారం చేతిలోవుంది కాబట్టి, పోలీసులు, తుపాకులు వున్నాయి కాబట్టి ఆహారసమస్యను పరిష్కారం చేయునక్కరలేదనుకున్నారో లేక వారి చిట్కాలవల్ల పరిష్కారం అవుతుందనుకున్నారో. వాటివల్లకాదు. ఒకటే ఒక మార్గంవుంది. అది ప్రోక్యూర్ మెంటు. మిల్లరులనుంచి, రైతులనుంచి ధాన్యం ప్రొక్యూర్ చేసి మనరాష్ట్రంలో, జిల్లాలలో ఫ్రీ మూవ్ మెంటు యిచ్చి ఫెయిర్ ప్రైస్ షాప్స్ ద్వారా చిన్నవర్గాలవారికి ధాన్యం యిచ్చి సంతృప్తి పరిస్తేనే పరిష్కారం అవుతుంది లేకపోతేలేదు ఆట్లా చేయలేక పోతే పరిపాలన చేసేహక్కు మనకు లేదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు :— అధ్యక్షా, ఆహారసమస్య జీవన్మరణ సమస్యగా రాష్ట్రంలో వ్యాపితంగా తయారైంది. ఈనాటి ప్రసంగాల ధోరణి వింటుంటే ప్రపంచ విప్లవం రాబోయేముందు రొట్టె ముక్కలు కావాలని పెద్దపెద్ద అట్టలు పట్టుకొని ప్రజలంతా వీధుల్లో తిరిగిన ఉదంతం గుర్తుకు వస్తోంది. అక్కడ రాణీగారు కిటికీలోంచి ఆ ప్రజాసమూహాన్నిచూచి వారట్లా అరుస్తున్నారేమిటవి వంటమనిషిని అడిగారు. రొట్టె ముక్కలు కావాలని కేకలు వేస్తున్నారని ఆతడు చెప్పాడు. అయితే, రొట్టె లేకపోతే కేక్స్ తినమనండదాఅందట ఆమె. అసూర్యంపశ్యగా అంతఃపురంలోవుండే ఆవిడ రొట్టెముక్కమహత్తు లేదంటే కేక్స్ తినమంది. ఆ విధంగా మనంవుంటే యీ వ్యవహారం అర్థం చేసుకోలేమేమోనని మనవి చేస్తున్నాను. నేను ఆలోచించినకొద్దీ యిది చాల విచిత్రంగా కనబడుతోంది. ఇన్ని ప్రణాళికలు చేసుకుంటూ, యిన్ని జాగ్రత్తలు తీసుకుంటూ వస్తేకూడ ఆహార సమస్య యీవిధంగా ఎందుకు తయారయిందా అని ఆలోచించవలసి వుంటుంది. శాస్త్రీయమైన దృక్పథంతో యీ ప్లానింగు జరగలేదని బుజువు కావడానికి యిదొక కారణమని మనవి

చేస్తున్నాను. అసలు ప్లాన్ చేయడంలో శాస్త్రీ సమ్మతంగా అక్కడవుండే ప్రజానీకం ప్రాథమిక అవసరాలు ఏమిటి అనేది గుర్తు వుంచుకున్నట్లయితే— నూటికి 80 మందికంటె ఎక్కువగా వ్యవసాయంమీద వున్న మనదేశంలో వ్యవసాయానికి ప్రాముఖ్యత యిచ్చి వుండవలసినది. కాని, అట్లా చేయకపోవడంవల్ల యీనాడు ఇటువంటి కష్టం పడుతున్నాము. ఇది దీర్ఘ కాలంగా వస్తూనేవుంది. కాని ఒక్కసారి పైకి కనిపిస్తూ నగ్నంగా నృత్యం చేస్తోందితప్ప యిది ఒక్కరోజునే ఆకాశం నుంచి ఊడిపడలేదు. బైబిల్‌లో ఆహారం ఆకాశంనుంచి ఊడిపడినట్లు మన్నాగారు చెప్పారు. ఆవిధంగా యీనాడు ఊడిపడదు. దీని లక్షణాలగురించి ఎవరికి భేదాభిప్రాయం లేదు. సమస్య తీవ్రంగానే వుంది. ఆపద్ధర్మంగా, ఎంత చురుకుగా యీ ఆకలిమంటను తీర్చడానికి పనిచేస్తున్నామనేది ప్రజానీకం ఎదురు చూస్తోంది. ఈ సందర్భంలో కమ్యూనిస్టు సోదరుడు వంకా సత్యనారాయణగారు చెప్పినది ఒకటి మాత్రం యథార్థం. ఈనాడు ప్రభుత్వంలోను, ప్రజలలోను, అమాయకులలోను ఒక రకమైన ఆపాయ్థం కల్పించడానికి ఒక మిల్లరునుమాత్రమే కేవలం దేశద్రోహిగా చూపించడానికి, బ్లాక్ మార్కెటీర్‌గా చిత్రించడానికి ప్రయత్నం చేస్తున్నారు. కాని, యీదోషం ఒక్క మిల్లరుదేకాదు. పెద్దపెద్ద రైతులంతాకూడ లాభదృష్టితో పోరుగువారు ఏమైనాసరే, గ్రామంలో తిండి లేకపోయినాసరే, మానవులంతా చచ్చినాసరే నామట్టుకు నేను సుఖంగా వుండాలి, నాకు లాభాలు ఎక్కువ రావాలి అని తనకువుండే ఆర్థిక స్థోమత, పాంఫిక గౌరవం ఉపయోగించుకొని, సహకార సంఘాలద్వారా వచ్చే పరపతి నుపయోగించుకొని, ధాన్యాన్ని నిలువచేసి కోతల కాలంలో ఆక్కుళ్ళ 22 రూలకు యివ్వాలని చెబితే, ఆక్టోబరు, నవంబరు నెలలవరకు ఆపి 30-35 రూలకు అమ్ముతున్నాడు. ఈ విధంగా కొన్న భాగంలోంచి ప్రభుత్వం మిల్లరు పీకమీద కూర్చుని ఇతర జోనులకు బియ్యం యివ్వమంటున్నారు. వ్యాపారులు, ఆ నష్టమును ప్రజానీకంమీదవేసి కూర్చుకోడానికి బ్లాక్ మార్కెటులో, రశీదులివ్వకుండా ఎక్కువ ధరలకు అమ్మడం జరుగుతోంది. మన విధానంలో ద్వందం ఉండడమే దానికంతకు కారణం. మొదటి రు. 22లకు ధాన్యం ఇవ్వాలని ధర నిర్ణ

పోయింది కొంత ఇచ్చేందుకాకుండా ఇంకాకూడా ఆ విధంగా నష్టపోతే ఈరోజు అన్ని మిల్సుమూసివేయవలసి వస్తుంది. ఈ సంగతి మునుసుపెట్టి మిల్లరు ఒక్కడే దుర్మార్గుడు, వాడు ఒక్కడే బ్లాక్ మార్కెటు చేస్తున్నాడు, వాడే ద్రోహిగా ఉన్నాడని ఉపన్యాసాలు ఇవ్వడం ధర్మం కాదు. పెద్ద వ్యాపారులుకూడా ఇందులో భాగస్వాములే. ఈ ద్రోహంలో వారుకూడా భాగస్వాములే అని మనవి చేస్తున్నాను. దానినిగురించి ప్రభుత్వం ఇప్పుడైనా గమనిస్తే బాగుంటుంది. మీరు మిక్కిలి ఆహారసమస్య విషయమై బాధ్యత ఎవరిది అనిచూస్తే, రాజ్యాంగం ప్రకారం ఇది అంతా ఉమ్మడి గొడ్రె వ్యవహారంగా ఉంది. బాధ్యత ఎవరిది కాదు. కేంద్ర ప్రభుత్వానిదని మనం అనుకోవలసి ఉంటుంది. బాధ్యత, చివాట్లు, ప్రజలనుంచి అలజడి, తాకిడి మనం పడవలసి వస్తోంది. వారు అక్కడ ఢిల్లీనుంచి ఏ రకంగా చూస్తున్నారో, ఈ సమస్య ఏ రకంగా పరిష్కారం చేయాలని ఆనుకుంటున్నారోకాని, ప్రజానీకము నిత్యమూ పడే బాధ వారికి తెలుసునా లేదా అనే అనుమానం వస్తున్నది. దానినిగురించి జాగ్రత్తగా ఆలోచించాలి, ఒకపుడు రూపాయి జేబులో వేసుకుని వెడితే బుట్టలో సరుకులు తెచ్చుకునేవారము. ఈరోజున రూపాయికి విలువ లేదు. ఆశోకచక్రవర్తి ముద్ర ఉన్నప్పటికి బుట్టలో రూపాయలు వేసుకుని వెడితే జేబులో సరుకులు తెచ్చుకోవలసిన పరిస్థితి వచ్చింది. రూపాయి అంతవరకు depreciate అయినది. Non–agrarian sector లో డబ్బును pump చేశాము; circulationలోనికి తెచ్చాము. అలాగే agriculture sectorలో విరివిగా రూపాయలు చిమ్మేశాము. అవి ఫలోన్ముఖం కావడానికి time factor అనేది ఉన్నది. అందుచేత, డిమాండును, supplyనిబట్టి బజారులో సరుకులులేకపోవడంతో inflationary trends వచ్చి రూపాయి విలువ depreciate అయిపోయింది. దానిని ఆధారంగా చేసుకుని, అన్నం ప్రతివారికి ఆవసరం కనుక ఎవరు ఏ వ్యాపారంచేసినా నాకు ఎంత అన్నం వస్తోంది అని రూపాయి దినుసులలో సరుకులలో unconsciousగానో consciousగానో ప్రతివారు లెక్కవేసి వ్యవహరిస్తున్నారు. ఇంతకుముందు మిత్రులు చెప్పినట్లు, ఈ దోషం ఉప్పుకుమాత్రం అంటలేదు. గాంధీజీ పవిత్ర హస్తాలతో పట్టుకుని సత్యాగ్రహం చేసిన కారణమేమో తెలియదు కాని ఈ spiralలోనుంచి ఉప్పుమాత్రం తప్పించుకున్నది. ఇంతగా

మనం ప్రణాళికలు వేసుకుంటున్నాము. Agriculture sectorలో ఎంతో పెట్టుబడి పెట్టాము. అది వెంటనే ఫలోత్పాదకం కావని మనకు తెలుసు, ధరలు పెరుగుతాయని మనకు తెలుసు. ఈ planning చేసిన మహాపండితులకు inflationary trend అరికట్టాలని ఎందుకు దూరదృష్టి లేక పోయింది? వారు ఎందుకు ఆలోచించలేదు? మామూలుగా గళ్ళుగీసి ఈమధ్య doles ఇస్తామని గ్రాంట్సు తీసుకుని వ్యవహారం నడిపించే పద్ధతి కాకుండా సంపూర్ణమైన స్వేచ్ఛగా initiative తీసుకుని మీకు మీరు plan చేసుకోండి అంటేతప్ప పైనుంచి planning వచ్చేటంతవరకు దేశం ఈ రకంగానే ఉంటుంది. అక్కడ plan చేసేవారు సంఘంలోని స్థితిగతులనుబట్టి అభివృద్ధి కార్యక్రమాలను నడపాలనేది వారు ఎరుగరని చెప్పవలసి వచ్చినందుకు బాధపడుతున్నాను. ఈరోజు వారిది ఒక ప్రపంచం; మనది ఒక ప్రపంచం, వేరే ప్రపంచంలో పుట్టిన వారికి ఈ సమస్యలు అర్థంకాకుండా రొట్టెలు లేవంటే cakes తినకూడదా అనే పద్ధతిలో పెరిగినవారికి నూటికి 90 మంది ఏ పూటకు ఆపూట గంజినీళ్ళు తడుముకునే వారి సమస్యలగురించి ఏమి అర్థం చేసుకోగలుగుతారు? ఏ రకంగా ఆలోచించి plan చేయగలరు? అందుకే ఈ లోపం వచ్చింది. పప్పు దినుసులగురించి మాట్లాడితే అవి మన చేతులలో లేవు, బెంగాలునుండి రావాలి. ఇతర రాష్ట్రాలనుంచి millets రావడం లేదని చెప్పారు. కందులువంటివి కొంచెంతప్ప మిగతావి అన్నీ ఇతర రాష్ట్రాలనుంచి రావాలి, ఇవన్నీ మన చేతులలో లేకపోవడం బాధ్యత మనదే కావడం ప్రజానీకం కటకట లాడుతుంటే కళ్ళతో చూడలేని పరిస్థితి ఏర్పడడం చాలా హృదయ విదారకంగా ఉంది. ఇది చాలా తీవ్రమైన రూపం ధరించింది. Madame Deficit ఆనేది బడ్జెటులోనుంచి చక్కగా సహాయం పొందుతూవచ్చి, నరసింహావతారంగా పెరిగింది. దానిని తగ్గించడానికి మీరందరు పని చేయాలి, సమావేశాలు చేస్తున్నారు; నిర్ణయాలు చేస్తున్నారు. అంతమాత్రంచేత ఆకలి మంటలు తీరేవి కావు. ఇది చాలా వేగంగా ఆలోచన చేయవలసిన సమస్య. దీనిని గురించి ప్రభుత్వం గమనించి ప్రజానీకంవద్దకు వెళ్ళి చెప్పాలి. దేశం ఈ పరిస్థితిలో ఉంది, మీరు ఇవ్వండి, మీకు కావలసిన దినుసులు మేము అందిస్తాను అని చెప్పువ

చ్చును. గ్రామస్థాయిలో వారికి కావలసిన వస్తువులకై producer-cum-consumer co-operative societies పెడితే బాగుంటుంది. చిన్న మిల్లు చేత చేతి తిరగళ్ళచేత గ్రామాలలో వ్యవహారం జరుపుకునేబదులు– ఉట్లూ ఆయిలే పిట మిన్ 'బి' వగైరాలు పోకుండా ఉంటాయి– foreign exchange తగలవేసి పెద్ద machines తెప్పించడంవల్ల పరిష్కారం కాదు. మనకు గ్రామ స్వరాజ్యం వచ్చినట్లు ఉంటుంది, దేశం సుభిక్షంగా ఉంటుంది. దానిని మనం ఒకప్పుడు ప్రయత్నం చేసి విడిచి పెట్టాము. ఇప్పుడైనా ప్రయత్నం చేస్తే చాలా దీర్ఘకాలికంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఒకరినొకరు దోచుకుంటున్నారని లేదు. వైతులకు గిట్టుబాటు అయిన ధరలను కోతల timeలోనే మనం ఇస్తే బిగపట్టుకునే ఆశ ఉండదు. దానినిగురించి ఆలోచించాలి. వెంటనే ఆహారసమస్య పరిష్కారానికి ప్రభుత్వంవారు సానుభూతితో ఆలోచించి సత్వర చర్యలు గైకొంటేతప్ప పేదప్రజానీకం, కార్మికులు ఈ రోజులలో ఎంత తెచ్చుకున్నా గంజినీళ్ళకైనా చాలడం లేదు. ఈ అవస్థ ఎంత తొందరగా తప్పిస్తే అంత మంచిదని మనవిచేస్తూ ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, స్వరాజ్యం వచ్చిన తరువాత లెక్కలు చూచుకుంటే చచ్చినవారు చచ్చిపోగా బ్రతికిన వారు 363 మిలియన్లనుంచి 463 మిలియన్లవరకు పెరిగాము. ఈ కాలంలో cereals ఉత్పత్తి చూచుకుంటే 43 మిలియన్ల టన్నులనుంచి 63 మిలియన్లవరకు 1963కు పెరిగినట్లు కనిపిస్తోంది. అప్పుడు దిగుమతి నాలుగు మిలియన్లు తెచ్చుకునేవారము. ఇప్పుడుకూడా నాలుగు మిలియన్లు తెప్పించుకుంటున్నాము. 1963 లెక్కల ప్రకారం ఇది పరిస్థితి. జనం పెరిగాము కాని ఉత్పత్తిలో పెరగలేదని నా స్వంత కవిత్వం కాదు, economic of survey 1963–64లో ఉంది. గవర్నమెంటు లెక్కలలోకూడా ఏమీ పెరగలేదని చెప్పలేనది. దానికోసమే ఎప్పటినుంచో తకాదాలు పడుతున్నాము. ఆలిండియా కాంగ్రెసు కమిటీ హైదరాబాదులో ఆహారసమస్య పరిష్కారానికి ప్రభు

మణ్యం కమిటీ అని ఒకటి వేశారు. వారు మూడు ప్రధానమైన సిద్ధాంతాలు తీసుకున్నారు అవి ఏమిటంటే- land reforms అమలు చేయాలి; మైనరు ఇరిగేషన్ అభివృద్ధి చేయాలి; బంజరు భూములను పంచాలి. ధాన్యం ఎక్కువగా ఉత్పత్తి చేయాలి. ఇది 1953లో జరిగింది. 1960లో వారి రిపోర్టు వచ్చింది. ఆసుబ్రహ్మణ్యంగారే Food Minister అయారు. ఆయిన చెప్పింది ఇది. "As on 13-6-64, the all-India whole-sale price index of rice stood at 135 6 as against 122 for the corresponding time last year. What causes great concern is the fact that the current year's increase in prices of rice started at a base of 120 in January 1964 as against 108.7. The prices of wheat have shot up even more markedly at the end of 1964, May. The price index stood at 113.6 as against the corresponding figure of 87.8. In the last three weeks it has gone up by another four points. Jawar also has shown an increasing trend in prices as against the decline from 147 to 110 in January 1963. There has been an increase from 123 to 150 in corresponding period 1964. The immediate objective of our policy today should be to see that this trend of increase is controlled and stopped." ఆ చివర comment మాత్రం చాలా సంతోషంగా ఉంది. అయితే దానికి మనం చేస్తున్నది ఏమిటని ఆలోచించాలి. దేశంలో economic prices 1952-53లో 100 ఉంటే ధర food articles ది. 22-6-1963న 136 points ఉంది. అది 20-6-64న 154 పాయింట్సు అయినది. అంటే 18 points ఒక సంవత్సరం పెరిగిపోయిందంటే ఇది గవర్నమెంటు లెక్కల ప్రకారమే 18 points పెరిగిపోతే ఏమవుతుందీ అసలు ఈ లెక్కలు తప్పో రైటో అనేది మనకందరకు తెలుసును. మనకు యిచ్చే ధరకు బజారు ధరకు ఎక్కడా సంబంధం లేదు. ఆ base మీద ఆధారపడి యిచ్చినప్పటికీ 18 points rise అయిపోయిందంటే బెంగాలు కరువు రోజులలో 25% పెరిగిపోయిన రోజులు కంటికి ఆగపడుతున్నాయనే భయం కలిగిస్తున్నది. దీనికి zones ఏర్పాటు చేశాము. Zones ప్రకారం రాష్ట్రాలను విభజిస్తున్నారు

అన్నారు. భారత దేశంలో ఆంధ్రదేశాన్ని granary of the South అని చెబుతున్నారు. ఆ granaryలో 1961-62నుంచి 1963-64 వరకు ఏ విధముగా ఉత్పత్తి అయినదో చూసుకుంటే మనం ఏ విషాద ఘట్టంలో ఉన్నామో బోధపడుతుంది. ఎన్నో ప్లాన్సు వేశాము. ఎంతో అభివృద్ధి చేశాము. మనది agrarian set up అని చెబుతున్నాం. Industryలో వెనుకబడి ఉన్నామని అంటున్నాము. చాలా advanced agriculture అంటున్నాము. కాని జరిగింది ఏమిటి ? 1961-62లో total production of rice 44 లక్షల టన్నులు ఉది cerealsతో కలిపితే 71 లక్ష అయినది. మనకు ఆ సంవత్సరం కావలసినది 65 లక్షలు. అయితే surplus ఎంత ఉంది ? 6.54 లక్షలుంది. ఆదే కనుక మరుసంవత్సరం చూస్తే అభివృద్ధి పెరిగింది పంట పెరిగింది అంటున్నారు. అధికోత్పత్తి అంటున్నారు బాగానే ఉందికాని వాస్తవం చూసుకుంటే విషాదం ఏమిటంటే 44 నుంచి rice 41కి వచ్చింది. 26 లక్షల cereals. మొత్తం కలిపితే 67 లక్షలు వచ్చింది. ఆంకెచూస్తే 65 నుంచి 67కి వచ్చింది కనుక పెరిగినట్లు అగుపడుతుంది. అప్పటికి surplus అన్నారు. కాని surplusను లెక్కవేస్తే 65 ఉంటే surplus అన్నారు. 67 ఉంటే తగ్గింది అన్నారు. మరుసటి సంవత్సరం 67,87 వచ్చింది కనుక పెరిగామా లేదా అంటే requirementకి దానికి చూస్తే మనకు సరిపోలేదని తెలుస్తుంది. కనుక పంట అభివృద్ధిలో చూస్తే మనం వెనుకబడి ముందుకు పోలేకపోతున్నామని తెలుస్తుంది. అందుకని surplus రావలసింది రాకుండా పోతుంది. అయితే ఆరు పాయింటుస్తుంచి మనం బయటకు పంపించుకున్నాం. అనే మొదటి పొరపాటు ఫలితముగా తణుకు తాలూకాలోగాని ఏ తాలూకాగాని, తణుకు తాలూకా గురించి చెబుతామంటే అన్నింటికంటె ఎక్కువ పండించే ఊరిలో బియ్యం లేవని అంటున్నారు. అన్నింటికంటె ముందుగా రాజధానిలో ఉన్నాం కనుక రాజధానిలో బియ్యం యిప్పిస్తున్నాం. ఎక్కడనుంచి యిప్పిస్తున్నాం. గవర్నమెంటులోంచి యిప్పిస్తున్నాం. ఇతరచోట్ల ఏమి జరుగుతోందంటే ఏ ఆఫీసరయినా బజార్లవెంట తిరిగితే ఎవరికీ రెండో పనిలేకుండా ఇద్దరు

మనుష్యులను appoint చేసుకుని ప్రొప్రయిటరులాగా దుకాణంలో ఆడేపనిగా కొనుక్కుంటే ఆ పూటకు ధాన్యం సరిపోయేటట్లు స్థితిలో ఉంది. Free movement allow చేసి యితర రాష్ట్రాలకిచ్చారు. ఈ రాష్ట్రానికి free movement లేదు. ఇందాక ఒక మిత్రులు చెప్పారు. ఇవ్వాళ ధాన్యం లేని కరువా, ధాన్యం ఉన్న కరువా అంటే ఇది man-made scarcity గాని natural scarcity అనడానికి వీలులేదు. తక్కువ తక్కువ పంటలో ఉన్నమాట నిజమే. కాని ఆ ఉన్నది కూడా అందరికి అందకుండా ఉండే పరిస్థితిలో ప్రభుత్వ విధానం ఎట్లా ఉంది అంటే నీలగిరి కమిటీ రిపోర్టు ఒకమాట చెప్పింది. మనం food ప్రధానంగా తీసుకున్నాం. అగ్రికల్చరు మినిస్టరు ముఖ్యమంత్రి ఆయితేతప్ప రాష్ట్రాలు ఏమీ బాగుపడవు అని చెప్పింది. ముఖ్యమంత్రిగారు ఇతర పాయింట్సు తీసుకుంటున్నారు గాని food neglected problem అని ఆవతల పారేసేటప్పటికల్లా third rate మినిస్టర్సు disinterested Ministers అతనికి interest ఉన్నప్పటికీ Cabinetలో ప్రధానపాత్ర లేకుండా ఉండే పద్ధతిలో ఆది చేస్తున్నందువల్ల శ్రద్ధ వహించేవారు లేకుండా పోయారు. అందువల్ల పాలసీస్‌లో సుబ్రహ్మణ్యంగారు వచ్చినతరువాత కాన్ఫరెన్సు జరిపారు. తరువాత ఏమయినది ? ఎవరి రాష్ట్రానికి సరిపోయే ధాన్యం ఉందా లేదా అని చూడకుండా ఆంధ్రలో అలమటించి బాధ పడినందుకు బాధలేదు గాని మదరాసులోకనుక ధాన్యం లేకపోతే పైనుంచి సెంటరు కొరడాపెట్టి బాదుతుంది. మలబారు రాష్ట్రంలో ధాన్యం లేకపోతే ఆంధ్రరాష్ట్రం ఎందుకు పంపించలేదని అంటుంది. ఒకప్రక్క రైల్వే వైపునుంచి చూసినా movementకి కావలసినవన్ని, అభ్యంతరం లేదని ఒకచెంపనుంచి చెబుతారు. Movement ఉందికదా అనుకుంటే యిందాక రాఘవులుగారు చెప్పింది కరెక్టు. ఇవ్వాళ అచ్చం వ్యాపారస్థులే తమ చేతిలోఉన్న డబ్బును ఉపయోగ పరచుకుని కొంపలారుస్తున్నారని చెప్పారు. అనుమానం లేదు. అయితే వారికి మించి నేరస్థులు మరొకరుకూడా ఉన్నారని గుర్తుంచుకోవలసిన అవసరముంది. ఆది ఎవరంటే పెద్ద వ్యాపారస్థులు కాకుండా వ్యాపారస్థుడు కాదు రైతుకాదు రెండూ కలసినటువంటి మనిషిగా ఉన్నాడు. వ్యాపారం అతను చేస్తాడు. పేరుమాత్రం రైతుగా ఉంటాడు. ఎక్కువపంట వండిస్తాడు. అతనికి పలుకుబడి ఉంది. కో ఆపరేటివ్ బ్యాంకులు అతనిచేతిలో ఉన్నాయి. కో ఆపరేటివు stores అతనిచేతిలో ఉన్నాయి. Procurement పెడితే తనకే కొనుక్కుంటాడు. ధాన్యం కొనమంటే వారితోపాటు

తనే కొనుక్కుంటాడు. కోఆపరేటివ్ బ్యాంకులో డబ్బు తీసుకోవడం లేదు తనే వేసుకుంటాడు. అన్నీ తనే పెట్టుకుని ఎవరు బలవంతం చేస్తున్నారంటే గవర్నమెంటు - ండదండలున్నాయి. Base ఏమిటంటే వారిదే abase. abase కదలించడానికి చేతకాకుండా ఉంటే ప్రయోజనం లేదు. ధనికవర్తకులయొక్క, బ్లాక్ మార్కెటీర్ల యొక్క, ధాన్యం దాచిపెట్టినవారియొక్క, జనాన్ని దోచుకునేవారియొక్క ప్రభుత్వంగా ఉన్నందువల్ల వారి ప్రతినిధులుగా కూర్చున్నందువల్ల వారి interests చూస్తున్నాడు. క్రింది వారి interests చూడడం లేదని మనవి చేస్తున్నాను. ఇవ్వాళ నాలుగువేల కోట్ల రూపాయలు inflation ఫలితంగా black moneyగా వెళ్ళినదని తెలుసును. కాంగ్రెసు కమిటీలు చెబుతున్నాయి. టి. టి. కృష్ణమాచారిగారు చెబుతున్నారు. ఎంత అంటే నాలుగువేలకోట్ల రూపాయలు. ఆది black marketకి వ్యాపించడం వల్ల ఆ డబ్బుయొక్క ఫలితంగా ఇంకా సంపాదిస్తున్నారు. ఏ ధరకు పడితే ఆ ధరకు కొనేసి అక్కడ చిగదీసిన ఫలితంగా బజారులోకి ధాన్యం రాకపోయింది. అవస్థ ఏర్పడింది. ఎవరు కొంటారు ఇవ్వాళ ? జీతాలకోసం ఆడిగితే ఇంక్రిమెంట్లు అమలుగుతున్నారని అంటారు. జీతాలు పెంచనక్కరలేదుకాని ధాన్యం బజారులోదొరికే స్థితిలేదు. సామాన్యజనం హైదరాబాదులోని నాలుగవ గ్రేడు employeesను చూస్తే వారు సెలవు ఎన్నిరోజులు ఉపవాసం చేస్తున్నారో చూడవలసి ఉంది. సెకండు గ్రేడు మధ్యతరగతి ఉద్యోగస్థులు ఒకపూట తిండి తినకుండా బాధపడుతున్నారు. ఇది హైదరాబాదు స్థితి మాత్రమే కాదు గ్రామ సీమలలో ఉన్నవారికి పాపం పెడుతున్నాం అనేటటువంటిది లేదు. ప్రధానంగా మరొకటి ఉంది. Indian economy ఎంత అధ్వాన్నం అయిపోయిందంటే మనవి చేస్తున్నాను. ఆహారోత్పత్తికి ధనం supplyకి గొడ్డుటికి ఎంత తేడా వచ్చిందనిచూస్తే ఆశ్చర్యపోతుంది. 1952 సంవత్సరంలో 11 points ఆహారోత్పత్తి ఉంటే ధనం ఉత్పత్తి 2·6 ఉంది. 1963 వచ్చేటప్పటికల్లా 6.2 ధాన్యం ఉత్పత్తి అయింది, మళ్ళీ మనవి చేస్తున్నాను. 1952లో 11 points ఆహారోత్పత్తి ఉంటే 1963లో 6·2 ఉంది. ధనం supply వచ్చేటప్పటికి 2·5 52లో ఉంటే 1963లో 13 ఉందని లెక్కలు తేలుతోంది. ఆది రిజర్వు బ్యాంకు లెక్క. ఆ లెక్కప్రకారం వచ్చిన డబ్బు సామాన్య జనంలోకి పోలేదు. కనుక wrong channelsలోకి పోయింది. కాబట్టి price inflation అయిపోయింది. Accumulation అయిపోయింది. తనచేతిలో ఆకట్టుకున్నాడు. సామాన్యుడికి రావడం లేదు. బ్యాంకులలో డిపాజిట్లుచేసి

ధాన్యం దాచిపెట్టాడు. ధాన్యం దాచిపెట్టి ప్రభుత్వాన్నే కొనేస్తున్నాడు. ప్రభుత్వోద్యోగులను కొనేస్తున్నాడు. వ్యాపారస్థులను కొనేస్తున్నాడు. అందరినీ కొనేస్తున్నప్పటికల్లా ప్రభుత్వం నోరు తెరచుకొని ఏమి చేస్తాం అంటూ అతని ఊనే గింపులకు తిరగటూ ప్రభుత్వం కూర్చున్నది. చిన్న జనం తిండిలేకుండాపోతుంది. పాలసీలో agrarian policy అంటారా industrial policy అంటారా, ప్రజలందరిని బెంగాలు కరువులాంటి కరువుకు ఆహుతిచేసే పాలసీగా నడుపుతోన్నారా ? ఇవ్వాళ్టికి 15 సంవత్సరాలు ప్రభుత్వం వచ్చినతరువాత ఆహార కరువుకి భారతదేశం అలమటించిపోయే పరిస్థితి వస్తే మనం industrial development లేదని అనుకుంటున్నాం. Economyలో మార్పు వచ్చిందని అనుకుంటున్నాం. Base agriculture అనుకుంటున్నాం. Agricultureలో ధాన్యం లేని పరిస్థితిలో ప్రభుత్వం ఏమి చేస్తుందని అడుగుతున్నాను. అందువల్ల ఇవ్వాళ చేయవలసినది ఏమిటి ? కంట్రోల్సును తీసుకుని రప్పిని అడిగితే భయంకరమైన రూపం అగపడుతోంది. కంట్రోల్సు అంటే ఎవరి చేతుల్లోకో పోతుంది. నిన్న వస్తుంటే ఒక తను చెబుతున్నాడు. కంట్రోల్సు పేరు చెబితే ధాన్యం అగపడకుండా పోతుందని చెప్పారు. నిజమే. కంట్రోలు లో ఆపరేటివు సొసైటీలలోకివస్తే పంచదార మాస్తున్నాం. పర్మిట్సు యిచ్చేటప్పటికల్లా తహశీల్దారుకి డబ్బు, కలెక్టరుకి డబ్బు అందరికి డబ్బు. అన్నుకునేవారికి డబ్బు మిగిలేది పంచదారమాత్రం లేదు. నోరయినా తియ్యగా ఉంటుంది. ధాన్యం వచ్చేటప్పటికల్లా వారందరికి అడిగితే వాగెక్కడముతున్నారో చెప్పరు ఎసలు. Cereals ఉన్నాయి. చిరుధాన్యం కావలసినచోట రావడం లేదు. విపాదమైన ఘట్టం ఏమిటంటే వర్షాలుకూడా వెనక్కు తగ్గాయి. అదికూడా మనమీద దెబ్బతీసి చూద్దాం అనుకుంటున్నదేమో తెలియదు. ఆ మువ్వ పనిలేదు ఇవ్వాళ సామాన్య జనానికి slack season లో పని లేకపోతే బ్రతికేది ఎట్లా ? పనివుంటే ధాన్యం దొరుకుతుంది. పనిలేకుండాపోయే టప్పటికి ధాన్యము ఎక్కడనుంచి దొరుకుతుంది. పని దొరకడములేదు. సామాన్య ప్రజలు స్ట్రలు మాడినట్లు మాడవలసిన పరిస్థితి వస్తుంది. ఈ పరిణామమువస్తే ఏమి అవుతుంది ? గవర్నమెంటు రోజూ ఆలోచిస్తుంది. అటుపంపిద్దామా, ఇటు పంపిద్దామా, ఆదిచేద్దామా, ఇది చేద్దామా అనితప్ప క్రింది జనముసంగతి ఆలోచించడము లేదు. ప్రజల తరపునుంచి వచ్చారుకదా అని చెబుతున్నారు. నిజమే. వారిప్రజలు, మా ప్రజలు ఒకరే. ఓటుఇచ్చినపుడు రెండుగా వుండవచ్చు. బ్రతికేటంత వరకు

ఇద్దరూ ఒకటే. సరియైనధరలకు ధాన్యం కొరకాలన్నప్పుడు ఇద్దరికీ ఒకే రకముగా కొరకాలి. కాని వారికి కావలసిన shops వున్నవి. ఈ shops ఎవరికి ఇస్తున్నారు ? ఎవరైతే కాంగ్రెసు పార్టీ పెత్తనందారులకు అండగా వుంటున్నారో వారి చేతికి ఈ దుకాణాలు ఇస్తున్నారు. వారిచేతికి permits ఇస్తున్నారు. దానిని త్రిమింగిలవేసే పరిస్థితులలో వారు ఉన్నారు Inflation కి కారణము ఇందాకా చెప్పిన black money యే కాకుండా, deficit financing కాకుండా middle class develop అయినది. ఆ middle class కాంగ్రెసుపార్టీ అధికారమును అండను పెట్టుకొని జనాన్ని దోచుకొని బ్రతుకుతున్నారు. ఈ middle class means of production కాని, means of communications గాని, means of distribution గాని వారి చేతులలో పెట్టుకొనేటప్పటికి వారు గవర్నమెంటుకు అండగా వుంటున్నారు. కాంగ్రెసుకు శత్రువులు అవుతున్నారు. ప్రజలకు శత్రువులు అవుతున్నారు. అడుగునవున్న ప్రజలకు ధాన్యం ఇందించకుండా పోతున్నారు. అందువల్ల కంట్రోలు పేరు చెప్పేటప్పటికి జనమంతా కంటికి ఆవుపడుతున్నారనే భయము వస్తోంది. ఇవాళవున్న పాలసీలో ఏమి మార్చుకోవాలి. దీని ప్రధాన సమస్యగా తీసుకొని ముఖ్యమంత్రిగారే వ్యవహారము చేయాలి. ఇవాళ incentive ఇస్తున్నాము అని ఇచ్చినడబ్బు అంతా ఎవరికి పోతోంది అని చూసి వడ్డు పెద్దరైతాంగము చేతికి పోతున్నది. క్రిందికి రావడములేదు. అందుచేత ధాన్యము ఎక్కడవుందో పట్టుకొనే తాహతు గవర్నమెంటుకు వుందా లేదా అని ఆలోచిస్తున్నాను. సివిల్ గవర్నమెంటుగా ధాన్యము ఎక్కడవుందోచూసి పట్టుకొనకపోతే ఎవరికి కడుపులో మండితే వారే పట్టుకొనే స్థితి వస్తుంది. 1952 సంవత్సరము జ్ఞాపకం వుందో లేదో ? రాయలసీమలో ఏమి జరిగిందో తెలుసు. ఎక్కడ పడితే అక్కడ సేలలో ధాన్యము దాచిపెట్టివుంటే జనముపోయి మీదపడితే కలెక్టర్సు వారిని వద్దు అని చెప్పటముకాదు. జవాన్ని రావద్దు అని చెప్పడముకాదు. "బాబూ మీకు ధాన్యము ఇప్పిస్తాము తొందరపడకండి" అనిచెప్పి "ఏమంటే మీరు ఇస్తారా చచ్చిపోతారా ? మిమ్ములను రక్షించాలంటే ధాన్యము ఇవ్వడమేతప్ప మరిదీలులేదు" అని అన్నారు. అందువల్ల ఇవాళ ధాన్యములేని కరువుకాదు. అధికారములేని కరువు కాదు. దానిని ఆచ్ఛేవారికి కావలసిన ఏర్పాట్లు లేకకాను. ఎక్కడికక్కడే vested interests create చేసి, ధనికవర్గాన్ని create చేసినందువల్ల వచ్చినది. అందువల్లే ఆధిక ఉత్పత్తితోపాటు సమానమైన distribution కోసముప్రయత్నము

చేయకపోతే ప్రభుత్వము దెబ్బతింటుంది. ప్రభుత్వము దెబ్బతింటుందా లేదా అనే దానికన్న ఆంధ్రదేశములో ఆహారములేక కరువుబాధతో అలమటిస్తూ నూకలో, గంజితో అలోలత్కుణా అని అనవలసిన స్థితి వస్తుందని మనవిచేస్తూ, ఆహారసమస్యను పరిష్కారముచేయడానికి ప్రయత్నముచేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న :— అధ్యక్షా, ఈఆహారసమస్య జీవన్మరణ సమస్యగా ఏర్పడినది. ఇక్కడ గతనవంబరు సెషన్ లో ప్రారంభమైనది. దీనిని గురించి call attention notice ఇవ్వడము జరిగింది. ప్రతిపక్షమువారు, ప్రభుత్వ పక్షమువారు ఈ కరువునుగురించి మాట్లాడడము జరిగింది. మంత్రిగారు కరువు ఎక్కువగా వచ్చినదని ఒప్పుకొనడం జరిగింది. ధరలు 35% పెరిగినదని గాడ్గిల్ గారు చెప్పారు. అదే విధముగా Times of India, Indian Express papersలో 40% వరకు పెరిగినవని చెప్పారు. గత నవంబరులో ఈ పరిస్థితులున్నవని ప్రభుత్వానికి తెలుసు. Fair price shops పెడుతున్నాము. వాటిద్వారా తిండి ధాన్యాలు సప్లయి చేయగలుగుతామని, ఆటుతరువాత Food Grains Licence Order 1963 అనేది issue చేశాము అని, దాని ప్రకారము అక్కడున్న వ్యాపారస్థులను, జిల్లా కలెక్టర్సును సమావేశపరచి న్యాయమైన ధరలకు అమ్మించే ఏర్పాటు చేస్తాము అని అన్నారు. 1963 మార్చిలో కందులబస్తా రు. 38/- లుంటే నవంబరులో రు. 68/- అయినది కొట్టలు పల్లా రు. 25/- లు ఉండేది. నవంబరులో రు. 35/- లు అయినది. తెల్లజొన్నలు మార్చిలో రు. 30/- లుంటే నవంబరులో రు. 40/ లు అయినవి. సజ్జలు రు. 25/- లుండేది 35/- లు అయినది. ఇలా rates పెరిగినవని నవంబరు సెషన్‌లో చెప్పడం జరిగింది. దానిపైన కావలసిన అన్ని ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసినది. ఈ ఉత్తర్వులు జారీ చేయడంతో ఏమి జరిగింది ? ఉత్తర్వులు జారీ చేశాము. అమలుపరుస్తున్నాము. సక్రమముగా వ్యవహారము జరుగుతోంది అని చెప్పారు. నామకార్థము కొన్ని పట్టణాలలో 2, 3 fair price shops పెట్టడము, అందులో 5, 6 బస్తాల బియ్యము వేయడము, వారానికి 3 సార్లు అందించడం, 1000 మంది పెడితే ఏ 50, 100 మందికో యీ బియ్యం ఇవ్వడం జరుగుతోంది. ప్రభుత్వం ఏమైన supply చేస్తున్నదా అంటే fair price shops పెట్టి, అందరికి సప్లయి చేస్తాము అని ఇక్కడ సమాధానము చెప్పడం జరుగుతున్నది. కావలసిన ఉత్తర్వులు యిచ్చి తిండిగింజలు అందుబాటులోకి వచ్చేటట్లు చేస్తున్నాము అని

అసెంబ్లీలో సమాధానాలు చెప్పడం జరుగుతోంది. అయితే ఈ 9 నెలల కాలంలో జరిగింది ఏమంటే బస్తా రు. 65/– లుండే కందులు ఇప్పుడు శేర రు. 1–37 నకై. అయినది. కొర్రలు రు. 35/- లుండేది రు. 42/- లు అయినది. తెల్లజొన్నలు రు. 40/- లుండేది ఇప్పుడు రు. 68/- లు అయినది. సజ్జలు రు. 38/- లుండే ఇప్పుడు రు. 50/– లు అయినది. వట్టి మిరపకాయ తినడానికి కష్టంగావుంది. ప్రభుత్వము కఠినమైన చర్యలు తీసుకొనడము, fair price shops పెట్టి, control orders పెట్టడం ఇవన్నీ చేసిన ఫలితముగా ధరలు ఒకటికి రెండురెట్లు పెరిగినట్లు కన్పిస్తోంది. ఇప్పుడు అసెంబ్లీలో ఆహారసమస్యను గురించి చర్చ చేస్తారు. కావలసిన సౌకర్యాలు ప్రభుత్వము కలుగ జేస్తున్నది అనే ఆశ ప్రజలకు లేదు. ఇంకాఏదో చేసి ఇంకా ధరలు ఎక్కువ చేసేదానికి, black market ను create చేసేదానికి ధనికులను ఇంకా ధనికులుగా చేసేదానికి కావలసిన ఉత్తర్వులు ఏర్పాటు చేస్తారు అని, సామాన్య ప్రజలకు ఇవి అందుబాటులోకిరావు అనే భయము సామాన్య ప్రజలకు వుంది. అనంతపురంజిల్లా తీసుకొందాము. అక్కడ నూటికి 20 మంది మాత్రమే 3 పూటలు rice తినేవారున్నారు. ఇంకొక 20 శాతము 2 పూటలు rice తినే వారు వున్నారు. నూటికి 50 మందికిపైగా millets తిని, వారానికి ఒకసారి rice తీసుకొనేవారు వుంటారు. అనంతపురం జిల్లాలో 4 సంవత్సరాలుగా కరువు వస్తున్నట్లు ఒప్పుకొంటున్నారు. క్షామానికి గురిఅయిన జిల్లా అని ఒప్పుకుంటున్నారు. అయితే ఏమిచేశారు. సామాన్య ప్రజలకు ఈ ధాన్యము సప్లయి చేసేదానికిగాని millets సప్లయి చేయడానికిగాని ఏమి చేశారు. సజ్జలు రు. 25/- లుండేది రు. 50/- లు అయినది. రు. 30/- లున్న తెల్లజొన్నలు రు. 68/– లు అయినది. కొర్రలు రు. 25/- లుండేది రు. 40/- లు అయినది. ఇంత విపరీతముగా ధరలు పెరిగేటట్లు ప్రభుత్వము ఏమి చేస్తున్నది. కాసన పభ్యులు ఏదోచెప్పేవని చెబుతూ వుంటారు. దానికి బదులు చెబుతూ పోతూవుండాము అనే నిర్లక్ష్య భావముతో ప్రభుత్వము వున్నట్లు కన్పిస్తున్నది. చెంగాలు కరువు జ్ఞాపకము వస్తున్నది. గుంజి కేళ్ళదాటం చెప్పుకొన్న ని నాలకు జ్ఞాపకము వస్తున్నవి. అందువల్ల మొదటనే తీసుకోవలసిన చర్యల గురించి చెప్పదలచుకున్నాను. దాచిపెట్టివుంచిన నిల్వలను ప్రభు

త్వము స్వాధీనము చేసుకోడానికి order pass చేయాలి. రైతులదగ్గర నిల్వలు ఉన్నవి అని గౌరవ సభ్యులు చెప్పారు. 5 ఎకరాలున్నవారు రైతే, 50 ఎకరాలు వున్నవారు రైతులే. వారి దృష్టిలో ఇవాళ కనీసము తినడానికి గింజలులేవు. ఎప్పటి కప్పుడు కళ్ళాల్లో అమ్ముకొన్నారు. పెద్ద భూస్వాములు వారిదగ్గరున్న నిల్వలుకాక, బ్యాంకునుంచి అప్పులు తీసుకొని, ధాన్యాలనుకొని నిల్వ చేస్తున్నారు. కాబట్టి ఇటు వంటివారిని వెంటనే స్వాధీనం చేసుకొని ప్రజలకు అందజేయాలి. ఇకపోతే 'ఫేర్ ప్రైస్ షాప్స్' పరిస్థితి చూస్తుంటే సిగ్గుమాలిన విధానంగా వుంది. అవి నామ కార్థంగా వున్నాయి. రోజల్లా పనిచేసి కూలి సంపాదించుకొనేవారు ఈ బియ్యం తెచ్చుకోటానికి పొద్దుగుంది నిలబడితే ఇక పనిలోకి వెళ్ళటానికి వీలువుండదు. పని లోకివెడితే బియ్యము దొరకవు. ప్రొద్దున నుండి సాయంకాలమువరకూ నిలబడివున్నా చివరకు ఇవాళవచ్చినవి అయిపోయాయి, రేపురండి అని త్రిప్పిపంపటం జరుగుతున్నది. కనుక సక్రమంగా అందిచేస్థోమత ప్రభుత్వానికి వుండాలి. లేకపోతే ఆ 'ఫేర్ ప్రైస్ షాప్స్'ను తీసివేయాలి. కనుక వాటిని సక్రమంగా నడిపేవిధానం అవలంబించి వెంటనే ప్రతిచోటా విరివిగా అవిపెట్టి ప్రజలకు సప్లయి చేయించాలని కోరుతున్నాను. బ్లాక్‌మార్కెటీర్స్ లిస్టు తయారుచేయాలి. అలా తయారు చేయకపోతే ఈ దేశం నిలబడే స్థితిలోలేదు. మంత్రులవెంట బ్లాక్‌మార్కెటీర్స్, దొంగవ్యాపారులు, భూనీ కోరులు వుంటారు. ఆ లిస్టు కనుక తయారుచేస్తే వారు మంత్రుల ప్రక్క వున్నప్పుడు వారెవరో మంత్రులకు తెలుస్తుంది. ఈనాడు ఎవరు బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారో వారికే మర్యాద, ఎవరుదొర్జన్యం చేస్తారో వారికే మర్యాద ఆటువంటి కాలంగా తయారైనది. బ్లాక్ మార్కెటీర్స్‌ను మానుకు వ్రేలాడదీసి చచ్చేవరకు కొట్టినా వాకు పాపం అనిపించదని సెహ్రీగారు ఒకసారి చెప్పారు. బ్లాక్ మార్కెటీర్స్ కృత్రిమ కరువును సృష్టిస్తున్నారు వాస్తవంగా కరువులేదు. ఇది మాన్ క్రియేటెడ్ ఫామిన్. బ్లాక్ మార్కెటీర్స్‌ను పట్టుకొని, వారికి కఠినమైన శిక్ష విధించి వారివద్ద వున్న ధాన్యాన్ని బైటకు తీసుకువచ్చి 'ఫేర్ ప్రైస్ షాప్స్' ద్వారా ప్రజలకు అందజేయాలి. ఇక, లాయిఖిఅయిన భూములకు పంటలు పండించుకొంటే పెనాల్టీలు వేస్తున్నాము. సీరుపారించుకొంటే పెనాల్టీలువేస్తున్నాము. ఇక, గ్రోమోర్ ఫుడ్ కాంపైక్ క్రింద ఏ పెనాల్టీ లేకుండా ఎక్కడబడితే అక్కడ వైశాంగం సాగుచేసుకొనటానికి ప్రభుత్వం వెంటనే పర్మిషను యిచ్చి గ్రోమోర్ ఫుడ్ కాంపైన్‌ను ప్రోత్సహించాలని కోరుతున్నాను

شری ایم۔ ایم ہاشم۔ مسٹر اسپیکر سر۔ سارے شہر میں آج کل ایک چیز خاص طور پر دیکھنے میں آتی ہے اس سے پہلے ہمکو یہ چیز جب کوئی لیڈر قسم کا پکچر یا گل بکاؤ قسم کا پکچر جب آتا تھا تو دو سو تین سو آدمی کیو میں کھڑے رہتے تھے اور پکچر کا ٹکٹ لینے کے لئے ایک شور و بکا ہوتا تھا۔ اوسی طرح ہر بستی میں ہر محلہ میں تین سو چار سو آدمی کھڑے ہوئے نظر آتے ہیں۔ اس میں شک نہیں کہ فوڈ منسٹر نے کافی دلچسپی لیکر دو سو فیر پرائس شاپس کھولے ہیں اسکے علاوہ کئی سرکاری ملازمین کے لئے کنزیومر کوآپریٹو سوسائٹیز بھی کھولے گئے ہیں اور کئی طریقوں سے اس مسئلہ کو جو پیچیدہ ہو گیا ہے فیس کرنے اور حل کرنے کی کوشش کی جارہی ہے اس کے باوجود آپ کو سن کر تعجب ہو گا کہ لوگ دو تین بجے رات سے آکر غلہ حاصل کرنے کے لئے کیو میں کھڑے رہتے ہیں۔ ایسے پردہ نشین جو خود آکر غلہ نہیں لے سکتے وہ اپنے بچوں کو بھجوا دیتے ہیں وہ بچے وہاں جا کر کیو میں کھڑے رہتے ہیں۔ اسکی وجہ سے ان بچوں کا مدرسہ ناغہ ہو جاتا ہے۔ جو لوگ مزدوری پر جانے والے ہوتے ہیں وہ بھی یہاں آکر گھنٹوں کھڑے رہتے ہیں جس کی وجہ سے اون کی مزدوری خراب ہوتی ہے۔ پھر بھی اون کو غلہ نہیں ملتا۔ وہ دوکان پر کھڑے تو رہتے ہیں لیکن کہا جاتا ہے ایک دوکان کو پانچ تھیلے ہی دیئے گئے ہیں (۱۵۰) آدمیوں کا یاری آنے تک ہی وہ غلہ ختم ہو جاتا ہے اور باقی لوگوں کو نہیں ملتا۔ آج شہر حیدرآباد میں دو سو فیر پرائس شاپس قائم کئے گئے ہیں اگر ان کو بڑھا کر محلوں میں آبادی کی تعداد کے لحاظ سے دوکانات دی جائیں تو مناسب ہو گا۔ اس کے علاوہ پرائس بھی بڑھ گئے ہیں۔ تعجب کی بات یہ ہے کہ آج ہم پرائس کنٹرول کرنا چاہتے ہیں۔ لیکن یہ کنٹرول ہم کنزمپشن پر کر رہے ہیں دراصل پرائس کنٹرول پروڈکشن

اور بازار میں بھیج رہا ہے۔ جس طرح ہم کنزمپشن لیول پر پرائس کنٹرول کرنا چاہتے ہیں اسی طرح پراڈکشن لیول پر..... پرائس کنٹرول کریں تو ٹھیک ہوگا۔ چونکہ پراڈکشن لیول پر کنٹرول نہیں ہے اس لئے یہ سب ہنگامہ ہو رہا ہے

دوسری چیز یہ ہے کہ جو ایکشن فیور پرائس فکسیشن کو دیا جاتا ہے یا کنزیومر کوآپریٹیو سوسائٹی کو دیا جاتا ہے وہ سب سامان دوسری غلہ کی دوکانوں پر آجاتا ہے۔ یا تیاری سامان کی دوکانوں پر آجاتا ہے۔ یہ ہوسکتا ہے کہ انسپکٹر کھڑے رہتے ہیں اور حساب کتاب کرتے ہیں۔ بات یہ ہے کہ سرکار اگر کوئی اچھی چیز بھی کرتی ہے تو کچھ نہ کچھ لوگ اسے برا کہتے ہیں اور برا بھی کرتی ہے تو کچھ نہ کچھ کہتے ہی ہیں۔ دوکان پر جو لوگ کھڑے رہتے ہیں ان میں سے اکثر ضرورت مند نہیں ہوتے۔ چنانچہ یاقوت پورہ میں اس طرح چور بازاری کرنے والوں کو کانگریس کارکنوں نے پکڑا تھا اور پولیس کے حوالہ کردیا تھا جس طرح ہمارے مخالف ووٹوں کی پرکسی کرتے ہیں اسی طرح غلہ کی دوکانوں پر بھی آج کل ۲۰-۲۵ لوگوں کو لاکر کھڑا کردیتے ہیں اور کیو میں جب کھڑے کرتے ہیں تو ان کو پہلے کھڑا کرتے ہیں۔ وہ لوگ راشن حاصل کرلیتے ہیں اور پھر پیسے حاصل کرکے اس آدمی کو وہ غلہ دیدیتے ہیں۔ انسپکٹر وہاں کھڑے رہکر یہ دیکھتا ہے کہ اس آدمی کے پاس تھیلی بھی ہے پیسے بھی ہیں۔ وہ غریب بھی ہے اور مکان کا نمبر بھی ہے۔ دوکان والا رجسٹر میں نام لکھ کر غلہ دے رہا ہے۔ اسکے بعد اسکو کوئی چیز قابل اعتراض نظر نہیں آتی۔ یہ چیز عام طور پر ہوتی ہے۔ اس ڈھنگ سے دو چار روپیہ کا چاول لیکر دوسری دوکان پر اسکو بھیج دیتے ہیں۔ اسکی روک تھام ضروری ہے۔ ایسا کوئی تجویز ہونا چاہئے کہ جو آدمی مستحق نہیں ہے اور جسے

دیا گیا ہے۔ حالانکہ تقریباً ۱۰ لاکھ آدمی رہتے ہیں۔ اور صرف شہر کے ہی اسکو استعمال نہیں کرتے۔ بلکہ دوسرے لوگ بھی استعمال کرتے ہیں کیونکہ وہ سستے داموں پر ملجاتا ہے۔ ہونا یہ چاہئے کہ ایک محلہ ایک بستی یا ایک بلیج کے اعداد و شمار کو سامنے رکھ کر یہ دیکھیں کہ وہاں کتنی ضرورت ہے اور اس کے لحاظ سے وہاں گودام اور ذخیرہ بنا کر اسمیں اشاک رکھیں۔ یہ چیز آسانی سے ہو سکتی ہے۔ اور وہ لوگ حساب کتاب کر کے یہ دیکھ سکیں گے کہ کتنے دنوں تک سربراہی کیجا سکتی ہے سوئر یہ چیز اسی طرح بڑھتی جائیگی تو آگے چلکر یہ مسئلہ انتہائی تشویشناک ہو جائے گا اور لوگ اسکو خواہ مخواہ ایک بڑا مسئلہ بنا دینگے۔ وہ لوگ یہ غور کرنیکی کوشش نہیں کرتے کہ کس طرح اسمیں چور بازاری ہو رہی ہے اور کسطرح یہ سامان دوسری دوکانوں پر چلا جا رہا ہے۔ دراصل سوسائٹی کے لوگ بھی اس کے پیچھے کھڑے رہیں۔ یہ ہمارا ہی مسئلہ نہیں ہے بلکہ سبلوگوں کا مسئلہ ہے جس طرح اکسائیٹڈ پارٹمنٹ میں فلائینگ اسکواڈ ہوتا ہے اور وہ اسکواڈ ریڈ کر کے ناجائیز شراب وغیرہ پکڑتے ہیں اسی طرح اس سلسلہ میں ایک فلائینگ اسکواڈ قائم کر کے ناجائیز طور پر جمع کیا ہوا چاول شکر و ہیٹ وغیرہ کے اشاک کو برآمد کریں تو یہ مسئلہ حل ہو سکتا ہے ورنہ یہ چیز ایسی ہی رہے گی تو مخالفین کو موقع ملتا رہیگا۔ اور وہ یہ کہتے رہیں گے کہ ہماری کارکردگی ٹھیک نہیں ہے ہماری مشنری ٹھیک نہیں ہے۔ ہم تو حتی الامکان ایسا کی کوشش کرتے ہیں کہ یہ چیز نہ ہو۔ اور غریب لوگوں کو اناج ملے روزگار ملے ساری چیزیں بروقت ملیں۔ مگر اسکے باوجود دیکھ لو گیہوں میں اگلا سی قسم کی چیزیں کرتے ہیں اور مسئلہ پیچیدہ بن جاتا ہیں یہ سمجھتا ہوں کہ اس وقت دو چیز خالص میں ادنیں اور دو کو بڑھانا چاہیئے ـــــ دوسری اہم چیز یہ ہے کہ ہمارے ملک میں کتنا چاول پیدا ہوتا ہے جو اکتنی پیداوار ہوتی ہے ہمکو کتنی پیداوار ہونی چاہیئے ـــ اگر ہم کو دیکھ کر ہم یہ اندازہ لگائیں کہ ہمارے پاس پیداوار کتنا ہے اور ہمارے کتنا ہے تو

اسٹور کی ضرورت تھی لیکن اب اسٹور نائٹ اسکی ضرورت محسوس ہو رہی ہے۔ گورنمنٹ پوری کوشش یہ کام کر رہی ہے کہ پرانے شہر میں جو لوگ ہیں ان کے لئے بھی فیر پرائس شاپس قائم کئے گئے ہیں سرکاری ملازمین کے لئے کنٹرول مرکوں پر میونسپلٹیوں میں یہ دونوں اسٹی ٹیوشن آنے کے بعد اون پر سخت نگرانی ہونی چاہیئے۔ اسلئے میں یہ کہونگا کہ جس طرح اکسائیز ڈپارٹمنٹ میں فلائینگ سکواڈس ہیں اوسطرح فوڈ منسٹری میں بھی فلائینگ سکواڈز قائم کرنے چاہیں۔ اور لوگ گودامون میں غلہ جو ہورڈ hoard کرتے ہیں اور غلط لوگ اگر کیو میں کھڑے ہو کر غلہ حاصل کر کے اوسکو بیچ دیتے ہیں اوسکی روک تھام کرنا ضروری ہے۔ ورنہ مخالف جماعتوں کو یہ بتانے کا موقع مل جائیگا کہ ہم ٹھاٹ باٹ سے کام نہیں کر رہے ہیں۔ یہ نہیں بتائینگے کہ یہ ہنگامے اور پریشانیاں غلط لوگوں کی وجہ سے ہو رہی ہیں عوام کے علاوہ تو آپ بھی ہیں۔ لیکن اگر حقیقت میں آپ کو عوام سے ہمدردی ہے تو اوس کا کوئی حل نکالیں آیئے ہمارے ساتھ کو آپریٹ کریئے۔ ہم ریڈ کرینگے اوسکی روک تھام کرینگے۔ لیکن محض جلسوں میں یہ بتانا کہ کانگریس کا شن کا انتظام نہیں کر رہی ہے۔ پرائس پر کنٹرول برابر نہیں کر رہی ہے۔ لہذا کانگریس ختم ہو رہی ہے اس سے کام نہیں چلے گا۔ آپکو میدان میں آنا پڑیگا۔ میدان میں آکر چور بازار کرنے والوں کو جو گورنمنٹ کو اور کانگریس کو بدنام کر رہے ہیں اونکی روک تھام کرینگے ہم بھی ساتھ رہیں گے اور ہو سکے تو منسٹر صاحب کو ساتھ لیجائینگے۔ ایسے چور بازار کرنے والوں کو پکڑینگے اور اوسکو گدھے پر بٹھائینگے اور بازار میں پھرا کر یہ اعلان کرینگے کہ یہ چور بازاری کرنے والا ہے۔ یہاں بیٹھ کر آپ زبانی سے بول سکتے ہیں اور عوام کے جذبے کو اپنی طرف کر سکتے ہیں۔ مگر اس سے مسئلہ حل نہیں ہوتا۔ ڈسیز (disease) کیور (cure) نہیں ہوتا کوئی ڈسیز کیور کرنا چاہیئے محض ڈسیز کا اناؤنس کرنے سے کام نہیں چلتا۔ اس سے مسئلہ حل ہو سکتا

శ్రీ ఎం. పిచ్చయ్య :—అధ్యక్ష మహాశయా, దేశంలో ఆహార విషయంలో సెల్ఫ్-సఫిషియెంటీ లేదు అనుకున్నప్పుడు, లేకపోతే ఫామిన్ కండిషన్సు లేవనుకున్నప్పుడు మన ఆంధ్రదేశంలో ఉన్నటువంటి పరిస్థితి ఏమిటంటే నూటికి 50 మందిగా ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులుగాని, గ్రామీణ ప్రాంతములలో ఉన్నటువంటి వేద నైతాంగం గాని సంవత్సరంలో 6 మాసాలు కటిక పస్తులతో పడి ఉండడమే లేకపోతే ఒక పూట తిని సెమిస్టార్వేషన్‌తో బ్రతకడం జరుగుతూ ఉన్నదండి. అయితే ఈ విషయానికి ఆధారం ఏమిటంటే ప్రభుత్వం చెప్పినటువంటి లెక్కలు మనం పరిశీలిస్తే తెలుస్తూ ఉంది మరి నూటికి 40, 50 మందిగా ఉన్నటువంటి వ్యవసాయ కూలీలు కాని వేద నైతాంగంకాని గ్రామ ప్రాంతములో సంవత్సరంలో 120 రోజులకన్న పని దొరకదు, మిగతారోజులలో వలసలు వెళ్ళడంగాని లేకపోతే నిరుద్యోగులుగా ఉండడంగాని జరుగుతూ ఉంది అని ప్రభుత్వం అంగీకరించినప్పుడు సంవత్సరంలో 4 నెలలుపోతే మిగతా 8 నెలలు, 2 నెలలో– 1నెలో వలస వెళ్ళినా మిగతా 6 నెలలు ఈ రకంగా వ్యవసాయ కూలీలు ఆర్థాకలితో పస్తులతో బాధపడవలసినటువంటి అవసరం కలుగుతున్నది. అయితే దేశంలో scarcity ఏర్పడినా లేకపోతే కరువు పరిస్థితి ఏర్పడినా దేశానికిగాని ప్రతికలవారికిగాని ప్రభుత్వానికిగాని ఎప్పుడు అర్థమౌతుందంటే ఒక fixed income groups N. G. Os., మధ్యతరగతివారు లేక కొంత తెలివి తేటలు కలవారు అయినటువంటి వర్గాలకు ఎప్పుడైతే ఆహారకొరత ఏర్పడుతుందో, ధరలు పెరుగుతాయో అప్పుడు మాత్రమే దేశంలో ఆహారకొరత ఏర్పడింది లేకపోతేధరలు పెరగనట్లుమనకుఅర్థమౌతుందితప్ప సాధారణంగా నూటికి50మందికి ఈ కాంగ్రెస్ పరిపాలనలో 6 నెలలు తిండిలేక పస్తులతో అలమటించేటటువంటి పరిస్థితికూడ మనం స్పష్టంగా కనబడుతుంది. అందువల్ల తాత్కాలికంగా ఏదో ఒక సంవత్సరంలో కొన్ని వర్గాలు effect అయినప్పుడు ఆహారసమస్య ఉండి దేశంలో scarcity ఉంది అనేటటువంటిది కాకుండా అసలు ఈ ఆహార పరిస్థితి శాశ్వతంగా పరిష్కరించడానికి ఏమిటి మార్గాలు ? ఆమార్గాలు అన్వేషించాలనేటటువంటి విషయాన్ని ప్రభుత్వంకనుక సావధానంగా ఆలోచించకుండా దీనికి పరిష్కార మార్గంకనబడకుండా ఉంటే చాల కష్టమైన విషయం. కొద్ది పెర్సెంట్‌గా ఉన్న ఈమిడిల్ క్లాసు ఈ ఫిక్సెడ్ ఇన్‌కమ్‌గ్రూప్స్‌వారు చేసేటటువంటి ఆందోళనవల్ల ప్రభుత్వం తల్లడిల్లి పోతున్నది. మాటికి 50 మంది ఉన్నటువంటి వేదవాళ్ళు సంవత్సరానికి 6 నెలలు తిండి లేకుండా పస్తులతో గడుపుతున్నటువంటి ఈ మూగజీవులు అంతకూడ

మాకు రోజుకు 2 పూటలు ఆహారం పెడతారా లేదా అని వారియొక్క సాంఘిక చైతన్యం పెరిగినవారుకనుక ఈ ప్రభుత్వాన్ని నిలదీయగలిగినటువంటి పరిస్థితి ఉన్నట్లయితే న్యాయంగా ఈ ప్రభుత్వం తట్టబుట్ట సర్దుకొని ఈ కుర్చీలను కాళీచేసి ఇంటికి వెళ్ళవలసినటువంటి పరిస్థితి మనకు స్పష్టంగా ఆర్థమౌతుంది. మనకు ఆహార సమస్య ఈరోజు ఉన్నది కాదు. సంవత్సరంలో నూటికి 50 మందికి 6 నెలలు తిండి పెట్టలేనటువంటి పరిస్థితి ఈరోజున మన ఆంధ్రదేశంలో ఉంది. అందువల్ల ఇది రాష్ట్రాన్ని surplus రాష్ట్రమనిగాని లేకపోతే మనదేశం ధాన్యాగారంఅని ఎందుకు పిలుస్తున్నామంటే సంవత్సరంలో నూటికి 50 మందికి 6 నెలలు తిండి పెట్టకుండా ఉండడం వల్ల ఇది surplusగా ఉందికాని న్యాయంగా ఇది surplus రాష్ట్రం అని పిలవడానికి ఏరకంగానుపీలులేదు. అయితే మరి ఈ ప్రతివాళ్ళకుకూడ ఈ 3-1/2 కోట్ల మంది ప్రజలకు ఏ రకంగా తిండిపెట్టే పరిస్థితి లభిస్తుందిఅంటే ముఖ్యంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి బంజరులను వేదవాళ్ళకు పంచాలి. ప్రొద్దుట రెవిన్యూ మంత్రిగారు ఒక విధానాన్ని మనముందర పెట్టారు. మరి మేము బంజరులమీద పెనాల్టీలు వేశాము అని ఆందోళనచేస్తారు, ఈ సంవత్సరానికి మేము తగ్గిస్తాము, వచ్చే సంవత్సరం వాటిని సాగుచేయకుండా ఉండేటటువంటి హామీ మాకు ఇస్తారా అని చెబుతున్నారు. అసలు ఈ విధానం ఏమి అర్థంలేనిదని నేను చెబుతున్నాను. తమకు ఒక ఉదాహరణ చెబుతాను. గుంటూరుజిల్లాలో 5 వేల ఎకరాల బంజరుభూములమీద 5 లక్షల రూపాయలు పెనాల్టీలు వేశారు. 5 వేల ఎకరాలలో ఎంత ధాన్యం పండుతుంది. ఎకరానికి 12 బస్తాలు వేసుకున్నప్పుడుకూడ దాదాపు 60 వేల బస్తాల వరకుకూడ ధాన్యం పండుతుంది. మరి ఎకరానికి 300, 500ల రూపాయలు పెనాల్టీలు ఉంటే మరి ఆ రైతుకు ఆ బంజరు సాగుదారుకు సంవత్సరంలో 4, 5, 6 మాసాలకు సుమారు 12 బస్తాలువస్తే గడుపుతుంటాడు అనేది ఒక విషయం. రెండవది ఒక 60 వేల బస్తా అదనంగా ఉత్పత్తి కాకుండా ఆపడం అనేటటువంటిది రెండో విషయం. అసలు దూరదృష్టిలేకుండా ఆ బంజరుసాగుకు ఆటంకం కలుగచేయకూడదు అనేటటువంటిది గమనించకుండా ఏదో మూర్ఖత్వంగా ఏదో క్రింద జిల్లా లెవెల్‌లో ఉన్న అధికారుల రిపోర్టులు పంపిస్తే దానిని ఆధారం చేసుకుని ఇక్కడ ఏదో గుడ్డిగా చేయకుం జారీ చేయడం అనేటటువంటిది దేశానికికాని ప్రజలకుగాని ఏ రకంగాను సహాయపడదని తెలియజేస్తున్నాను. అలాగే ఆహార పరిస్థితి అదుపుచేయడానికి ఖమ్మం గ్రామాలలో పెద్దపెద్ద భూస్వాములు ఉన్నారు. వాళ్ళదగ్గర వందల వేల

బస్తాలు ఈరోజున ఎక్కువ ధరలు సంపాదించుకోవాలనే వారు అంతా ధాన్యాన్ని store చేసి పెట్టారు. మరి ఆ ధాన్యం ఈరోజున భూస్వాములదగ్గరనుండికాని పేద రైతులదగ్గరనుండికాని లాగుకొనేటటువంటి స్థైర్యము ఉన్నదా అని ప్రశ్నిస్తున్నాను. అలాంటి స్థైర్యం లేదు లేదు అని నిస్సంకోచంగా చెప్పవలసినటువంటి అవసరం ఉంది. ఆ స్థైర్యం ఉంటే ఈ రోజున scarcity అనేటటువంటిది రావడానికి వీలు లేదు. అలాగే చౌక డిపోల విషయంలోకూడా చాలామంది చెప్పారు. చౌక డిపోలు అనే సమస్య కాదు. ఈ దేశ వ్యవసాయ కార్మికులు ఉన్నారు. వాళ్ళకు ఈ దినాలలో పని దొరికేటటువంటి అవకాశము లేదు. రాష్ట్రంలో వాళ్ళకు కరువు పనులు చూపించకుండా, ఊరికే చౌక డిపోలు పెట్టి ఏమీ ప్రయోజనం లేదని చెప్పుతున్నాను. వ్యవసాయ కార్మికులకు పని చూపించలేకపోతే న్యాయ సమ్మతమైన ప్రభుత్వము అయితే ఆ కార్మికులకు రోజుకు, 2 రూపాయలు, 1-1/2 రూపాయలు allowance గవర్నమెంటు బొక్కసములోనుంచి ఇవ్వవలసిన అవసరం ఉన్నది. అందువల్ల, చౌక డిపోలతోపాటు, కరువుపనులు, ఇతర contract పనులు చేయించడంకూడా చాల అవసరం. ఎందువల్లనంటే, వ్యవసాయ కార్మికులు చాలా దారుణమైన కరువుచే బాధపడే ప్రమాదము మన ఆంధ్ర రాష్ట్రములో ఉన్నది. అలాగే బ్యాంకులు జాతీయం చేయడం అనేటటువంటిదికూడా ప్రభుత్వం ప్రధానంగా పెట్టుకోవలసిన అవసరం ఉన్నది. శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో, గత 4, 5 సంవత్సరాలుగా, అక్కడ పల్లపు సాగు ఒక సంవత్సరంలో తే, మరల పెట్టసాగు చేయడం ఈ రకంగా 4, 5 సంవత్సరాలుగా, రెండు cropsకూడా alternativeగా చెబ్బతినడం అనేది జరుగుతున్నది. మరి అక్కడ చౌక డిపోలు పెట్టాలని, వ్యవసాయ కార్మికులకు పనులు కల్పించాలని, రైతాంగానికి కావలసినటువంటి minor irrigation, medium projects కట్టి అక్కడ ఆహారసమస్య పరిష్కరించడానికి పూనుకోవాలని అన్ని వర్గాలకు సంబంధించినటువంటి శాసనసభ్యులు ఈ వేదికమీద చెప్పుతున్నప్పటికి, ఆ విషయంలోకూడ ప్రభుత్వం లక్ష్యపెట్టకుండా, ఎక్కడో పట్టణాలలో, semi-townsలో పెట్టవచ్చుగాక, అసలు నూటికి 70, 80 మంది ప్రజలు నివసించేటటువంటి గ్రామీణ ప్రాంతాలలో ఈ చౌక డిపోలను పెట్టకుండా వారికి కావలసిన ఆహార ధాన్యాలను control ధరకు అందచేయకుండా ఎక్కడో ఏదో కొన్ని చౌకడిపోలు పెట్టినంత మాత్రాన ఆది ప్రజలయొక్క సమస్యను గాని, ఆహార సమస్యనుగాని తీర్చడానికి తోడ్పడదు. అందువల్ల ఈ కార్మిక ప్రాంతాలలో కరువు

పరిస్థితులు తీర్చడానికి ప్రభుత్వం పూనుకోవలెనని చెప్పుకొన్న సందర్భాలలో, కొన్ని చర్చలు జరిగేటప్పుడు quorum లేకపోయినప్పటికిని సమావేశాలు జరుపుకొనే టటువంటి ఒక convention ఏర్పాటు చేసుకోవడం మంచిదని సూచిస్తూ ఇంత టితో విరమిస్తున్నారు.

శ్రీ జె. మల్లారెడ్డి :—అధ్యక్షా, మన ఆహారసమస్యయొక్క క్లిష్ట పరిస్థితులలో ఈవేళ మనము చర్చలు జరుపుతున్నాము. ఈ సమస్యకు సంబంధించినంత వరకు రెండు ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. ఒకటి, ఈ ఆహార ధాన్యాలు సక్రమంగా అందుబాటులో దొరకుతున్నాయా అనేది ఒక విషయము. రెండవది, ఈ ఆహార ధాన్యాలు సక్రమమైన ధరలకు దొరుకుతున్నాయా అనేది. శీతయ్యగుప్తా గారు, మనది మిగులు రాష్ట్రమని చెప్పారు. గత సంవత్సరం 33 లక్షల టన్నులు ఉంటే, ఈ సంవత్సరం 41 లక్షల టన్నుల ధాన్యం ఉన్నవి. మరి ఇది మిగులు రాష్ట్రము అన్నప్పుడు, ఈ ఆహారానికి సంబంధించిన క్లిష్ట పరిస్థితి ఎందుకు ఏర్పడిన దని ఆలోచించినట్లయితే, దానికి ఒక కిటుకు, దానికి మూలము నెంటనే ఉన్నది. రైతులు వాళ్ళ అవసరాలకు ఎక్కువధరలకు వ్యాపారస్తులకు అమ్ముతూ ఉంటారు. వ్యాపారస్తులు, మన రాష్ట్రంలో ఉండే అవసరాలకు జమచేసి పెట్టేదానికిబదులు ఇతర రాష్ట్రాలకు ఎక్కువగా అమ్ముతూ ఉంటారు. దానిమీద ప్రభుత్వపు control లేదని మనవి చేస్తున్నాను. లేకపోతే, ప్రభుత్వము లెక్కలు తప్పుఉండాలి. అయితేనేను అనుభవములో చెప్పేటటువంటిది ఏమిటంటే, లారీలద్వారా ఇతర రాష్ట్రాలకు ధాన్యం పోతున్నది. దానిమీద మన ప్రభుత్వముయొక్క control లేదు. ఆ control కావాలి. ఇప్పుడు plan లేదని చాలామంది మిత్రులు చెప్పుతున్నారు. Plan వండించేవరకు ఉన్నదని అనుకోవాలి. ఎందుకంటే మిగులు రాష్ట్రమని మీరే చెప్పుతున్నారు. మిగులు రాష్ట్రమైనా, తరుగు రాష్ట్రమైనా, అంకెలుమాత్రం ప్రభుత్వంయందు సక్రమంగా ఉండాలి. పశువుల అంకెలు సరిగా లేకపోతే లేకపోవచ్చుగాని, మనుష్యుల అంకెలు, ధాన్యం అంకెలుమాత్రం సక్రమంగా ఉండాలి. మరి దీనివి ప్రభుత్వము చాలా seriousగా తీసుకోవాలి. ఈ ఆహారసమస్య ఎల్లప్పుడూ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఆలోచించాలిగాని, మన ధాన్యమంతా బయట రాష్ట్రాలకు పోయినప్పుడు, లేక మన రాష్ట్రంలో పంటలు తక్కువైనపుడో దీనిని ఆలోచిస్తే సరిపోదు. Transport పద్ధతి ఏమాత్రం బాగాలేదు. Railway

వారికి అసలు transport చేసే అధికారంలేదని అంటారు. ఎవరో కొంతమంది represent చేస్తే, తరువాత నాలుగు క్వింటాల్స్‌వరకు తీసుకోవచ్చునని ఈ మధ్యనే Civil Supplies Deportment వారు Railwaysకు చెప్పినట్లు తెలిపింది. కాని జరిగేది ఏమిటంటే, చాలామంది పట్టణాలలో ఉంటూ ఉంటారు. కాబట్టి, అక్కడ రైతులనుంచి వారి పండించే ధాన్యాన్ని ప్రతి మనిషి ఇక క్వింటాల్ 2 క్వింటాల్స్ లారీల ద్వారా తీసుకురావాలంటే చాలా నష్టము. Railwaysద్వారా అయితే సులభంగా తెచ్చుకోగలుగుతాము. కాని ప్రభుత్వం ఏమంటున్నారంటే, Railway ద్వారా విడుదల జరగకూడదని. ఈమధ్యన క్లిష్ట పరిస్థితి ఇట్లాఉండగా, represent చేస్తూ ఉంటే, ప్రభుత్వమువారు Railway ద్వారా తెచ్చుకోవచ్చునని ఉత్తరువులు విడుదల చేసినప్పటికినీ, Station Masters దానిని పాటించడంలేదు. Railway వాళ్ళు చెప్పలేదనే Station Master చెప్పారు. నేను స్వయముగా, ఒక M. L. A.గా familyని ఇక్కడ పెట్టుకొని నా family కొరకు రెండు క్వింటాల్స్ తెచ్చుకొందామని collector దగ్గరకు పోతే, మీరు నాలుగు క్వింటాల్స్‌వరకు తీసుకుపోవచ్చునని అన్నారు. కాని Railwayలో Station Master ఏమో, ఎంతవరకు అయితే Secunderabad Divisional Officer మాకు తెలుపగా అంతవరకు మీ కలెక్టరువ్రాసింది మేము ఒప్పుకోము అని అంటున్నారు. ఇది రైల్వే వాళ్ళకు మనకు ఉన్నటువంటి సంబంధము. కాబట్టి ఈ ఆహారసమస్యను ఈ విధంగా పరిష్కారం చేస్తున్నామన్నమాట. దాని తరువాత నేను Civil Supplies Departmentకు రావలసివచ్చింది. వారు వెంటనే Railway Station Master గారికి ప్రత్యేకంగా వ్రాయడం జరిగింది. ఇప్పుడు వాళ్ళు నాకు పంపించే ప్రయత్నము చేస్తున్నారు. ఇదంతా జరిగేటప్పటికి ప్రస్తుతము 1 నెల, 15 రోజులు అయింది. ఈ ఆహారసమస్యను పరిష్కారం చేయాలంటే ఎప్పటికప్పుడు, ఈ transport మార్గాల వన్నింటిమీద మన ప్రభుత్వము control ఉండాలి. లేకపోతే ప్రయోజనం లేదు, మరి ఈ పట్టణాలలో ఉండేటటువంటి కూలి జనము, ఇతరులు, అంతేమందికి సరిపోయేటటువంటి ఆహార ధాన్యము ప్రోగు అవుతున్నాయా అనేది ప్రభుత్వము ఆలోచించాలి. ఆ విధంగా ప్రజలకు తగినంత ధాన్యం ప్రోగుచేసిపెట్టనంతవరకు ఏమీ లాభము లేదు. ఒకరిద్దరు కాంగ్రెసుమిత్రులు రైతులమీద విరుచుకపడ్డారు. రైతులు వాళ్ళదగ్గర ప్రోగుచేసుకొని పెట్టుకొని అధిక ధరలు వచ్చినప్పుడు అమ్ముకోవాలని వారు చెప్పారు. నేను మనవిచేసేది, మనవేకాదు, as a protest రైతుల పక్షాన; చెప్పేది ఏమిటంటే, రైతులుదగ్గరనుంచి ధాన్యం కొనుక్కునేటప్పుడు, వాళ్ళకు సరి అయిన ధరలు ఇస్తున్నారా లేదా అనేది ప్రభు

త్వము ఆలోచించారా అని అడుగుతున్నాను. రైతులు తమ అవసరాలకొరకైనా మామూలు ధరలకు అమ్ముకోవలసి యుంటుంది. ఆ ధాన్యం అంతా పెద్ద ఎత్తున ఒకసారి వ్యాపారస్థులుకొని, ఇతర రాష్ట్రాలకు పంపుతూ ఉంటారు. లేనప్పుడు, రైతులదగ్గర ఉన్న కాస్తో కూస్తో ఎక్కువ ధరకు అమ్ముకుంటే, మీరంటారు, ధాన్యం అంతా వారిదగ్గరే బ్రోగుచేసుకొని, అధిక ధరలకు అమ్ముతారు. నేను మనవిచేసేది, ధాన్యం అమ్ముకు వేటప్పుడు, వాళ్ళకు సరిఅయిన ధరలు ఇస్తున్నారా లేదా అని చూచిన పాపాన పోలేదు. కాబట్టి, మేము పెద్ద ధరలకు కొంటున్నాము, రైతులవద్ద చాల అన్యాయం జరుగుతున్నది అని చెప్పడం న్యాయం కాదు. మనకు ఉత్పత్తికి plan ఉండాలి, తరువాత దాని పంపకానికి, సరియైన control ఉండాలి. నేను ఇప్పుడు మనవిచేసినట్లు transport మీద, అది రోడ్డుగాని, రైలుగాని, దానిమీద ఎప్పటికప్పుడు control ఉండాలి. తరువాత ప్రతి Station Masterకు ఈ ఉత్తరువులు పోయినాయా లేదా అనేది తెలుసుకొనే పద్ధతి ఉండాలి. మరొక విషయం ఏమిటంటే సౌదరాభాగులో ఉండేవారు, సికిందరాబాదులో ఉండేవారు, పెద్ద పట్టణాలలో ఉండేవారికి ప్లాట్‌ఫార్మ్‌లోకన్న ధాన్యం గిరాకీగా దొరుకుతున్నది. దానికి కారణం ఏమి చెబుతున్నారంటే.— ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు అవుతుందని చెబుతుంటారు. ఇంతవరకు ఒక విషయం అర్థం కావడం లేదు ప్రభుత్వంవద్ద రైల్వే ద్వారా పోయే ధాన్యానికి లెక్కలు ఎందుకు సక్రమంగా ఉండవో తెలియదు. ఏ స్టేషన్‌లో ధాన్యం ఎక్కిస్తామో, ఎక్కడ దింపుతామో, ఆ లెక్కలు సరిగా ఉండవు. రైల్వేద్వారా చేయకుండ, కేవలం లారీల ద్వారా ట్రాన్స్‌పోర్టుకు అనుమతి ఇవ్వడంలో పాలసీ అర్థం కావడం లేదు. రైల్వేద్వారాపోయే ధాన్యాన్ని తెలుసుకుంటున్నాని, లారీలద్వారాపోయే లెక్కలు సరిగా ఉండము. లారీల ద్వారా పోయినా, రైల్వేద్వారా పోయినా లెక్కలు సరైన కంట్రోలులో లేకపోతే కష్టము. మనకు ఆహార కొరత ఏర్పడినప్పుడు ఈ పరిస్థితులలో ఆలోచిస్తూఉంటాము. ఎలాగైతే చేయవు తెలిసినతరువాత ఆలోచిస్తుంటామో ఆలాగే ఇక్కడ చర్చలు చేస్తుంటాము. ముఖ్యంగా మన రాష్ట్రంలో ఉన్న ప్రజలకు న్యాయంగా బొట్ట గడుపుకు వే పరిస్థితులు ఏమి కల్పించాల వేది తప్పితే ప్రభుత్వం చేసేది ఏమీ లేదు. అన్నమ్ము, ఎక్కడ ఇప్పిస్తే ప్రజలకు పరిపోతుంది. ఈసారి వర్షాలు లేవు కరువు ఏర్పడింది. పట్టణవాసులకోసమే కాక, పల్లెటూళ్ళలో హరిజనానికి, వ్యవసాయంమీద ఆధారపడేవారికి స్వయంగా పోషించుకోలేక ఇతర యజమానుల క్రింద ఉండేవారు పనులులేక చిక్కు పడుతున్నారు, అటువంటివారికి పల్లెటూళ్ళలోకూడ మళ్ళు పెట్టే సెల్ల కైందు సెల్లను వరకి ఆహార ధాన్యాలు supply చేయాలని మనవిచేస్తున్నాను.

7-30 P. M. The House then adjourned till Half past Eight of the Clock on Thursday, the 16th July, 1964.